మాజిక్ గత వారం రోజుల్లో విశేషాలు
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

గుంటూరు

సంబరాల జీవితం సౌభాగ్యాల సౌరభం
KAPIL GROUP
కపిల్ చిట్స్
Visit Us: www.kapilchits.com
కపిల్ చిట్స్ మీ కలలకు సాకారం

: fb.com/vaartha Digital

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam

10-12-2025 బుధవారం సంపుటి: 31 సంచిక: 309 పేజీలు: 12 వెల: 6.50



మంగళవారం న్యూఢిల్లీలో ప్రధాని మోదీని ఘనంగా సన్మానిస్తున్న ఎన్డీయే ఎంపీలు

## ఇంటింటికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్ 2లో

**ప్రజా సమస్యలపై చర్చలో ఎంపీలంతా పాల్గొనాలి**

**ఎన్డీయే కూటమి ఎంపీల సమావేశంలో ప్రధాని మోడీ**

**నిబంధనలు జనజీవితాలకు భారం కాకూడదన్న పిఎం**

# 'పూర్వోదయ'తో ఎపికి ఉషోదయం

**3 ప్రాంతాల సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ**

**'సీమ'లో 20 లక్షల ఎకరాల్లో ఉద్యానసాగు**

**సాగునీరు, మౌలిక వసతులకు ప్రాధాన్యం**

**రూ. 5వేల కోట్లతో ప్రత్యేక గ్రామీణ రహదారులు: సిఎం చంద్రబాబు**



మంగళవారం సచివాలయంలో పూర్వోదయ పథకంపై సమీక్ష జరుపుతున్న సిఎం చంద్రబాబు

**విజయవాడ, డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి వచ్చే నిధులతో మూడు ప్రాంతాల అభివృద్ధికి సత్వరం ప్రతిపాదనలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ నిధులు సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యాన పంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు ఉండాలని సిఎం సూచించారు. సచివాలయంలో పూర్వోదయ, సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో మంగళవారం సిఎం సమీక్షించారు. ప్రకాశం సహా, రాయలసీమలోని 82 క్లస్టర్లలో ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి... 20 లక్షల ఎకరాల్లో ఉద్యానవన పంటలను విస్తరించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లు వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందులో రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, మిగిలిన రూ.20 వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందని... అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలన్నారు.ఇందులో రూ.5 వేలకోట్లతో ప్రత్యేక గ్రామీణరహదారులు నిర్మించి.. జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులతో అనుసంధానం చేయాలని సిఎం సూచించారు. అలాగే, ప్రకాశం, రాయలసీమ పరిధిలో మొత్తం 23 మేజర్, మీడియం సాగునీటి ప్రాజె క్టులు, 1,021 చెరువులను పూర్తి చేయటంద్వారా ఉద్యాన పంటలకు నీరందించేలా కార్యాచరణ చేపట్టా లన్నారు.

**త్వరలో పోలవరం నల్లమల సాగర్ పనులు..**

రూ.58,700 కోట్లతో పోలవరం నల్లమల సాగర్ ప్రాజెక్టుల అనుసంధానం >>2

## 8 మంది ఐఎఎస్‌లను కేటాయించిన కేంద్రం

**విజయవాడ, డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** కేంద్ర ప్రభుత్వం 2024 బ్యాచ్‌కు ఎంపికయిన 179 మంది ఐఎఎస్ అధికారుల్లో 8 మందిని ఆంధ్రప్రదేశ్‌కి కేటాయించింది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి కేంద్ర సిబ్బంది, శిక్షణ వ్యవహారాల శాఖ లేఖ రాసింది. రాష్ట్ర కేడర్‌కు కేటాయించినవారిలో బన్నా వెంకటేష్, ఎఆర్ పవన్ తేజ (ఆంధ్రప్రదేశ్), కె.ఆదిత్యశర్మ, చింతకింది శ్రవణ్ కుమార్ రెడ్డి (తెలంగాణ), హరిఓం పాండియా (రాజస్థాన్), నమ్రతా అగర్వాల్ (హరియాణా), ప్రియ (ఢిల్లీ), సుయష్ కుమార్ (యుపి)లు ఉన్నారు. ఎపి స్వరాష్ట్రంగా ఉన్న చెన్నంరెడ్డి శివగణేష్రెడ్డిని ఎజిఎంయూటీ, పి.సురేష్ను తెలంగాణ కేడర్‌కు కేటాయించారు.

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం

**2027 డిసెంబరుకు భూముల సర్వే పూర్తి**

**రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల ఆటోమ్యుటేషన్: సిఎం చంద్రబాబు**

**విజయవాడ, డిసెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో రెవెన్యూ సేవలు మరింత సులభతరం కావాలని, చిక్కుముడులు లేకుండా చూడాలని అధికారులకు సిఎం చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పట్టాదారు పాస్‌పుస్తకాలు సహా అన్నింటా రియల్ టైమ్‌లో ఆటమ్యుటేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యూటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టంచేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, రెవెన్యూశాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని స్పష్టంచేశారు. దీనిపై ప్రతీనెలా సమీక్షిస్తానని సిఎంవెల్లడించారు. సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సిసిఎల్ఎ అధికారులు హాజరయ్యారు. పిజిఆర్ఎస్‌లో మ్యుటేషన్, పట్టాదారు పాస్ >>2

# ఎఐ టెక్నాలజీతో తిరుమల ప్రసాదం తనిఖీ

**- ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడి**

**విజయవాడ.డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమలలో వెంకటేశ్వరస్వామి వారి భక్తులకు అన్నప్రసాదం తయారీలో వాడే దినుసులను జల్లెడ పట్టేందుకు ఎఐ టెక్నాలజీని వాడుతున్నామని సిఎం చంద్రబాబు తెలిపారు. బియ్యం, ఇతర దినుసుల్లో ఏ అన్యపదార్థం వచ్చినా ఎఐ టెక్నాలజీతో గుర్తించి యంత్రం వాటిని ఏరివేస్తుందనిచెప్పారు. తాము అధికారంలోకివచ్చాక లడ్డూ ప్రసాదంలో నాణ్యమైననెయ్యి, దినుసులు వాడుతున్నామని, అన్నప్రసాదంపై ఒక్క ఫిర్యాదు కూడా లేదని తెలిపారు. 'తిరుమలలో ఎన్టీఆర్ హయాంలో గొప్ప ఆశయంతో భక్తులకు అన్నప్రసాదం కార్యక్రమం ప్రారంభించారు. వైఎస్సార్సీ ప్రభుత్వం దాన్ని భ్రష్టుపట్టించింది. భక్తులకు నాసిరకం భోజనం పెట్టారు. పాల సేకరణే చేయని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్ట్ఇచ్చి దోచుకున్నారు' అని సోమవారం సచివాలయంలో విలేకరుల సమావేశంలో చంద్రబాబు ధ్వజమెత్తారు. వేంకటేశ్వరస్వామి ఎంతో మహిమగల దేవుడని, ఒక జైన మతస్థుడు స్వామిపై భక్తితో 122 కిలోల బంగారం కానుకగా సమర్పించారని సిఎం తెలిపారు. ఇటీవల జైన >>2




**Vijayawada: Varun Motors: Ring Road**: 9885701729 **Enikepadu:** 9885104222, 9885706831 | **Kanuru: Santosh Auto**: 7799787967 | **Eluru:** Reddy & Reddy Motors: 9533290285 | **Bhimavaram:** Novelty Reddy & Reddy Motors: 9948424555 | **Guntur: Jayalakshmi Automotives**: 7396669031 | **Nellore: Vishnu Cars**: 7995088876 | **Bhargavi Automobiles**: 9848357778 | **Ongole: Jayalakshmi Automotives**: 9949033433.

*నిబంధనలు మరియు షరతులు వర్తిస్తాయి. వివరణాత్మక నిబంధనల కోసం దయచేసి సమీపంలోని డీలర్‌షిప్‌ను సందర్శించండి. **ధృవీకరించబడిన కారు చరిత్ర & వారంటీ True Value ధృవీకరించబడిన కార్లపై వర్తిస్తుంది. ఉచిత సర్వీస్ లేబర్ ఛార్జీలపై మాత్రమే వర్తిస్తుంది. ఉపయోగించిన చిత్రాలు దృష్టాంత ప్రయోజనాల కోసం మాత్రమే.

10-12pg2exHMNWJQE 2_10-12pg2exHMNWJQE.qxd 10/Dec/25 12:05 AM Page 1






మంగళవారం న్యూఢిల్లీలోని విజ్ఞాన్ భవన్‌లో హ్యాండీక్రాఫ్ట్స్ అవార్డ్స్ ప్రదానోత్సవంలో పాల్గొన్న రాష్ట్రపతి ద్రౌపది ముర్ము

# 'పూర్వోదయ'తో ఎపికి ఉషోదయం

>> పైనా చర్చించారు. దీంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొత్తగా 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులు అన్నారు. మరో 6 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 60 లక్షల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. అలాగే పారిశ్రామిక అవసరాల కోసం 20 టిఎంసిల నీటిని కేటాయించే వీలుందన్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే పనులు మొదలు పెట్టాలని సిఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టిఎంసిల గోదావరి వరద జలాలను బొల్లాపల్లి, నల్లమల సాగర్‌లకు... అలాగే, నాగార్జున సాగర్ నుంచి 50 టీఎంసీల కృష్ణా వరద జలాలను బొల్లాపల్లికి తరలించే యోచన చేయాలని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు. ఉత్తరాంధ్రలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని ముఖ్యమంత్రి చెప్పారు. ఇందుకోసం రూ.5 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలు ఆయిల్ పామ్‌కు, ఇతర ఉద్యాన పంటలకు అనుకూలమని.. ఉత్తరాంధ్రలోని ఏజెన్సీ జిల్లాల్లో నేచురల్, ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించాలని సిఎం సూచించారు. రూ.169కోట్లతో వంశధార, నాగావళి, చంపావతినదుల అనుసంధానం చేపట్టేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. హిరమండలం రిజర్వాయర్, నారాయణపురం ఆనకట్టను అనుసంధానించటం ద్వారా 5 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిచ్చేందుకు వీలుంటుంది. సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామా నాయుడు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.



మంగళవారం గురుగ్రామ్‌లో హర్యానా గవర్నమెంట్ డాక్టర్ల సమ్మెతో సివిల్ హాస్పిటల్ వద్ద క్యూ కట్టిన రోగులు

# ఇంటింటికి సంస్కరణల ఎక్స్‌ప్రెస్

**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** దేశం ఇప్పుడు పూర్తి స్థాయి 'సంస్కరణ ఎక్స్‌ప్రెస్' దశలో ఉందని, ఇక్కడ సంస్కరణలు వేగంగా, స్పష్టమైన ఉద్దేశ్యంతో జరుగుతున్నాయని ప్రధానమంత్రి నరేంద్రమోడీ స్పష్టం చేశారు. మంగళవారం పార్లమెంట్ సెంట్రల్ హాలులో నిర్వహించిన ఎన్‌డిఏ పార్లమెంటరీ పార్టీ సమావేశంలో ప్రధాని మోడీ పాల్గొని ప్రసంగించారు. అధికార వర్గాల సమాచారం ప్రకారం, క్లోజ్డ్ రోడ్ సమావేశానికి ఎన్‌డిఏ ఎంపీలందరూ పాల్గొన్నారు. ఎంపిలనుద్దేశించి ప్రధాని మోడీ మాట్లాడుతూ, ప్రభుత్వ సంస్కరణలు పూర్తిగా పౌర కేంద్రీకృతమైనవని, ఆర్థికంగాలేదా ఆదాయంపై దృష్టి సారించినవని పేర్కొన్నారు. సాధారణ ప్రజలు ఎదుర్కొంటున్న నిజమైన సమస్యలపై చర్చలో ఎంపీలు చురుకుగా పాలుపంచుకోవాలని, తద్వారా సంస్కరణ ఎక్స్‌ప్రెస్ ప్రతి ఇంటికి చేరుకోగలదన్నారు. అలాగే 30-40 పేజీల దరఖాస్తులు, అనవసరమైన కాగితపు పనిని పూర్తిగాతొలగించాలని తాను కోరుకుంటున్నానని, పౌరుల తలుపుల వద్ద సేవలను అందించాలని, అలాగే పదేపదే డేటా సమర్పణలను తొలగించాలని ప్రధాని మోడీ సూచించారు. చట్టాలు, నియమ నిబంధనలు అనేవి జన జీవితాలను సులభతరం చేసేలా ఉండేలా తప్ప, వారిపై భారంగా మారకూడదని మంత్రులకు ప్రధాని హితవు పలికారు.

**ఇండిగో సంక్షోభంపైనా..**

కేంద్ర ప్రభుత్వం తీసుకునే నిర్ణయాల వల్ల ప్రజలు ఇబ్బందిపడే పరిస్థితి రాకుండా చూడాలని ఎంపీలు, మంత్రులకు ప్రధాని సూచించారు. మంచి నియమ నిబంధనలు అనేవి వ్యవస్థలను మెరుగుపర్చేలా ఉండాలే తప్ప, ప్రజలను వేధించేలా ఉండకూడదని ఎన్‌డిఏ కూటమి ఎంపిల సమావేశంలో ప్రధానమంత్రి మోడీ ఈమేరకు సందేశాన్ని ఇచ్చారని పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. అనవసరంగా సాధారణ పౌరులకు ఇబ్బందిని, అసౌకర్యాన్ని కలిగించే చట్టాలు కానీ, నియమ నిబంధనలు కానీ లేకుండా చూడాలని కేంద్ర మంత్రులకు ప్రధాని సూచించారని తెలిపారు. ప్రభుత్వ రూల్స్ వల్ల ప్రజలకు సౌకర్యం కలగాలని ప్రధాని మోడీ పేర్కొన్నట్లు కిరణ్ రిజిజు తెలిపారు.

**ప్రధాని మోడీకి ఘనసన్మానం**

ఇటీవల బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్‌డిఏ భారీ విజయం సాధించిన నేపథ్యంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీని ఎన్‌డిఏ ఎంపీల సమావేశంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రులు అమిత్ షా, రాజ్‌నాథ్ సింగ్, జెపి నడ్డా, ఎన్‌డిఏ మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు.

# పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి ఉద్యోగులతో నేడు డి సిఎం పవన్ భేటీ

**విజయవాడ, డిసెంబరు 9, ప్రభాతవార్త ప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి పవన్ కల్యాణ్ ఉద్యోగులతో నేరుగా చర్చించేందుకు సిద్ధమయ్యారు. బుధవారం మంగళగిరిలో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖల ఉద్యోగులతో 'మాటామంతీ' కార్యక్రమం నిర్వహించనున్నారు. గ్రామ స్థాయిలో అవినీతికి తావులేని, పారదర్శకమైన పాలన అందించేందుకు ఉద్యోగులంతా సహకరించాలని ఈ సమావేశంలో ఆయన కోరనున్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పంచాయతీరాజ్ శాఖలో సుమారు 10 వేల మంది ఉద్యోగులకు పదోన్నతులు కల్పించిన విషయం తెలిసిందే. ఇదిలా ఉండగా, గ్రామీణాభివృద్ధి శాఖలోని కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సైతం పదోన్నతులు, వేతనాల పెంపుతో పాటు ఇతర సంక్షేమ ప్రయోజనాలు అందించేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తోంది. నూతన సంవత్సర కానుకగా సంక్రాంతి నాటికి ఈ ప్రయోజనాలను వారికి అందించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ సానుకూల పరిణామాల నేపథ్యంలో పవన్ కల్యాణ్ నిర్వహిస్తున్న ఈ సమావేశంపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

# 'అటల్ సందేశ్... మోడీ సుపరిపాలన' యాత్రను విజయవంతం చేద్దాం

## బిజెపి నిర్వహిస్తున్న ఈ యాత్రలో ఎన్డీయే పక్షాల నేతలు, మంత్రులు,ఎంఎల్‌ఎలు పాల్గొనాలని సిఎం చంద్రబాబు ఆదేశం

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** వాజ్‌పేయి స్ఫూర్తిని యువతలోనింపేలా 'అటల్ సందేశ్... మోడీ సుపరిపాలన' యాత్ర తలపెట్టిన బిజెపి కార్యవర్గానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అభినందనలు తెలియజేశారు. మంగళవారం ఎన్డీయే మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలతో సిఎం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ నెల 11వ తేదీ నుంచి 25వ తేదీ వరకు చేపట్టే 'అటల్ సందేశ్ మోడీ సుపరిపాలన' యాత్రలో పాల్గొనాలని నేతలకు పిలుపునిచ్చారు. రాజకీయ భీష్మునిగా భావించే అటల్ జీ శతజయంతి ఉత్సవాలు జరుపుకోవడం సంతోషమన్నారు. దేశంలో సుపరిపాలనకు వాజ్‌పేయి నాంది పలికారని... ఆయన తీసుకొచ్చిన పాలసీలు దేశాభివృద్ధికి మంచి పునాదిని వేశాయని గుర్తుచేశారు. వాజ్ పేయి అజాతశత్రువని, ప్రతి భారతీయుడు గర్వపడే నాయకత్వాన్ని దేశానికి ఇచ్చారని అన్నారు. ఒక సాధారణ కుటుంబంలో జన్మించిన వాజ్ పేయి.. కష్టంతో ఎదిగి దేశానికి నాయకత్వం వహించారన్నారు. 9సార్లు లోక్‌సభకు, 2సార్లు రాజ్యసభకు ఎన్నికయ్యారంటేనే ఆయన గొప్పతనం తెలుస్తోందని సిఎం వెల్లడించారు. 18 ఏళ్ల వయసులో క్విట్ ఇండియా ఉద్యమంలో పాల్గొన్నారని.. 1998లో పోఖ్రాన్-2 అణు పరీక్షలు జరిపి భారతదేశ శక్తిని చాటారని కొనియాడారు. కార్గిల్ యుద్ధంతో శత్రువుకు తిరుగులేని సమాధానం ఇచ్చారన్నారు. వాజ్ పేయి హయాంలో వచ్చిన స్వర్ణ చతుర్భుజి హైవే ప్రాజెక్టు దేశ దశదిశ మార్చిందన్నారు. తనకు వ్యక్తిగతంగా కూడా ఆయనతో అనుబంధం ఉందని.. రాష్ట్రాభివృద్ధిలో ఆయన నాడు ఎంతో సహాయం చేశారని తెలిపారు. రాష్ట్రం కోసం ఏది అడిగినా కాదనేవారు కాదన్నారు.

# ఎఐ టెక్నాలజీతో తిరుమల ప్రసాదం తనిఖీ

>> మతస్థుడైన ఒక భక్తుడు తనను కలిసినప్పుడు ఆయన అనుభవం చెప్పారన్నారు. ఆయన తన వ్యాపారంలో కొంత వాటాను విక్రయించడంతో రూ.5 వేల కోట్లు వచ్చిందని, ఆయన స్వామివారికి 122 కిలోల బంగారం ఇస్తానని మొక్కుకున్నట్లు తెలిపారన్నారు. మొక్కు తీర్చేందుకు తిరుమల వెళ్లి అధికారుల్ని కలిస్తే శ్రీవారికి రోజూ 121కిలోల బరువైన ఆభరణాలు అలంకరిస్తామని వారు మాటల సందర్భంలో ఆయనకు చెప్పారన్నారు. 122 కిలోల బంగారం కానుకగా సమర్పించాలని ఆ స్వామివారే తనకు సందేశం పంపినట్లుగా ఆ భక్తుడు భావించారన్నారు. స్వామివారికి ఎంత మహత్యం లేకపోతే ఒక భక్తుడు 122 కిలోల బంగారం ఇస్తారని, స్వామివారిని దర్శించుకునేందుకు రోజూ లక్షమంది ఎందుకు వస్తారని. ఆయనపై భక్తుల నమ్మకం అలాంటిదని చంద్రబాబు అన్నారు. అంత మహిమగల దేవుడితో వైఎస్సార్సీ నాయకులు ఆడుకోవడంకరెక్టా?అని చంద్రబాబు అన్నారు తిరుమల శ్రీవారి పరకామణిలో రూ.70 వేలు కొట్టేసినవ్యక్తి ప్రాయశ్చిత్తంగా స్వామివారికి రూ.14 కోట్లు రాసిచ్చాడని వైఎస్సార్సీపీ అధ్యక్షుడు జగన్ చెప్పడం నమ్మశక్యంగా ఉందా? కలియుగ ప్రత్యక్ష దైవమైన శ్రీవేంకటేశ్వరస్వామి పరకామణిలోనే దొంగతనం చేసిన వ్యక్తిని సమర్థిస్తున్నవారు రాజకీయాల్లో ఉండేందుకుఅర్హులా?వాళ్లతో రాజకీయం చేయాలంటే ఎంత బాధగా ఉంటుందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు.

# అఖండ-2 రిలీజ్‌కు రెడీ

## 12న విడుదలచేస్తున్నట్లు నిర్మాతలు వెల్లడి

**హైదరాబాద్, డిసెంబరు 9:** నందమూరి బాలకృష్ణ నటించిన అఖండ-2 చిత్రం విడుదలకు మార్గం సులువయింది. కొత్త విడుదల తేదీని కూడా నిర్మాణసంస్థ 14 రీల్స్ ప్లస్ ప్రకటించింది. ఈనెల 12వ తేదీ ఈ సినిమా విడుదలవుతుందని తెలిపింది. బాలకృష్ణ ప్రధానపాత్రలో బోయపాటిశ్రీను దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా ఐదున విడుదలకావాల్సి ఉండగా చివరినిమిషంలో వాయిదా పడింది. మద్రాస్ హైకోర్టు స్టేవిధించడంతో నిర్మాతలసంఘం రంగప్రవేశంచేసి ఫైనాన్షియర్స్, నిర్మాతలమధ్య ఉన్న వివాదాన్ని పరిష్కరించడంతో హైకోర్టు స్టేను సడలించి సినిమా విడుదలకు అనుమతించింది. దీనితో 12వ తేదీ సినిమాను విడుదలచేస్తున్నారు. 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై రామ్ ఆచంట, గోపీ ఆచంట ఈ చిత్రంనిర్మించారు. బాలయ చిన్నకుమార్తె తేజస్విని సహనిర్మాతగా వ్యవహరించారు.

## మద్యం కేసు నిందితుడు రాజ్ కెసిరెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వాయిదా

**విజయవాడ,డిసెంబరు9,ప్రభాతవార్తప్రతినిధి:** మద్యం కేసు ప్రధాన నిందితుడు రాజ్ కెసిరెడ్డి దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై హైకోర్టు తీర్పు వాయిదా వేసింది. ఈ నెల 11న తీర్పు వెలువరిస్తామని ప్రకటించింది. ఈ మేరకు జస్టిస్ వెంకట జ్యోతిర్మయి ప్రతాప సోమవారం ఆదేశాలు జారీ చేశారు. రాజ్ కెసిరెడ్డి బెయిల్ పిటిషన్‌పై గత వారంలోనే హైకోర్టు ఇరుపక్షాలను రాతపూర్వక వాదనలు సమర్పించాలని ఆదేశించింది. సోమవారం సిఐడి సిట్ తరఫున సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది సిద్ధార్థ లూథ్రా, కెసిరెడ్డి తరపున న్యాయవాది యుగంధర్ రెడ్డి హాజరయ్యారు. కోర్టు ఆదేశాల మేరకు రాతపూర్వక వాదనలను సమర్పిస్తామన్న వారి హామీలను హైకోర్టు రికార్డు చేసింది. తీర్పును ఈ నెల 11న వెలువరిస్తామని వెల్లడించింది.

# లారీ ఓనర్ల సమ్మె వాయిదా

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** పాతవాహనాలు 13 యేళ్ల దాటిన వాటికి భారీగా ఫీజులు పెంచిన నేపథ్యంలో మంగళవారం అర్ధరాత్రినుంచి సమ్మెకు దిగాలనుకున్న లారీ యాజమానులు వెనక్కితగ్గారు. ఈ విషయంలో సమయం ఇవ్వాలని ప్రభుత్వం కోరడంతో లారీ యాజమానుల సంఘం సమ్మె వాయిదా. వేయాలని నిర్ణయించింది, ఈ విషయంలో ..4రోజుల్లో ఫిట్‌నెస్ ఛార్జీలు రివైజ్ చేస్తామన్న రవాణా శాఖ కమిషనర్ మాటను గౌరవించి ఈనిర్ణయం తీసుకున్నామని స్పష్టం చేసింది.

# పాలిటెక్నిక్ విద్యార్థినిపై ర్యాపిడో డ్రైవర్ అత్యాచారం

## - నిందితుడిపై పోక్సో కేసు నమోదు

**తిరుపతి, డిసెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలో మరో ర్యాపిడో డ్రైవర్ పాలిటెక్నిక్ విద్యార్థినిపై అత్యాచారం చేశాడు. విద్యార్థిని హాస్టల్ మారే ప్రయత్నంలో ర్యాపిడో ఆటో బుక్‌చేసుకుంది. ఈ క్రమంలో పరిచయమైన నిందితుడు, ఆటోడ్రైవర్ సాయికుమార్‌తో ఆమెకు పరిచయమైంది. విద్యార్థిని ఫోన్ నంబర్ తీసుకున్న సాయికుమార్ తరచూ ఫోన్‌చేసి నమ్మకంగా మాట్లాడేవాడు. ఏదైనా అవసరం వచ్చినా తనకు చెప్పమని నమ్మించాడు. నిజమేనని నమ్మిన విద్యార్థినికి దారుణ ఘటన చవిచూసింది. సహాయం పేరుతో పరిచయం పెంచుకుని తన గదికి తీసుకెళ్లి ఈ అఘాయిత్యానికి ఒడిగట్టాడు. ఈ విషయం బయటకు చెబితే చంపేస్తానని బెదిరించడంతో బాధితురాలు భయాందోళన చెందింది. చేసేదిలేక తన స్నేహితురాలి సహాయంతో అలిపిరి పోలీసులకు ఫిర్యాదు చేసింది. అలిపిరి పోలీసులు నిందితుడు సాయికుమార్‌ను అరెస్ట్ చేశారు.

# ప్రతి జిల్లాలో మాక్ అసెంబ్లీకి చర్యలు

## అమరావతి బాలోత్సవంలో మంత్రి దుర్గేష్

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ప్రభుత్వంతో చర్చించి రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో ఒక మాక్ అసెంబ్లీ జరిగేలా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు. మంగళవారం విజయవాడలోని సిద్ధార్థ కళాశాలలో జరిగిన 'అమరావతి బాలోత్సవం'లో సాంస్కృతిక శాఖ మంత్రి కందుల దుర్గేష్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. విద్యార్థులకు నిర్వహిస్తున్న వ్యాసరచన, వక్తృత్వ, నృత్య, నాట్య, డ్రాయింగ్ పోటీలను స్వయంగా పరిశీలించారు. కాంతార, భరతమాత, రాణి రుద్రమదేవి, రైతు వేషంలోని చిన్నారులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా వేలాది మంది విద్యార్థులతో అమరావతి బాలోత్సవాన్ని అద్భుతంగా నిర్వహించిన నిర్వాహకులను మంత్రి దుర్గేష్ ప్రశంసించారు. ఈ సందర్భంగా మంత్రి కందుల దుర్గేష్ మాట్లాడుతూ 'మంచి గాలి కోసం, మంచి జీవితం కోసం పర్యావరణాన్ని పరిరక్షిద్దాం'అనే నినాదంతో ఈ యేడాది అమరావతి బాలోత్సవం.. 8వ పిల్లల పండుగ నిర్వహించడం శుభ పరిణామమన్నారు.నేటి నుంచి 9 నుండి 11వ వరకు మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న ఈ అమరావతి బాలోత్సవం విజయవంతం అవ్వాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తున్నానన్నారు. పిల్లల అభిరుచులు తెలుసుకొని తదనుగుణంగా ఉపాధ్యాయులు సైతం తమ బోధనా శైలిని మార్చుకోవాల్సిన అవసరం ఉందని సూచించారు. ఇలాంటి కార్యక్రమాల ద్వారా ప్రైవేట్, ప్రభుత్వ విద్యార్థులను ఒకచోట చేర్చి వారి మధ్య ఆట పాటలు నిర్వహించడం, బృంద చర్చలు నిర్వహించడం వల్ల వారిలో స్నేహభావం, ఐకమత్యం, సమానత్వ విలువలు మెరుగుపడుతాయన్నారు. ప్రతి విద్యార్థికి చదువులతో పాటు కళలు, క్రీడలు, ఇతర అంశాల్లో ప్రావీణ్యం ఉంటుందని, తల్లిదండ్రులు తమ ఇష్టాలను పిల్లలపై రుద్దకుండా వారికి ఆసక్తి ఉన్న రంగాల్లో ప్రోత్సహించాలన్నారు.పిల్లల్లో ఉన్న నైపుణ్యాలను వెలికి తీసినప్పుడే సమగ్ర వ్యక్తిత్వ వికాసం బయట పడుతుందని తెలిపారు. విద్యార్థులను భావి భారత పౌరులుగా తీర్చిదిద్దడమే అందరి లక్ష్యం కావాలన్నారు. విద్యార్థులే ఈ దేశ భవిష్యత్తుకు పునాది అని, విద్యతోనే ఉజ్వల భవిష్యత్తు సాధ్యమని అంతరి దుర్గేష్ అన్నారు. క్రమశిక్షణ, పట్టుదల, విజన్‌తో ముందుకు వెళ్తేనే అద్భుతాలుసృష్టించగలమని, ఈక్రమంలో విద్యార్థులు అవకాశాలను అంది పుచ్చుకోవాలని సూచించారు. పిడిఎఫ్ మాజీ ఎంఎల్సి కె.ఎస్.లక్ష్మణరావు, సిద్ధార్థ అకాడమీకార్యదర్శి పాలడుగు లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.

# చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

## ముగ్గురు మృతి, ముగ్గురికి తీవ్రగాయాలు



ప్రమాదంలో నుజ్జు నుజ్జయిన కారు

**పుత్తూరు (నగరి), డిసెంబరు 9 ప్రభాతవార్త:** చిత్తూరు జిల్లా నగరి మండలం వికెఆర్ పురం సమీపం జాతీయ రహదారిపై రెండు కార్లు ఎదురెదురుగా ఢీకొన్న ప్రమాదంలో ముగ్గురు మృతి చెందగా, ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. ఈ ప్రమాదంలో తిరుచానూరు పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేసే సంతానం(39), శంకర్ సుబ్రమణి(50), చెన్నై మేడంబాకంకు చెందిన ప్రైవేటు ఉద్యోగి అరుణ్‌కుమార్ (40) మృతి చెందారు. తమిళ్‌సెల్వి (36), మదన్(40), యశ్వంత్(11) అనే వారికి తీవ్ర గాయాలయ్యాయి. పోలీసుల కథనం మేరకు... తిరుచానూరులో నివాసం ఉన్న సంతానం, శంకర్ సుబ్రమణి పద్మావతి అమ్మవారి ఆలయ పోటులో పనిచేస్తున్నారు. ప్రతి మంగళవారం తిరుత్తణికి వెళ్లి సుబ్రహ్మణ్య స్వామిని దర్శించుకుని వస్తుంటారు. ఇలా వారు తిరుత్తణికి కారులో బయలుదేరగా చెన్నైకి చెందిన అరుణ్‌కుమార్ కుటుంబ సభ్యులతో పాటు తిరుమల వెంకటేశ్వర స్వామిని దర్శించుకోవడానికి కారులో బయలుదేరారు. ఈ రెండు కార్లు వికెఆర్ పురం వద్ద ఎదురెదురుగా ఢీకొనడంతో ఈ ప్రమాదం జరిగింది. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులకు ఏరియా ఆస్పత్రిలో ప్రాథమిక వైద్య చికిత్స అందించి ఉన్నత వైద్యసేవల నిమిత్తం చెన్నై తాంబరంలోని ప్రైవేటు ఆస్పత్రికి తరలించారు. ఎస్పీ తుషార్‌డూడీ సంఘటనా స్థలాన్ని పరిశీలించారు.

# బియ్యం, చక్కెరతోపాటు రాగులు, గోధుమ పిండి

## జనవరి 1 నుంచి చౌక డిపోలద్వారా పంపిణి

**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలోని అన్ని చౌకధరల దుకాణాల ద్వారా బియ్యం కార్డుదారులకు ఇప్పుడిస్తున్న రైస్, పంచదారతో పాటు జనవరి 1 నుంచి రాగులు, గోధుమ పిండి కూడా అందించనున్నట్లు రాష్ట్ర పౌరసరఫరాల మంత్రి నాదెండ్ల మనోహర్ వెల్లడించారు. ఈ రెండు సరకులను నవంబరునుంచే కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా ఇస్తున్నామని, జనవరి నుంచి రాష్ట్రవ్యాప్తంగా అందించేందుకు కేంద్ర ఆహార, ప్రజాపంపిణీ వ్యవహారాల మంత్రి ప్రహ్లాద్ జోషి అంగీకరించారని చెప్పారు.ఈ మేరకు మంత్రి కార్యాలయం విడుదలచేసిన ప్రకటనలో రాష్ట్రంలో ప్రస్తుతం ఎఫ్‌సిఐకు కేవలం 7 కోట్ల 87 లక్షల మెట్రిక్ టన్నుల స్టోరేజ్ సామర్థం మాత్రమే ఉందని మనోహర్ అన్నారు.అదనంగా 3 లక్షల 87 వేల (3.87 లక్షల) మెట్రిక్ టన్నుల సామర్థ్యాన్ని పెంచాల్సిన అవసరం ఉన్న విషయాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ కేంద్ర మంత్రి ప్రహ్లాద్ జోషి నిన్న ఢిల్లీలో కలిసిన సందర్భంగా..దృష్టికి తీసుకువెళ్లినట్లు తెలిపారు. దీనికి ప్రతిస్పందనగా, పిపిపి మోడ్‌లో సైలోస్ ఏర్పాటుకు కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇచ్చిందని ప్రకటించారు. తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, కోనసీమ, కాకినాడ, కృష్ణా, గుంటూరు జిల్లాల్లో ధాన్యం ఉత్పత్తి అధికంగా ఉండటంతో, వీలైనంత త్వరలో పిపిపి మోడ్‌లో ఆధునిక సైలోస్ ఏర్పాటు చేసేందుకు విధివిధానాలు రూపొందిస్తున్నట్లు వెల్లడించారు. రాష్ట్రంలో తరచూ ఎదురయ్యే నిర్విరామ వర్షాలతో రైతులు పడుతున్న ఇబ్బందులు చర్చలో వచ్చినప్పుడు, డ్రైయర్లు, రైస్ మిల్స్, సమగ్ర నిల్వ సదుపాయాలతోకూడిన ఇంటిగ్రేటెడ్ కాంప్లెక్స్‌ల రూపంలో సైలోస్ ఏర్పాటు చేస్తే పూర్తి స్థాయి సహకారం అందిస్తానని కేంద్ర మంత్రి హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం

>> పుస్తకాలకు సంబంధించి 1,97,915 ఫిర్యాదులు వచ్చాయని సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ నేచర్, క్లాసిఫికేషన్ సంబంధిత వివాదాల దరఖాస్తులు 1,00,835, రీసర్వే అనంతరం భూమి తగ్గిందని వచ్చిన పీజీఆర్‌ఎస్ దరఖాస్తులు 1,00,295, జాయింట్ ఎల్‌పీఎంలపై 2,40,479 ఫిర్యాదులు నమోదైనట్టు వివరించారు.

**రీసర్వే పురోగతిపై ప్రతీ నెలా నివేదిక**

ప్రస్తుతం 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, ఇంకా 10,123 గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే 2027 డిసెంబరు నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సిఎం ఆదేశించారు. ప్రతీ నెలా రీసర్వే పురోగతిపై నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. జాయింట్ లాండ్ పార్సెల్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఇసి జారీ చేయడం సులభమవుతుందని సిఎం అన్నారు. అలాగే 22ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సిఎం సూచించారు. 22ఏ ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవని సూచించారు. డిస్ప్యూటెడ్ ల్యాండ్స్‌గా పరిగణించడం, వాటిని తొలగించడం వంటి అధికారం ఇన్నాళ్లూ జాయింట్ కలెక్టర్‌కు ఉండగా... ఇకపై డిస్ప్యూటెడ్ ల్యాండ్స్ పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. చుక్కల భూములను 22ఏ జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. 1999 వరకూ ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు కూడా 22ఏ జాబితా నుంచి తొలిగించాలన్నారు. బంజరు భూములు 1954కంటే ముందు సేల్ డీడ్స్ రిజిస్టర్ ఆఫ్ హోల్డింగ్స్‌ను 22ఏ నుంచి తొలగించాలని చెప్పారు.

**రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యం**

మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములు మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాల్ని 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయండి. అలాగే ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి. అలాగే...10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధృవపత్రం ఇవ్వాలి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యంగా పెట్టుకున్నాం. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్ గ్రేడ్ చేయండి, అని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

# వారం - వర్జ్యం

10-12-2025, బుధవారం
శ్రీ విశ్వావసు నామ సంవత్సరం,
మార్గశిరమాసం, దక్షిణాయణం
హేమంత ఋతువు, కృష్ణపక్షం
షష్ఠి మ.1.52
మఖ, రా.2.47, జ్యేష్ఠ కార్తె
వర్జ్యం : ఉ.11.10-12.51
దు.ఉ.11.39-12.24
రాహుకాలం - మ.12.00-1.30

# వార్తాఫలం

**మేషం :** పండితులు, ప్రముఖులను కలుస్తారు. ఆర్థిక లావాదేవీలు అంతంత మాత్రంగా వుంటాయి. పాతమిత్రులను కలుసుకొని ఆనందంగా గడుపుతారు.

**వృషభం:** చేపట్టి పనులు కొన్ని పూర్తి కాగలవు. దీర్ఘకాలిక సమస్యలు పరిష్కారమవుతాయి. విజయ బాటలో పయనిస్తున్నట్లుగా పరిస్థితులు కనిపిస్తాయి.

**మిథునం:** సహెూద్యోగులతో అకారణంగా విరోధాలు ఏర్పడవచ్చు. క్రయ విక్రయాలలో కొంత మెలకువ అవసరం. వస్త్ర లాభం.

**కర్కాటకం :** సంఘసేవా కార్యక్రమాలలో చురుకుగా పాల్గొంటారు. దేవాలయ సందర్శనం చేసుకుంటారు.

**సింహం:** సంతాన పురోభివృద్ధి బాగుంటుంది. మీ శక్తి సామర్థ్యాలు వెలుగులోనికి రాగలవు. స్థిరాస్తి విలువ పెరుగుతుంది

**కన్య:** కుటుంబ సమస్యలు పరిష్కారం కాగలవు. వృత్తి, ఉద్యోగాలలో సానుకూలమైన మార్పులు ఉంటాయి. గృహ నిర్మాణ యత్నాలు సాగిస్తారు.

**తుల:** షేర్లు, భూములు క్రయ విక్రయాలలో ఆశించిన లాభాలు అందుతాయి. శుభకార్యాలలో చురుకుగా పాల్గొంటారు. ధనలాభం కలదు.

**వృశ్చికం:** రాజకీయ, సాంకేతిక రంగాలలోని వారికి అనుకూలంగా వుంటుంది. స్థలాలు కొనుగోలు చేస్తారు. వాహనయోగం.

**ధనుస్సు:** సమాధానం లేని, పరిష్కారం కాని విషయాలలో నిబ్బరతతో వ్యవహరించి ప్రతిష్ఠను కాపాడుకుంటారు.ప్రయాణాలు లాభిస్తాయి.

**మకరం:** ముక్కుసూటితనం కన్నా లౌక్యంగా వ్యవహరించడం వలన గొప్ప కార్యక్రమాలను సులువుగా సాధిస్తారు.స్థిరాస్తి విలువ పెరుగుతుంది.

**కుంభం:** చాలామందికి మీ నుండి మౌనమే సమాధాన మౌతుంది. సోదరుల నుండి ధనలాభం. బాధ్యతలు సక్రమంగా నెరవేరుస్తారు.

**మీనం :** మంచితనంతో సమయస్ఫూర్తితో అభివృద్ధికి అవసరమైన వనరులు సమకూర్చుకుంటారు. వివాదాలకు దూరంగా వుండండి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# లైంగిక వేధింపుల కేసు: జాతీయ సంస్కృత వర్సిటీ ప్రొఫెసర్లు అరెస్ట్

**తిరుపతి,డిసెంబరు 9, ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో బిఎడ్ మొదటిసంవత్సరం విద్యార్థిని(27)పై లైంగిక వేధింపుల కేసులో తిరుపతి పోలీసులు బాధ్యులైన ఇద్దరు ప్రొఫెసర్లను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై సిఎం చంద్రబాబునాయుడు, హోంమంత్రి అనిత ఆగ్రహం వ్యక్తం చేయడంతో స్వయంగా తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు రంగంలోకి దిగి చర్యలకు ఉపక్రమించారు. ఈ నేపథ్యంలో తిరుపతి సిఐ మురళీమోహన్, ఇద్దరు మహిళ ఎస్‌ఐలను ఒడిశాకు పంపారు. మంగళవారం ఉదయంనుండి బాధిత విద్యార్థిని పూర్తిస్థాయిలో విచారణ చేసి వీడియోరికార్డు చేశారు. బాధితురాలి ఫిర్యాదు, వెల్లడించిన ఆధారాలతో సాయంత్రానికి తిరుపతిలో వెస్ట్ పోలీసులు బాధ్యులైన ఇద్దరు డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎడ్యుకేషన్ విభాగం ప్రొఫెసర్లు ఆచార్య లక్ష్మణ్‌కుమార్, ఆచార్య శేఖర్‌రెడ్డిలను అరెస్ట్ చేశారు. ఈ ఘటనపై ఇప్పటికే తిరుపతి పోలీసులు 75(1), 77, 79, 351(2), రెడ్‌విత్ 3(5) బిఎన్‌ఎస్ ప్రకారం 183/2025 కేసు నమోదుచేశారు. ఈ కేసు దర్యాప్తుచేసి ముద్దాయిలుగా ఉన్న ఆ ఇద్దరు ప్రొఫెసర్లను మంగళవారం అరెస్ట్ చేశారు. విద్యార్థినులు, మహిళల భద్రతలో రాజీలేదని, మహిళల భద్రతకు తిరుపతి పోలీసులు కట్టుబడిఉంటారని తెలిపారు.

# పరకామణి కేసులో మళ్లీ హైకోర్టు మెట్టెక్కిన సిఐడి!



### - లోక్‌అదాలత్‌లో రాజీ వ్యవహారంపై అదనపు నివేదిక అందజేత

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల పరకామణిలో 92 అమెరికన్ డాలర్ల చోరీ కేసు వ్యవహారంలో కేసును లోక్ అదాలత్‌లో రాజీ చేసుకోవడంపై సిఐడి అధికారులు అదనపు నివేదికను హైకోర్టుకు ఇచ్చింది. మరో రెండు సెల్డ్ సీల్డ్ కవర్లో రిజిస్ట్రార్ జ్యుడీషియల్‌కు సమర్పించాలని సిఐడిని హైకోర్టు ఆదేశించడంతో లోక్‌అదాలత్ అవార్డ్ ఎంతవరకు చట్టబద్ధత ఉందనేది తేల్చేందుకు విచారణ చేపట్టిన ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం పరిశీలన నిమిత్తం నివేదికలు వారి ముందు ఉంచాలని రిజిస్ట్రీకి న్యాయస్థానం స్పష్టంచేసింది. అదనపు నివేదికను పరిశీలించి తగిన ఉత్తర్వులు జారీ చేయ నుంది కాగా ఈ కేసు విచారణ (నేడు)బుధవారంకు వాయిదా వేసింది. దీంతో పరకామణి చోరీ కేసులో మళ్లీ కీలక పరిణామం చోటుచేసుకుంది. మరో నివేదికను హైకోర్టుకు సమర్పించడంతో నేడు ఏం జరగనుందనేది. తదుపరి ఆదేశాలు ఎలా ఉండబోతాయనేది హాట్‌టాపిక్‌గా మారింది. ఇప్పటికే 2023 ఏప్రిల్ 29వతేదీ పరకామణి విధుల్లో ఉన్న గుమస్తా రవికుమార్ 92అమెరికన్ డాలర్లు అపహరించిన విజిలెన్స్ పట్టుబడిన విషయం విదితమే. ఈ కేసులో తదుపరి తిరుమల పోలీసులు చట్టపరంగా వ్యవహరించకపోవడం, కోర్టుకుచేరినా రాజీచేయడం అంతా పెద్ద తతంగమనేది ఆరోపణలు. 92అమెరికన్ డాలర్ల చోరీకేసే 14కోట్ల రూపాయలు ఆస్తులు టిటిడికి గిఫ్ట్‌డీడ్‌గా ఇవ్వడంవెనుక మతలబే దాగివుందనేది కూడా వెల్లువెత్తిన విమర్శలు. ఆయితే ఇటీవల నిందితుడు రవికుమార్ చోరీకి సంబంధించి, చేసిన పెద్ద తప్పిదంపై మహాపాపంగా అభివర్ణించ డాడు. అంతేకాక ఈ వ్యవహారంలో ఎవరికి ఎలాంటి పైసా కూడా ఇవ్వలేదని ఆయన వీడియోరూపంలో వెల్లడించాడు. తొలిసారి దొంగతనం చేశానంటూ కూడా పేర్కొనడం విశేషం. మరో ఇప్పటికే ఈ చోరీ కేసు వ్యవహారంలోమాజీ టిటిడి ఛైర్మన్లు వైవి సుబ్బారెడ్డి, భూమన కరుణాకర్‌రెడ్డి, మాజీ ఇఒ ఏవి ధర్మారెడ్డి, మాజీ సివిఎస్ఒ నరసింహ కిశోర్, మాజీ విజిఒ గిరిధర్, ఏవిఎస్ఒలను పూర్తి వివరాలతో లోతుగా విచారణ చేపట్టి రికార్డు చేశారు. ఈ నివేదికలు ఇప్పటికే హైకోర్టుకు అందజేశారు. మరి నేడు ఎలాంటి తీర్పు,ఆదేశాలు న్యాయస్థానం వెలువడిస్తుం దనేది మాత్రం టిటిడిలో ఉత్కంఠగా మారింది. కాగా ఇప్పటికే ఈకేసులో సమగ్రంగా నవంబర్ 6వతేదీ నుండి 26రోజులపాటు సిఐడి డిజి రవిశంకర్అయ్యన్నార్ మరికొందరు అధికారుల బృందం అన్ని కోణాల్లో 40మందివరకు సాక్షులను, అధికారులను, మాజీ ఛైర్మన్లను, ఫిర్యాదిదారులను,నిందితుడ్ని పలు కోణాల్లో విచారణ చేసి రాబట్టిన వివరాలను రికార్డుచేసి 156పేజీల నివేదికలను ఈనెల 2వతేదీ న్యాయమూర్తి ముందు ఉంచిన విషయం విదితమే. పలువురినివిచారణ చేసింది. భక్తులు కానుకలుగా సమర్పించి లెక్కించే పరకామణిభవనం నుండి అమెరికన్ డాలర్ల చోరీ కేసులో లోక్‌అదాలత్‌తో రాజీ కుదుర్చు కోవడం చిన్నవిషయమేమీ కాదని హైకోర్టు డివిజన్ బెంచ్ కీలక వ్యాఖ్యలు చేసింది.

# తిరుమల సమాచారం

## భక్తుల అభిప్రాయాలకు గౌరవం

### - క్యూఆర్‌కోడ్‌తో మొబైల్‌స్కాన్ చేసి చెప్పొచ్చు



**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** రోజూ లక్షమందివరకు వస్తున్న భక్తులకు సేవలను మరింత మెరుగుపరచడానికి ఉద్దేశించి విలువైన అభిప్రాయాలను భక్తుల నుండే టిటిడి సేకరిస్తోంది. వివిధ రకాల అభిప్రాయసేకరణ సర్వేలను టిటిడి ప్రారంభించింది. శ్రీవారిసేవకులు ఆలయం ముందు, ఆలయంపరిసరాల్లో, అన్నప్రసాదం కాంప్లెక్స్,లడ్డూకాంప్లెక్స్, సిఆర్ఒ తదితర ప్రాంతాల్లో ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరించి మరింత మెరుగైనసేవలందించేందుకు సిఎం చంద్రబాబునాయుడు పిలుపుమేరకు టిటిడి ఐవిఆర్ఎస్,వాట్సాప్,శ్రీవారిసేవకులద్వారా భక్తుల నుండి ఎప్పటికప్పుడు అభిప్రాయాలు సేకరిస్తోంది. టిటిడి సాంకేతికంగా నిఘా పెట్టింది. తిరుమలలో వసతి సౌకర్యం ఎలా ఉంది...స్వామివారి దర్శనం బాగా జరిగిందా అనే ప్రశ్నలు శ్రీవారిసేవకులు భక్తులను అడిగి వారినుండి అభిప్రాయం సేకరిస్తున్నారు. ఈ ఫీడ్‌బ్యాక్‌ను టిటిడి ఐటి విభాగానికి చేరవేస్తే ఏదేని తీవ్ర సమస్యలు ఉంటే అక్కడ నుండి అధికారులకు అందుతుంది. క్షేత్రస్థాయిలో ఇఒ,అదనపు ఇఒ చేపట్టాల్సిన మార్పులు, మరింత మెరుగైన సౌకర్యాలు కల్పించేందుకు కార్యాచరణ అమలుచేస్తారు. కొండకు చేరుకున్న భక్తులు తొలుత వసతి కోసం, ఆ తరువాత స్వామివారి దర్శనం కోసం క్యూలైన్లలో నిరీక్షించే సమయంలో ఎదురయ్యే సమస్యలు, సౌలభ్యంగా ఉన్న సేవలు విధానం ప్రశ్నల రూపంలో శ్రీవారిసేవకులకు తెలియజేసే వీలుకలిగింది. లడ్డూప్రసాదాల నాణ్యత,రుచి, తరిగొండవెంగమాంబ అన్నప్రసాదంలో అన్నప్రసాదాలు వడ్డన, ఇంకా మార్పులు తదితర అంశాలపై సూచనలు,సలహాలు తీసుకుంటూన్నారు. భక్తులు కూడా నిర్మొహమాటంగా తమ అభిప్రాయాలు వెల్లడించే అవకాశం కలిగింది. ఐవిఆర్ఎస్, వాట్సాప్, ఈ సర్వే ,శ్రీవారిసేవకులద్వారా అభిప్రాయ సేకరణ తీసుకోవడమేగాక 17అంశాలపై భక్తులు తమ అభిప్రాయాలు చెప్పడానికి వీలుగా క్యూఆర్ కోడ్ స్కానింగ్ కోసం ఓ యాప్‌ను అందుబాటులోకి తీసుకువచ్చారు. ఈ కోడ్‌యాప్‌ను తిరుమలకొండపై ప్రధాన కూడళ్ళలో, వసతికల్పన విచారణ కార్యాలయాల వద్ద ఏర్పాటుచేశారు. భక్తులు ఈ విధానంలో అభిప్రాయాలు, ఫిర్యాదులు,సలహాలు ఇస్తే టిటిడి ఉద్యోగులు, అధికారుల్లో బాధ్యతను పెంపొందించే విధంగా మారింది. ఇలా ప్రతిరోజూ తిరుమలకు వచ్చిన భక్తుల ద్వారా అభిప్రాయాలు తీసుకుని ఏ విభాగంలోనైనా లోటుపాట్లు,మార్పులు చేపట్టే విషయంలో చర్యలు తీసుకునే వెసలూబాటు కలిగింది.

## ప్రజలందరూ సంతోషంగాఉండాలి : ప్రముఖులు



**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగప్రత్యక్షదైవం తిరుమల శ్రీవేంకటేశ్వం స్వామి ఆశీస్సులతో ప్రజలందరూ సంతోషంగా ఉండాలని ప్రముఖులు కోరుకున్నారు. తిరుమలలో భక్తులకు సౌకర్యాలు బావున్నాయని తెలిపారు. మంగళవారం ఉదయం ఆర్టీసి ఛైర్మన్ కొనకళ్ళ సత్యనారాయణ, ఎంఎల్ఎ రమేశ్‌బాబు, తమిళ నటుడు విక్రమ్‌ప్రభు వేర్వేరుగా ఆలయంలోనికి చేరుకుని శ్రీవారిని దర్శించుకున్నారు. ఆలయ అధికారులు స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

## వైకుంఠ ఏకాదశి ట్రాఫిక్‌పై ప్రత్యేక దృష్టి :ఎస్పీ

**తిరుమల,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** రానున్న 30,31తేదీల్లో వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో భక్తుల రద్దీ ఎక్కువగా ఉంటుందని, అన్నిచోట్ల క్యూలైన్ల నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, ట్రాఫిక్ పై ప్రత్యేక దృష్టి పెట్టాలనితిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు సూచించారు. ముఖ్యంగా వైకుంఠమ్ క్యూకాంప్లెక్స్‌లు, క్యూలైన్లు, అన్నప్రసాదాల వితరణ, లడ్డూకౌంటర్ల వద్ద భద్రతపై టిటిడి విజిలెన్స్‌తో కలసి సమీక్షించారు. మంగళవారం సాయంత్రం అన్నమయ్యభవనంలో ఆయన సమీక్షించి తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమన్వయంగా వ్యవహరించాలన్నారు.వాహనాల పార్కింగ్ , భక్తులను అనుమతించే విషయాలపై సివిఎస్ఒ మురళీకృష్ణ, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్‌తో కలసి పరిశీలించారు.

# విద్యుత్ సమస్యపై రైతుల ఆగ్రహం

### కర్నూలు, గుంటూరు జాతీయ రహదారిపై నిరసన

**ఆత్మకూరు డిసెంబర్ 9 ప్రభాతవార్త;** మండల పరిధిలోని కరివేన గ్రామంలో విద్యుత్ సరఫరా సమస్యలు తీవ్రరూపం దాల్చాయి.రైతులకు విద్యుత్‌ను సమయానికి ఇవ్వకపోవడంతో పాటు తరచూ నిలిపివేయడం రైతులను, గ్రామస్తులను తీవ్రస్థాయిలో ఆందోళనకు గురిచేసింది. నేషనల్ హైవే ఎన్‌హెచ్ 340ది పై మంగళవారం గ్రామస్తులు రైతులతో కలిసి నేషనల్ హైవే రోడ్డుపై బైఠాయిస్తూ వాహనాలను నిలిపివేసి నిరసన తెలిపారు. నేషనల్ హైవేపై బైఠాయించడంతో వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది.రైతులు మాట్లాడుతూ విద్యుత్ సమస్యల గురించి తెలుసుకునేందుకు ఎప్పుడైనా కార్యాలయానికి వెళితే సిబ్బంది అందుబాటులో లేకపోవడం సమస్యను ఎవరూ పట్టించుకోకపోవడం తమకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంటల సాగుకు విద్యుత్ కీలకమైందని ఇలా అనిశ్చితంగా విద్యుత్ నిలిపివేయడం వల్ల నష్టాలు ఎదురవుతున్నాయని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతుల ఆకస్మిక నిరసనతో హైవేపై వాహనాల రాకపోకలకు అంతరాయం కలిగింది.విద్యుత్ సమస్యలను వెంటనే పరిష్కరించాలని, గ్రామంలో సిబ్బంది అందుబాటును నిర్ధారించాలని రైతులు డిమాండ్ చేస్తూ నిరసన తెలుపుతున్న విషయాన్ని ఆత్మకూరు అర్బన్ సీఐ రాము వెంటనే అక్కడికి చేరుకొని విద్యుత్ శాఖ అధికారులతో సీఐ తమ చరవాణి ద్వారా రైతుల ముందు మాట్లాడడంతో సమస్య సర్దుమనిగింది గ్రామ రైతులు విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యంతో నిరసన చేపట్టడం దాదాపు గంటసేపు భారీ ట్రాఫిక్ జామ్ తో విద్యార్థినీలు విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగులు రోడ్డుపైనే సమయం కోసం ఎదురుచూస్తూ అక్కడే నిలిచిపోయారు సిఐ రాము జోక్యంతో వెంటనే ట్రాఫిక్ జామ్ నియంత్రణ చేసి ఉద్యోగులకు విద్యార్థులకు రైతులకు ఊరట కల్పించారు ఏవైనా సమస్యలు ఉంటే రైతులు ప్రజలు ఆ సంబంధించిన కార్యాలయాల వద్ద అధికారులకు వినతి పత్రం అందించే విధంగా ప్రజలు ముందుండాలని సిఐ రాము తెలిపారు.

# భూ వివాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

### రెవెన్యూమంత్రి అనగాని సత్యప్రసాద్



**సచివాలయం,డిసెంబర్ 09,ప్రభాతవార్త :** ఎటువంటి భూవివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను తీర్చిదిద్దేందుకు అవసరమైన అన్ని చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ,స్టాంపులు,రిజిస్ట్రేషన్ శాఖామంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు.మంగళవారం రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు.ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రెవెన్యూశాఖపై సమీక్షా సమావేశం జరిగిందని,ఈ సమీక్షలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు.కృత్రిమ మేధ సహకారంతో రెవెన్యూశాఖలో జీరో ఎర్రర్ ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు.ఏడాదిన్నర కాలంలో 7,600గ్రామాల్లో రీసర్వే పూర్తి చేశామన్నారు.రీ సర్వే 2.0ను 2027జనవరి నాటికి పూర్తిచేయాలని నిర్ణయించామన్నారు.గతంలో ఆటో మ్యూటేషన్ లో చాలా ఇబ్బందులు తలెత్తేవని కానీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాల మేరకు గ్రామీణ ప్రాంతాల్లో 1.74లక్షల ఆటో మ్యూటేషన్ నమోదైనట్లు తెలిపారు.భూమి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆన్‌లైన్‌లో ఆటోమ్యూటేషన్ జరిగి ఆయా డాక్యుమెంట్స్ రిజస్టర్ పోస్టులో సదరు భూ యజమానికి చేరే విధంగా కార్యాచరణ రూపకల్ప చేశామన్నారు. ప్రత్యేకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని 26జిల్లాల్లో ఖాళీగా ఉన్న జేసి పోస్టులను వారం రోజుల్లో భర్తి చేయనున్నామన్నారు.ఫ్రీహోల్డ్ భూములు రాష్ట్రంలో 36లక్షల ఎకరాలు ఉండాలని,అయితే నేడు లెక్కలోకి వస్తుంది కేవం 11లక్షల ఎకరాలు మాత్రమే అని అన్నారు.కుల ధృవీకరణ పత్రాలు ఆధార్‌తో అనుసంధానం చేస్తున్నామన్నారు.2.77కోట్ల కులధృవీకరణ పత్రాలు ఇప్పటి వరకు జారీ చేయడం జరిగిందన్నారు.పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 86శాతం పరిష్కరించామని,మిగిలిన 14శాతం త్వరలో పరిష్కరిస్తామన్నారు.ప్రతి గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్నామన్నారు.ఈనాం భూముల పరిష్కారానికి రెవెన్యూ,ఎండోమెంట్ శాఖలు సమన్వయంతో పనిచేసి 45రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని ఆదేశించామని మంత్రి అనగాని సత్యప్రసాద్ తెలిపారు.భూ యజమానులందరూ జాయింట్ ఎల్పీఎమ్‌లను వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని ఆయన కోరారు.రాష్ట్రంలో 2లక్షల జాయింట్ ఎల్పీఎమ్ఎస్‌లు ఉన్నాయని,వారిలో అవగాహన పెంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

# సంస్కృత వర్సిటీలో కీచక పర్వంపై మహిళా కమిషన్ సీరియస్

### - తిరుపతి ఎస్పీతో మాట్లాడిన కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ

### - ఐసిసి కమిటీ నివేదికపై క్షేత్రస్థాయి పరిశీలనకు కమిషన్ మెంబర్ కు ఆదేశాలు



**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:**భ తిరుపతి సంస్కృత వర్సిటీలో కీచక పర్వం.. విద్యార్థినిపై ఇద్దరు ప్రొఫెసర్ల అఘాయిత్య ఘటనపై రాష్ట్ర మహిళా కమిషన్ సీరియస్ గా స్పందించింది. ఈమేరకు కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ ఈ విషయం పూర్వాపరాలను తిరుపతి జిల్లా ఎస్పీతో మంగళవారం మాట్లాడి తెలుసుకున్నారు. బీఈడీ చదువుతున్న విద్యార్థినిపై ఓ అసిస్టెంట్ ప్రొఫెసర్ లైంగికదాడికి పాల్పడగా, మరో ప్రొఫెసర్ ఆ దృశ్యాలను వీడియో తీసి వేధించిన ఘటన తీవ్ర కలకలం రేపుతోంది. ఈ దాడిలో బాధితురాలు గర్భం దాల్చడంతో విషయం బయటపడింది.వర్సిటీ అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ లక్ష్మణకుమార్ కొంతకాలంగా మొదటి సంవత్సరం విద్యార్థినిపై లైంగిక దాడికి పాల్పడుతూ ఏకాంతంగా ఉన్న దృశ్యాలను మరో అసిస్టెంట్ ప్రొఫెసర్ శేఖర్‌రెడ్డి తన ఫోన్‌లో చిత్రీకరించారని.. అనంతరం ఆ వీడియోను చూపించి, బాధితురాలిని బ్లాక్‌మెయిల్ చేస్తూ లైంగికంగా వేధించేందుకు ప్రయత్నించినట్లు ఆరోపణలు వెలుగులోకొచ్చిన సంగతి తెలిసిందే. దీనిపై మహిళా కమిషన్ ఛైర్ పర్సన్ డాక్టర్ రాయపాటి శైలజ కేసు ప్రాథమిక దర్యాప్తు వివరాలపై ఇప్పటికే తిరుపతి జిల్లా ఐసీడీఎస్ అధికారులకు ఆదేశాలిచ్చారు. తాజాగా ఆమె ఎస్పీతో మాట్లాడి ఈ ఘటనపై ప్రత్యేక దృష్టి సారించి నేరానికి పాల్పడిన కీచకులపై కఠిన చర్యలు చేపట్టాలని.. కేసులో ఉన్న వారిని తక్షణమే అరెస్టు చేయాలని ఆదేశించారు. బాధితురాలు పది రోజుల క్రితమే వర్సిటీ వీసీ కృష్ణమూర్తికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు అందించడంపై చేపట్టిన చర్యలను, వర్శిటీలో అంతర్గత ఫిర్యాదుల కమిటీ (ఐసీసీ) పై క్షేత్రస్థాయిలో పరిశీలన చేసి నివేదిక పంపాలని మహిళా కమిషన్ సభ్యురాలు రుకియాబేగంకు ఛైర్ పర్సన్ రాయపాటి శైలజ ఆదేశాలిచ్చారు.

# విద్యార్థిని లైంగిక వేధింపుల కేసులో బాధితురాలిని విచారణ చేసిన పోలీసులు

**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుపతిలోని జాతీయ సంస్కృత విశ్వవిద్యాలయంలో ఆచార్య లక్ష్మణ్‌కుమార్ మొదటి సంవత్సరం విద్యార్థినిపై పలుమార్లు లైంగికంగా వేధించినట్లు తిరుపతి పోలీసులు వివరాలు సేకరించారు. విద్యార్థినిపై ప్రొఫెసర్ లైంగిక వేధింపులతో మరో ప్రొఫెసర్ శేఖర్‌రెడ్డివద్ద ఆధారాలు ఉన్నాయని లైంగికంగా వేధించడంతో విద్యార్థిని ఒడిశాకు వెళ్ళిపోయిన విషయం విదితమే. ఆలస్యంగావెలుగుచూసిన ఈ ఘటనతో తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తదుపరి ఈ ఘటనపై వెస్ట్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాష్ట్రప్రభుత్వం కూడా తీవ్రంగా పరిగణించడంతో హోంమంత్రి అనిత ఆరా తీశారు.తిరుపతి డిఎస్పీ భక్తవత్సలం నేతృత్వంలో ఇద్దరు మహిళ ఎస్ఐలున్న ఓ బృందాన్ని ఒడిశాకు పంపి జార్ఖపూర్‌లోని బాధిత విద్యార్థిని కలిశారు. మంగళవారం విద్యార్థినితో మాట్లాడిన పోలీసులకు షాక్‌తగిలేలా ఆశ్చర్యం కలిగించే విషయాలు వెల్లడించిందని తెలిసింది. యువతి నుండి పోలీసులు వీడియో స్టేట్‌మెంట్ రికార్డు చేశారు. వాంగ్మూలంలో కీలక విషయాలు వెల్లడించిన బాధితురాలు. ఆచార్య లక్ష్మణ్‌కుమార్ పలు మార్లు లైంగికంగా వేధించినట్లు విద్యార్థిని వెల్లడించింది. ఆచార్య శేఖర్‌రెడ్డివద్ద ఇద్దరి వీడియో ఉందని మరింతగా లైంగికంగా వేధించాడని బాధితురాలు తెలిపింది.అయితే ప్రొఫెసర్ శేఖర్‌రెడ్డి తనతో ఎప్పుడూ మాట్లాడలేదని విద్యార్థిని పోలీసులకు వాంగ్మూలం ఇచ్చిందని తెలిసింది. బాధితురాలి వాంగ్మూలం ఆధారంగా తిరుపతిలో పోలీసులు ఆ ఇద్దరు ప్రొఫెసర్లను అరెస్ట్ చేసే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. దీనిపై ప్రభుత్వం సీరియస్ కావడంతో పోలీసులు తీవ్రంగా స్పందించారు.

# కల్తీనెయ్యిపై బోర్డుకు చెప్పినా వినిపించుకోలేదు!

### - కొనుగోళ్ల కమిటీ నిర్ణయంతోనే నిరంతరంగా సరఫరా

**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** తిరుమల లడ్డూల తయారీకి కల్తీనెయ్యిసరఫరా జరుగుతోందని గతంలోనే టిటిడి బోర్డు పెద్దలకు, కొనుగోళ్ళకమిటీకి తెలిపినా పట్టించుకోలేదని, నిరంతరంగా సరఫరా చేశారని మాజీ జిఎం సుబ్రమణ్యం, కాంట్రాక్టర్ అజయ్‌సుగంధి వాంగ్మూలం ఇచ్చినట్లు తెలిసింది. కల్తీనెయ్యిపై మైసర్ ల్యాబ్‌నివేదికలు అందినా బోర్డు పెద్దగా స్పందించలేదనేది సమాచారం ఇవ్వడం సిట్ అధికారులను విస్మయానికి గురిచేసింది. కల్తీనెయ్యి గురించి గత మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డివరకే పరిమితం చేశారనేది ఇప్పుడు కస్టడీలో నిందితులు వెల్లడించడం విశేషం. 2022లోనే నెయ్యిసరఫరా చేసిన బోలేబాబాడెయిరీ, ఆర్గానిక్ డెయిరీ,ప్రీమియర్ అగ్రిఫుడ్స్‌డెయిరీల నెయ్యిశాంపిల్స్‌ల్యాబ్‌కు పంపినా కల్తీనెయ్యి ఆగలేదని సమాచారం ఇవ్వడం సంచలనంగా మారింది. అజయ్‌కుమార్‌సుగంధ్ కల్తీనెయ్యిపై తనకేమీ తెలియదనే సమాచారం ఇచ్చారనేది తెలిసింది. మరీ మాజీ జిఎం సుబ్రమణ్యం మాత్రం మొత్తంవిషయాలు బోర్డుకు తెలుసని, అధికారులు కేవలం నిమిత్తమాత్రులమేననేది వెల్లడించినట్లు సమాచారం. మరీ ఈ ఇద్దరు నిందితులు కస్టడీ విచారణ అనంతరం సాయంత్రం ఈస్టుపోలీస్‌స్టేషన్‌కు తరలించారు. 12వతేదీ వరకు వీరి విచారణ చేసిన తరువాత మళ్ళీ మాజీలను పిలిచి అరెస్ట్‌చేసే అవకాశాలే ఎక్కువగా ఉన్నట్లు చర్చ మొదలైంది. మాజీ ఛైర్మన్ వైవి సుబ్బారెడ్డి పిఏ చిన్నఅప్పన్నను కస్టడీలో విచారణ చేసి కీలక విషయాలు రాబట్టిన విషయం విదితమే.

# ఎర్రచందనం స్మగ్లర్లు అరెస్ట్ - కారు స్వాధీనం

**తిరుపతి,డిసెంబర్ 9ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలం నుండి అక్రమంగా ఎర్రచందనం దుంగలను తరలిస్తున్న కారును అటవీశాఖ టాస్క్‌ఫోర్స్ అధికారులు పట్టుకున్నారు. కారులో ఇద్దరు స్మగర్లను అరెస్ట్‌చేసి ఎనిమిది ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ చీఫ్ లంకెల సుబ్బరాయుడు తెలిపారు. అందిన సమాచారంతో టాస్క్‌ఫోర్స్ ఎస్పీ పి.శ్రీనివాస్ ఆధ్వర్యంలో అదనపు ఎస్పీ జె.కులశేఖర్ పర్యవేక్షణలో టాస్క్‌ఫోర్స్ డిఎస్పీ ఎండి షరీఫ్ ,ఆర్ఐ సాయిగిరధర్,సిబ్బందిమామండూరు వద్ద తనిఖీల్లో అక్రమరవాణ బయటపడింది. ఇద్దరు స్మగ్లర్లను అరెస్ట్‌చేసినట్లు డిఎస్పీ తెలిపారు.

# ప్రపంచ తెలుగు మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావుకు పరిషత్ అధ్యక్షుడు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆహ్వానం



**విజయవాడ,డిసెంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి:** ఆంధ్ర సారస్వత పరిషత్ ఆధ్వర్యాన వచ్చే ఏడాది జనవరి 3 నుంచి 5వ తేదీ వరకూ నిర్వహించే ప్రపంచ తెలుగు మహాసభలకు సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వి శ్రీనివాసరావును పరిషత్ అధ్యక్షులు డాక్టర్ గజల్ శ్రీనివాస్ ఆహ్వానించారు. విజయవాడలోని సిపిఎం రాష్ట్ర కార్యాలయంలో వి శ్రీనివాసరావును కలిసి ఆహ్వాన పత్రికను అందజేశారు. మాతృభాష, తెలుగు సంస్కృతి.ఆచారాలు,తెలుగు ప్రజల సంఘటిత జీవనం తదితరంశాలు కీలకం మూడు రోజుల పాటు ప్రపంచ మహాసభలో ప్రస్తావించడం జరుగుతుందని వివరించారు.తెలుగునెలపై జరిగిన చారిత్రక ఘట్టాలు,ఉద్యమాలు ఇతరంశాలను సభలో చర్చించడం జరుగుతుందన్నారు.సమకాలీనంశాలపై కవిత్వం,గేయం,గజల్ తదితర ప్రక్రియల్లో కవులు,రచయితలు భావవ్యక్తికరణ చేస్తారని తెలిపారు. గుంటూరులోని అమరావతి శ్రీ సత్యసాయి స్పిర్చువల్ సిటీ ప్రాంగణంలోజరిగే కార్యక్రమానికి ఆత్మీయ అతిథిగా హాజరు కావాలని కోరారు.

# భద్రతకు విఘాతం కలిగిస్తే కఠిన చర్యలు

**నెల్లూరు క్రైమ్, డిసెంబర్ 9, ప్రభాతవార్త :** నగరంలోని వేదాయపాలెం, నెల్లూరు రూరల్‌తో పాటు పొదలకూరు రాపూరు పోలీసు స్టేషన్‌లను గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా యస్.పి. అజిత వేజెండ్లతో కలిసి మంగళవారం తనిఖీ చేశారు. పోలీసు స్టేషన్‌ల మ్యాప్‌లను పరిశీలిస్తూ, స్టేషన్స్ పరిధిలో ఉన్న పరిస్థితులు, నేర ప్రాంతాలపై ఆరా తీశారు. పోలీస్ స్టేషన్‌లో ఉన్న పెండింగ్ కేసులు, క్రైమ్ రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో నేరాల నిర్మూలన, శాంతి భద్రతల పరిరక్షణ కోసం కట్టుదిట్టమైన చర్యలు తప్పనిసరి అని స్పష్టం చేశారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చిన ఫిర్యాదుదారులతో స్వయంగా ఐజి మాట్లాడి, వారి సమస్యను తెలుసుకున్నారు. ప్రతి ఫిర్యాదుదారుని మర్యాదపూర్వకంగా పలకరించి, వారి సమస్యలను ఓపిగ్గా విని, పరిష్కరించాలని ఆదేశించారు. జిల్లాలో ఉన్న రౌడీ షీటర్స్, సస్పెక్ట్ షీటర్స్, ల్యాండ్ గ్రాబర్స్‌పై నిరంతరం నిఘా ఉంచాలని, వారి కదలికలపై ఇంటెలిజెన్స్ సేకరించి, లా అండ్ ఆర్డర్‌కు హాని కలిగించే ప్రయత్నాలు ఉంటే వెంటనే గుర్తించి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గంజా సేవించే వారు, అమ్మే వారిపై కఠినంగా కేసులు నమోదు చేసి నెట్‌వర్క్‌ను పూర్తిగా నిరోధించాలని పేర్కొన్నారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న బ్లాక్ స్పాట్‌లను గురించి, రోడ్డు భద్రత నియమాల గురించి వాహనదారులతో పాటు పట్టణ, గ్రామ ప్రజలకు అవగాహన కల్పించాలని ఆదేశించారు. అన్ని పెండింగ్ కేసులను ప్రాధాన్యత క్రమంలో తీసుకుని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ముఖ్యంగా గ్రేవ్ క్రైమ్స్, ప్రాపర్టీ ఆఫెన్స్ కేసులపై వేగవంతంగా విచారణ జరపాలని ఆదేశించారు. దొంగతనం కేసుల్లో కోల్పోయిన సొత్తును త్వరగా రికవరీ చేసి బాధితులకు తిరిగి అందించాలని, రికవరీ రేటు పెరగాలని, దొంగల గ్యాంగ్స్‌పై ప్రత్యేక పర్యవేక్షణ కొనసాగించాలని స్పష్టం చేశారు. సోషల్ మీడియా ద్వారా మహిళలను, వ్యాపారులను, సెలబ్రిటీలను బ్లాక్‌మెయిల్ చేసే వారిపై ప్రత్యేక నిఘా పెట్టాలని సూచించారు.


**MUNICIPAL ADMINISTRATION DEPARTMENT**
**NANDIKOTKUR MUNICIPALITY**
Nandikotkur Municipality, Old Bus stand, Nandikotkur,
Telephone No. 08513-280312., e-mail id: mc.nandikotkur@cdma.gov.in

**E-PROCUREMENT NOTICE**

**E-Tender:**
**Tender Notification No.**
1. Tender Notice No. 05/15th F.C/UPHC/Engg/NDKTR/2025, Dt: 09/12/2025 of Nandikotkur Municipality (2nd Call). **Name of the grant:** 15th F.C. **No. of works:** 01 No. of Work (2nd Call). **Tender Document download Start Date:** Date: 10.12.2025 Time:11:00 A.M. **Tender Document download end date and time:** Date: 29.12.2025 Time: 3:00 P.M. **Last date and time of receipt of Bids :** Date: 29.12.2025 Time: 4:00 P.M. **Date & Time for opening of Technical Bid :** Date: 29.12.2025 Time: 5:00 P.M. E-Tender Website: https://tender.apeprocurement.gov.in. E-Mail ID for Clarifications/Communication: mc.nandikotkur@cdma.gov.in. **Note:** Any addendum/corrigendum/bid clarifications/time extension shall be issued on the website only. No separate press notification shall be issued. **Contact:** No's: 8333903567, 8333903565. Further details can be seen @e-procurement market place at **www.apeprocurement.gov.in**.

**Sd/-(S.Baby), Commissioner Nandikotkur Municipality.**

**ANDHRA PRADESH CAPITAL REGION DEVELOPMENT AUTHORITY (APCRDA)**
Rayapudi, Amaravati-522 237, Andhra Pradesh State.

**E PROCUREMENT SHORT TENDER NOTICE**

APCRDA invites tenders for the following works.

| S.No | NIT Number | Name of the Work |
|---|---|---|
| 1 | 33/MAU61-USI0HB (HEEW)/10/ 2025-HB/2ndCall Dt:09.12.2025 | "Providing Technical Services for carrying out the Operation & Maintenance of Electrical Sub Station (ESS), HT/LT Panels, Associated equipment, DG Sets, Water Treatment Plant (WTP) & Sewerage Treatment Plant (STP) for period of 24 months for AP High Court buildings at Nelapadu, Amaravati" – **Estimated Amount: Rs.62,20,000/-** |
| 2 | MAU61-ADMN0SD (VI)/39/2025-IFR1 Dt:09.12.2025 | "Providing approach road with Granular material (GSB) to CITD, L&T, HPCL, BPCL, GAIL Sites at Nidamarru Village in Amaravathi Capital City - **Estimate Cost Rs. 62.00 Lakhs** |

The bids can be downloaded on AP e-procurement portal from **11.12.2025 to 18.12.2025 up to 14.00 Hrs.** Due date for submission of Bids **18.12.2025 up to 15.00 Hrs,** Technical bid opening **18.12.2025 @ 16.00 Hrs.** For further details please refer to **www.apeprocurement.gov.in** and **www.crda.ap.gov.in**

Sd/- Commissioner, APCRDA, Amaravati

**నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్**
(పూర్వపు ఇండోస్టార్ హోమ్స్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్‌గా తెలిసినది, NHFPLగా ఇటుపై రిఫర్ చేయబడును)
నమోదిత కార్యాలయం : యూనిట్ నం.305, 3వ అంతస్తు, వింగ్ 2/E, కార్పొరేట్ ఎవెన్యూ అంధేరి ఘట్‌కోపర్ లింక్ రోడ్, చాకల, అంధేరి (ఈస్ట్), ముంబై-400093
ఇ-మెయిల్ :- connect@niwashfc.com CIN Number:- U65990MH2016PTC271587 సంప్రదించవలసిన నం:- కాగితశేషోర్-9966111777

NIWAS HOUSING FINANCE

[అనుబంధం-IV-A] స్థిరాస్తుల యొక్క అమ్మకానికి విక్రయ ప్రకటన 8(6) నిబంధనకు ఏర్పాటు చూడండి]

సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) నిబంధనలు, 2002 యొక్క నిబంధన 8(6)కు ఏర్పాటుతో చదువబడే దాని క్రింద స్థిరాస్తుల యొక్క అమ్మకానికి ఇ-వేలం విక్రయ ప్రకటన.
సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ చట్టం 2002 క్రింద NHFPL అధీకృత అధికారిచే ఋణగ్రహీత(లు) నుండి ఋణబకాయి మొత్తం వసూలు కొరకు ఇక్కడ క్రింద పేర్కొనబడిన సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనంలోకి తీసుకొనుట విషయమై సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకంగా ఋణగ్రహీత(లు)కు ఇందుమూలముగా ప్రకటన జారీచేయడమైనది. దిగువ సంతకందారునిచే క్రింద ఇక్కడ వివరించబడిన విధంగా స్థిరాస్తి కొనుగోలు నిమిత్తం మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి Credresolution India pvt Ltd (e Credauction.com వెబ్ పోర్టల్ పైన ఆన్‌లైన్ దాఖలుకు ఆఫర్లు కోరబడుతున్నవి.
సెక్యూర్డ్ ఆస్తులు తిరిగి పొందడానికి సమయ లభ్యతకు సంబంధించి చట్టం యొక్క 13 సెక్షన్ యొక్క ఉప-సెక్షన్ (8) యొక్క ఏర్పాటు విషయం ఋణగ్రహీత దృష్టికి తీసుకురావడమైనది. ఏది ఎక్కడ ఉన్నది అక్కడ అలా, ప్రాతిపదికన ఏది ఎలా ఉన్నది అలా ప్రతిపాదికన అక్కడ ఉన్నది అలా ప్రాతిపదికన, సహాయంపై ఆధారపడకుండా ప్రాతిపదికన సదరు ఆస్తి భౌతికంగా స్వాధీనం చేసుకోబడింది. దాని వివరాలు ఇక్కడ క్రింద పేర్కొనబడిన విధంగా.

| ఋణగ్రహీత(లు) వివరాలు | డిమాండ్ నోటీసు 13(2) యొక్క మొత్తం మరియు తేదీ | రిజర్వ్ ధర బయానా బిడ్ పెంపు మొత్తం | ఇ-వేలం యొక్క తేదీ మరియు సమయం |
|---|---|---|---|
| LNGUN0HL-10230036834 బ్రాంచ్ : గుంటూరు-అరండల్‌పేట్ ఋణగ్రహీత:హరిశంకర్ మురుగు సహ-ఋణగ్రహీత(లు): జ్యోతి మురుగు | 16/01/2025, రూ.8,72,443/- (రూపాయలు ఎనిమిది లక్షల డెబ్బై రెండు వేల నాలుగు వందల నలభై మూడు మాత్రమే) 10-జనవరి-2025 నాటికి తిరిగి చెల్లింపు వరకు ఆపై తదుపరి వడ్డీ మరియు ఛార్జీలతో సహా | రూ.7,97,000/- రూ.79,700/- రూ.10,000/- | 29/12/2025 సమయం : ఉ.10.30గం.నుండి ఉ.12.30గం.కు 5 నిమిషాల యొక్క అపరిమిత పొడిగింపుతో |

ఆస్తి యొక్క వివరణ: గుంటూరు జిల్లా, తెనాలి ఉప-జిల్లా, తెనాలి మునిసిపల్ టౌన్, సర్వే వార్డ్‌నం.1, బ్లాక్ నం.16, కొనసాగింపు ప్లాట్‌లో ఎక 0-18 సెంట్లు కలిగివున్నది. TS నం. 570/2లో ఎక.0-35 సెంట్లు, TS నం. 571లో ఎక. 0-05సెంట్లు, TS నం. 572/1లో ఎక 0-42 సెంట్లు TS నం. 572/2లో ఎక 0-43 సెంట్లు, TS నం. 573/3లో, అవి దగ్గర ఇల్లు 13-17-13, విస్తీర్ణం యొక్క 100చ.గ. యొక్క స్థలం. అందులోని అన్ని ఫిక్చర్లు మరియు ఫిట్టింగ్‌లతో. సరిహద్దులు:- తూర్పు : మునిసిపల్ బజార్, 20-11అ. పడమర: వాసిరెడ్డి రమాదేవికి ఇతరులకు అమ్మబడిన స్థలం. 20-11అ. ఉత్తరం: నిరీక్షిత/రామిరెడ్డి విజయలక్ష్మి యొక్క మిగిలిన స్థలం 43అ. దక్షిణం : గుగ్గులోతు మోతీ బాయ్ స్థలం 43అ.

ఇ-వేలం యొక్క నియమాలు మరియు నిబంధనలు :
1. విక్రయం యొక్క సవివరమైన నియమాలు మరియు నిబంధనలకు దయచేసి www.niwashfc.com పై ఏర్పాటు చేయబడిన లింక్‌కు రిఫర్ చేయండి మరియు మా సేల్స్ & మార్కెటింగ్ మరియు ఇ-వేలం సర్వీస్ ప్రొవైడర్, credauction.com, NHFPL యొక్క వెబ్‌సైట్‌కు.
2. మా పోర్టల్‌పై https://www.niwashfc.com/Auction-Notices లింక్ క్రింద అవన్నీ ప్రచురించబడినవి.
3. కాబోయే బిడ్డర్లు ఇ-వేలానికి సంబంధించి ఏ విచారణకైనా, ఆస్తి యొక్క సమాచారం & తనిఖీ, సపోర్ట్, విధానం మరియు ఆన్‌లైన్ శిక్షణ మా సేల్స్ & మార్కెటింగ్ విభాగం మరియు ఇ-వేలం సర్వీస్ భాగస్వామి యొక్క క్లైంట్ సర్వీస్ డెలివరీ (CSD) విభాగాన్ని సంప్రదించవచ్చును. Credresolution India pvt Ltd, through Tel. No: +91 9137100020 & 9819167197 & E-mail ID: balram@credsolv.com లేదా amit@credolv.com, NHFPL యొక్క అధీకృత అధికారి కాగితంశేషోర్- 9966111777 ద్వారా.
* గమనిక :- NHFPL విక్రయ ప్రకటనను ఋణగ్రహీత(లు) అందరికీ స్పీడ్/రిజిస్టర్డ్ పోస్ట్ ద్వారా జారీ చేస్తున్నారని దయచేసి గమనించ కోరుతున్నాము. ఎవరైనా పార్టీలకు అవి అందని పక్షంలో ఈ విక్రయ ప్రకటన యొక్క ప్రచురణ సర్వీస్ యొక్క పద్ధతికి ప్రత్యామ్నాయంగా పరిగణించబడుతుందని ఇందుమూలముగా ప్రకటించడమైనది.
ప్రదేశం : గుంటూరు, ఆంధ్రప్రదేశ్ సం/- అధీకృత అధికారి
తేదీ : 10.12.2025 నివాస్ హౌసింగ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ తరఫున

స్నేహం నిదానంగా వికసిస్తుంది. నెమ్మదిగా వర్ధిల్లుతుంది. ఒకరినొకరు అర్థం చేసుకోవడం వల్ల త్యాగం చేసుకోవడం వల్ల విస్తరిస్తుంది.

-సిసిరో

# కీచకులను అణచలేమా?

భారతదేశం సంస్కృతి సంప్రదాయాలకు పుట్టినిల్లుగా పదేపదే ఎంతో గొప్పగా చెప్పుకుంటుంటాం. కానీ సమాజంలో పూజనీయులైన మహిళల రక్షణ విషయంలో చెప్పుకోదగిన గౌరవ మర్యాదలతో ప్రవర్తించలేకపోతున్నాం. మహిళా రక్షణ విషయంలో ఎన్నో చట్టాలు తీసుకువచ్చారు. మహిళలపై జరుగుతున్న అత్యాచారాలు, హత్యలు నివారించేందుకు పటిష్టమైన, కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు పాలక పెద్దలు చెప్తూనే ఉంటారు. మరొకపక్క మహిళా సంక్షేమం కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి పథకాల మీద పథకాలు ప్రవేశపెడుతున్నట్లు ప్రచారం పెద్దఎత్తునే జరుగుతున్నది. ఈ ప్రభుత్వం, ఆ ప్రభుత్వం అని కాదు ఎవరు అధికారంలో ఉన్నా ఈ కార్యక్రమాలుజరుగుతూనే ఉన్నాయి. కానీ ఆచరణకు వచ్చేసరికి అవి అంతగా అమలుకు నోచుకోవడం లేదేమోననిపిస్తున్నది. చట్టసభల్లో మహిళా బిల్లు ఏనాడో అటకెక్కించారు. చట్టం తన పని తాను చేసుకుపోతుందని పాలకులు ఎంతగా చెప్తున్నారో ఆ చట్టం తమను ఏమీ చేయలేదనే దీమాతో మహిళలపై నేరాలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. వాస్తవంగా చదువు సంధ్యలు పెరిగేకొద్దీ విజ్ఞానం ఆర్జించే కొద్దీ మనుషుల ప్రవర్తనలో మార్పురావాలి. సభ్యత, సంస్కారం మరింత పెరగాలి. దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమోననిపిస్తున్నది. తాజాగా నిన్న సోమవారం పట్టపగలు ఒక ప్రేమోన్మాది పిచ్చెక్కినట్లు యువతి ఇంటికే వెళ్లి తల్లిదండ్రులు చూస్తుండగానే కత్తితో గొంతు కోసి హత్యచేశాడు. సికింద్రాబాద్ నడిబొడ్డులోని వారాసిగూడ పోలీసుస్టేషన్ పరిధిలో బతుకు తెరువు కోసం నగరానికి వచ్చి జీవనం సాగిస్తున్న నిరుపేద కుటుంబానికి చెందిన ఒక యువతిని వారి దూరపు బంధువుగా చెప్పుకుంటున్న యువకుడు తనను పెళ్లి చేసుకోవాలని బలవంత పెట్టాడు. అయితే ముందుగా ఆమె నిరాకరించకపోయినా ఆ తర్వాత అతని ప్రవర్తన, అలవాట్లను తెలుసుకొని పెళ్లికితిరస్కరించింది. దీంతో కక్షపూనిన ఆ యువకుడు సోమవారం ఉదయం ఇంటికి వచ్చి ఆ యువతిపై దాడి చేశాడు. ఆ సమయంలో యువతి తల్లిదండ్రులు, మరో చెల్లి కూడా అక్కడే ఉంది. తనతోపాటు తెచ్చుకున్న కత్తితో గొంతుకోసి, అక్కడి నుంచి పరారయ్యాడు. దీంతో ఆ తల్లిదండ్రులు కళ్లముందు జరిగిన ఆ సంఘటనతో నిశ్చేష్టులైపోయారు. కళ్లముందే బిడ్డను చంపడంతో కన్నీరు మున్నీరయ్యారు. ఇక నిర్మల్‌లో ఒక టీస్టాల్ నడుపుకుంటున్న మహిళలపై ఒక కిరాతకుడు దారుణంగా కత్తితో పొడిచి చంపాడు. సోమవారం ఉదయం అందరు చూ స్తుండగానే కత్తితో టీస్టాల్ వద్దకు వచ్చి ఆమెను నేరుగా విచక్షణారహితంగా పొడిచాడు. తీవ్రంగా గాయపడిన ఆ మహిళ కుప్పకూలిపోగా అక్కడున్న స్థానికులు భయంతో పారిపోయారు. అయితే యువతి చనిపోయే వరకు ఆ రాక్షసుడు అక్కడే కూర్చొని అదే టీస్టాల్‌లో టీ తాగుతూ కాలం గడిపాడు. పోలీసులు వచ్చి నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. ఇలాంటి సంఘటనలు తరచుగా జరుగుతున్నాయి. పోలీసులన్నా, చట్టాలన్నా భయం సన్న గిల్లిపోతున్నది. ఇక అత్యాచారాల గురించి చెప్పక్కర్లేదు. మొన్న తిరుపతిలోని సంస్కృత విశ్వవిద్యాలయంలో ఒక విద్యార్థినిపై అత్యాచారం జరిగిన సంఘటన విస్తుపోయేలా చేస్తున్నది. అందులో కొందరు అధ్యాపకుల పాత్ర ఉందనే ఆరోపణలు వచ్చాయి. అయితే ఆ యువతి తనకు జరిగిన దారుణాన్ని గూర్చి ఫిర్యాదు చేసిమౌనంగా తన రాష్ట్రానికి వెళ్లిపోయింది. ఈ విషయం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ దృష్టికిపోవడంతో స్పందించి దర్యాప్తునకు ఆదేశించారు. ఆ జిల్లా ఎస్పిని ప్రత్యేకంగా ఈ కేసు దర్యాప్తులో శ్రద్ధ తీసుకోవాల్సిందిగా ఆదేశాలు ఇచ్చారు. ప్రత్యేక టీమ్‌లను ఆ యువతి స్వరాష్ట్రానికి పంపి వివరాలు సేక రిస్తున్నట్లు పోలీసు ఉన్నతవర్గాలు చెబుతున్నాయి. మరొక పక్క ఆ రాష్ట్ర హోంమంత్రి దీనిపై మాట్లాడుతూఎలాంటి పరిస్థితుల్లోనూ అందుకు కారకులైన వారిని వదిలిపెట్టే ప్రసక్తి లేదని స్పష్టం చేసింది. ఇలాంటి సంఘటనలు జరిగినప్పుడు అధికారులు, పాలకులు స్పందించడం, ఆ తర్వాత మరచిపోవడం సాధారణమైపోతున్నది. అందుకే కేసులన్నా, చట్టాలన్నా నేరస్తుల్లో భయం, గౌరవం క్రమేణా సన్నగిల్లుతున్నాయి. ఇలాఎందరో మహిళలు సమస్యలు ఎదుర్కొంటున్నారు. బయటకు చెప్పుకోలేక అటు పోలీసు స్టేషన్ గడప ఎక్కలేక తమలో తాము కృంగిపోతూ ఆత్మహత్యలు చేసుకున్న సంఘటనలు తరుచుగా చోటుచేసుకుంటున్నాయి. తాము పోతే పిల్లలకు దిక్కు ఉండరనే భయాందోళనతో పిల్లలను కూడా చంపి ఆత్మహత్యలకు పాల్పడుతున్న సంఘటనలు జరుగుతున్నాయి. దీనికితోడు కుల, మత, వర్గాలకు అతీతంగా సమాజాన్ని తీర్చిదిద్దే ప్రయత్నం జరుగుతుంటే మరొకపక్క మూర్తీభవించిన మూఢ నమ్మకాలు, కుల వ్యవస్థపై ఉన్న భ్రమలతో నేటికీ కన్న తల్లిదండ్రులు హత్యలకు పాల్పడుతున్నారు. తమ ప్రేమ వివాహానికి పెద్దలు అంగీకరించకపోవడంతో ఆత్మహత్యలకు పాల్పడుతున్నయువతీ యువకులు ఎందరో ఉన్నారు. ఇక ఇలా ప్రేమవివాహం పేరుతో జరుగుతున్న మోసాలు అన్నీఇన్నీ కావు. అత్యాచారాలు, బలత్కారాలు, వెంటపడి వేధించే కీచకులు పెచ్చరిల్లిపోతున్నారు. అలాని పాలకులు ఏం చేయడంలేదని చెప్పడం లేదు. నిర్భయ చట్టంతో వీటిని కొంతవరకైనా నియంత్రించవచ్చని ఆశించారు. కానీ అది నిరాశే అయింది. ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చట్టాలుచేసి చేతులు దులుపుకోకుండా ఆచరణకు త్రికరణ శుద్ధిగా ప్రయత్నించాలి. శిక్షల నుంచి తప్పించుకోలేమనే భయం నేరస్తుల్లో కలిగించాలి. అప్పుడే ఈ పశుప్రవృత్తికి కొంతవరకైనా పగ్గాలు వేయగలుగుతారు.



తనకు నచ్చిన పనిని పెద్ద మూర్ఖుడు కూడా చేయగలడు. కానీ ప్రతి పనిని తమ అభిరుచికి అనుగుణంగా మలచుకొని చేయగలిగేవారు వివేకవంతులు.

స్వామి వివేకానంద



జీవితంలో విజయం సాధించాలి అనుకుంటే మెట్లవైపు చూస్తూ ఉండక, వాటివైపు పయనం సాగించాలి.

తిరుక్కురళ్

# కర్షకుల కష్టాలు తీరేదెప్పుడు?

**దేశ వ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. అన్ని రాజకీయ పార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో స్పష్టతనివ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీఇవ్వాలి. ప్రతిపక్ష పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగుల కిస్తున్న సదుపాయాలను రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రతకల్పించాలి. మూడెకరాలలోపు వ్యవసాయ భూములుగల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగచేయాలి. వ్యవసాయం నిలదొక్కుకోవడానికి ఎం.ఎస్. స్వామినాథన్ సిఫా ర్సులను,సూచనలను అమలు చేయాలి. మనదేశంలో అనేక పంటలు పండుతున్నాయి. పండించిన పంటలకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇతరరంగాల మాదిరిగా వ్యవసాయం చేసే రైతులకు స్వేచ్ఛలేదు. ధరలు నిర్ణయించుకునే హక్కులేదు. ఇలాంటి పరిస్థితులు మారాలి. వ్యవసాయం పట్ల మక్కువ చూపే యువతను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి.**



సుంకవల్లి సత్తిరాజు

సర్వీసు రంగం భారత దేశస్థూల జాతీయోత్పత్తిలో ప్రధాన పాత్ర నిర్వహిస్తున్నది. సర్వీసు రంగంవాటా భారత దేశ జిడిపిలో 54.9శాతంగా ఉంటే, వ్యవసాయ రంగం వాటా 14.4 శాతంగాను,పారిశ్రామికరంగం వాటా 30.7శాతంగాను ఉంది. అయితే భారతదేశం ఈనాటికీ ప్రధానంగా వ్యవసాయరంగం మీదే ఆధారపడి ఉంది. వ్యవసాయ అదాయం తక్కువగా ఉన్నప్పటికీ వ్యవసాయం మీదే ఈనాటికీ అధిక శాతం ప్రజలు ఆధారపడి జీవిస్తున్నారు. ఈ విషయాన్ని దృష్టిలోఉంచుకుని ప్రభుత్వాలు భవిష్య అవసరాలు, ఆహార భద్రతను పరిగణలోకి తీసుకుని, వ్యవసాయ రంగాన్ని ప్రోత్సహించాలి. వ్యవసాయ మంటే నష్టాలకు నెలవుగా, అప్పుల కొలిమిలా భావించే పరిస్థితులు పోవాలి. వ్యవసాయరంగంలో పెట్టుబడులు విపరీతంగా పెరిగిపోయాయి. ప్రతీ సంవత్సరం పెరుగుతున్నవ్యవసాయ ఖర్చులు రైతులకు పట్టపగలే చుక్కలు చూపిస్తున్నాయి. ఎరువులు, పురుగు మందుల ధరల పెరుగుదలకు అంతం లేకుండా పోయింది. పెట్టుబడులకు,రాబడికి మధ్య హస్తిమశకాంత మంత వ్యత్యాసముంది. తిండి పెట్టే రైతన్న తిండిలేక అలమటిస్తున్నాడు రైతుల ఉత్పత్తులకు గిట్టుబాటు ధరలులభించడం లేదు. పండించిన పంటలను అమ్ముకోవడానికి ఎన్నో నిబంధనలు అడ్డొస్తున్నాయి. ఒక్కోసారి కొనే నాథుడే లేక పంటలు కారుచౌకగా అమ్ముకోవడం జరుగుతున్నది. వాతావరణంమీద ఆధారపడి నిరంతరం ఆందోళనతో జీవించే అన్నదాతల కష్టాలను అవగతం చేసుకోవడంలో దాదాపుగా అన్ని ప్రభుత్వాలు విఫలమైనాయి. రైతుల జీవితాలుఅప్పుల కుప్పలుగా మారిపోతున్నాయి. బ్యాంకు అప్పులు, ప్రైవేటు అప్పులు తీర్చలేక రైతులు దిగాలు పడుతున్నారు. అధిక వడ్డీలకు బయట అప్పులు తెచ్చి వాటిని తీర్చలేక, వత్తిళ్ళు భరించలేక, అవమానాలు సహించలేక పంట చేలో చల్లే పురుగు మందులతో జీవితాలను ముగిస్తున్నారు. రైతులపై అప్పుల భారం విపరీతంగా పెరిగిపోయింది. రైతులకు జరుగుతున్న అన్యాయం అంతా ఇంతా కాదు. అన్నదాతల జీవితాలు విషాదాంతంగా ముగియడానికి కారణమేమిటి? ఇందుకు బాధ్యులెవరు? వ్యవసాయ రంగంపై ఎందుకింత నిర్లక్ష్యం? ఎందుకింత వివక్ష? వ్యవసాయరంగం లేకపోతే పెరుగుతున్న జనాభాకు ఆహారం ఎక్కడ నుంచిలభిస్తుంది? ప్రపంచంలో సంభవించిన ఆర్థిక మాంద్యం ప్రభావం వలన చాలా దేశాల్లో ప్రజలకు తినడానికి తిండిలేక ఆకలి చావులు సంభవిస్తున్నాయి. చమురు ధరలు కూడా వ్యవసాయ రంగంపై ప్రతికూల ప్రభావం చూపిస్తున్నాయి. అరకొరగా ఉపయోగించే యంత్ర పరికరాలు కూడా ఇంధన ధరలు భరించలేక, రైతులకు భారంగా తయారైనాయి. వ్యవసాయంలో ఆధునిక పద్ధతులు చేపట్టాలని, యాంత్రీకరణ ముమ్మరం చేయాలనే సలహాలు ఎక్కువగా వినిపిస్తున్నాయి. ఇవి కేవలం ఉచిత సలహాలు మాత్రమే. ప్రస్తుతం వినియోగిస్తున్న ట్రాక్టర్లు, వరికోత యంత్రాల ఖర్చులకే కుదేలైపోతున్నపరిస్థితుల నేపథ్యంలో రైతులకు వ్యవసాయ రంగంలో యాంత్రీకరణ తలకు మించిన భారం కాగలదు. దీనిపై విస్తృత మేథోమథనం జరగాలి. ప్రపంచం 2020 సంవత్సరం నుండి ఆర్థికంగా అనేక ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నది. కోవిడ్ విలయతాండవం ప్రపంచాన్ని అతలాకుతలం చేసింది. ఆర్థికంగా అనేక రంగాలు కుదేలైపోయాయి. కరోనా సంక్షోభం నుండి కుదుట పడి ఊపిరి పీల్చుకుంటున్న తరుణంలో రష్యా,ఉక్రెయిన్ల మధ్య సంవత్సరాల తరబడి కొనసాగుతున్న యుద్ధం ప్రపంచ దేశాలను ఆర్థికంగా అధః పాతాళానికి దిగజార్చింది.



ఇరుదేశాల ఆయుధ పోరాటం,సామ్రాజ్య వాదం ప్రపంచ ప్రజల బ్రతుకులను ఛిద్రం చేసింది. భారత దేశానికి చిరకాల మిత్ర దేశమైన రష్యా ఇబ్బడి ముబ్బడిగా చమురును సరఫరా చేయడాన్ని అమెరికా అధ్యక్షుడుడోనాల్డ్ ట్రంప్ జీర్ణించుకోలేక భారత్‌పై ప్రతీకార సుంకాలను పెంచుతూ, రష్యా నుండి చమురు కొనుగోలు చేయవద్దని హెచ్చరిస్తున్నది. ఇటీవల పుతిన్ భారత్ సందర్శన సందర్భంగా ఇరు దేశాల మధ్యగల చిరకాల సుహృద్భావ వాతావరణాన్ని మరింతగా పెంచారు. రష్యా నుండి భారత్‌కు చౌకగాచమురు లభిస్తున్న నేపథ్యంలో రైతులకు ప్రభుత్వం తక్కువ ధరకు ఇంధనాన్ని విక్రయించి, వ్యవసాయరంగం ఇంధన అవసరాలను తీర్చాలి. ప్రపంచంలోని పలుదేశాలు ఆకలి కేకలతో అలమటిస్తున్నాయి. ప్రపంచ జనాభా ఆకలి తీర్చగల శక్తి కేవలం వ్యవసాయ రంగానికే ఉందన్న వాస్తవాన్ని గ్రహించాలి. వ్యవసాయ రంగం ప్రాధాన్యతను గుర్తించాలి. రైతుల కోసం అనేక పథకాలు ప్రకటించారు. ప్రాథమిక వ్యవసాయసహకార పరపతి సంఘాల్లో వినూత్నమైన మార్పులకు శ్రీకారంచుట్టారు. సింగిల్ విండో వ్యవస్థను ప్రవేశపెట్టారు. వై.ఎస్.ఆర్ కూడా రైతుల శ్రేయస్సుకు పాటుపడ్డారు. ఉచిత విద్యుత్ అందించారు. కరెంటు కష్టాలతో సతమతమవుతున్న రైతాంగానికి చంద్రబాబు హయాంలోని విభజిత ఆంధ్రప్రదేశ్‌ను కరెంటు కష్టాల నుండి గట్టెక్కించిన మాట వాస్తవం. తెలంగాణ కూడా కరెంటు కష్టాలను కొంతవరకు అధిగమించిన సంగతిని విస్మరించలేం. అయితే రైతాంగ సమస్యలను పూర్తిగా పరిష్కరించడం ఎవరికీ సాధ్యం కాలేదు. వ్యవసాయ రంగమంటే నష్టాలకు,కష్టాలకు నిలయమన్న అభిప్రాయం ప్రబలిపోయింది. పండించే పంటలు చేతికొచ్చే వరకు గ్యారంటీ లేదు. పంటలకు గిట్టుబాటు ధర లేదు. స్వంత భూములున్న రైతులే అప్పుల ఊబిలో కూరుకుపోతున్న నేపథ్యంలో ఇక కౌలు రైతుల పరిస్థితి చెప్పనక్కరలేదు. 'అమ్మబోతే అడవి కొనబోతే కొరివి' అన్న చందంగా తయారైన పరిస్థితుల్లో రైతాంగం ఇక వ్యవసాయం చేసే స్థితిలో లేదు. ఇప్పటికే హలాలను వదిలేసి, పొలాలను అమ్ముకుని నగరాలకు వలస పోయి, ఏదో ఒక వ్యాపారంతో భద్రంగా జీవిస్తున్న వారిని స్ఫూర్తిగా తీసుకుని, కాడెద్దులను వదిలేస్తున్న రైతు కుటుంబాలను చూస్తున్నాం. అనేక ఉపాధి రంగాలు ముందుకు దూసుకు వస్తున్నాయి. అయితే వెన్నెముక లాంటి వ్యవసాయం అంపశయ్య మీద పడితే మిగిలిన రంగాలు మనగలుగునా? ప్రజల క్షుద్బాధను తీర్చే ఆహారం లేకపోతే ఇక మిగిలిన రంగాలు ఆహార సమస్యను తీర్చగలవా? ప్రపంచం సమీప భవిష్యత్తులో ఆహార కొరతను ఎదుర్కొనే అవకాశముంది. యూరప్ దేశాల్లో ఉక్రెయిన్ యుద్ధ ప్రభావం వలన ఆహార కొరత ఏర్పడింది. ఆహార పదార్థాల ధరలు విపరీతంగా పెరిగిపోయాయి. అయినప్పటికీ భారత్ ప్రపంచంలో నాలుగవ ఆర్థిక శక్తిగా ఆవిర్భవించింది. భారత్ తలసరి ఆదాయం కొన్ని దేశాలతో పోల్చిచూస్తే చాలాతక్కువనే చెప్పాలి. ఈ పరిస్థితులు మారాలి. ప్రజల తలసరి ఆదాయమే నిజమైన అభివృద్ధికి కొలమానం. వ్యవసాయం మీద ఆధారపడి జీవిస్తున్న వారి బ్రతుకులు బాగుపడాలి. వ్యవసాయ ఉత్పత్తులు పెరుగుతున్నా ప్రజలు ఆకలిబాధలు అనుభవిస్తున్నారు. ప్రభుత్వాలిచ్చే సబ్సిడీ ఆహార పదార్థాల కోసం ఎదురు చూస్తున్నారు. పంటలు పండిస్తున్న రైతులు ఆర్థికంగా నష్టపోతున్నారు. మార్కెట్లో మాత్రం ఆహారధాన్యాల ధరలు చుక్కలనంటుతున్నాయి. ఒక దానికొకటి పొంతన లేని పరిస్థితుల మధ్య దగా పడుతూ దిక్కుతోచని రైతులు రుణ మాఫీల కోసం ప్రభుత్వాలను అర్థిస్తున్నాయి. వాతావరణ పరిస్థితుల మీద, మార్కెట్ మీద ఆధారబడి బ్రతుకీడ్చుతున్న అన్నదాతల విషయంలో ప్రపంచమంతా ఏకం కావాలి. నిర్దిష్టమైన కార్యాచరణ ప్రణాళికతో ఆహారకొరతను అధిగమించాలి. దేశ వ్యాప్తంగా రైతులకు ఉచిత విద్యుత్ అందించాలి. అన్ని రాజకీయ పార్టీలు ఉచిత విద్యుత్ విషయంలో స్పష్టతనివ్వాలి. రైతులను ఇబ్బంది పెట్టబోమని ప్రస్తుత ప్రభుత్వాలు చట్టబద్ధమైన హామీ ఇవ్వాలి. ప్రతిపక్ష పార్టీలు కూడా రైతు సమస్యల విషయంలో తమ నిర్ణయాలను స్పష్టం చేయాలి. ఉద్యోగుల కిస్తున్న సదుపాయాలను రైతులకు కూడా వర్తింపచేయాలి. రైతుల జీవితాలకు భద్రత కల్పించాలి. మూడెకరాల లోపు వ్యవసాయ భూములు గల రైతులకు పెన్షన్ సదుపాయం కలుగ చేయాలి. వ్యవసాయ రంగం నిలదొక్కుకోవడానికి ఎం.ఎస్. స్వామినాథన్ సిఫార్సులను,సూచనలను అమలు చేయాలి. మనదేశంలో అనేక పంటలు పండుతున్నాయి. అయితే పండించిన పంటలకు ధరలు లేక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఇతర రంగాల మాదిరిగా వ్యవసాయం చేసే రైతులకు స్వేచ్ఛ లేదు. ధరలు నిర్ణయించుకునే హక్కులేదు. ఇలాంటి పరిస్థితులు మారాలి. వ్యవసాయం పట్ల మక్కువ చూపే యువతను ప్రభుత్వాలు ప్రోత్సహించాలి. •

# పేరొకరిది, పెత్తనం మరొకరిది


కందుకూరి రాకేష్

దాదాపు రెండు దశాబ్దాలుగా స్థానిక సంస్థల్లో మహిళా రిజర్వేషన్లు అమలవుతున్నప్పటికీ, 'మీసాల రాయుళ్ల' పెత్తనం కొనసాగుతూనే ఉండటం ప్రజాస్వామ్యవ్యవస్థకు ఆందోళన కలిగించే విషయం. ఇటీవల గ్రామ పంచాయతీ ఎన్నికల నగారా మోగిన నేపథ్యంలో, ఈ రిజర్వేషన్ల ఆంతర్యం నెరవేరుతుందా లేదా అనేది మరోసారి చర్చనీయాంశమైంది. భారత రాజ్యాంగంలోని ఆర్టికల్ 243డి(3) (పంచాయతీలకు) 243టి(3) (మున్సిపాలిటీలకు) మహిళలకు కనీసం మూడింట ఒక వంతు (1/3) స్థానాలను రిజర్వ్ చేయాలని నిర్దేశిస్తున్నాయి. ఈ కనీస నిబంధనను దాటుకొని, తెలంగాణ రాష్ట్రం 2015లో జీహెచ్ఎంసీలో మొదలుపెట్టి,గ్రామ పంచాయతీ, ఎంపీటీసీ, జెడ్పీటీసీ, మున్సిపాలిటీ ఎన్నికల్లో ఏకంగా 50శాతంరిజర్వేషన్లను కల్పించడం ఒక ప్రగతిశీల నిర్ణయం. 2006లోనే బీహార్ ఈచారిత్రక చట్టాన్ని తీసుకొచ్చింది. మహిళలను కేవలం అభ్యర్థులుగా కాకుండా, నిర్ణయాధికారులుగా మార్చే ఉద్దేశంతో ఈ రిజర్వేషన్లు అమలయ్యాయి. కానీ, క్షేత్రస్థాయి వాస్తవాలు వేరేలా ఉన్నాయి. ఒక దశాబ్దం కిందటి వరకు స్థానిక సంస్థల్లో గెలిచిన మహిళా ప్రజాప్రతినిధులు కేవలం 'స్టాంప్ వేసే బొమ్మల' లాగా మారిపోయారు. కార్యాలయ రికార్డులపై సంతకాలు చేయడానికి మాత్రమే వారు పరిమితమయ్యేవారు. అభివృద్ధిపనులు, నిధుల కేటాయింపు,అధికారిక సమావేశాలు అన్నింటా వారి భర్త,కుమారుడు లేదా కుటుంబ సభ్యులే అధికారాన్ని చెలాయించేవారు. ఈ 'మీసాల రాయుళ్లు' అధికారిక కార్యక్రమాలలో ముందు వరుసలో కూర్చుని, సర్పంచ్/ఛైర్‌పర్సన్‌ల తరపున ఆదేశాలు జారీ చేయడం సర్వసాధారణ దృశ్యంగా మారింది. మహిళల ఆత్మగౌరవాన్ని, ప్రజాస్వామ్య విలువలను అనేక సందర్భాల్లో అణిచివేసిన ఈ పరిస్థితిని సమాజం చూస్తూనేఉంది. ఇప్పటికీ, 50శాతం రిజర్వేషన్లు అమలులోకి వచ్చినా, ఆ స్థానాల్లో పోటీ చేసే వారిలో అధిక శాతం మంది తమ కుటుంబ సభ్యుల రాజకీయ వారసత్వాన్ని లేదా అధికారాన్ని నిలబెట్టడానికి నిలబడే వారే తప్ప, స్వతంత్ర నిర్ణయాలు తీసుకునే మహిళా నాయకులు ఇంకా తక్కువగానే కనిపిస్తున్నారు. నేటి ఆధునిక, విద్యావంతమైన సమాజంలో ఈ పరిస్థితి మారాలి. మహిళా రిజర్వేషన్ విజయవంతం కావాలంటే, మహిళలు కేవలం కోటాకు పరిమితం కాకుండా,స్వశక్తితో ఎదగాలి. ప్రస్తుత, గత రాజకీయ పరిస్థితులు, స్థానిక పాలన చట్టాలు, ప్రభుత్వ పథకాలు గ్రామాభివృద్ధి ప్రణాళికలపై పూర్తిస్థాయి అవగాహన పెంచుకోవాలి. కొన్నింటిలో ఇంటి సభ్యుల సలహాలు తీసుకోవడం సరైందే అయినప్పటికీ, పరిపాలనా పరమైన నిర్ణయాలు, పనుల అమలు విషయంలో స్వతంత్రంగా వ్యవహరించడం అలవర్చుకోవాలి. ఝాన్సీ లక్ష్మీబాయివంటి వనితల నాయకత్వాన్ని ఆదర్శంగా తీసుకొని, భయం లేకుండా, ఆత్మవిశ్వాసంతో ప్రజాసేవకు కంకణం కట్టుకోవాలి. చివరిగా, రాజకీయాలు కేవలం పురుషులకోసం అనే పాత నమ్మకాన్ని తొలగించే బాధ్యత పౌరులందరిపై ఉంది. మహిళలను రాజకీయాల వైపు ఆకర్షించి, రేపటి భారతదేశ అభివృద్ధిలో వారి పాత్ర కీలకమవ్వడానికి సమాజం తోడ్పాటు అందించాలి. •

# సుస్థిర పర్యావరణమే మనకు రక్ష

డా. ఎ. భాగ్యరాజ్

ఇరవైఒకటో శతాబ్దంలో మానవ హక్కుల భావన విస్తరించి, జీవన ప్రమాణం, ఆరోగ్యం, భద్రత, అభివృద్ధి, స్వేచ్ఛలతోపాటు, శుద్ధి,ఆరోగ్యకరమైన, సుస్థిర పర్యావరణం కూడా ఒక మౌలిక మానవ హక్కుగా అంతర్జాతీయ స్థాయిలో అంగీకరించబడింది. పర్యావరణం కేవలం ప్రకృతికి సంబంధించిన అంశం కాదు, అది మనిషి గౌరవంగా జీవించే హక్కుని నిర్వచించే ముఖ్యమైన ఆధారం. వాయు కాలుష్యం నుండి వాతావరణ మార్పులు, నీటి సంక్షోభం నుండిఅటవీ విధ్వంసం వరకూ ప్రతిపర్యావరణ సమస్య మానవ హక్కులను లోతుగా దెబ్బతీస్తోంది. ప్రతి డిసెంబర్ 10న ప్రపంచం మానవ హక్కుల దినోత్సవాన్ని పాటిస్తుంది. ఈ సంవత్సరం థీమ్ 'మన రోజువారీ అవసరాలు' అనే నినాదంతో పనిచేస్తోంది. ఐక్యరాజ్యసమితి 1948లో ప్రకటించిన యూనివర్సల్ హ్యూమన్ రైట్స్ డిక్లరేషన్ (యూడిహెచ్ఆర్)ప్రపంచ ప్రజలకు సమాన హక్కులను హామీ చేస్తూమానవ నాగరికతను కొత్త దశలోకి నడిపింది. ప్రజల జీవితాలను ప్రభావితం చేసేపర్యావరణ సమస్యలు పెరుగుతున్నకొద్దీ, ప్రజలు పర్యావరణ పరిరక్షణను ఒక న్యాయపరమైన, రాజ్యాంగపరమైన హక్కుగా భావిస్తున్నారు. భారతదేశం వంటి అభివృద్ధి చెందుతున్న దేశాలలో ఈ సమస్యలు మరింత క్లిష్టంగా మారాయి. అందుకే, మానవ హక్కులు పర్యావరణ సమస్యల మధ్య సంబంధం నేటి సమాజంలో అత్యంత ప్రముఖమైన చర్చగా మారింది. వేగంగా మారుతున్న ప్రపంచ రాజకీయాలు, పెరుగుతున్న అసమానతలు, సాంకేతిక యుగంతెచ్చిన కొత్త ప్రమాదాలు ఇవన్నీ కలిపి మానవ హక్కుల పరిరక్షణను మరింత సవాలుగా మార్చుతున్నాయి. పర్యావరణం ఒక మానవ హక్కు 'పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన,స్థిరమైన పర్యావరణం సార్వత్రిక మానవ హక్కు.' ఐక్యరాజ్యసమితి 2022లో స్పష్టం చేసింది. శ్వాసించడానికి శుద్ధమైన గాలి, తాగడానికి సురక్షితమైన నీరు, కాలుష్యం రహిత నేల,జీవ వైవిధ్యం పరిరక్షణ, పర్యావరణ ప్రమాదాల నుండి రక్షణ, వాతావరణ మార్పులకు అనుకూలించే సామర్థ్యం మొదలైనవి ప్రధానమైనది. ఇవే గనుక లేకపోతే, మానవుల అస్తిత్వం, ఆరోగ్యం, జీవనోపాధి అన్నీ ప్రమాదంలో పడతాయి. భారత రాజ్యాంగం ఆర్టికల్ 21 జీవించే హక్కుని హామీ ఇస్తుంది. భారత సుప్రీంకోర్టు దీనిని విస్తరించి, శుభ్రమైన పర్యావరణం జీవించే హక్కులో భాగం"అని పలు తీర్పుల్లో పేర్కొంది. ఉదాహరణకు ఢిల్లీలో వాయుకాలుష్యం వల్ల శ్వాస సంబంధిత వ్యాధులు పెరుగుతున్నాయి. ఆంధ్రప్రదేశ్, తెలంగాణాలో కర్మాగార కాలుష్యం వల్ల క్రమంగా కాన్సర్ కేసులు పెరుగుతున్నాయి. 2025లో విశాఖ, హైదరాబాద్ వాయు నాణ్యత ఆరోగ్య ప్రమాణాలకు అనుగుణంగా, కలుషితంగా ఉన్నట్లు కేంద్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు (సి.పి.సి.బి) నివేదికలు చెబుతున్నాయి. భారతదేశంలో 70శాతం నీటి వనరులు కాలుష్యం గురవుతున్నాయని నీతి ఆయోగ్




హెచ్చరించింది. నీటి కాలుష్యం, అందరికి అందుబాటులోకి లేకపోవడం ప్రజల ప్రాథమిక హక్కులను కాలరాసేలా ప్రభావితం చేస్తోంది. ప్రపంచ దేశాల ఒప్పందాలు,మానవ హక్కులు1972లో స్టాక్హోమ్ డిక్లరేషన్లో పర్యావరణం, మానవ హక్కుల మధ్య సంబంధం, 1992 రియో డిక్లరేషన్లో సుస్థిర అభివృద్ధిని సాధించడం, 2015 పారిస్ క్లైమేట్ ఒప్పందం ప్రకారం ప్రపంచ ఉష్ణోగ్రత నియంత్రణ చేయడం, 2021-2022 ఐక్యరాజ్య సమితి మానవ హక్కుల కౌన్సిల్ ప్రకారం పర్యావరణం మౌలిక హక్కు అని వెల్లడించింది. భారతదేశంలోని అత్యంత వాయు కాలుష్య నగరాల్లో ఢిల్లీ, నోయిడా, గజియాబాద్, హైదరాబాదు, విశాఖ పట్నం, నాగ్పూర్ ప్రధానమైన స్థానంలో ఉన్నాయి. చిన్నారుల ఊపిరితిత్తుల అభివృద్ధి దెబ్బతింటోంది, వృద్ధుల ఆరోగ్యం మరింత క్షీణిస్తోంది, పేద వర్గాలపై ఎక్కువ ప్రభావం ఉంటుంది. యమునా, గంగా, గోదావరి, కృష్ణా నదులు పరిశ్రమల వ్యర్థాలతో తీవ్రమైన కాలుష్యానికి గురవుతున్నాయి. పలు పర్యావరణ సంస్థలు ప్రకారం, మున్సిపల్ మురుగునీరు శుద్ధి లేకుండానే చాలా ప్రాంతాల్లో నదుల్లో కలుస్తోంది. అటవీ ప్రాంతాలను అభివృద్ధి పేరుతో కార్పొరేట్లకు అప్పనంగా కట్టబెడుతున్నారు. వీటి వలన గిరిజన సమాజాలు అత్యంత ప్రభావితమవుతున్నాయి. భూములు కోల్పోవడం, సంస్కృతి, జీవనోపాధి నష్టం, శబ్దకాలుష్యం, భూగర్భ జలాల తగ్గడం జరుగుతోంది. పర్యావరణ సమస్యలు ఎల్లప్పుడూ అసమానతలను పెంచుతాయి. పర్యావరణ ప్రయోజనాలు అందరికి సమానంగా లభించాలి. పర్యావరణ భారాలు ఒకవర్గం మీదపడకూడదు. ఇది సామాజిక న్యాయం పర్యావరణ పరిరక్షణ కలయిక. పర్యావరణ చట్టాలను కఠినంగ అమలు చేయడం, కాలుష్య కారక పరిశ్రమలపై కఠిన జరిమానాలు విధించడం, కచ్చితమైన పర్యావణాన్నిఅంచనా వేయడం, ప్రజల అవగాహన పెంచడం, పాఠశాలల్లో పర్యావరణ విద్య, స్థానిక స్థాయిలో పర్యావరణ కమిటీలు వేయడం, సుస్థిర అభివృద్ధి మోడల్, పునరుత్పాదక విద్యుత్, రసాయన రహిత వ్యవసాయం, జల సంరక్షణ వంటి వాటిపై మరింత పరిశోధన పెరిగి కాలుష్యరహిత, రీసైక్లింగ్ని పెంచాలి. కార్పొరేట్ సామాజిక బాధ్యత నిధులను పర్యావరణ ప్రాజెక్టులకు వినియోగించడం పెంచాలి. ఇవన్నీకూడా పర్యావరణ పరిరక్షణలో తీసుకోవాల్సిన చర్యలు. పర్యావరణ పరిరక్షణ ప్రకృతిపై ప్రేమ మాత్రమే కాదు మానవ హక్కుల సంరక్షణ కూడా భాగమే. మనిషి ఆరోగ్యం, జీవితం,జీవనోపాధి అన్నీ పర్యావరణంతో బలంగా అనుసంధానమై ఉన్నాయి. పర్యావరణం నాశనం అవుతుంటే, మానవ హక్కులు కూడా కూలిపోతాయి. అందుకే పర్యావరణ పరిరక్షణనుప్రభుత్వాలు, కోర్టులు,సంస్థలు మాత్రమే కాకుండా, ప్రతిపౌరుడు తనబాధ్యతగా తీసుకోవాలి. పర్యావణాన్ని కాపాడుకోవటం, రక్షించడం,బలోపేతం చేయడం పౌరుడిగా ప్రతిఒక్కరిబాధ్యత. సుస్థిర పర్యావరణం లేకుండా, సుస్థిరమానవ హక్కులు అసాధ్యం. ఈనిజాన్ని గుర్తించి, పర్యావరణం మానవ హక్కుల పరిరక్షణ కోసం సమాజం మొత్తంకలిసి ముందుకు రావలసిన సమయం ఇది. కాబట్టి ప్రతి ఒక్కరు పర్యావరణం గురించి చదవాలి,ముఖ్యంగా ఉన్నత పాఠశాల, కళాశాలలో ఒక పాఠ్యపుస్తకంగా, ఆచరణాత్మకంగా పెట్టాలి. •

# ప్రజావాక్కు



## హెచ్చరిక గంట

భారతదేశంలోఅత్యంత పెద్దప్రైవేట్ విమానయాన సంస్థగా ఎదిగిన ఇండిగో ఇటీవల ఎదుర్కొంటున్న సంక్షోభం దేశ విమానయాన రంగానికే ఒక హెచ్చరిక గంటగా మారింది. ప్రయాణికుల సంఖ్యపెరుగుతున్న దశలో ఈ సంస్థలో ఏర్పడిన అంతర్గత సమస్యలు, సాంకేతిక ఇబ్బందులు, సిబ్బంది కొరత, విమానాల నిర్వహణలో జాప్యం వంటి అంశాలు కలిసిఅనేకసేవలపై ప్రభావం చూపుతున్నాయి. ఇటీవలి వారాల్లో అనేక విమానాలు ఆలస్యంగా నడవడం,కొన్నిరద్దుకావడం,ప్రయాణికులుగంటల తరబడి విమానాశ్రయాల్లో ఇరుక్కుపోవడం వంటి ఘటనలు సంభవించాయి. ఇలాంటి పరిస్థితులు ప్రయాణికుల్లో ఆగ్రహాన్ని, అనిశ్చితిని పెంచుతున్నాయి. ముఖ్యంగా పండుగ సీజన్ నేపథ్యంలో ఈ జాప్యాలు మరింత ఇబ్బందులు సృష్టించాయి. ప్రయాణికుల హక్కులను రక్షించేందుకు డీజీసీఏ జోక్యం చేసుకోవాల్సిన పరిస్థితివచ్చింది.

- తిప్పర్తి శ్రీనివాస్, చొప్పదండి

## ఎన్నికల ఫ్రాడ్

సంక్షేమం అభివృద్ధితో భారత్ వికసిస్తోందని ప్రజలందరు సంతోషపడుతూ సంబరాలు చేసుకుంటున్నారని దేశంలో సమస్యలేవీ లేకుండా చేసామని ఈ కారణంతోనే కేంద్రంలోను అత్యధిక రాష్ట్రాలలోను తమపార్టీ ఎన్నికల్లో గెలుస్తూ అధికారంలోకి వస్తోందని బిజెపి నాయకులు తరచు చెబుతుంటారు. ఆమాటేనిజమైతే అభివృద్ధి, సంక్షేమం, రెండుకళ్లుగా భావించి తమ పాలనలో ఉన్న రాష్ట్రాలను అభివృద్ధి పథంలో దూసుకుపోయేలా చేసి పేద ప్రజలకు సంక్షేమ పథకాలు అందించినప్రతిపక్ష పార్టీలకు చెందిన ముఖ్యమంత్రులు ఎలా ఓడిపోయారు.

- శాస్త్రి, హైదరాబాద్

## చట్టాల్లో రాజకీయ జోక్యం

ఎస్సీఎస్టీ అట్రాసిటీ చట్టాలు రాజకీయజోక్యం. అధికారుల జోక్యం వలన నిర్లక్ష్యానికి గురి అవుతున్నాయి. ఎస్సీ ఎస్టీల భూములు, వికలాంగుల భూములు ఆక్రమించిన వారిపై దాడులు, దౌర్జన్యాలు చేసిన వారిపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ చట్టం క్రింద కేసు నమోదు చేయాలి. ఎస్సీ ఎస్టీల, వికలాంగులైనవారి దరఖాస్తుదారులకు న్యాయం జరగడం లేదు. క్షేత్రస్థాయిలో భూములవద్దకు వెళ్లి విచారణ చేసి న్యాయం చేయాలి.

- రాపాక రవీందర్, జనగాం

## ప్రజల్లో అవగాహన అవసరం

భారతదేశంలో ఇటీవలి సంవత్సరాలలో బస్సు ప్రమాదాలు గణనీయంగాపెరుగుతున్నాయి. ప్రజలరవాణా అవసరాల కోసం బస్సు ప్రయాణాలు పెరగడంవలన రహదారులపై వాహ నాల సంఖ్య అధికమవుతోంది. అయితే,సరైన రహదారి ప్రమాణాలు లోపించడం,డ్రైవర్లలోఅవగాహనకొరవడటం, బస్సు నిర్వహణ లోపాలు వంటి కారణాల వల్ల ప్రమాదాలు సంభవిస్తున్నాయి. అతివేగం, డ్రైవర్ల అలసట, మోతాదు మించిన ప్రయాణికుల రద్దీకూడా ఈ ప్రమాదాలకు దోహదపడుతున్నాయి. ప్రతిరోజూ ఎందరో ప్రయాణికులు బస్సు ద్వారా గమ్యస్థానాలకు చేరుకుంటూ, తమ ప్రియమైనవారిని వదిలిపెట్టి ప్రాణాలను కోల్పోతున్నారు. ప్రభుత్వాలు బస్సు ప్రమాదాల నివారణ కోసం కఠిన చర్యలు తీసుకుంటున్నాయి. అటు బస్సు కంపెనీలు కూడా సరికొత్త మోడల్ వాహనాలను సురక్షితంగా రవాణా చేసేందుకు ముందుకు వస్తున్నాయి. కానీ, వీటికి అదనంగా ప్రజలలో అవగాహన పెంచాలి.

- డా: సి.హెచ్.ప్రతాప్, శ్రీకాకుళం

## మన ప్రధానులు ఉన్నారుగా..

తెలంగాణా రాష్ట్ర ప్రభుత్వం హైద్రాబాదులో కొన్ని రోడ్లకు నూతనంగా కొత్త పేర్లు పెడతామని వార్త. అందులో రతన్ టాటా ఆమోద యోగ్యమై. భారత్‌కు సుంకాలు తదితర ఆంక్షలు పెడుతున్న ప్రజాదరణకు దూరమయిన అమెరికా అధ్యక్షుడైన డోనాల్డ్‌ట్రంప్ పేరు పెట్టాలనుకోవడం సమంజసం కాదు. మన దేశానికి కీర్తిప్రతిష్టలు తెచ్చిన అనేకమంది ఉండగా ఇతర దేశస్తుల పేర్లు పెట్టడం బాగనిపించటం లేదు. భారత పూర్వ అధ్యక్షులైన రాజేంద్రప్రసాద్, సర్వేపల్లి రాధాకృష్ణన్, జాకీర్ హుస్సేన్, నీలం సంజీవరెడ్డి, అబ్దుల్ కలాం ఉన్నారుగా. ప్రస్తుత ప్రధాని, పేరెన్నికగన్న నరేంద్ర మోడీ గారిని కూడా ప్రభుత్వ పట్టికలో తీసుకుంటే బాగుంటుంది.

- ఎస్. విజయ శేషు, కొత్తగూడెం

## సరైన తీర్పు ఇచ్చారు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపితో బిఆర్ఎస్‌కి సత్సంబంధాలు లేవు. తెలంగాణ రాష్ట్రంలో ఆ పార్టీ అదికారంలో లేదు. ఇలాంటి పరిస్థితుల్లో ఉన్న బి.ఆర్.ఎస్ ఉప ఎన్నికలో గెలిచినా ప్రయోజనం ఉండేది కాదు. జూబ్లీహిల్స్ లో అభివృద్ధి కూడా నిలిచిపోయి ఉండేది. అందుకే జూబ్లీహిల్స్ ప్రజలు బి.ఆర్.ఎస్‌కి ఓటు వేయకుండా తమ విజ్ఞతను ప్రదర్శించారు.

- మిథునం, హైదరాబాద్

మనవి

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సామాజిక, రాజకీయ విశ్లేషణాత్మక రచనలు పంపగోరు రచయితలు మాకు పంపే వ్యాసాలు ఇతర పత్రికలకు కూడా పంపడం సరైన విధానం కాదు. సహకరిస్తారని ఆశిస్తాం. -ఎడిటర్

(e-mail: editpage@vaartha.com)

10MN 5 PG-GNT_10MN 5 PG-GNT.qxd 12/10/2025 12:13 AM Page 1



## గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా సలీం బాషా



గుంటూరు విద్య డిసెంబర్ 9 ప్రభాతవార్త : గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎస్ కే.సలీం భాష నియమితులయ్యారు. మంగళవారం రాష్ట్రవ్యాప్తంగా 13 జిల్లాల విద్యాశాఖ అధికారుల బదిలీలలో భాగంగా సలీం భాష గుంటూరు జిల్లా విద్యాశాఖ అధికారిగా నియమితులయ్యారు. ఇప్పటి వరకు జిల్లా విద్యాశాఖ అధికారిగా పనిచేసిన సివి రేణుక ప్రకాశం జిల్లా విద్యాశాఖ అధికారిగా బదిలీ అయ్యారు . సలీం భాష కృష్ణాజిల్లా అంగలూరు డైట్ ప్రిన్సిపాల్ గా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఉన్నారు. బదిలీలలో భాగంగా ఆయన ను గుంటూరు జిల్లాకు బదిలీ చేశారు.

## 11న రేడియో రంజన్ అవార్డ్స్ కార్యక్రమం

గుంటూరు విద్య డిసెంబర్ 9 ప్రభాతవార్త : రేడియో రంజన్ స్థాపించి 8 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన వ్యక్తులకు రేడియో రంజన్ అవార్డులను బహుకరిస్తున్నట్లు రేడియో రంజన్ వ్యవస్థాపకులు ఫ్రాంక్ విశ్వనాధ్ ,కార్డ్స్ సంస్థ వ్యవస్థాపకులు పి. స్వర్ణలతాదేవి, రేడియో రంజన్ డైరెక్టర్ సత్యవాణి, డిప్యూటీ డైరెక్టర్ ఆర్. అనిత, కార్డ్స్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ అమర్నాథ్ లు వెల్లడించారు. మంగళవారం గుంటూరు ఎన్జీవో కాలనీ సంతోష్ నగర్ లో నీ కార్డ్స్ సంస్థ సమావేశ మందిరంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయా వివరాలను వెల్లడించారు. అవార్డుల ఫంక్షన్ ఈనెల 11వ తేదీ ఉదయం 11 గంటలకు కార్డు సంస్థ సమావేశ మందిరం జరగనున్నదని ముఖ్యఅతిథిగా గుంటూరు పశ్చిమ శాసనసభ్యురాలు గళ్ళ మాధవి విచ్చేస్తున్నారని పేర్కొన్నారు. ఆమె చేతుల మీదుగా అవార్డు గ్రహీతలకు అవార్డులను ప్రధానం చేయనున్నట్లు డాక్టర్ స్వర్ణతాదేవి వెల్లడించారు . బెస్ట్ మెడికల్ సర్వీస్ అవార్డును డాక్టర్ ఏ ప్రియంకా కు ,బెస్ట్ రిలీఫ్ యాక్టివిటీస్ అవార్డును వి. శివరామ ప్రసాద్ కు, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డు లను ఎం. సునీత రంగ ధామ్, పి అల్లాబక్షులకు ప్రధానం చేయనున్నట్లు తెలిపారు. బెస్ట్ సర్వీస్ అవార్డు ఇన్ మీడియా నుండి పి. రామ భాస్కరరావుకు, బెస్ట్ సోషల్ సర్వీస్ అవార్డును సిహెచ్ విజయ్ కుమార్ కు, ఎస్ మాధవి లకు అందించనున్నట్లు వెల్లడించారు. రేడియో రంజన్ 9.5 ఎఫ్ఎం ను 2017 డిసెంబర్ 11 నుంచి అధికార పూర్వకంగా ప్రారంభించమన్నారు. భారత ప్రభుత్వ టెలికం అనుమతితో ప్రారంభించిన రేడియో రంజన్ గ్రామీణ ప్రాంత ఎనుకబడిన వర్గాల సామాజిక సాంఘిక విద్యా వైద్య మహిళా సాధికారిక తదితర ఎన్నో అంశాలలో వారిని అవగాహన పరుస్తూ ముందుకు వెళుతుందన్నారు. ఆంధ్ర తెలంగాణ ఒరిస్సా కర్ణాటక చత్తీస్గఢ్ తమిళనాడు రాష్ట్రాల్లోని సరిహద్దు ప్రాంతాల్లో తెలుగు మాట్లాడే ప్రజల వరకు ఈ సేవ లు విస్తరించబడ్డాయని స్వర్ణలతాదేవి పేర్కొన్నారు. ఈ సందర్భంగా రేడియో రంజన్ టేబుల్ క్యాలెండర్ ను పి స్వర్ణలతాదేవి చేతుల మీదుగా ఆవిష్కరించారు.



## గుంటూరు జోనల్ అబాకస్ కాంపిటీషన్‌లో జైన్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభ

గుంటూరు విద్య డిసెంబర్ 8 ప్రభాతవార్త: విశ్వం ఎడ్యుటెక్ ఆధ్వర్యంలో సెంట్రల్ పబ్లిక్ స్కూల్‌లో జరిగిన గుంటూరు జోనల్ స్థాయి అబాకస్ కాంపిటీషన్లో సంగడిగుంటలోని జైన్ హై స్కూల్ విద్యార్థులు అద్వితీయ ప్రతిభను ప్రదర్శించి ప్రత్యేక గుర్తింపు సంపాదించారు. సోమవారం పాఠశాల ఆవరణలో నిర్వహించిన అభినందన కార్యక్రమంలో విజేతలను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా జైన్ హై స్కూల్ డైరెక్టర్ డాక్టర్ మొహమ్మద్ మున్ను మాట్లాడుతూ, "అభ్యాసమే శ్రేష్ఠతకు దారి. మా పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయిలో ప్రతిభను చాటడం మా సంస్థ ప్రతిష్టను మరింతగా పెంచింది. ఇది వారి కృషి, ఉపాధ్యాయుల నిబద్ధత, తల్లిదండ్రుల విశ్వాసానికి నిదర్శనం" అని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా 45 పాఠశాలల నుండి 950 మంది విద్యార్థులు పోటీలో పాల్గొన్న విషయం వెల్లడిస్తూ, రెండో తరగతి విద్యార్థి రీషన్ – స్టార్ జూనియర్స్ విభాగంలో రెండవ బహుమతి, ఐదో తరగతి విద్యార్థిని జి. శ్రావ్య – సీనియర్ లెవెల్ విభాగంలో మొదటి బహుమతి సాధించారని డాక్టర్ మున్ను తెలిపారు. "జైన్ హై స్కూల్‌లో విద్యార్థుల ప్రతిభను వెలికితీయడానికి ఆధునిక బోధనా పద్ధతులు, వ్యక్తిగత శ్రద్ధ, పోటీ పరీక్షలపై ప్రత్యేక శిక్షణ అందిస్తున్నాం. ఈ విజయాలు ఇంకా ఎన్నో సాధనలకు నాంది" అని ఆయన అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ పి. కనకదుర్గ, ఉపాధ్యాయులు, సుప్రియ, రిహానా, గాయత్రి ఇంకా ఇతర ఉపాధ్యాయులు ఉపాధ్యాయేతర సిబ్బంది తల్లిదండ్రులు పాల్గొని విద్యార్థులను అభినందించారు.




## ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కాలేజీలో జాతీయ స్థాయి రూపజ్ఞ 2026"

గుంటూరు విద్య డిసెంబర్ 8 ప్రభాతవార్త : తమ కళాశాలలో జనవరి 7, 2026న, "రూపజ్ఞ – 2026" నేషనల్ లెవెల్ ప్రోటోటైప్ ఛాలెంజ్ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్నట్లు, దేశవ్యాప్తంగా ఉన్న ఇంజనీరింగ్ మరియు ఫార్మసీ విద్యార్థులలో సృజనాత్మకత, పరిశోధన, నూతన ఆవిష్కరణలకు ఇది మంచి వేదిక కానుందని ఆర్.వి.ఆర్ జె.సి. ఇంజనీరింగ్ కళాశాల అధ్యక్షులు డా. రాయపాటి శ్రీనివాస్, ఉపాధ్యక్షులు శ్రీ జాగర్లమూడి మురళీమోహన్, డా. జగదీష్ కె. మద్దినేని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సోమవారం కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, కళాశాల సిబ్బందితో కలిసి "రూపజ్ఞ2026" పోస్టర్‌ను మరియు ఆన్‌లైన్ నమోదు కోసం ప్రత్యేక వెబ్‌సైట్‌ను ఆవిష్కరించారు. ఆర్ జె ఈ ఎన్ ఈ ఎస్ టి, ఆర్ వి ఆర్ జె సి సి ఈ ఎస్ టి పి ఫౌండేషన్ ఆధ్వర్యంలో, ఇన్స్‌టిట్యూషన్స్ ఇన్నోవేషన్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమం బయోమెడికల్, , అగ్రిటెక్, మూడు విభాగాల్లో జరుగనుందని, విద్యార్థులు సామాజిక ప్రయోజనాలతో కూడిన ప్రోటోటైపులు రూపొందించే ఈ వేదికలో విజేతలకు 1 లక్ష రూపాయల వరకు నగదు బహుమతులు, మెమెంటోలు, సర్టిఫికెట్లు అందజేయనున్నట్లు కళాశాల సెక్రటరీ కరెస్పాండెంట్ శ్రీ రాయపాటి గోపాలకృష్ణ, ట్రెజరర్ డా. కొండబోలు కృష్ణ ప్రసాద్ తెలిపారు. అలాగే ఉత్తమ ప్రాజెక్టులకు కళాశాల ఐ టి బి ఐ నుండి డి ఎస్ టి నిధుల ద్వారా 10 లక్షల రూపాయల వరకు ఇగ్నిషన్ గ్రాంట్ అందించనున్నట్లు వారు వెల్లడించారు. యువతలోని ప్రతిభను వెలికితీసి దేశ అభివృద్ధికి దోహదపడే స్టార్టప్‌లు, టెక్నాలజీ ఆధారిత సొల్యూషన్లకు దారి తీసే ఈ ప్రోటోటైప్ ఛాలెంజ్ ఎంతో ప్రయోజనకరమని కళాశాల ప్రిన్సిపాల్ డా. కొల్లా శ్రీనివాస్ పేర్కొన్నారు. కళాశాల అకడమిక్ అండ్ ఆర్ డి డైరెక్టర్ డా. కె.రవీంద్ర, కళాశాల డైరెక్టర్ ఫైనాన్స్ అడ్మినిస్ట్రేషన్ డా.ఎన్.వి. శ్రీనివాసరావు, డా.ఎమ్.వి.పి.చంద్రశేఖరరావు, డా.శోభా, డా.ఆర్.ఆఫీజ్ బాషా, డా.సజ్జా రాధిక, డా.ముద్దు ఆలపర్తి తదితరులు కలరు.



## ప్రజా పోరాటమే అవినీతికి ప్రతిఘటన

గుంటూరు వెస్ట్, డిసెంబర్ 9,ప్రభాతవార్త: ప్రజా పోరాటమే అవినీతికి ప్రతిఘటన అని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పెన్షనర్ల అసోసియేషన్ అధ్యక్షులు డి. వెంకటేశ్వర్లు తెలియజేశారు. గుంటూరు బ్రాడీపేట సర్వీస్ హెల్త్ ఆర్గనైజేషన్ సమావేశ మందిరంలో మంగళవారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఆమ్ ఆద్మీ పార్టీ, అమరావతి సాహితీ మిత్రులు సంయుక్తంగా నిర్వహించిన "అవినీతి వ్యతిరేక కవి సమ్మేళనం"లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. నిరంతర చైతన్యమే నీతిని కాపాడుతుందని ఆయన



తెలియజేశారు. అమరావతి సాహితీ మిత్రులు సంస్థ అధ్యక్షులు డా రావి రంగారావు అధ్యక్షత వహించిన సభలో విశిష్ట అతిథిగా పాల్గొన్న ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనరు శీర రమేష్ కుమార్ మాట్లాడుతూ అవినీతి వ్యతిరేక కవితల పోటీలో పాల్గొన్న వంద మంది కవులను ఆయన అభినందించారు. నీతి కోసం ధైర్యంగా అవినీతిని ప్రశ్నించాలని ప్రజలకు పిలుపు ఇచ్చారు. నిజాయితీ మారు రూపాలైన వ్యక్తులను ఎన్నుకుంటూ ఉంటే స్వచ్ఛ రాజకీయాలు పరిమళిస్తాయని ఆయన భావించారు. డా. వెలువోలు నాగరాజ్య లక్ష్మి ్మ ప్రసంగిస్తూ అవినీతి వ్యతిరేకించటం కవులు కళాకారుల బాధ్యత అంటూ చక్కని అవినీతి వ్యతిరేక పోరాట కవిత్వం రాసిన కవులను మెచ్చుకున్నారు. ఆమ్ ఆద్మీ పార్టీ ఉపాధ్యక్షులు డా. టి. సేవ కుమార్ ప్రసంగిస్తూ ఓటర్లలో వివేకం పెరగాలని, లంచా లిచ్చే దుష్ట సంస్కృతిని విడనాడి ప్రశ్నే ఆయుధంగా సాగాలని కోరారు. అవినీతి వ్యతిరేక కవితల పోటీలో ప్రథమ బహుమతి పొందిన ఇంద్రగంటి మధుసూదనరావు (నెల్లూరు) ను, ద్వితీయ బహుమతి పొందిన డా. ఎన్. సిహెచ్. సుధా మైథిలి (గుంటూరు)ను, తృతీయ బహుమతి పొందిన యర్రాబత్తిన మునీంద్ర (నెల్లూరు)ను ఆమ్ ఆద్మీ పార్టీ రాష్ట్ర కన్వీనర్ శీర రమేష్ కుమార్, ఉపాధ్యక్షులు డా. టి. సేవ కుమార్, డా రావి రంగారావు, డి. వెంకటేశ్వర్లు, నాగ రాజ్య లక్ష్మి ్మ నగదు బహుమతులతో, శాలువాలతో, ప్రశంసా పత్రాలతో ఘనంగా సత్కరించారు. పింగళి భాగ్య లక్ష్మి ్మ నిర్వహించిన అవినీతి వ్యతిరేక కవితల పఠనంలో బహుమతులు పొందిన కవులతో పాటు చల్లా సత్యవతి (పల్నాడు), సంబరాజు రమణి, గోలి హనుమచ్ఛా

# గుంటూరు వార్త



## బి పి ఎస్, ఎల్ఆర్ఎస్ తో అనధికారిక కట్టడాలు, లేఅవుట్ల రెగ్యులరైజ్ కు ప్రభుత్వం అనుమతి

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 9 ( ప్రభాతవార్త ) : రాష్ట్ర ప్రభుత్వం ఎంతో సులభతరంగా ప్రజలపై ఎక్కువ భారం పడకుండా ఉండే విధంగా బిల్డింగ్ ప్లీనలైజేషన్ స్కీం ( బిపిఎస్), లే అవుట్ రెగ్యులేషన్ స్కీం ( ఎల్ఆర్ఎస్), మీడియా డివైస్ డిస్ప్లే బోర్డుల ఏర్పాటుకు సంబంధించి విడుదల చేసిన మార్గదర్శకాలపై అవగాహన కలిగి గుంటూరు నగర ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు కోరారు. కార్పొరేషన్ లో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ అంశాలకు సంబంధించి పలు విషయాలను వెల్లడించారు. నగరంలో అనధికారకంగా నిర్మించిన కట్టడాలను బిపిఎస్ ద్వారా రెగ్యులరైజ్ చేసుకోవచ్చుని, అదేవిధంగా అనధికారకంగా చేసిన లేఅవుట్లను ఎల్ఆర్ఎస్ కింద రెగ్యులేషన్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పిస్తూ ఆదేశాలు జారీ చేసిందని తెలిపారు. వీటితో పాటుగా ఆంధ్రప్రదేశ్ రెగ్యులేషన్ అండ్ కంట్రోల్ ఆఫ్ డిస్ప్లే డివైసెస్ రూల్స్ 2025 ను అందుబాటులోకి తెచ్చి తప్పనిసరిగా డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలంటే కార్పొరేషన్ అనుమతి తప్పనిసరిని, అనుమతి లేనిపక్షంలో వాటిని తొలగించడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఈ అంశాలకు సంబంధించి పూర్తి వివరాల్లోకి వెళితే నగరంలో 1985 నుండి ఈ ఏడాది ఆగస్టు 31వ తేదీ వరకు నిర్మించిన భవనాలకు అనుమతులు లేని వారంతా అంటే అనధికారిక నిర్మాణాలకు సంబంధించి ఈపీఎస్ లో రెగ్యులరైజ్ చేసుకునే అవకాశం కల్పించడం జరిగిందన్నారు. జిఎంసి నుంచి ప్లాన్ అనుమతి లేకుండా, ప్లాన్ అనుమతి పొంది అందుకు విరుద్ధంగా నిర్మించిన అనధికారిక కట్టడాలను రెగ్యులరైజ్ చేసుకోవచ్చని వెల్లడించారు. ఇప్పటికే వార్డుల వారీగా సచివాలయ కార్యదర్శులు ఇంటింటి సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. బిపిఎస్ పరిధిలోకి వస్తే తక్షణమే రెగ్యులరైజ్ చేసుకోవాలని సూచించారు. బిపిఎస్ గడువు పూర్తయి రెగ్యులరైజ్ చేసుకుని యజమానులకు చెందిన భవనాలను కూల్చి వేయడం జరుగుతుందని, చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సచివాలయాల వారీగా నిర్వహించిన ఇటీవల సర్వేలో 1145 అనధికారిక భవనాలను గుర్తించడం జరిగిందని, సంబంధిత భవన యజమానులకు నోటీసులు జారీ చేయడం జరిగిందన్నారు. బీపీఎస్ లో దరఖాస్తు చేసుకున్న భవనాలకు సంబంధించిన వివరాలను గూగుల్ మ్యాప్ ద్వారా పున పరిశీలన చేయాలని అధికారులకు సూచించారు. అదేవిధంగా అనధికారికంగా ఏర్పాటు చేసిన లే అవుట్లను నిర్దేశిత మార్గదర్శకాలు మేరకు రెగ్యులైజ్ చేసుకోవాలని సూచించారు. వీటితోపాటుగా మీడియా డిస్ప్లే యాడ్ లకు సంబంధించి ప్రభుత్వ నిబంధనల మేరకు గుంటూర్ నగరంలో ఎటువంటి ప్రచారానికి సంబంధించిన డిస్ప్లే బోర్డులు ఏర్పాటు చేయాలంటే తప్పనిసరిగా ప్రతి యాడ్ ఏజెన్సీ జి ఎం సి లో రిజిస్ట్రేషన్ చేసుకొని లైసెన్స్ పొంది ఉండాలని స్పష్టం చేశారు. హోర్డింగులు ఏర్పాటు చేసిన భవనాలకు సంబంధించి స్ట్రక్చర్ స్టెబిలిటీ సర్టిఫికెట్ సమర్పించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ కార్యాలయాలపై, ప్రైవేటు ఇళ్లపై, గోడలపై, రోడ్లమీద ఫ్లెక్సీ లు బ్యానర్లు, లైటింగ్ బోర్డులు, కరపత్రాల వంటివి అంటించడం నిషేధమని స్పష్టం చేశారు. ఇటువంటి ఏమైనా ఏర్పాటు చేయాలి అంటే తప్పనిసరిగా కార్పొరేషన్ కు సంబంధించి వెల్లడించేవెల్లడించే సంబంధిత చలానా చెల్లించి అనుమతి తీసుకున్నాక మాత్రమే వాటిని ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. చలానా చెల్లించకుండా వాటినే ఏర్పాటు చేస్తే మందిత యజమానుల నుంచి భారీ అపరాధ రుసుము వసూలు చేయడమే కాకుండా, చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ప్రతి యాడ్ కు సంబంధించి నిర్దేశిత చలానా జిఎంసికి చెల్లించాల్సి ఉంటుందని, ఆ యాడ్ పై తప్పనిసరిగా ప్రింటర్, ప్రింటింగ్ ప్రెస్ ముద్రించిన అనుమతి పత్రం ముద్రించాలని స్పష్టం చేశారు. ప్రజలకు ఇబ్బంది కలిగే ప్రాంతాలలో, విద్యుత్ లైన్లు, రైల్వే లైన్ లు ఉన్న ప్రాంతాలలో ఓడింగులు ఏర్పాటు చేయడం నిషేధమని, అది ఏర్పాటుచేసిన నిర్వాహకులపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నగర ప్రజలు వీటిని పరిశీలించి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.



## విజుబుల్ పోలీసింగ్: ఎస్పీ వకుల్ జిందాల్

గుంటూరు క్రైమ్ ప్రభాతవార్త డిసెంబర్ 9: గుంటూరు జిల్లాలో ప్రజల భద్రతను పెంపొందించేందుకు, నేరాలను ముందస్తుగా అరికట్టేందుకు జిల్లా పోలీస్ శాఖ ప్రతి రోజు విస్తృతంగా "విజుబుల్ పోలీసింగ్" కార్యక్రమాలను అమలు చేస్తోందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ప్రజలకు భద్రతాభావం కల్పించేందుకు పోలీసులు, ప్రజల మధ్య సత్సంబంధాలు ఉండే విధంగా చూడాలని ఎస్పీ సూచించారు. పోలీసులు క్షేత్రస్థాయిలో నిఘా, గస్తీ కార్యకలాపాలను



నిర్వహిస్తున్నారని, ప్రధాన కూడళ్లు, వాణిజ్య కేంద్రాలు, ఆసుపత్రులు, బ్యాంకులు, విద్యాసంస్థలు వంటి ప్రదేశాల్లో పోలీసు బృందాలు క్రమం తప్పకుండా గస్తీ నిర్వహిస్తున్నాయని వెల్లడించారు. విద్యాసంస్థల పరిసరాల్లో ర్యాగింగ్, ఈవ్‌టీజింగ్, ఆకతాయితనాన్ని అరికట్టేందుకు ప్రత్యేక గస్తీ బృందాలు పనిచేస్తున్నాయని తెలియజేశారు. మహిళలు, బాలికల భద్రతకు ప్రాధాన్యత



ఇస్తున్నారని, బస్టాండ్లు, రైల్వే స్టేషన్లలో అనుమానాస్పద వ్యక్తులు, దొంగతనాలు, అక్రమ కార్యకలాపాలను అరికట్టేందుకు తనిఖీలు చేపడుతున్నారన్నారు. ట్రాఫిక్ నియంత్రణ కోసం ప్రధాన రహదారులు, కూడళ్లలో పోలీస్ బృందాలు నిర్వహించి ప్రమాదాలు జరగకుండా చూస్తున్నారని, అక్రమ రవాణా, వాహన దొంగతనాలు, గంజాయి, మాదకద్రవ్యాల రవాణా నిరోధం కోసం ఆకస్మిక వాహన తనిఖీలు చేపట్టామన్నారు. నిర్బంధ తనిఖీలు ద్వారా అనుమానాస్పద వ్యక్తుల వివరాలు సేకరించి, పోలీస్ డేటాబేస్‌తో సరిపోల్చి పూర్వ నేరచరిత్రలను పరిశీలిస్తున్నారని, రౌడీ షీటర్లు, గంజాయి కేసుల నిందితులు, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే వారి కదలికలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని చెప్పారు. జిల్లాలో శాంతి భద్రతల భంగానికి ప్రయత్నించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ వకుల్ జిందల్ హెచ్చరించారు.



## నగరంలో అనధికారిక హోల్సేల్ కూరగాయల వ్యాపారం చేస్తే చర్యలు ..

గుంటూరు కార్పొరేషన్, డిసెంబర్ 9 ( ప్రభాతవార్త ) : గుంటూరు నగరంలో ప్రభుత్వ శాఖలకు చెందిన అనుమతి లేకుండా అనధికారికంగా హోల్సేల్ కూరగాయల వ్యాపారం నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని నగర కమిషనర్ పులి శ్రీనివాసులు హెచ్చరించారు. గుంటూరు నగరంలో కొన్ని శారద కూరగాయల మార్కెట్లో మాత్రమే హోల్సేల్ కూరగాయల వ్యాపారం చేసుకు నేందుకు అనుమతి ఉందని, మరి ఇతర ప్రాంతాల్లో హోల్సేల్ కూరగాయల వ్యాపారం చేసుకునేం దుకు అనుమతి లేదని కమిషనర్ స్పష్టం చేశారు. చుట్టుపక్కల ఎవరైనా హోల్సేల్ కూరగాయల వ్యాపారం నిర్వహిస్తే చర్యలు తీసుకోవాలని సూచించారు. కొన్నిసార్లు మార్కెట్ పరిసర ప్రాంతాల్లో ఎవరైనా ఇటువంటి వ్యాపారం నిర్వహిస్తే ఆ షాపులను స్వాధీనం చేసుకోవాలని, ఆర్వో, ఆ రైలు నిరంతరం పర్యవేక్షణ నిర్వహిస్తున్నారని తెలిపారు. రోడ్డుపై అనధికారకాలు నిర్వహిస్తున్న హోల్సేల్ వ్యాపారంపై అనేక ఫిర్యాదులు ఇస్తున్నారని కమిషనర్ వివరించారు. అనంతరం పరమాయకుంటలోని చేపడుతున్న పలు అభివృద్ధి పనులను పరిశీలించారు. అభివృద్ధి పనులను ప్రత్యేకంగా పర్యవేక్షించాలని, కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించిన పక్షంలో సంబంధిత కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెట్టేందుకు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. పారిశుధ్య పనులపై ప్రత్యేక దృష్టి సారించాలని, ఎస్ ఎస్ లు వారికి కేటాయించిన ట్రాక్టర్లలో రోడ్లపై పడి ఉన్న చెట్లు కొమ్మలను తొలగించాలని సూచించారు. ఈ పర్యటనలో డి ఈలు కళ్యాణ్ రావు, హనీప్, ఆరో సాదిక్ భాష, అన్ని విభాగాల కు చెందిన అధికారులు కార్యదర్శులు పాల్గొన్నారు.



## అంగరంగ వైభవంగా శ్రీసీతారాముల కళ్యాణం





గుంటూరు కల్చరల్, డిసెంబర్ 09, ప్రభాతవార్త : స్థానిక ఆర్.అగ్రహారం శ్రీ రామనామక్షేత్రం 99వ శ్రీ రామకోటి మహోత్సవాలు ఆలయ ట్రస్టీస్ రాగం వెంకట లీలాసుందరి, బెల్లంకొండ మస్తాన్‌రావు దంపతుల ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న క్రమంలో మంగళవారం అఖండ హరినామ సంకీర్తనలు, శ్రీమాన్ క్రోసూరి కృష్ణమాచార్యులు బ్రహ్మ, ఆలయ ప్రధానార్చకులు రాఘవాచారి నిర్వహణలో వేదమంత్రాల నడుమ రాములోరి కళ్యాణం అంగరంగ వైభవంగా జరిగింది. తొలుత స్వామివార్ల ఉత్సవ విగ్రహాలను ఆలయ ధర్మకర్తలు, సంస్థవారు శోభయాత్రగా కళ్యాణమండపానికి చేర్చారు. విష్వక్సేన పూజ, పుణ్యాహావాచనం, కన్యాదానం, శుభముహుర్తం, మాంగల్య పూజతో కళ్యాణం జరిగింది. విశేషసంఖ్యలో భక్తులు అతిధులు స్వామివారి కళ్యాణ వైభవాన్ని తిలకించారు. కళ్యాణంలో పాల్గొన్న వేలాదిమంది భక్తులకు అన్నప్రాసదవితరణ జరిగింది. ప్రాంగణంలో బుర్రకథలు, హరికథలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు జరిగాయి. సాయంత్రం కళ్యాణ మూరు _లకు శోభాయాత్ర నిర్వహించారు. అక్కిశెట్టి బాబురావు, పబ్బిశెట్టి రామకృష్ణ కార్యక్రమాలను పర్యవేక్షించారు.

## కళాత్మకం ...యువజనోత్సవం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, డిసెంబరు9, ప్రభాతవార్త: యువజనం హోరెత్తిన వేళ..కళాత్మకం ప్రదర్శితమైన సంబరాన.... సృజనాత్మకత వెలికితీసే యువత ఉత్సహ కేరింతలతో కథంతొక్కిన వేదికగా ఆచార్య నాగార్జున యూనివర్సిటీలో యువజనోత్సవ సంబరం అంబరాన్ని








తాకింది. నిత్యం చదువు ధ్యాసలో నిమగ్నమైన విద్యార్థులు 3రోజుల పాటు కళల ద్వారా తమ కళానైపుణ్యాల ప్రదర్శనకు ఏఎన్‌యుకు వచ్చారు. విద్యార్థులు డాన్స్, మ్యూజిక్, ఆర్ట్స్, పెయింటింగ్, క్విజ్, ఫోక్ ఆర్కెస్ట్రా, మిమిక్రీ, మైమ్, పోస్టర్ మేకింగ్, క్లాసికల్ డాన్స్, ట్రైబల్ డాన్స్ వంటి ప్రదర్శనలతో కేరింతలు తొక్కారు. విచిత్ర వేషదారణతో, వింత ఆకారాలతో అలరించారు. విద్యార్థుల్లో సృజన ప్రదర్శనలు న్యాయ నిర్ణేతలను సైతం ఆకట్టుకున్నాయి. డిగ్రీ, పీజీ, ఫార్మశీ, వ్యాయామ, ఆర్కిటెక్చర్ ఇలా సబ్జెక్టులతో సంబందం లేకుండా కళలకు విద్యార్థులు ప్రాధాన్యం ఇచ్చారు.

**రెండోరోజు సాగిందిలా...**

ఏకపాత్రాభినయంలో గుంటూరు జెకెసికళాశాల నేటి భారతం, డా.వైఎస్.ఆర్. ఏఎన్‌యు ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ఓహోజోహో భీమ్, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల గాంధారి పాత్రపై ప్రదర్శనలు ఇచ్చారు. నాటికల అంశంలో ఏఎన్‌యు సైన్స్ కళాశాల విద్యార్థులువర్సిటీ ప్రగతిపై, విజ్ఞాన్ డిగ్రీ కళాశాలయమలోకం, నిర్మల కళాశాల సోల్జర్, ఆర్కిటెక్చర్ కళాశాల విద్యార్థులు గత, భవిష్యత్‌పై, జెకెసి కళాశాల అమ్మాయిలపై అఘాయిత్యాలు, ఏఎన్‌యు ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు బ్రహ్మచేసిన మట్టి బొమ్మ అంశాలపై ఆలోచింపచేసేలా ప్రదర్శనలు ఇచ్చారు.






**నేటితో ముగింపు: ఢీ ఫేం పండు రాక**






దక్షిణామూర్తి సెమినార్ హాల్‌లో ఉదయం 9.30 నుంచి 11.30 వరకు రంగోలి, కార్టూనింగ్, 10.నుంచి 12.30 వరకు స్పాట్ ఫోటోగ్రఫీ జరుగు తాయని యువజనోత్సవాల కోఆర్డినేటర్ ఆచార్య ఎస్.మురళీమోహన్ తెలిపారు. సాయంత్రం 5గం.నుంచి యువజనోత్సవాలలో విజేతలకు బహుమతి ప్రదానం జరుగుతుందన్నారు. ముగింపు కార్యక్రమానికి పాపులర్ టీవి షో జబర్దస్త్, ఢీ ప్రోగ్రామ్‌లలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు పొందిన పండు (ఇటుక మీద ఇటుక పెడితే ఇళ్ళౌతాది పాటతో పాపులర్ అయిన పండు ముక్యఅతిధిగా వచ్చే అవకాశం ఉంది.

## మరాఠా ప్రజల సమస్యలను సీఎం కి వివరించిన సంఘ నాయకులు

గుంటూరు విద్య డిసెంబర్ 8 ప్రభాతవార్త : టిడిపి ప్రధాన కార్యాలయం మంగళగిరి నందు ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు.. ని కలిసి ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలోని 8 లక్షల మంది మరాఠా ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ముఖ్యమంత్రి కి మరాఠా రాష్ట్ర సంఘం ఆంధ్రప్రదేశ్ అధ్యక్షులు మరాఠా వెంకట్ సోమాజీ సవివరంగా వివరించారు. ఆంధ్ర రాష్ట్ర రాజధాని ప్రాంతం నందు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ భారీ విగ్రహావిష్కరణకు విగ్రహ ఏర్పాటు చేయాలని, కుల ధ్రువీకరణ పత్రాలు పొందే విషయంలో మరాఠాలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కరించాలని, మరాఠాలను ఓబీసీలో చేర్చాలని, కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరుని తిరుపతిలో రెండెకరాలతో మరాఠా ధర్మశాల ఏర్పాటు కు స్థలం కేటాయింపు జరపాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మరాఠా డెవలప్మెంట్ కార్పొరేషన్ బోర్డ్ ఏర్పాటు చేయాలని గ్రామస్థాయి నుండి రాష్ట్రస్థాయి వరకు చత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణకు ఎటువంటి ఇబ్బందులు కలిగించకుండా త్వరితగతిన అనుమతులు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతి యందు శ్రీ ఛత్రపతి శివాజీ మహారాజ్ థీమ్ పార్క్ మ్యూజియం ఏర్పాటు కు నిధులు మంజూరు చేయాలని తదితర అనేక మరాఠా సమస్యలను ..ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన సానుకూలంగా స్పందించడం జరిగింది. ఈ సమావేశంలో మరాఠా వెంకట్ సోమాజీ , వసంత రావు జాదవ్ , దీపక్ పవార్ , సాయిరాజ్ తదితర మరాఠా నాయకులు పాల్గొన్నారు.



# పల్నాడు జిల్లా వార్త



## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన వ్యవసాయాధికారి



మాచర్ల, డిసెంబరు 9 ప్రభాతవార్త: మాచర్ల మార్కెట్ యార్డులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వ్యవసాయాధికారి డి.పాపకుమారి మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా ధాన్యం ఆరబెట్టుకున్న రైతులను కలిసి మండలంలోని అన్ని రైతు సేవా కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేశామన్నారు. రైతులు తప్పనిసరిగా ధాన్యాన్ని ఆరబెట్టుకొని తేమ శాతం 17 దాటకుండా చూసుకోవాలన్నారు. గ్రేడుల వారీగా ధాన్యానికి రేటు ఉంటుందన్నారు. ఇ-పంటలో నమోదైన రైతులు మాత్రమే ధాన్యం కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి అర్హులన్నారు. ధాన్యం విక్రయించిన రైతులకు వారి ఆధార్ అనుసంధానమైన బ్యాంకు ఖాతాల్లో 24 గంటల్లో డబ్బు జమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ఇన్‌ఛార్జి నారాయణ, వ్యవసాయ విస్తరణాధికారి బి.చౌదరిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## ప్రైవేటు స్కూల్ బస్సు డ్రైవర్లు జర జాగ్రత్త!

మాచర్ల, డిసెంబరు 9 ప్రభాతవార్త: స్కూలు బస్సులను రోడ్డుపై నడిపే ముందు స్కూల్ యాజమాన్యం, బస్సు డ్రైవర్లు జాగ్రత్తలు పాటించాలని మాచర్ల పట్టణ సీఐ వెంకటరమణ అన్నారు.



మంగళవారం పట్టణ పోలీసు స్టేషన్ ఆవరణలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ బస్సు కండీషన్, టైర్లు, బ్రేకులు, హెడ్‌లైట్లు, ఫస్ట్ ఎయిడ్ కిట్ వంటివి తప్పనిసరిగా తనిఖీ చేయాలి. బస్సుల్లో సీట్ల సంఖ్యకు మించి విద్యార్థులను ఎక్కించకూడదు. ఇది ప్రమాదాలకు దారి తీస్తుంది. పరిమితికి మించి వేగంగా బస్సులను నడపకూడదు. జాగ్రత్తగా నిదానంగా నడపాలి. స్కూల్ డ్రైవర్లు తప్పనిసరిగా గుర్తింపు కార్డు, యూనిఫాం ధరించాలి. డ్రైవింగ్ లైసెన్సు, బస్సు రిజిస్ట్రేషన్, ఫిట్‌నెస్, ఇన్సూరెన్సు పత్రాలన్నీ వెంట ఉంచుకోవాలన్నారు. మద్యం సేవించి, సెల్‌ఫోన్లో మాట్లాడుతూ వీడియోలు చూస్తూ బస్సు నడపటం పూర్తిగా నిషేధం. ప్రతి స్కూలు యాజమాన్యం తమ బస్సులు, డ్రైవర్లు మోటారు వాహనాల చట్టం ప్రకారం నిర్దేశించిన నిబంధనలు పాటించేలా చూసుకోవాలి. భద్రతా ప్రమాణాలను యాజమాన్యం తరచూ తనిఖీ చేయాలి. ప్రమాదాలు జరగకుండా, విద్యార్థులు క్షేమంగా ఇంటికి చేరేలా ఉండటం ప్రతి డ్రైవర్, యాజమాన్యం ప్రాథమిక బాధ్యత అని సీఐ స్పష్టం చేశారు. నిబంధనలు అతిక్రమిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

## ఘనంగా వైఎస్ భారతి జన్మదిన వేడుకలు

కారంపూడి, డిసెంబరు 9 ప్రభాతవార్త: వైఎస్సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ సతీమణి వైఎస్ భారతి జన్మదిన వేడుకలను మంగళవారం పల్నాడు జిల్లా మహిళా విభాగం ఉపాధ్యక్షురాలు కిల్లా



రత్నకుమారి ఆధ్వర్యంలో కారంపూడిలో ఘనంగా నిర్వహించారు. స్థానిక భవిత దివ్యాంగుల పాఠశాలలో జరిగిన ఈ వేడుకల్లో దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. రత్నకుమారి దంపతులు విద్యార్థులకు పండ్లు, చాక్లెట్లు పంపిణీ చేశారు. కిల్లా కాశీ, భవిత పాఠశాల విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## గర్భిణులకు అన్నదానం



కారంపూడి, డిసెంబరు 9 ప్రభాతవార్త: ప్రతినెలా పీఎంఎస్ఎంఏ కార్యక్రమానికి వచ్చిన గర్భిణులకు అన్నదానం చేసినట్లు శ్రీవాసవీ అన్న ప్రసాద కమిటీ నిర్వాహకులు తెలిపారు. అన్నదానానికి శాశ్వతదాత సముద్రాల ప్రకాష్, రేణుక కుటుంబ సభ్యులు కృతి, శ్రీకర్‌లు సహకరించినట్లు పేర్కొన్నారు. సుమారు 200 మందికి అన్నదానం చేసినట్లు అన్నప్రసాద కమిటీ ఫౌండర్ భవిరిశెట్టి రామారావు, మహిళా కమిటీ సభ్యులు లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, సముద్రాల పద్మ, కొల్లిపర వెంకటలక్ష్మీకుమారి, హైమావతి, ధనలక్ష్మి, పద్మ, వరలక్ష్మి, అనంతలక్ష్మి, ప్రభుత్వ వైద్యశాల డాక్టర్ రమ్య, డాక్టర్ లక్ష్మీమౌనిక, సిహెచ్ఓ మల్లయ్య, సూపర్‌వైజర్ మస్తాన్‌వలి, హెల్త్ అసిస్టెంట్ ఎం.లాలునాయక్ తదితరులు పాల్గొన్నారు.

## తిరుమలలో మేదరమెట్ల పేరును యథాతథంగా కొనసాగించాలి

కారంపూడి, డిసెంబరు 9 ప్రభాతవార్త: తరతరాలుగా తిరుమలలోని శ్రీవారి సేవలో మేదరి (మహేంద్ర) జాతి చేసిన త్యాగానికి మేదరమెట్ల పేరు యథాతథంగా కొనసాగించాలని మేదర రాష్ట్ర



వర్కింగ్ ప్రెసిడెంట్ సూదేపల్లి ఉమామహేశ్వరరావు మంగళవారం అన్నారు. శ్రీవారి ఆలయానికి అవసరమైన గంపలు, బుట్టలను అల్లేవారిని అందుకని వారుండే ప్రాంతానికి మేదరమెట్ల అని పేర్కొచ్చిందని అన్నారు. 600 సంవత్సరాల కాలం నాటి క్రీడాభిరామ గ్రంథంలో కూడా ఒరుగల్లు రాజధాని శ్రీలతో పోలిస్తే మేదరవాడను కాలి అందెతో పోల్చడం జరిగిందన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం పేరు మార్పు ప్రతిపాదనను ఖండిస్తూ తక్షణమే ఉమ్మడి ప్రకటన విడుదల చేయాలని కోరారు. తిరుమలలో మేదరమెట్ల పేరును యథాతథంగా కొనసాగించాలని సీఎం చంద్రబాబునాయుడు, టీటీడీ ఛైర్మన్‌కు సమగ్రమైన వినతిపత్రం ఇవ్వనున్నట్లు తెలిపారు. పూర్వీకులు మనకిచ్చిన వారసత్వాన్ని కాపాడుకొని మేదరమెట్ల పేరును కొనసాగించాలని కూటమి ప్రభుత్వాన్ని కోరుతున్నట్లు ఉమామహేశ్వరరావు తెలిపారు. ఆయన వెంట కొండ ఉమామహేశ్వరరావు, తమ్మినేని శ్రీనివాసరావు, పాతకోట వెంకటేశ్వర్లు, రమణయ్య, శ్రీనివాసరావు, జొరిగె శ్రీనివాసరావు, గుండా రవి తదితరులు ఉన్నారు.

## కృష్ణవేణి డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు అవగాహన సదస్సు



నకరికల్లు, డిసెంబర్ 9 ప్రభాతవార్త ::స్థానిక కృష్ణవేణి డిగ్రీ కాలేజీలో డేటా సైన్స్ మరియు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ పై రోడ్ మ్యాప్ టు లెర్న్ డేటా సైన్స్ అంశంపై మంగళవారం సెమినార్ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యూఎన్‌పి లోని బేయర్ ఫార్మాలో క్లినికల్ డేటా ఇంటిగ్రేషన్ మేనేజర్ వెంకట్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. విద్యార్థులకు డేటా సైన్స్ లో కెరీర్ అవకాశాలు, అవసరమైన నైపుణ్యాలు, భవిష్యత్ టెక్నాలజీ అవకాశాలు గురించి తెలియజేశారు. ప్రాక్టికల్ లెర్నింగ్ పద్ధతులపై విలువైన సూచనలు అందించారు. కాలేజ్ ప్రిన్సిపాల్ నాతాని వెంకటేశ్వర్లు, అధ్యాపకులు సతీష్, విద్యార్థులు పాల్గొన్నారు.

## నరసరావుపేటలో విజిలెన్స్, వ్యవసాయ శాఖ అధికారుల తనిఖీ

నరసరావుపేట క్రైమ్, డిసెంబర్ 9 ప్రభాతవార్త ::జిల్లా రీజినల్ విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ అధికారి డి సూర్య శ్రావణ్ కుమార్ ఆదేశాల ప్రకారం నరసరావుపేట పట్టణంలో వివిధ పార్సిల్ కార్యాలయాల్లో ఆకస్మిక తనిఖీలు మంగళవారం నిర్వహించారు. అనుమతులు లేకుండా రవాణా చేస్తున్న వివిధ కంపెనీలకు సంబంధించిన బయో ఉత్పత్తులను గుర్తించి తాత్కాలికంగా నిలుపుదల చేశారు.వివిధ పురుగు మందులకు సంబంధించి కొంతమంది దిగుమతి దారులు అందజేసిన



బిల్లులను, అనుమతి పత్రాలను పరిశీలించి వాటిలో అనుమతులు లేకుండా అక్రమంగా తెలంగాణ రాష్ట్రం నుండి ఏపి లో పలు ప్రాంతాలకు రవాణా చేస్తున్న 6 రకాల 12.29 లక్షల విలువైన 188.8 లీటర్ల బయో ఉత్పత్తులు గుర్తించి సీజ్ చేశారు. ఆయా నిల్వలు నరసరావుపేట మండల వ్యవసాయ అధికారి కార్యాలయానికి తరలించారు. నిషేధిత, పురుగు మందులు కలిగి ఉన్నా, విక్రయాలు జరిపినా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దాడులలో గుంటూరు విజిలెన్స్ అండ్ ఎన్ఫోర్స్మెంట్ కార్యాలయ అధికారులు ఏ సి.హెచ్ ఆదినారాయణ, సిఐ కె.చంద్రశేఖర్,నరసరావుపేట మండల వ్యవసాయ అధికారిణి వి.శాంతి సిబ్బంది పాల్గొన్నారు.

## డాక్టర్ గోపిరెడ్డిని సన్మానించిన జిల్లా మైనార్టీ నాయకులు

నరసరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :: స్థానిక గుంటూరు రోడ్డులోని వైఎస్సీపీ కార్యాలయంలో మంగళవారం జిల్లా వైఎస్సీపీ మైనార్టీ నాయకులు వైసిపి పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డిని ఘనంగా సత్కరించారు. నూతనంగా పల్నాడు జిల్లా మైనార్టీ వైస్ ప్రెసిడెంట్ సయ్యద్. ఖాదర్ బాషా, పల్నాడు జిల్లా జనరల్ సెక్రెటరీ సయ్యద్. మహమ్మద్, పల్నాడు జిల్లా సెక్రెటరీ సయ్యద్. ఖాజా, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ షేక్. మహమ్మద్ రఫీ లు నూతనంగా ఎన్నికైన సందర్భంగా డాక్టర్ గోపిరెడ్డిని గజ మాలలతో ఘనంగా సత్కరించారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై ఏం రెడ్డి విద్యార్థుల అవగాహన కార్యక్రమం

నకరికల్లు,డిసెంబర్ 9 ప్రభాతవార్త ::మండలంలోని చేజెర్లవారి పాలెం గ్రామంలోని ఏ.ఎం.రెడ్డి స్మారక ఫార్మసీ కళాశాల విద్యార్థిని విద్యార్థులు మంగళవారం నరసరావుపేట ప్రధాన ప్రాంతాల్లో పర్యటించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి పట్ల కరపత్రాలతో ప్రజల్లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని కళాశాల కార్యదర్శి ఆట్లూరి శాంతి శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించి, మాట్లాడుతూ టైఫస్ వ్యాధి ప్రస్తుత శరవేగంగా వ్యాప్తి చెందుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి. భార్గవ భూషణ రావు, అధ్యాపకులు డాక్టర్ వెంకట గోపయ్య, సిహెచ్. అజయ్ కుమార్, సాయి తేజ, విభాగాధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నియోజకవర్గంలో అవినీతి లేదు.. అభివృద్ధి మాత్రమే ఉంది:: ఎమ్మెల్యే

నరసరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త :: నరసరావుపేట నియోజకవర్గంలో అభివృద్ధి మాత్రమే జరుగుతుందని ఎక్కడ అవినీతిని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు స్పష్టం చేశారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాయకులు గంగుల పెద్దిరెడ్డి, గూడూరు నరసింహారావు, కొట్ట కిరణ్,రామకృష్ణ,నేలటూరి మురళీ తదితరులతో కలిసి విలేకరులతో



మాట్లాడారు. ఓడిపోవడంతో మాజీ ఎమ్మెల్యే అసత్య ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో అక్రమాలు, అన్యాయాలు, దౌర్జన్యాలు పెరగటం వల్ల ప్రజా వ్యతిరేకత వచ్చిందన్నారు. ప్రజలు కూటమి ప్రభుత్వాన్ని కోరుకొని వైయస్సార్సీపీకి కనీసం ప్రతిపక్ష హోదా కూడా ఇవ్వలేదన్నారు. వైకాపా వారికి మహిళలు అంటే చిన్న చూపు అన్నారు. 2008 నుండి లింగంగుంట్ల భూముల సమస్య పరిష్కారం కోసం పోరాటాలు జరుగుతున్నాయని తెలిపారు. ఆ పోరాటంలో వైద్యునిగా, ప్రజాప్రతినిధిగా తన వంతు సహకారం అందిస్తున్నానని వివరించారు. కోటప్పకొండ అభివృద్ధి తో పాటు స్టేడియాన్ని బ్రహ్మాండంగా తయారు చేశామన్నారు. పట్టణంలో ప్రతిరోజు పారిశుధ్య కార్యక్రమాలను స్వయంగా పర్యవేక్షి స్తూ పనిచేస్తున్నానని తెలియజేశారు. జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో గత ప్రభుత్వం పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడిందని ఎమ్మెల్యే ఆరోపించారు. ఎన్నికలకు ముందు తమ పార్టీ నాయకులను అన్యాయంగా అక్రమ కేసులతో జైలుకు పంపారని గుర్తు చేశారు. నియోజకవర్గంలో గడిచిన 20 నెల కాలంలో 20 సీసీ రోడ్లు వేసామని రెండు ఫ్లై ఓవర్లు నిర్మించామన్నారు. తాను గాలిలో గెలవలేదని మహిళలు, రైతులు, యువత అన్ని వర్గాల ప్రజల సహకారంతో వారి మద్దతుతో విజయం సాధించానని తెలిపారు. ఎక్కడ తమ విజయం అనంతరం దౌర్జన్యాలకు పాల్పడలేదని పేర్కొన్నారు. 2029 ఎన్నికల్లోను రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా చంద్రబాబు నాయుడు ఐదోసారి ప్రమాణ స్వీకారం చేస్తారని, నరసరావుపేటలో ఎమ్మెల్యేగా విజయం సాధిస్తానని డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు పేర్కొన్నారు.

## మంత్రి నారాయణను కలిసిన సిఎల్ఈఎస్ఏ సంఘం నాయకులు

నరసరావుపేట డిసెంబర్ 9 ప్రభాతవార్త :: సి. ఎల్. ఈ. ఎస్. ఏ ఆంధ్రప్రదేశ్ సంఘం రాష్ట్ర నాయకులు మున్సిపల్ మరియు పట్టణ ప్రణాళిక అభివృద్ధి మంత్రి పి నారాయణ ను



మర్యాదపూర్వకంగా మంగళవారం కలిశారు. మంత్రివర్యులు నారాయణ ని కలిసి ఇంజనీర్స్ వృత్తిలో ఉన్న సమస్యల మీద చర్చించారు. ఈ మేరకు సంఘం తరఫున వారు వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ నిబంధనలకు సంబంధించి వివరాలను తెలియజేసి సహకరించాలని నాయకులు విజ్ఞప్తి చేశారు. మంత్రి నారాయణ తాము వారి దృష్టికి తీసుకువెళ్లిన సమస్యలపై సానుకూలంగా స్పందించి వాటిని పరిష్కరిస్తారని హామీ ఇచ్చినట్లు తెలిపారు. అదేవిధంగా అసోసియేషన్ నాయకులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు కొమ్మసాని కమలాకర రెడ్డి, ముఖ్య కార్యదర్శి వివిజులీలీ మూర్తి, కార్యనిర్వాహక కార్యదర్శి ఆర్ సతీష్ కుమార్,. ప్రాంతీయ సమన్వయకర్త బి వెంకటనారాయణ, కార్యవర్గసభ్యుడు అనంత శ్రీనివాసరావుపాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలో సేవా కార్యక్రమాలు

రొంపిచర్ల,డిసెంబర్ 9 ప్రభాతవార్త : పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ లో మంగళవారం ఎస్ఎస్ ఎన్ కళాశాల మాజీ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ దివంగత నాగసరపు రామారావు, ధర్మపత్ని సుబ్బరత్నం జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు సేవా కార్యక్రమాల నిర్వహించారు. కళాశాల సెక్రటరీ,



మాజీ మున్సిపల్ చైర్మన్ నాగసరపు సుబ్బరాయ గుప్తా ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు అన్నదాన కార్యక్రమం తదితర సేవా కార్యక్రమాలను నిర్వహించారు. కార్యక్రమానికి ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు ముఖ్యఅతిథిగా హాజరై గర్భిణీ స్త్రీలకు అన్నదానం చేశారు. మాజీ మున్సిపల్ చైర్మన్ గుప్తా మాట్లాడుతూ తమ కుటుంబ పెద్దలు చూపిన మార్గంలో ముందుకు వెళుతున్నట్లు తెలిపారు. తమకు సహకారం అందిస్తున్న ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబుకు, పార్టీ నాయకులతో పాటు స్నేహితులకు నాగసరపు సుబ్బరాయ గుప్తా కృతజ్ఞతలు తెలిపారు. నాగసరపు సుబ్బరాయ గుప్తా కుమారులు రూపేష్ గుప్తా, రామ్ దేవ్ గుప్తా తెలియజేసినారు. కూటమి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, వనమా సాంబశివరావు, గట్టుపల్లి సత్యనారాయణ, పచ్చిపులుసు సతీష్, ఆదిరెడ్డి, చేగు వెంకటేశ్వరరావు, చీతిరాల గురు పెద్దన్న, పెరుమాళ్ళ సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.


## నేడు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేక ర్యాలీ

డాక్టర్. గోపిరెడ్డి నరసరావుపేట,డిసెంబర్ 9 ప్రభాతవార్త :: మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించిన 17 మెడికల్ కాలేజీల్ని కూటమి ప్రభుత్వం ప్రైవేటీకరణ చేయటం దారుణమైన అంశమని వైయస్సార్సీపి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మంగళవారం విలేకరుల సమావేశంలో నాయకులతో కలిసి మాట్లాడారు.మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణకు నిరసనగా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు.వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నవంబర్ ఐదో తారీకు నుంచి కోటి సంతకాల సేకరణ



రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించి డిసెంబర్ 10వ తారీఖు పూర్తి చేశామన్నారు. ప్రజలు స్వచ్ఛందంగా పార్టీలకతీతంగా పాల్గొనడం జరిగిందిని తెలిపారు. ప్రజలందరూ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ సరైనది కాదని సంతకాలు చేశారని పేర్కొన్నారు. నరసరావుపేట నియోజకవర్గంలో దిగ్విజయంగా 62,500 సంతకాలను సేకరించామన్నారు.పుస్తకాల రూపంలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమం జరిగిందని వివరించారు . ప్రతి పుస్తకానికి 100 సంతకాలు స్వీకరించి, ప్రతి వార్డు నుంచి ప్రతి గ్రామం నుంచి సంతకాల సేకరణ తో వారి మద్దతు తీసుకున్నామని తెలిపారు. పేరు, ఫోన్ నెంబర్ , నివాస ప్రాంతం సంతకం ఈ నాలుగు అంశాలు పొందుపరచడం జరిగిందని తెలియజేశారు. గుంటూరు రోడ్డులోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి లింగంగుంట్ల లోని జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వద్దకు ర్యాలీగా తీసుకువెళ్లి ఇస్తామన్నారు. ఈనె15 తారీఖున అన్ని జిల్లా కేంద్రాల నుంచి పార్లమెంట్ నియోజకవర్గానికి పుస్తకాలు ఒక పెద్ద వెహికల్ ఏర్పాటు చేసి ఇక్కడి నుంచి తాడేపల్లి కేంద్ర కార్యాలయానికి తీసుకువెళతామన్నారు. సంతకాల సేకరణ చేసిన ప్రతులను తరలించే కార్యక్రమాన్ని ఉదయం 10 గంటలకి గుంటూరు రోడ్లోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ నుంచి జిల్లా పార్టీ కార్యాలయానికి తరలించే కార్యక్రమం చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు శ్రేయోభిలాషులు అందరు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి విజ్ఞప్తి చేశారు.కార్యక్రమంలో షేక్ కరీముల్లా ,శ్రీనివాస్ రెడ్డి,గాబ్రెల్, ఎజ్రా,అన్న చంద్రమోహన్,ఆకాష్, అంజయ్య ,బాల శ్రీనివాస్ రెడ్డి ,శివకోటి,సుజాత పాల్ ,సురేంద్ర గారు,హెల్డా,రవీంద్ర బాబు గారు,వేణు, వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

## దేశ బాస్కెట్ బాల్ టీమ్ వైద్యుడు డాక్టర్ ఈశ్వర్ తేజ జన్మదిన వేడుకలు



రొంపిచర్ల, డిసెంబర్ 9 ప్రభాత వార్త: తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, శ్రీ కృష్ణ చైతన్య విద్యాసంస్థల అధినేత కొల్లి బ్రహ్మయ్య తనయుడు డాక్టర్ కొల్లి ఈశ్వర్ తేజ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక కార్యక్రమాలలో ప్రముఖులు మాట్లాడుతూ భారత సీనియర్ పురుషుల బాస్కెట్ బాల్ జట్టుకు అధికారిక టీమ్ వైద్యునిగా డాక్టర్ కొల్లి ఈశ్వర్ తేజ కొనసాగుతున్నారని తెలిపారు. దేశంలోని జాతీయ జట్లకు ఆయవైద్య సేవలు అందించడం పల్నాడు జిల్లాకు, నరసరావుపేట నియోజకవర్గానికి గర్వకారణం అన్నారు. ఈశ్వర్ తేజకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఈ సందర్భంగా వారు డాక్టర్ కొల్లి ఈశ్వర్ తేజను దీవించారు. తన కుమారుడు డాక్టర్ కొల్లి ఈశ్వర్ తేజా జన్మదినం పురస్కరించుకొని జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు కొల్లి బ్రహ్మయ్యపేర్కొన్నారు.

## రూ.2 లక్షల విలువైన విలువైన మొబైల్ ఫోన్లు బాధితులకు అప్పగింత



మాచర్ల, డిసెంబరు 9 ప్రభాతవార్త: పోగొట్టుకున్న 10 మొబైల్ ఫోన్లను పోలీసులు విజయవంతంగా రికవరీ చేసి, వాటిని సబంధిత ఫిర్యాదు దారులకు అప్పటించారు. ఈ మొబైల్ ఫోన్ల విలువ సుమారు రూ.2 లక్షలకుఎపైగా ఉంటుందని పట్టణ సీఐ వెంకటరమణ తెలిపారు. మాచర్లలో మంగళవారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోయాయన్న ఫిర్యాదు అందడంతో జిల్లా ఎస్పీ కృష్ణారావు, గురజాల డీఎస్పీ జగదీష్ ఆదేశాల మేరకు ప్రత్యేక దర్యాప్తు చేపట్టినట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా కేసులు నమోదు చేసి సాంకేతిక సమాచారంతో ట్రేసింగ్ నిర్వహించినట్లు తెలిపారు. ఈ ట్రేసింగ్‌లో మొత్తం 10 మొబైల్ ఫోన్లు రికవరీ చేసి బాధితులకు అప్పగించినట్లు తెలిపారు. బాధితులకు వారి మొబైల్ ఫోన్లు తిరిగి అందించడంతో పోలీసు శాఖపై ప్రజల్లో విశ్వాసం మరింత పెరిగిందని అధికారులు వెల్లడించారు. ఈ రికావరీలో సీఐ వెంకటరమణతోపాటు ఏఎస్సై కోటేశ్వరరావు, కానిస్టేబుళ్లు ప్రభుదాసు, సునీల్, కృష్ణమనోహర్ తదితరులు పాల్గొన్నారు.

## 13న పల్నాడు మెగా బైబిల్ క్విజ్

మాచర్ల, డిసెంబరు 9 ప్రభాతవార్త: యువత ఆధ్యాత్మిక భావన పెంపొందించుకోవడానికి ప్రతి ఒక్కరూ నైతిక విలువలతో బతకడానికి బైబిల్ మార్గం చూపిస్తుందని, అందుకోసమే బైబిల్ క్విజ్ ద్వారా అందరిలో స్ఫూర్తి నింపుతున్నట్లు బైబిల్ క్విజ్ కన్వీనరు, డిజిటల్ బైబిల్ కాలేజీ కన్వీనరు శంకర్ తెలిపారు. బైబిల్ గ్రంథంలోని యోహాను సువార్త, యోహాను రాసిన మూడు పత్రికల అంశాలపై డిసెంబరు 13న సమర్పణ ప్రార్థనా మందిరంలో బైబిల్ క్విజ్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజేతలకు మొదటి బహుమతి రూ.20 వేలు, ద్వితీయ బహుమతి రూ.15 వేలు, తృతీయ బహుమతి రూ.10 వేలు, నాలుగు నుంచి పదో స్థానంలో నిలిచిన వారికి రూ.వెయ్యి, పాల్గొన్న ప్రతిఒక్కరికి సర్టిఫికెట్ అందజేయనున్నట్లు తెలిపారు. రిజిస్ట్రేషన్ వివరాలకు కన్వీనరు పాస్టర్ శంకర్ 6362218163, పాస్టర్ ప్రసాద్ 9866372314, బ్రదర్ రాజశేఖర్ 9652611348, పాస్టర్ మోహన్ 9849544077 నంబర్లలో సంప్రదించాలన్నారు.

## ముగిసిన ఎడ్లబండలాగుడు ప్రదర్శన

### నాలుగు పళ్ల విభాగంలో పల్నాడు జిల్లా ఎడ్లజతకు ప్రథమం

గురజాల, డిసెంబరు 9 ప్రభాతవార్తః పట్టణంలో వేంచేసియున్న శ్రీపాతపాటేశ్వరి అమ్మవారి తిరునాళ్ల సందర్భంగా నిర్వహిస్తున్న ఎడ్ల బండ లాగు పోటీలు మంగళవారంతో ముగిశాయి.



చివరిరోజు నిర్వహించిన నాలుగుపళ్ల విభాగం పోటీల్లో పల్నాడు జిల్లా దాచేపల్లి మండలం కేశానుపల్లికి చెందిన నెల్లూరి రామకోటయ్య ఎడ్లజత పందెపు బండను 3909 అడుగుల దూరం లాగి ప్రథమస్థానం కైవసం చేసుకుంది. తెలంగాణ రాష్ట్రం మేళ్లచెరువుకు చెందిన కొప్పుల గోవర్ధన్‌రెడ్డి, ప్రవలీష్‌రెడ్డి ఎడ్లజత 3882 అడుగులతో రెండోస్థానం, ప్రకాశం జిల్లా బేస్తవారిపేట మండలం బసినేపల్లికి చెందిన యండ్లకండ్ల శ్రీనివాసులు ఎడ్లజత 3756 అడుగులతో మూడోస్థానం, బాపట్ల జిల్లా కొల్లూరు మండలం అనంతపురంకు చెందిన బుసిలీలాసాయి మనోహర్, గుంటూరు జిల్లా పెదకాకాని మండలం ఆలా రాజేష్ యాదవ్ సంయుక్త ఎడ్లజత 3750 అడుగులు, గుంటూరు జిల్లా ప్రత్తిపాడుకు చెందిన పమిడి అంజయ్య చౌదరి ఎడ్లజత 3750 అడుగులతో సంయుక్తంగా నాలుగోస్థానం, పల్నాడు జిల్లా క్రోసూరు మండలం బయ్యవరంకు చెందిన కడియం మణికంఠ ఎడ్లజత 3718 అడుగులతో ఐదస్థానంలో నిలిచాయి.

## హాస్టల్స్, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించిన రాష్ట్ర కమిటీ సభ్యుడు లక్ష్మిరెడ్డి





గురజాల, డిసెంబరు 9 ప్రభాతవార్తః మండలంలోని పలు ప్రభుత్వ హాస్టల్స్, అంగన్‌వాడీ కేంద్రాలను రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యుడు లక్ష్మిరెడ్డి మంగళవారం తనిఖీ చేశారు. అనంతరం ఆర్డీవో కార్యాలయంలో ఆర్డీవో మురళీకృష్ణతో సమావేశమయ్యారు. ప్రభుత్వ హాస్టల్స్, అంగన్‌వాడీ కేంద్రాలపై ఆరా తీశారు. అనంతరం సిబ్బందితో కలిసి మండలంలోని జంగమహేశ్వరపురం, గంగవరం, పట్టణంలోని హాస్టల్స్ ని, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించి మెనూ ప్రకారం పిల్లలకు అందాల్సిన పౌష్టికాహారంపై ఆరా తీశారు. మెనూను పరిశీలించారు. నాణ్యమైన మధ్యాహ్న భోజనం అందించాలని సూచించారు.

## తిరుమల అధ్యాపకునికి డాక్టరేట్



నరసరావుపేట, డిసెంబర్ 9 ప్రభాతవార్త ::తిరుమల ఇంజనీరింగ్ కాలేజీ నందు ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగములో అసోసియేట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న తాటి జగదీష్ డాక్టరేట్ పట్టా సాధించారు. మంగళవారం ఆయనను అభినందించి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి నారాయణ వివరాలు తెలియజేశారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ విభాగంలో పనిచేస్తున్న ప్రొఫెసర్ సమతా ఆరిఖి పర్యవేక్షణలో పీహెచ్డీ పట్టాను సాధించారన్నారు. సిష్టమాటిక్ ఎక్స్ట్రాక్షన్ అండ్ బర్స్ట్ సస్పెక్టబులిటీ అసెస్మెంట్ ఆఫ్ గ్లా లేక్స్ యూజింగ్ సాటిలైట్ ఇమేజెస్ అనే అంశంపై పరిశోధన చేసినట్లు తెలిపారు. ఈ అంశం మీద డా.జగదీష్ జర్నల్స్ పేపర్స్ ను ప్రచురించారు. డా. జగదీష్ చేసిన ఈ పరిశోధన విద్యార్థులకు ఆదర్శమన్నారు. అతి చిన్న గ్రామంలో జన్మించి ఇంజనీరింగ్ కళాశాల అధ్యాపకునిగా విధులు నిర్వహిస్తూనే ఆయన పీహెచ్డీ ని సాధించారని తెలిపారు.డాక్టరేట్ సాధించిన జగదీష్ ను కళాశాల చైర్మన్ బొల్లా బ్రహ్మనాయుడు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ట్రావెల్ సత్యనారాయణ అభినందించారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే వందరోజుల కార్యక్రమం: ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్

పెదకూరపాడు డిసెంబర్ 9 ప్రభాతవార్త: ముస్సాపురం గ్రామంలో " ప్రజల వద్దకు ప్రవీణ్ 100 రోజులు 100 గ్రామాలు " కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ పాల్గొన్నారు.తమ సమస్యలను ఎమ్మెల్యేకు వివరించేందుకు గ్రామ ప్రజలు అధిక సంఖ్యలో



తరలివచ్చారు. ప్రజల సమస్యలను నేరుగా విని తక్షణమే పరిష్కారమయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఎమ్మెల్యే కోరారు.ప్రతి ఒక్కరి సమస్య పరిష్కారమయ్యేలా అధికారులు పని చేయాలన్న ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు.గ్రామ ప్రజల సమస్యల పరిష్కారం, గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా 100 రోజులు 100 గ్రామాల పర్యటన కొనసాగుతుందన్న ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ధనలక్షి, ఎంపీడీవో శ్రీలముస్సాపురం గ్రామ నాయకులుదాసరి రాంబాబు, దాసరి కోటేశ్వరరావు, దాసరి శ్రీను, దాసరి చిన్న కోటయ్య, గంట ప్రసాద్, గంట సత్యనారాయణ, పాటిబండ్ల బ్రహ్మం, మెరిగ సాంబయ్య, బత్తుల రమేష్, బత్తుల నారాయణ, బత్తుల మల్లేశ్వరరావు, అన్నవరపు రవి మండల పార్టీ అధ్యక్షులు ఏటుకూరు బ్రహ్మయ్య, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మృతి చెందిన కార్యకర్త కుటుంబానికి ఆర్థిక సహాయం

పెదకూరపాడు డిసెంబర్ 9 ప్రభాతవార్త: స్థానికంగా నివాసం ఉంటూ బొంతలు కొట్టుకొని జీవనం సాగిస్తున్న టిడిపి కార్యకర్త సుబోజి అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న మాజీ



టిడిపి మండల పార్టీ అధ్యక్షులు ఆత్తిమల రమేష్ ఆయన మృతదేహానికి నివాళులర్పించారు. వారి కుటుంబానికి ఎమ్మెల్యే భాష్యం ప్రవీణ్ సూచనలతో పదివేల రూపాయలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో14 డీసీ సంఘం డిస్ట్రిబ్యూటరి కమిటీ చైర్మన్ వడ్లమూడి అప్పారావు, మాజీ ఎంపీపీ గల్లా బాబురావు, పాల్గొని నివాళులర్పించారు.

## క్రోసూరు డిప్యూటీ మండల అధికారిని సన్మానించిన గార్లపాటి

క్రోసూరు( డిసెంబర్ 9 ప్రభాతవార్త: పల్నాడు జిల్లా క్రోసూరు మండలంలో డిప్యూటీ ఎంపీడీవో షేక్ మహబూబ్ సుభానిని శాలువాతో సన్మానించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి రాష్ట్ర హానర్బల్ చైర్మన్



సేవారత్న గార్లపాటి దాసు గారు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా పరిషత్ అధ్యక్షులు పెరిమలపల్లి కోటయ్య, ఎస్సీ ఎస్టీ హక్కుల పరిరక్షణ మండలి పల్నాడు జిల్లా అధ్యక్షులు చిలకా భాస్కరరావు, ఎస్టీ నాయకులు నల్లగొండ వెంకయ్య తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా గార్లపాటి దాసు మాట్లాడుతూ గ్రామాల్లోని సచివాలయ సిబ్బంది టైంకు హాజరై ప్రజల సమస్యలను త్వరితగతిన పరిష్కరించే విధంగా పనిచేయాలని కోరారు. అదేవిధంగా మండలంలోని సచివాలయాలపై క్రమం తప్పని తనిఖీలు చేపట్టాలని సూచించారు.

## జిపిఎస్ నిబంధనలపై రైతుల నిరసన



భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 9, ప్రభాతవార్త:రైతు సేవా కేంద్రాల ద్వారా రైస్ మిల్లులకు ధాన్యాన్ని తరలించేందుకు జిపిఎస్ చేసిన ట్రాక్టర్లను మాత్రమే ప్రభుత్వం అనుమతించడంపై భట్టి ప్రోలు మండలంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. హార్వెస్టర్లతో దిగుబడి చేసిన ధాన్యాన్ని ఆరబెట్టి మిల్లర్లకు తరలించేందుకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన జిపిఎస్ ట్రాక్టర్ల వలన ఇబ్బందులు తలెత్తుతున్నాయని రైతులు ఆందోళన చెందుతున్నారు.ప్రతి గ్రామంలో పదుల సంఖ్యలో ట్రాక్టర్లు ఉన్నప్పటికీ జిపిఎస్ చేసిన ట్రాక్టర్లు రెండుకు మించి లేనందున సమస్యలు తిష్టవేశాయని రైతులు పేర్కొంటున్నారు.

## నేడు కోటి సంతకాల సేకరణ ముగింపు




భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 9, ప్రభాతవార్త:వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి ఆదేశాల ప్రకారం మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం వేమూరు నియోజకవర్గంలో ముగుస్తుందని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వరికూటి అశోక్‌బాబు తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ భట్టి ప్రోలు మండలంలోని అద్దేపల్లిలో బుధవారం ఉదయం 9 గంటలకు ముగింపు కార్యక్రమం జరుగుతుందని చెప్పారు.ఈ కార్యక్రమానికి వైసీపీ నాయకులు,కార్యకర్తలు,అభిమానులు అధిక సంఖ్యలో తరలిరావాలని అశోక్‌బాబు పిలుపునిచ్చారు.

## మెడికల్ క్యాంపు నిర్వహించేటప్పుడు సమయపాలన పాటించాలి



కొల్లిపర, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) : గ్రామాల్లో మెడికల్ క్యాంపులు నిర్వహించేటప్పుడు సమయపాలన తప్పని సరిగా పాటించాలని జిల్లా మేనేజర్ రాఘవకుమార్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అన్నవరంలో వైద్యాధికారులు ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ క్యాంపును నిర్వహించడంతో ఆయన తనిఖీ చేశారు. 104వాహనంలో ఉన్న మందులను, రికార్డులను తనిఖీ చేసి వైద్యాధికారులకు సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు ప్రతి నెలా నిర్వహించు ఎఫ్‌పిసి క్యాంపుల్లో మంచంలో ఉన్న వారికి కూడా ఇంటికి వెళ్లి వైద్య సేవలు కల్పించాలని తెలిపారు. గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని చెప్పారు. కార్యక్రమంలో మండల వైద్యాధికారి నేహ, ఎఎన్ఎం సునీత, డిఇఓ బొమ్ము కోటిరెడ్డి, ఆషా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి



కొల్లిపర, డిసెంబర్ 9 (ప్రభాతవార్త) : సచివాలయంలో పని చేస్తున్న సిబ్బంది ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని డిప్యూటీ ఎంపీడీవో దానయ్య అన్నారు. మంగళవారం మండల పరిధిలోని వల్లభాపురం సచివాలయాన్ని ఆయన తనిఖీ నిర్వహించారు. రికార్డులకు పరిశీలించి సచివాలయ సిబ్బందికి తగు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈ సందర్భంగా దానయ్య మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది సమయపాలన తప్పని సరిగా పాటించాలని లేకపోతే తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. సచివాలయంలో పని చేస్తున్న సిబ్బంది ప్రభుత్వ నిబంధనలను తప్పని సరిగా పాటించాలన్నారు. సచివాలయంఠ ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. అదే విధంగా పంచాయితీ కార్యదర్శులు పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.

## 11న మండల కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక



వేమూరు డిసెంబర్ 9 (ప్రభాతవార్త) : వేమూరు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యుని ఎన్నిక ఈనెల 11వ తేది మధ్యాహ్నం ఒంటిగంటకు మండల పరిషత్ కార్యాలయంలో జరుగుతుందని మండల పరిషత్ అభివృద్ధి అధికారి రవికుమార్ తెలియజేశారు. వేమూరు మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మృతి చెంది ఉన్నందున ఏర్పడిన ఖాళీని భర్తీ చేసేందుకు రాష్ట్ర ఎన్నికల సంఘం నోటిఫికేషన్ జారీ చేసిందన్నారు. అందులో భాగంగా ఈనెల 11వ తేదిన ఉదయం 10గంటలకు నామినేషన్ల స్వీకరణ, 12గంటలకు నామినేషన్ పరిశీలన 12గంటల నుంచి ఒంటిగంట వరకు నామినేషన్ల ఉపసంహరణ జరుగుతుందన్నారు. అనంతరం ఈ ఎన్నికకు మండలంలోని ఎంపీటీసీ సభ్యులందరూ తప్పక హాజరు కావాలని ఎంపీడీవో రవికుమార్ తెలియజేశారు.

## వైసిపి సంతకాల సేకరణ ప్రతులతో ర్యాలీ

తెనాలి టౌన్ డిసెంబర్9(ప్రభాతవార్త): మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం పిలుపుమేరకు పట్టణంలో నిర్వహించిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమ ప్రతులతో పట్టణంలో బుధవారం ర్యాలీ నిర్వహించనున్నట్లు మాజీ శాసనసభ్యులు అన్నాబత్తుని శివకుమార్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని వైసీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తూ చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి,తెనాలి నియోజకవర్గం లో విశేష స్పందన లభించిందని ఆయన తెలిపారు. ఇప్పటివరకు పట్టణంలో 70 వేల సంతకాలు సేకరించినట్లు సేకరించిన సంతకాల ప్రతులతో బుధవారం పట్టణంలోని చిట్టి ఆంజనేయస్వామి దేవాలయం నుండి టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ మీదుగా వహాబ్ చౌక్ వంతెన వరకు ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. సేకరించిన సంతకాల ప్రతులను కేంద్ర కార్యాలయానికి అందించినట్లు ఆయన తెలిపారు. కావున తెనాలి నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శ్రేణులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మాజీ ఎమ్మెల్యే శివకుమార్ కోరారు.



## కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియాగాంధీ జన్మదిన వేడుకలు



తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్9 (ప్రభాతవార్త): జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు,యుపిఏ ఛైర్పర్సన్ శ్రీమతి సోనియాగాంధీ 80వ జన్మదిన వేడుకలు, మంగళవారం తెనాలి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి డాక్టర్ చందు సాంబశివుడు ఆధ్వర్యంలో, ఘనంగా నిర్వహించారు. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పొన్నూరు నాగ సూర్య శేఖర్ రావు,పెనుగొండ శివకుమార్ భీమా రమేష్,పి.స్టీవెన్ బాబు, వై. శంకర్రావు,కె.కోటేశ్వరరావు, ఎస్. సుబ్బారావు,షేక్.నాగూర్, బిన్ను,నరసింహారావు,ప్రసాద్, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కమీషన్ ఛైర్మన్‌తో దిలీప్‌రాజా సమావేశం

తెనాలి టౌన్ డిసెంబర్9(ప్రభాతవార్త): ఆంధ్రప్రదేశ్ ఎస్సీ కమీషన్ ఛైర్మన్ కె.ఎస్.జవహర్ తో, మాజీ ఉప ప్రధాని స్వర్గీయ బాబూ జగ్జీవన్ రామ్ బయోపిక్ పై ఆయన కార్యాలయంలో చర్చలు జరిపినట్లుగా మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ ఆంధ్ర ప్రదేశ్ ( మాఏపి) 24 విభాగాల యూనియన్ వ్యవస్థాపకులు సినీదర్శకుడు దిలీప్ రాజా తెలిపారు.స్థానిక మాఏపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సినిమా నిర్మాణంపై జరుగుతున్న జాప్యానికి గల కారణాలను విశ్లేషించినట్లు చెప్పారు.వంద సంవత్సరాల క్రితం జరిగిన యదార్థ సన్నివేశాల చిత్రీకరణకు మరో ఆరు మాసాల వ్యవధి పడుతుందని తెలియజేసినట్లు ఆయనపేర్కొన్నారు.ఆరోజుల్లో విద్యుచ్ఛక్తి,రహదారులు, పక్కా భవనాలు లేనందువలన సెట్టు వేయాల్సి ఉందని చిత్రీకరించడానికి రావటంతో సమయం పడుతుందని వివరించినట్లు చెప్పారు.బాబూజగ్జీవన్ రాం నాటి స్వాతంత్రోద్యమంలో మహాత్మా గాంధీతో కలిసి రెండు పర్యాయాలు జైలు జీవితం గడిపిన ప్రధాన సంఘటనలు,సుభాష్ చంద్రబోస్,భగత్ సింగ్ ,చంద్రశేఖర్ ఆజాద్ లు బ్రిటిష్ పాలకులకు వ్యతిరేకంగా పోరాడిన సన్నివేశాలు చిత్రంలో ఉన్నాయని తెలియజేసినట్లు దిలీప్ రాజా తెలిపారు.



## ఒరిగిన ట్రాన్స్ ఫార్మర్‌ను తొలగించిన విద్యుత్ సిబ్బంది

తెనాలి టౌన్ డిసెంబర్9(ప్రభాతవార్త): పట్టణంలోని టెలిఫోన్ ఎక్స్ఛేంజ్ రోడ్డులో మంగళవారం విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ఒక్కసారిగా పక్కకు ఒరిగి పడిపోయింది.మురుగు కాలువగట్టున ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ సపోర్ట్ దిమ్మ క్రింది భాగం భూమిలోకి కృంగిపోవటంతో ప్రక్కనే ఉన్న ఇంటి మీదకి ఒరిగిపోయింది. ఈ హఠాత్పరిణామంతో చుట్టుపక్కల ప్రజలు భయాందోళనకు గురయ్యారు. ఎవరికి ఎటువంటి ప్రమాదం జరగకపోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు. వెంటనే స్థానికులు సంబంధిత అధికారులకు తెలుపగా, వెంటనే సిబ్బంది వచ్చి ఒరిగిపోయిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌ను తొలగించారు. కృంగిపోయిన దిమ్మను కూడా పూర్తిగా తొలగించారు. సాయంత్రం గాని రేపు ఉదయానికి గాని మరో దిమ్మ నిర్మించి ట్రాన్స్‌ఫార్మర్ ఏర్పాటు చేస్తామని విద్యుత్ అధికారులు తెలిపారు.ఈ ఘటనతో పట్టణంలోని సాలిపేట టెలిఫోన్ ఎక్స్చేంజి పరిసర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది.



# బాపట్ల జిల్లా వార్త



## ఉత్పత్తి రంగాలవైపు బ్యాంకర్లు దృష్టి సారించాలి : కలెక్టర్

బాపట్ల,డిసెంబర్9,ప్రభాతవార్త: ఉత్పత్తి రంగాలవైపు బ్యాంకర్లు దృష్టి సారించాలని, జీవనోపాధుల వృద్ధికి అధిక రుణాలు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు. జిల్లాస్థాయి బ్యాంకర్ల కమిటీ సమీక్ష సమావేశం కమిటీ చైర్మన్ జిల్లా కలెక్టర్ అధ్యక్షతన మంగళవారం స్థానిక కలెక్టరేట్ లో జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పొదుపు మహిళల్లో ఆర్థిక స్వేచ్ఛ సాధించేలా స్వయం ఉపాధి యూనిట్ల స్థాపనకు అధిక ప్రోత్సాహం ఇవ్వాలన్నారు. ఆర్థిక అభివృద్ధి ద్వారానే మహిళలు స్వేచ్ఛగా జీవించడం సాధ్యమన్నారు. మహిళలు ఆత్మస్థైర్యంతో ఎదిగే అవకాశాలు బ్యాంకర్లు కల్పించి. సూక్ష్మ మధ్య, చిన్న తరహా పరిశ్రమల స్థాపనకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. పొదుపు మహిళలకు విధిగా రుణాలిస్తే జీవనోపా ఉపాధులు పెరుగుతాయన్నారు. జిల్లాలో ప్రాధాన్యత రంగాలకు రూ.13,792.66 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యంకాగా, ఇప్పటివరకు రూ.8,315 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. ప్రాధాన్యత లేని రంగాలకు రూ.20.27 కోట్లు రుణాలు లక్ష్యంగా ఉండగా ఇప్పటివరకు రూ.23.03 కోట్లు రుణాలు ఇవ్వడం జరిగిందన్నారు. ప్రాధాన్యత లేని రంగాలలో 113.62 శాతం రుణ పంపిణీ జరిగిందన్నారు. ఇతర రంగాలకు రూ.421.04 కోట్లు లక్ష్యం కాగా, ఇప్పటివరకు రూ.131.70 కోట్లు రుణాలు పంపిణీ చేశామన్నారు. మొత్తంగా 2025 26 ఆర్థిక సంవత్సరానికి రూ.15,820 కోట్లు రుణాలు లక్ష్యం ఉండగా నేటికి రూ.10,618 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. నేటికీ 67.13 శాతం లక్ష్యం సాధించగా, రానున్న మూడు నెలల్లో పురోగతి సాధించాలన్నారు. వ్యవసాయంపై ఆధారపడిన బాపట్ల జిల్లాలో వ్యవసాయ రంగానికి రూ.12,080 కోట్లు రుణాలు ఇవ్వాలని లక్ష్యం ఉందన్నారు. ప్రస్తుతం రూ.7,416 కోట్లు రుణాలు ఇచ్చామన్నారు. పొదుపు మహిళలు జిల్లాలో అధికంగా ఉన్నందున 32,479 సంఘాలకు రుణం ఇవ్వాలన్నారు. 10,957 సంఘాలకు రుణాలు మంజూరు కాగా, ప్రస్తుతం 3,979 సంఘాలకు మాత్రమే రూ.604.02 కోట్లు మాత్రమే రుణాలు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. ఈ సమావేశంలో ఆర్.బి.ఐ ఎల్డిఓ అభిషేక్, ఎల్ డి ఎం శివకృష్ణ, నాబార్డ్ డీడీఎం రవికుమార్, యూనియన్ బ్యాంక్ రీజనల్ మేనేజర్ మాధురి, వివిధ జాతీయ బ్యాంకు అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## భూముల సమస్యలకు ఇక చెక్: కలెక్టర్

బాపట్ల,డిసెంబర్09,ప్రభాతవార్త: నిషేధిత భూముల జాబితా నుంచి భూమిని తొలగించాలంటే గ్రామ, వార్డు సచివాలయంలో రుసుము చెల్లించి దరఖాస్తు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు..ఈ సందర్భంగా మంగళవారం ఆయన మాట్లాడుతూ భూముల సమస్యలకు రెవెన్యూ కార్యాలయంలో ఎవరిని సంప్రదించాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ముఖ్యంగా నిషేధిత భూముల జాబితా నుండి తొలగించడానికి, వెబ్ ల్యాండ్ లో తప్పులు, పొరపాట్లు సవరించడానికి, ఐ జి ఆర్ ఎస్ పోర్టల్ లో పేర్లు తొలగించడానికి, రెవెన్యూ రికార్డుల్లో భూమి స్వభావాన్ని మార్పు చేయడానికి, భూమి సబ్ డివిజన్ చేయాల్సి ఉంటే నేరుగా సచివాలయానికి వెళ్లి ప్రభుత్వం నిర్ణయించిన నామమాత్రము రుసుము రూ.50 నుంచి రూ.150లు చెల్లిస్తే సరిపోతుందన్నారు. ఎఫ్ లైన్ పిటీషన్(భూమి కొలతలు)కు భూమి కొనుగోలు, పేరు మార్పునకు నేరుగా సచివాలయంలో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఇదే పద్ధతిలో సచివాలయంలో దరఖాస్తు చేసుకుంటే నేరుగా కలెక్టర్ దగ్గరకు అవి వస్తాయన్నారు.

## ధాన్యం కొనుగోళ్లు అధికంగా చేసిన వారికి పురస్కారాలు


బాపట్ల,డిసెంబర్9,ప్రభాతవార్త: ధాన్యం కొనుగోలులు అధికంగా చేసిన వారికి అవార్డులు, ప్రత్యేక సన్మానం చేస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. ధాన్యం కొనుగోలుపై పౌర సరఫరాలశాఖ, పౌరసరఫరాల సంస్థ అధికారులతో మంగళవారం ఆయన సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియ డిసెంబర్ నెలలో అధికంగా ఉంటుందన్నారు. ధాన్యం పంట కోతకు రాకముందే అధికారులు ఆ గ్రామాలను సందర్శించాలన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆర్.ఎస్.కెలలో విక్రయించుకునేలా చైతన్య పరచి, ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలపై ముందస్తుగా అవగాహన కల్పించాలన్నారు. 9వ తేదీ మంగళవారం నాటికి 4,329 మంది రైతులు తమ ధాన్యాన్ని ఆర్ఎస్ కె లలో విక్రయించారన్నారు. కొనుగోలు కేంద్రాల ద్వారా ఇప్పటివరకు రూ.56 కోట్ల విలువచేసే 23,520 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు వివరించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా 10.63 లక్షల గోనె సంచులను రైతు సేవ కేంద్రాలలో అందుబాటులో ఉంచామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకునేలా అవగాహన కల్పించాలని సూచించారు.ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ అధికారి జమీర్ బాషా, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ శ్రీలక్ష్మి, కమాండ్ కంట్రోల్ రూమ్ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



## రైతు సేవ కేంద్రాల్లో ధాన్యం విక్రయించే వారికి గోనె సంచులు ఉచితం


బాపట్ల,డిసెంబర్9,ప్రభాతవార్త: రైతు సేవ కేంద్రాలలో ధాన్యం విక్రయించే వారికి గోనె సంచులు ఉచితంగా ఇస్తాం, రైతులే సంచులు తెచ్చుకుంటే డబ్బులు ఇస్తామని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ తెలిపారు.ఈ సందర్భంగాకలెక్టర్ కర్లపాలెం మండలం కర్లపాలెం గ్రామం, యేట్రవారిపాలెం గ్రామం, సమ్మెటవారిపాలెం గ్రామాలలో కలెక్టర్ మంగళవారం విస్తృతంగా పర్యటించారు. వివాదాస్పదమైన ప్రభుత్వ భూమిని పరిశీలించారు. కూరగాయల మార్కెట్, చేపల మార్కెట్ లలో కలియతిరిగారు. వ్యాపారాలు బాగానే సాగుతున్నాయా అంటూ చిరు వ్యాపారులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. చేపలు ఎక్కడ పట్టుకుంటారు, విక్రయించడంలో ఇబ్బందులు, సమస్యలు, ఎంత ఆదాయం వస్తుదంటూ ఆరా తీశారు. ఇప్పటికీ ఖాళీగా ఉన్న దుకాణాలను ఆసక్తిగా ఉండే అర్హులైన వారికి కేటాయించాలన్నారు. అనంతరం గ్రామ సచివాలయం, రైతు సేవ కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ధాన్యం పంట సాగు చేసిన రైతులు ఎట్టి పరిస్థితుల్లో నష్టపోరాదనే ఉద్దేశంతో ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందన్నారు. ఆర్ ఎస్ కె లో సిద్ధంగా ఉన్న 1,233 గోనె సంచులను ఆయన పరిశీలించారు. రైతులకు వాటిని చూపించి, మీకోసమే సిద్ధంగా ఉన్నాయని వివరించారు. ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకుని లబ్ధి పొందాలన్నారు. ఆయన వెంట ఆర్డిఓ పి.గ్లోరియా, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, మండల తహసిల్దార్ షాకీర్ పాషా, తదితరులు ఉన్నారు.

## అంగన్‌వాడీల సమస్యల పరిష్కారానికి డిమాండ్



రేపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:అంగన్‌వాడీల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ సిఐటియు జిల్లా అధ్యక్షురాలు కె.ఝాన్సీ డిమాండ్ చేశారు. మంగళవారం అంగన్‌వాడీల వేతనాలను పెంచాలని డిసెంబరు 12వ తేదీ బాపట్ల జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా చేయనున్నట్లు రేపల్లె ఐసిడిఎస్ సిడిపిఓ ఎం.సుచిత్రకు వినతిపత్రం సమరి ్పంచారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్స్,హెల్పర్స్ యూనియన్ రేపల్లె ప్రాజెక్టు అధ్యక్షురాలు కె.రత్నకుమారి,గౌరవాధ్యక్షుడు సిహెచ్.మణిలాల్ తదితరులు పాల్గొన్నారు.

## 'అమ్మా అమరావతి మన రాజధాని' గేయం ఆవిష్కరణ



రేపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:రేపల్లె నియోజకవర ్గంలోని అడవులదీవికి చెందిన యేమినేని రామాంజనేయులు రూపొందించిన అమ్మా అమరావతి మన రాజధాని అనే పాటను మంగళవారం సచివాలయంలో మంత్రి అనగాని సత్యప్రసాద్ ఆవిష్కరించారు. రామాంజనేయులును అభినందించారు.

## దళారులపై ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి:అశోక్‌బాబు

భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 9, ప్రభాతవార్త:ప్రకృతి వైపరీత్యాలు రైతులను కుదేలుచేస్తే దళారులు దగా చేస్తున్నందున ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి,వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్‌బాబు డిమాండ్ చేశారు.మంగళవారం భట్టి ప్రోలు మండలంలోని వరిపంట పొలాలను పరిశీలించారు. రైతులతో సమావేశమయ్యారు. ఆర్బీకెలో రైతు ధాన్యం శాంపిళ ్ళ 17 శాతం లోపు తేమ చూపిస్తుండగా ధాన్యం రైస్ మిల్లులకు చేరేసరికి తేమ 22 శాతానికి పెరుగుతున్నదన్నారు.దీని వలన ఒక్కో పాయింట్‌కు కిలోల కొద్దీ ధాన్యం కోత విధిస్తున్నప్పటికీ ప్రభుత్వం చర్యలు తీసుకోవడంలేదని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భట్టి ప్రోలు మండల వైసీపీ కన్వీనర్ పడమటి శ్రీనివాసరావు,వైసీపి బాపట్ల జిల్లా అధికార ప్రతినిధి సయ్యద్ సిరాజుద్దీన్,నాయకులు సుమంత్,రవి,జయకృష్ణ,వేల్పూరి శ్రీనివాసరావు,తలకోల యలమంద,జల్లి జోషికాంత్,కౌతరపు ప్రసాద్,యన్నం సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారిగా సింగ్ శ్రీనివాస్

బాపట్ల,డిసెంబర్ 9,ప్రభాతవార్త: బాపట్ల జిల్లా విద్యాశాఖాధికారిగా సింగ్ శ్రీనివాసరావును నియమిస్తూ ఉన్నతాధికారులు నియామక ఉత్తర్వులను అందించారు.ప్రస్తుతం డిఈవో బాధ్యతలు నిర్వహిస్తున్న పురషోత్తం ఎడిగా బాధ్యతలు స్వీకరించనున్నారు.రాష్ట్రంలో పెద్దఎత్తున డిఈవోలు,డిఎస్‌వోలను బదిలీ చేస్తూ పాఠశాల విద్యాశాఖ అదేశాలను మంగళవారం జారీ చేసింది.ఈ బదీలలో బాగంగా కమీషనర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సింగ్ శ్రీనివాస్‌ను జిల్లా డిఈవో పాఠశాల విద్యాశాఖ కార్యదర్శి కోన శశిధర్ నియామక ఉత్తర్వులను జారీ చేశారు.

## ప్రభుత్వ నిర్వహణలోనే వైద్య కళాశాలలు ఉండాలి

బాపట్ల,డిసెంబర్9,ప్రభాతవార్త: ప్రభుత్వ నిర్వహణలోనే వైద్య కళాశాలలనిర్వహణ ఉండాలని,మెడికల్ కళాశాలలను ప్రవేటుపరం చేస్తామంటే ఊరుకునేది లేదని మాజి డిప్యూటీ స్పీకర్ కోనా రఘుపతి అన్నారు.స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వైసిపి చేపట్టిన కోటి సంతకాల కార్యక్రమానికి సంబందించిన పుస్తకాలను ప్యాకింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా కోనా రఘుపతి మాట్లాడుతూ సంతకాలను చేసిన పుస్తకాలను ఈ నెల 15వ తేది ఉదయం 10 గంటలకుడిఎం పల్లి నుంచి ప్రదర్శనగా చీలు రోడ్డు వరకు తీసుకువచ్చి అక్కడినుంచి తాడేపల్లి పంపించడం జరుగుతుందన్నారు. మెడికల్ కళాశాలలు ప్రభుత్వ నిర్వహణలో ఉండాలన్నారు. విద్య,వైద్యం ప్రభుత్వరంగంలోనే ఉంటేనే మెరుగైన సేవలు అందే అవకాశం ఉందన్నారు. వైసిపి పాలనలో 17 కళాశాలలు ప్రభుత్వ నిర్వహణలోనే ఉండాలనే లక్ష్యంతో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నిధులు కేటాయించారన్నారు. పార్టీ రాష్ట్ర కార్యదర్శి చేజర్ల నారాయణరెడ్డి,పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్‌బాబు,పివిపాలెం మండల అధ్యక్షులు ఉయ్యూరు శ్రీనివాసరెడ్డి,జిల్లా ఉపాధ్యక్షులు కోకి రాఘవరెడ్డి,కొక్కిలిగడ్డ చేంచయ్య, నాయకులు కూనపురెడ్డి అవానాష్ నాయుడు,జోగి రాజా,ఇనగలూరి మాల్యాద్రి,ఇమ్మడిశెట్టి శ్రీనివాసరావు,నక్కల శ్రీనివాసరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.




## చట్టాలను పాటించి సమాజ అభివృద్ధిలో భాగస్వాములుకావాలి



పిట్టలవానిపాలెం,డిసెంబర్ 9,ప్రభాతవార్త: ప్రజలు చట్టాలను పాటించి, సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎస్ఐ మర్రి వెంకటశివకుమార్ తెలిపారు. మండలపరిదిలోని రెడ్డిపాలెం సెంటర్‌లోప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో బాగంగా ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ మంగళవారం పలు సూచనలు చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఏ విధంగానైన డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలన్నారు.

## గ్రామీణాభివృద్ధితోనే ప్రజల సంక్షేమం సాధ్యం:తూనుగుంట్ల సాయిబాబా

భట్టి ప్రోలు(రేపల్లె), డిసెంబరు 9, ప్రభాతవార్త:ప్రజల సంక్షేమానికి గ్రామీణాభివృద్ధే మూలాధారమని భావించి నిస్వార్థంతో అవసరమైన నిధులు విడుదలయ్యే విధంగా ప్రజాప్రతినిధుల సహకారాని ్న అందిపుచ్చుకుంటున్న తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా ప్రజల మన్ననలను పొందుతునా ్నరు.భటి ్ట ప్రోలు అభివృద్ధికి శాయశక్తులా తన వంతు సేవ చేస్తున్నారు.భట్టిప్రోలు,అద్దేపల్లి ప్రాంతాల అభివృద్ధిలో భాగంగా మంచినీరు,రహదారుల ఆధునీకరణ కోసం అవసరమైన నిధులను రాబట్టడంలో కీలకపాత్ర పోషిస్తున్నారు.బాపట్ల పార్లమెంటు సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్,మాజీ మంత్రి, వేమూరు శాసనసభ్యుడు నక్కా ఆనందబాబులకు అందుబాటులో ఉంటూ ఎప్పటికప్పుడు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు,పరిష్కారమార్గం కోసం తీసుకోవాల్సిన చర్యలు,అభివృద్ధి పనులకు అవరమైన నిధుల గురించి వారి దృష్టికి తీసుకువెళ్ళడంలో సాయిబాబా సత్ఫలితాలు సాధిస్తున్నారు.ముఖ్యమంత్రి సహాయ నిధి పొందే విషయంలోనూ ప్రజలను చైతన్యపరుస్తూ వారికి ప్రయోజనం చేకూరేలా వ్యవహరిస్తున్నారు. కూటమి ప్రభుత్వం అవలంభిస్తున్న సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారు.తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికి సాయిబాబా శక్తివంచన లేకుండా కృషి చేయటం పార్టీ నాయకులు, కార్యకర్తలను ఉత్తేజపరుస్తోంది.వేమూరు శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు దృష్టికి రహదారులు,వివిధ అభివృద్ధి పనుల కోసం అవసరమైన ప్రతిపాదనలను తీసకువెళ్ళగా విఠలేశ్వరనగర్ సిసి రోడ్ల నిర్మాణానికి రూ.40 లక్షలు,రైలుపేట దళితవాడలో సిసి రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు,అద్దేపల్లి దళితవాడలో 2 సిసి రోడ్ల నిర్మాణానికి రూ.10 లక్షలు, మరిన్ని అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్లు మంజూరు చేశారు.ఇంకా చేపట్టాల్సిన అభివృద్ధి పనుల కోసం రూ.2 కోట్లు నిధులు మంజూరైనట్లు తూనుగుంట్ల సాయిబాబా ప్రకటించారు.ఈ తరుణంలోనే భట్టి ప్రోలు అభివృద్ధి కోసం బాపట్ల పార్లమెంట్ సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్ రూ.38 లక్షల నిధులను మంజూరు చేసినట్లు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి తూనుగుంట్ల సాయిబాబా స్పష్టం చేశారు.భట్టి ప్రోలు గ్రామంలో కమ్యూనిటీ భవన నిర్మాణానికి అవసరమైన రూ.15 లక్షలు,పంచాయతీ కార్యాలయం సమీపంలోని వంతెన దగ్గర నుండి లూథర్‌పాల్ నివాసం వరకు సిమెంట్ రోడ్డు నిర్మాణానికి రూ.13 లక్షలు,భట్టి ప్రోలు మార్కెట్ వెనుక జండా చెట్టు బజారుకు సిమెంట్ రహదారి నిర్మాణానికి రూ.6 లక్షలు, అల్లూరు కాల్వ కట్ట మీద సిమెంట్ రహదారి నిర్మాణానికి రూ.4 లక్షలు మంజూరైనట్లు సాయిబాబా వివరించారు.అభివృద్ధి పనులకు సంబంధించిన టెండర్లను పిలిచే కార్యక్రమం పూర్తయిందని ఆయన తెలిపారు.భట్టి ప్రోలులో చేపట్టే అభివృద్ధి పనులకు త్వరలో శంకు స్థాపన జరుగుతుందని వేమూరు నియోజకవర్గ శాసన సభ్యుడు నక్కా ఆనందబాబు,బాపట్ల పార్లమెంటు సభ్యుడు తెన్నేటి కృష్ణప్రసాద్‌లు పాల్గొంటారని సాయిబాబా పేర్కొన్నారు.



## క్షౌరవృత్తి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలి



రేపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:కూటమి ప్రభుత్వం సత్వరమే క్షౌరవృత్తి ఉద్యోగ ఖాళీలను భర్తీ చేయాలని ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ద్రాక్షారపు సూరిబాబు డిమాండ్ చేశారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పోలీస్ శాఖ,హాస్టల్స్,ఆరోగ్య శాఖలో క్షౌరవృత్తి పోస్టులను భర్తీ చేయాలని అన్నారు.క్షౌరశాలలకు 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అందిస్తున్న ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.స్థానిక ఎన్నికలలో నాయీ బ్రాహ్మణులకు పోటీ చేసేలా ప్రాధాన్యతనివ్వాలని ఆయన కోరారు. .క్షౌరవృత్తి దారులకు సంబంధించిన ఉచిత విద్యుత్ అమలుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులను రేపల్లె విద్యుత్ శాఖ అధికారులకు సూరిబాబా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ నాయీ బ్రాహ్మణ సంఘం నాయకులు యడ్లపల్లి కిషోర్‌బాబు,కె.అప్పారావు, విజయ్,కొడాలి ఆనంద్,కె.శివబాజి,కె.శివయ్య,కె.సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ కవర్లు వినియోగిస్తే చర్యలు



రేపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:పట్టణంలో ప్రజల ఆరోగ్యానికి ముప్పు తెచ్చే ప్లాస్టిక్ కవర్లును వ్యాపారులు వినియోగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు హెచ్చరించారు.మంగళవారం పట్టణంలోని రహదారి పక్కనే వ్యాపారం నిర్వహించే చిరు వ్యాపారులు, హోల్‌సేల్ ప్లాస్టిక్ వ్యాపారులకు మున్సిపల్ సిబ్బంది ద్వారా ఆదేశాలు జారీచేశారు.ప్లాస్టిక్ కవర్లను మరోసారి వినియోగిస్తే అపరాధ రుసుం విధిస్తామని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్



రేపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:రేపల్లెలో ఈ నెల 13వ తేదీ నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో సివిల్,క్రిమినల్,ప్రీ లిటిగేషన్ కేసులను పరిష్కరిస్తామని సీనియర్ సివిల్ జడ్జి ఎస్‌పిడి వెన్నెల తెలిపారు.మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ నిజాంపట్నం, నగరం, చెరుకుపల్లి,అడవులదీవి,భట్టి ప్రోలు,చోడాయపాలెం పోలీస్ స్టేషన్ల పరిధిలోని కక్షిదారులు అదాలత్ సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.రాజీ కేసులను అప్పటికప్పుడే పరిష్కరిస్తామని ఆమె చెప్పారు.ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి గీత సాయివాణి,అదనపు జూనియర్ సివిల్ జడ్జి గీతా భార్గవి తదితరులు పాల్గొన్నారు.

## ఆస్తి,మంచినీటి పన్నులు చెల్లించాలి



రేపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:పురపాలక సంఘంలో నివసించే ప్రజలు ఈ నెలాఖరుకల్లా ఆస్తి,మంచినీటి పన్నులు విధిగా చెల్లించాలని మున్సిపల్ కమిషనర్ కె.సాంబశివరావు చెప్పారు.మంగళవారం ఆయన మాట్లాడుతూ ఖాళీస్థలాల పన్నులతో పాటు షాపుల అద్దెలు,ఇతర పన్నులను యజమానులు చెల్లించాలని కోరారు.రేపల్లె పట్టణం అభివృద్ధికి ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## టిడిపి కార్యకర్తకు రూ.5 లక్షల బీమా

రేపల్లె, డిసెంబరు 9, ప్రభాతవార్త:రేపల్లె నియోజకవర్గంలోని నగరం మండలం ఈదుపల్లికి చెందిన తెలుగుదేశం పార్టీ సభ్యురాలు పాలెం షియో ప్రమాదవశాత్తూ మృతి చెందిన కారణంగా అ కుటుంబానికి రాష్ట్ర రెవెన్యూశాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పార్టీ భీమా కింద రూ.5 లక్షలు మంజూరు చేయించారు.మంగళవారం రూ.5 లక్షల చెక్కును పాలెం షియో భర్త పాలెం నాగేశ్వరరావుకు రేపల్లె నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ నాయకుడు,మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ అందజేశారు. ఈ కార్యక్రమంలో విజయవాడ కనకదుర్గమ్మ దేవస్థానం కమిటి సభ్యుడు జి.వి.నాగేశ్వరరావు, పార్టీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఎనిమిదో వారం మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్ డిసెంబర్ 9 ప్రభాతవార్త: గుంటూరు పశ్చిమ నియోజకవర్గ కార్యాలయంలో ఎనిమిదో వారం మహిళా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే శ్రీమతి గళ్ళా మాధవి మంగళవారం విజయవంతంగా నిర్వహించారు. ఈ గ్రీవెన్స్ కు మహిళలు పెద్ద సంఖ్యలో వచ్చి తమ వ్యక్తిగత, కుటుంబ, సామాజిక సమస్యలతో నియోజకవర్గ



కార్యాలయానికి వచ్చి వినతులు ఎమ్మెల్యే గళ్ళా మాధవి కి అందజేశారు. పెన్షన్ సమస్యలు, పోలీస్ స్టేషన్‌కు సంబంధించిన ఇబ్బందులు, ఈవ్ టీజింగ్ సమస్యలు, ప్రాంతీయ అభివృద్ధి అవసరాలు, ఉద్యోగ కల్పన, మహిళా ఉద్యోగుల ట్రాన్స్‌ఫర్లు వంటి అనేక అంశాలు ఎమ్మెల్యే దృష్టికి వచ్చాయి. ప్రభుత్వ విధాన పరిధిలో ఉన్న సమస్యలను సంబంధిత అధికారులతో సమన్వయం చేసి త్వరితగతిన పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు. ఇతర సమస్యలను డీటైల్డ్‌గా ఆన్ లైన్ లో నమోదు చేసి, ఫాలోఅప్ చేస్తూ పూర్తయ్యే వరకు నిరంతరం పర్యవేక్షి సున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. ప్రతి మహిళకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యేగా తాను అండగా ఉంటానని, మహిళలకు తాను ఉన్నాననే భరోసా కల్పించడమే తన లక్ష్యమని గళ్ళా మాధవి స్పష్టం చేశారు. మహిళలు ఎలాంటి బాధలు, ఇబ్బందులు లేకుండా సంతోషంగా జీవించేందుకు మహిళా గ్రీవెన్స్ కార్యక్రమం నిరంతరం కొనసాగిస్తూ, సమస్యలు పూర్తిగా పరిష్కరయ్యే వరకు తాను శ్రమిస్తానని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీనిచ్చారు.

## కాకుమాను శంకరుని సేవలు స్ఫూర్తిదాయకం: ఎమ్మెల్సీ ఆలపాటి

తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్9(ప్రభాతవార్త): కాకుమాని శంకరుని సేవలు ఎంతో స్ఫూర్తిదాయకమని, సమాజానికి అండగా నిలిచిన మహానుభావుడని శాసనమండలి సభ్యులు ఆలపాటి



రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. మంగళవారం కాకుమాను శంకరుని వర్ధంతి సందర్భంగా పట్టణంలోని బోస్ రోడ్డులో,దేవాదాయ ధర్మాదాయ శాఖ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కాకుమాను శంకరుని ధర్మసత్రం నందు నిర్వహించిన వర్ధంతి కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్సీ ఆలపాటి శంకరుని చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాకుమాను శంకరుని సేవలను కొనియాడారు స్వాతంత్రానికి పూర్వమే తెనాలి పట్టణంలో బాటసారులకు అనార్తులకు అన్నదానం నిర్వహిస్తూ ఆ రోజుల్లోనే సేవా కార్యక్రమాలు నిర్వహించిన మహానుభావుడు కాకుమాను శంకరుడు అని సమాజ సేవలో కుల మతాలకతీతంగా తన వంతు బాధ్యతగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన శంకరుని జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అన్నారు. అనంతరం ప్రతిభ కలిగిన పేద విద్యార్థులకు ఉపకార వేతనం, మరియు పేద మహిళలకు దుప్పట్లు పంపిణీ చేశారు అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ఆలపాటి చేతులమీదుగా ప్రారంబింపజేశారు. ఈ కార్యక్రమంలో కాకుమాను శంకరుని ధర్మ సత్రం వంశపారంపర్య ధర్మకర్త కె. శరత్ బాబు,ధర్మసత్రం కార్యనిర్వహణాధికారి శివారెడ్డి మరియు పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దూస్,రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్ మరియు కాకుమాను శంకరుని కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## క్రిస్మస్ స్టార్ ప్రారంభించిన ఎమ్మెల్సీ ఆలపాటి:

తెనాలి టౌన్ డిసెంబర్9(ప్రభాతవార్త): పట్టణంలోని 23వ వార్డు చంద్రబాబునాయుడు కాలనీలో సెమీ క్రిస్మస్ వేడుకల్లో భాగంగా క్రిస్మస్ స్టార్ ప్రారంభించి,కేక్ కటింగ్ నిర్వహించి, ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపిన శాసనమండలి సభ్యులు ఆలపాటి రాజేంద్రప్రసాద్.



మంగళవారం చంద్రబాబు కాలనీలో ఏర్పాటుచేసిన క్రిస్మస్ స్టార్ ని ప్రారంభించిన ఆలపాటి మాట్లాడుతూ, క్రిస్మస్ పండుగ నూతన సంవత్సరానికి కొత్త వెలుగులు తీసుకువస్తూ, అందరి జీవితాల్లో శాంతిసందేశాన్ని ఇవ్వాలని కోరుకుంటున్నట్లు, జీసస్ క్రీస్తు మార్గంలో అందరూ నడవాలని,ప్రేమ శాంతి జీసస్ నినాదం అని,ఈ సందర్భంగా అందరికీ ముందస్తు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలుపుతున్నానన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సోపాటి కిరణ్ చంద్,కొండా రమాదేవి,నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కోగంటి రోహిత్,పట్టణ తెదేపా అధ్యక్షులు మహమ్మద్ ఖుద్దుస్,రాష్ట్ర పద్మశాలి వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ జొన్నాదుల మహేష్,అర్బన్ బ్యాంక్ డైరెక్టర్ శాంసన్,దీవి సత్యం పలువురు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

## గుంటూరు పశ్చిమంలో 19 వేల బంగారు కుటుంబాలు గుర్తింపు : ఎమ్మెల్యే గళ్ళా మాధవి

గుంటూరు వెస్ట్ డిసెంబర్ 9 ప్రభాతవార్త : ఆంధ్రప్రదేశ్ లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన అనంతరం గౌరవ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్వర్ణాంధ్ర 2047 లక్ష్యంగా అనేక ప్రజా సంక్షేమ కార్యక్రమాలను రూపకల్పన చేస్తూ ముందుకు సాగుతున్నారని, అందులో భాగంగా అత్యంత ప్రతిష్టాత్మకంగా పీఫోర్ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదరిక రహిత రాష్ట్ర నిర్మాణమే లక్ష్యంగా బంగారు కుటుంబాలను ఎంపిక చేసి వారి అభివృద్ధికి మార్గదర్శులను గుర్తిస్తున్నారని పేర్కొన్నారు. మంగళవారం గుంటూరు పశ్చిమ నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే గళ్ళా మాధవి మాట్లాడుతూ గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో పీ 4 కార్యక్రమంలో ఇప్పటికే అనేక మంది మార్గదర్శులు స్వచ్ఛందంగా ముందుకు వచ్చి బంగారు కుటుంబాలను దత్తత తీసుకుని విద్య, వైద్యం, ఇతర సహాయ సహకారాలతో ఆదుకుంటున్నామని ఎమ్మెల్యే గళ్ళా మాధవి తెలిపారు. గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో దాదాపు 19,000 బంగారు కుటుంబాలను గుర్తించగా, అందులో ఇప్పటికే 11,000 కుటుంబాలను మార్గదర్శులు దత్తత తీసుకున్నారని వెల్లడించారు. ఈ క్రమంలో భాగంగానే ఈ నెల 11వ తేదీన 21వ డివిజన్ కృష్ణబాబు కాలనీలో వికాస్ హాస్పిటల్స్ ఆధ్వర్యంలో 700కు పైగా బంగారు కుటుంబాలకు ఉచిత మెగా హెల్త్ క్యాంప్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హెల్త్ పరంగా ఆ ప్రాంతాన్ని వికాస్ హాస్పిటల్స్ మార్గదర్శిగా దత్తత తీసుకున్నందుకు హర్షం వ్యక్తం చేస్తూ, ప్రతి బంగారు కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రజల సంక్షేమం, అభివృద్ధి పట్ల కూటమి ప్రభుత్వం పూర్తి నిబద్ధతతో పనిచేస్తోందని, పీఫోర్ వంటి అద్భుతమైన కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన గౌరవ చంద్రబాబు నాయుడుకి ధన్యవాదాలు తెలిపారు.

## స్క్రబ్ టైఫస్ వ్యాధిపై అవగాహన కల్పించండి: కమీషనర్:



తెనాలి మున్సిపాలిటీ డిసెంబర్9(ప్రభాతవార్త): ఇటీవల కాలంలో కొన్ని ప్రాంతాల్లో వ్యాప్తి చెందుతున్న స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి ప్రజలకు అవగాహన కల్పించాలని మునిసిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సూచించారు. మంగళవారం పురపాలకసంఘ కార్యాలయం లో నిర్వహించిన, వార్డు సచివాలయ పారిశుధ్య కార్యదర్శులు,పర్యావరణ కార్యద ర్శులు మరియు ఆరోగ్య కార్యదర్శులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, స్క్రబ్ టైఫాస్ వ్యాధి పట్ల అప్రమత్తంగా ఉండాలని బ్యాక్టీరియా వల్ల వచ్చే ఈ వ్యాధికి జ్వరం దద్దుర్లు తలనొప్పి ప్రధాన లక్షణాలుగా ఉంటాయని కావున అప్రమత్తంగా ఉండాలని ఎటువంటి అనారోగ్య లక్షణాలు కనపడిన సమీప ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలకు వెళ్లాలని ఆయన సూచించారు. సచివాలయ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని దీనిపై ప్రజలకు మరింతగా అవగాహన కల్పించాలని ఎక్కడైనా అనుమానిత కేసులు గుర్తిస్తే వెంటనే

## 13 ,14 తేదీలలో పాల పర్రులో అథ్లెటిక్ పోటీలు

పెదనందిపాడు డిసెంబర్ 9 (ప్రభాతవార్త) గుంటూరు జిల్లా పెదనందిపాడు మండలం పాలపర్రు లోని ప్రభుత్వ నరసింహన్నత పాఠశాలలో. ఈనెల 13. 14 తేదీలలో 45 వ రాష్ట్రస్థాయి వెటరన్ అథ్లెటిక్ ఛాంపియన్షిప్ పోటీలు నిర్వహిస్తున్నట్లు జిల్లా సెక్రెటరీ గణేశుని రాంబాబు. జాయింట్ సెక్రెటరీ చెన్నుపాటి శివ నాగేశ్వరరావు లు పాలపర్రు పాఠశాలలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ఈ 45వ రాష్ట్రస్థాయి అథ్లెటిక్ ఛాంపియన్ షిప్ పోటీల్లో వాకింగ్. రన్నింగ్ రేస్ .లాంగ్ జంప్ .త్రిబుల్ జంప్ .షాట్ పుట్ .డిస్కస్ త్రూ.జవాలిన్. హేమర్ త్రూ పోటీలను 30 సంవత్సరాల నుంచి 90 సంవత్సరాల వరకు ఉన్న పురుషులు మరియు మహిళ క్రీడాకారులకు. ప్రతి ఐదు సంవత్సరాల వయస్సు వ్యవధిలో పోటీలు నిర్వహించనున్నట్లు వారు పేర్కొన్నారు. ఆంధ్ర రాష్ట్రంలో.ప్రతి జిల్లాలో సెలెక్ట్ అయిన మహిళ మరియు పురుష క్రీడా కారులతోపాటు. నూతన క్రీడాకారులు కూడా పాల్గొనవచ్చునని తెలిపారు. ఈ పోటీలు నిర్వహించనున్న పాలపర్రు పాఠశాల డైమండ్ జూబ్లీ సంవత్సరం లో భాగముగా ఆ పాఠశాల వ్యవస్థాపకులు స్వర్గీయ ముద్దన చెంచయ్య. విద్యాదాత .పేద విద్యార్థుల విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన స్వర్గీయ నంగినేని చౌదరి బాబుల విగ్రహాలు అవిష్కరణ నిర్వహించనున్నామన్నారు. ప్రారంభ కార్యక్రమాలలో. అమరావతి హైకోర్టు జస్టిస్ గన్నమనేని రామకృష్ణ ప్రసాద్ .విజ్ఞాన్ గ్రూప్ అఫ్ ఇన్స్టిట్యూషన్స్ డాక్టర్ లావు రత్తయ్య. ఫార్మర్ బిసిసిఐ చీఫ్ సెలెక్టర్ఎం ఎస్ కె ప్రసాద్. పారా ఒలింపియన్ ఎం ఎస్ దీప్తి. ద్రోణాచార్య అవార్డు గ్రహీత నాగపురి రమేష్ తదితర ప్రముఖులు పాల్గొంటారన్నారు. పూర్తి సమాచారానికి. చెన్నుపాటి శివ నాగేశ్వరరావు సెల్. 99 49 52 66 97 ను సంప్రదించాలని చేశారు. ప్రధానోపాధ్యాయులు ముద్దన శ్రీనివాసరావు,గారు, వ్యాయామ ఉపాధ్యాయులు ముద్దనసత్యన్నారాయణ. చుండూరి నాగ శ్రీనివాసరావు, దోప్పలపూడి సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి నారా లోకేష్ సహకారంతో 30మంది మహిళలకు ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ

తాడేపల్లి,డిసెంబర్ 09,ప్రభాతవార్త : రాష్ట్ర మానవవనరులు,ఐటీ,ఎలక్ట్రానిక్స్,ఆర్టీజిఎస్ శాఖల మంత్రి నారా లోకేష్ ఆర్థిక సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా మంగళగిరి పట్టణం,రూరల్ మండలంలో కుట్టుమిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న 30మంది మహిళలకు మంగళవారం ఉచితంగా కుట్టుమిషన్లు,సర్టిఫికేట్స్ పంపిణీ చేశారు. 75వ బ్యాచ్‌లో 60రోజులుపాటు శిక్షణ పొందిన మహిళలకు తెదేపా కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్‌లో నియోజకవర్గ తెలుగు



మహిళలు కుట్టు మిషన్లు అందజేశారు. కుట్టు మిషన్లు అందుకున్న మహిళలు మంత్రి నారా లోకేష్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ స్వచ్ఛ ఆంధ్ర కార్పొరేషన్ డైరెక్టర్ ఆరుద్ర భూలక్ష్మీ మాట్లాడుతూ స్త్రీశక్తి పేరుతో మంత్రి నారా లోకేష్ మహిళలకు అందిస్తున్న కుట్టు మిషన్లు ఆయా కుటుంబాలకు జీవనోపాదిని అందిస్తున్నాయన్నారు. మంత్రి నారా లోకేష్ సారథ్యంలో మంగళగిరి నియోజకవర్గం శరవేగంగా అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కూటమి ప్రభుత్వ సంక్షేమ పథకాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో టిటిడి సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి,నియోజకవర్గ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి,రాష్ట్ర తెలుగు మహిళా కార్యదర్శి వింజమూరి ఆశాబాల,పట్టణ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ఇండ్ల రజనీ,మండల తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి అప్పల శాంతి,నియోజకవర్గ అంగన్‌వాడీ సెల్ అధ్యక్షురాలు గడ్డం లక్ష్మీసామ్రాజ్యం,పట్టణ అంగన్‌వాడీ సెల్ అధ్యక్షురాలు సారమేకల మాధవి,పట్టణ అంగన్‌వాడీ సెల్ ఉపాధ్యక్షురాలు చెన్నపట్నం సత్య,మహిళా కమిటీ నాయకులు వెలుగోటి అన్నపూర్ణ,ఉడతా లావణ్య,ఆకురాతి జయలక్ష్మీ,కేశనం అరుణకుమారి,మీనుగ రామలక్ష్మీ,బిట్రా మాధురి,వింజమూరి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## మంగళగిరి నియోజకవర్గంలో కోటి సంతకాలకు మంచి స్పందన
### --నియోజకవర్గ వైసీపి ఇన్‌చార్జీ వేమారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు

తాడేపల్లి,డిసెంబర్ 09,ప్రభాతవార్త : రాష్ట్రంలో ప్రభుత్వ వైద్య కళాశాలలను ప్రైవేటుపరం చేయాలని ఆలోచన చేస్తున్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని నిరసిస్తూ వైసీపీ కోటి సంతకాల సేకరణకు పిలుపునిచ్చిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలోనే వైసీపీ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి జగన్మోహనరెడ్డి ఆదేశాల మేరకు మంగళగిరి



నియోజకవర్గ సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి,ఎమ్మెల్సీ మురుగుడు హనుమంతరావు ఆధ్వర్యంలో మంగళగిరి నియోజకవర్గంలో కోటి సంతకాల సేకరణ ప్రతి మండలం,పట్టణంలో జోరుగా సాగుతోంది. ఈ సందర్భంగా ఆత్మకూరు బైపాస్‌రోడ్డు నందుగల మంగళగిరి నియోజకవర్గ వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియ సమావేశంలో వేమారెడ్డి హనుమంతరావు మాట్లాడుతూ జిల్లా అధ్యక్షులు ఆధ్వర్యంలో నియోజకవర్గంలో ఇప్పటికే 70వేలకు పైగా సంతకాలు సేకరించి,వాటిని డిజిటలైజేషన్ చేయడం జరిగిందన్నారు. నియోజకవర్గం వ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి విశేషమైన స్పందన లభించిందన్నారు. ప్రజలు ఎక్కడికక్కడ స్వచ్ఛందంగా తరలివచ్చి మరీ ఈ కోటి సంతకాలు సేకరణలో పాల్గొని వైసీపి ప్రభుత్వాన్ని తాము మళ్ళీ కోరుకుంటున్న విషయాన్ని తెలుపుతున్నారని వేమారెడ్డి,హనుమంతరావు తెలిపారు. ఈనెల 15న గుంటూరు జిల్లా అధ్యక్షులు అంబటి రాంబాబు ఆధ్వర్యంలో జరిగే కార్యక్రమాన్ని కూడా విజయవంతం చేయాలని పిలుపు ఇచ్చారు.

## డిసెంబర్ 21 నుంచి జనవరి 21వ తేదీ వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్4 క్రికెట్ టోర్నమెంట్
### జనవరి 23న నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకుని క్రికెట్ టోర్నమెంట్
### గెలుపొందిన విజేతలకు రూ. 3లక్షలు, రూ.2 లక్షలు, రూ. లక్ష బహుమతులు

మంగళగిరి, డిసెంబర్ 9 ప్రభాతవార్త : జనవరి 23న రాష్ట్ర ఐటీ విద్యా శాఖల మంత్రి, మంగళగిరి శాసన సభ్యులు నారా లోకేష్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మంగళగిరి పట్టణంలోని నారా లోకేష్ క్రీడా ప్రాంగణం(బోగి ఎస్టేట్స్)లో డిసెంబర్ 21 తేదీ నుంచి జనవరి 21వ తేదీ వరకు మంగళగిరి ప్రీమియర్ లీగ్4 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నారు. ఈ టోర్నమెంట్ కు 128 క్రికెట్ జట్లు నమోదు చేసుకోగా ఆ జట్లకు టీడీపీ కార్యాలయం ఎమ్మెస్సెస్ భవన్ లో మంగళవారం




సాయంత్రం మొదటి రౌండ్ డ్రా తీసి పోటీ పడనున్న జట్ల యొక్క వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా రాష్ట్ర పద్మశాలి కార్పొరేషన్ ఛైర్మన్ నందం అబద్దయ్య మాట్లాడుతూ ఈవెంట్ స్పాన్సర్లగా సాయి పావని కన్స్ట్రక్షన్స్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్, బిజ్ 51, సోనోవిజన్, హోటల్ డి దేవ్, మెడ్ స్టార్ హాస్పటల్స్ తాడేపల్లి, సిగ్నేచర్ డైన్, హైపర్ ప్యాక్ ప్రైవేట్ లిమిటెడ్, కోకోకోలా, వీ వైబ్ ఈవెంట్స్ వ్యవహరిస్తాయన్నారు. ప్రతి మ్యాచ్‌ను గోపి టీవి యూట్యూబ్ ఛానల్, వి డిజిటల్ ద్వారా ప్రత్యక్ష ప్రచారం అందించడం జరుగుతుందని చెప్పారు. ప్రీమియర్ లీగ్, సిజన్4 పోటీలలో ప్రథమ బహుమతి కింద రూ 3 లక్షలు మంగళాద్రి డెవెలపర్స్, ద్వితీయ బహుమతి కింద రూ 2 లక్షలు మంచికలపూడి వైష్ణవి, తృతీయ బహుమతి కింద రూ. లక్ష నగదును వెలగపూడి కిషోర్ సహకారంతో బహుమతులు ప్రధానం చేస్తారన్నారు. అలాగే ప్రతి మ్యాచ్‌కి మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ రూ. 3 వేలు జవ్వాది కిరణ్ చందు, ప్రతి మ్యాచ్ టాస్ విన్నర్‌కు సిల్వర్ కాయిన్ అలాగే ఫైనాల్ మ్యాచ్ టాస్ విన్నర్‌కు గోల్డ్ కాయిన్ రేవతి జ్యూయలరీ, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ కింద ఎలక్ట్రానిక్ బైక్ వల్లభనేని భార్గవ్, బ్యాట్స్ మెన్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ కాసరనేని జస్వంత్, బౌలర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ గుత్తా కిషోర్, ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలతో పాటు బైసైకిల్ తాడిబోయిన మహేష్, వికెట్ కీఫర్ ఆఫ్ ది సిరీస్ రూ. 25 వేలుతో పాటు బైసైకిల్ షేక్ ఇంతియాజ్‌లు అందించనున్నట్లు తెలిపారు. మ్యాచ్‌లో పాల్గొన్న క్రీడాకారులకు టీ షర్ట్స్, ట్రాక్స్ అందించడం జరుగుతుందని చెప్పారు. నియోజకవర్గంలో క్రీడాకారులను ప్రోత్సహించాలన్న ఉద్దేశ్యంతో నారా లోకేష్ తాడేపల్లి టౌన్, మంగళగిరి టౌన్ లో క్రీడా ప్రాంగణాలను ఏర్పాటు చేయడంతో పాటు వాలీబాల్, క్రికెట్ టోర్నమెంట్లను నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. గెలుపు ఓటమిలతో సంబంధం లేకుండా స్నేహ పూర్వకంగా పోటీల్లో పాల్గొనాలని క్రీడాకారులకు నందం అబద్దయ్య సూచించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య నాయకులు, స్పాన్సర్లు, క్రీడాకారులు, తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల సాధనకై ఓబిసి సంఘాల పార్లమెంటు ముట్టడి : కేసన శంకరరావు

మంగళగిరి డిసెంబర్ 9 ప్రభాతవార్త: స్థానిక సంస్థలుచట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించే బిల్లులను ఉభయ పాలకప్రతిపక్ష జాతీయ కూటములు ఈ శీతాకాల సమావేశాల లోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా చట్టాలు చేయాలని, ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఖిఖిబీసీ బంధుఖిఖి కేసన శంకరరావు కోరారు. ఈరోజు స్థానిక మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో ఆ మేరకు కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ, ఖిఖిహలో బిసిచలో ఢిల్లీఖిఖి గోడపత్రికను పలువురు బీసీ నాయకులతో కలసి ఆవిష్కరించారు. ఈనెల 15,16 తేదీలలో ఢిల్లీలో జరుగు మహా ధర్నా పార్లమెంటు ముట్టడి పోరాట కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని, అన్ని ఓబీసీ సంఘాల నాయకులకు పిలుపునిచ్చారు.




జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ అనాదిగా అన్ని రంగాలలో అన్ని విధాల వెనుకబడిన ఓబీసీల రిజర్వేషన్ల సాధనకు పోరాట మార్గమే శరణ్యమైందన్నారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వరరావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర కార్యదర్శి కోలా అశోక్, రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వరరావు,వాకా వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా నాయకులు జన్జనం వరప్రసాద్,ఆలా శివాజీ, ధనుంజయరావు, అడపా శ్రీనివాసరావు, సైదా పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## రైతుల ప్రయోజనానికే పంట కోత ప్రయోగాలు



పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త: రైతులకు ప్రయోజనం చేకూర్చేందుకే పంట కోత ప్రయోగాలు నిర్వహిస్తున్నామని జిల్లా గణాంకాధికారి శేషశ్రీ చెప్పారు. మండల పరిధిలోని మునిపల్లె గ్రామంలో మంగళవారం పలువురి పొలాల్లో పంట కోత ప్రయోగాలు నిర్వహించారు. పంట కోత ప్రయోగాల వల్ల ఆహార ధాన్యాల ఉత్పత్తులు ఏ మేరకు ఉన్నాయో తెలుస్తుందన్నారు. అదేవిధంగా ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏదైనా నష్టం వాటిల్లితే ప్రభుత్వం నుంచి నష్టపరిహారం పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఎస్ఓ నల్లాని ప్రసాద్, వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, విఎఎ పి.మాణిక్యరావు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సైపుల్లా జన్మదిన వేడుకలు



పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త: రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడు షేక్ సైఫుల్లా జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. వైకాపా పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు సైఫుల్లాను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఉదయం నుంచే సైఫుల్లా ఇంటి వద్ద కార్యకర్తలు, నాయకులు సందడి చేశారు. సైఫుల్లాను కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వైకాపా నాయకుడిగా, రాష్ట్ర మైనార్టీ కమిషన్ సభ్యుడిగా సైఫుల్లా గుర్తింపు పొందడంతో నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి అభిమానులు వచ్చి శాలువాలతో, బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంజుమన్ కమిటి గౌరవాధ్యక్షుడు షేక్ మహమ్మద్(మాము), పుట్లా సంపత్, ఎస్.ఎం బాష, పీర్‌సాహెబ్, ఎం.ఏ మహమూద్ తదితరులు శుభాకాంక్షలు తెలిపినవారిలో ఉన్నారు.

## పాఠశాలల బలోపేతంలో ఉపాధ్యాయులదే కీలక పాత్ర

పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త: పాఠశాలల బోపలేతంలో ఉపాధ్యాయులదే కీలకపాత్ర అని మండల విద్యాశాఖాధికారులు దూపం రాజు, కొల్లి విజయభాస్కర్ సూచించారు. మండల పరిధిలోని



ఉప్పరపాలెం ఎంపిపిఎస్ పాఠశాలను, పట్టణంలోని మునిసిపల్ ఉరూ ఎలిమెంటరీ పాఠశాలలను మంగళవారం వారు ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో విద్యార్థుల హాజరు శాతాన్ని, విద్యార్థులకు సంబంధించిన అన్ని రికార్డులను పరిశీలించారు. ప్రతి విద్యార్థికి చదవడం, వ్రాయడం తప్పని సరిగా నేర్పించాలని ఆదేశించారు. ప్రభుత్వ నిబంధనలను పాటించాలన్నారు. సమయపాలన పాటించడంతోపాటు విద్యార్థులందరూ పాఠశాలలకు వచ్చే విధంగా చూడాలన్నారు. మధ్యాహ్న భోజన పథకాన్ని పరిశీలించారు. ప్రభుత్వ మెనూ ప్రకారం ఆహారపదార్థాలను రుచి, శుచిగా తయారు చేసి వడ్డించాలన్నారు. విద్యార్థులను ఉన్నతులుగా తీర్చిదిద్దడంలో ప్రతి ఉపాధ్యాయుడు అంకితభావంతో పనిచేయాలన్నారు. ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు వివరాలను అధికారులకు తెలిపారు.

## వరిగడ్డి అవశేషాలను నేలలో కలియదున్నండి

పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త: రైతులు తమ పొలాల్లో వరిగడ్డి అవశేషాలను నేలలో కలియదున్నడం వల్ల విలువైన సేంద్రియ ఎరువు నేలకు అందుతుందని మండల వ్యవసాయాధికారి రాజవరపు వెంకటేశ్వరరావు సూచించారు. మండల పరిధిలోని బ్రాహ్మణకోడూరు, వెల్లలూరు గ్రామాల్లో జరిగిన పొలం పిలుస్తోంది కార్యక్రమంలో ఆయన



పాల్గొని రైతులకు పలు సూచనలు చేశారు. అవశేషాలను కలియదున్నడం వల్ల నేలలో కర్బనం, నత్రజని, భాస్వరం, పొటాష్ తదితర పోషకాలు లభ్యమవుతాయన్నారు. నేలలో సూక్ష్మజీవులు వృద్ధి చెంది, వివిధ రకాలైన జీవ సంబంధ క్రియలు వేగవంతమై ఎంజైములు ఎక్కువగా విడుదల చేయబడతాయన్నారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతిని భూసారం తగ్గిపోతుందన్నారు. ప్రస్తుతం మండలంలో వరికోతలు ముమ్మరంగా సాగుతున్నాయన్నారు. రైతులు ధాన్యాన్ని ఆరబెట్టి 17శాతం తేమ ఉండేటట్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చి విక్రయించుకోవాలని కోరారు. 75కిలోల బస్తాను రూ.1792కు విక్రయించుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణాధికారి ఐ.శ్రీకాంత్, విఎఎలు ఎ.భావన, ఎంపిఈఓ యు.భానురేఖ, ఎస్.సురేష్‌బాబు రైతులు పాల్గొన్నారు.

## నిరుద్యోగులు జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి



పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త: పొన్నూరు నియోజకవర్గ పరిధిలోని నిరుద్యోగ యువతీ యువకుల కోసం ఈ నెల 12వ తేదీన జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు, ఈ అవకాశాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ కోరారు. వెలగా నాగేశ్వరరావు ఇంజనీరింగ్ కళాశాల, ఆంధ్రప్రదేశ్ స్కిల డెవలప్‌మెంట్ కార్పొరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో పొన్నూరులో నిర్వహించే జాబ్ మేళాకు పెద్ద ఎత్తున నిరుద్యోగులు వచ్చి ఉద్యోగావకాశాలను పొందాలని కోరారు. ఈ జాబ్ మేళాలో 32కంపెనీల ప్రతినిధులు హాజరుకానున్నట్లు చెప్పారు. వివిధ కంపెనీలు, వివిధ నైపుణ్యాలు, వివిధ విభాగాల్లో సుమారు 850ఉద్యోగ అవకాశాలు కల్పించనున్నట్లు చెప్పారు. ఎస్ఎస్‌సి నుండి డిగ్రీ,ఐటిఐ, డిప్లమా, బిటెక్, పీజి, ఫార్మసీ చదివిన నిరుద్యోగ యువత తమ బయోడేటా, విద్యార్హతల నైపుణ్యాలతో సహా హాజరుకావాలని కోరారు. ఉదయం 9గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు ఈ జాబ్‌మేళా జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ప్రయోజనం చేకూర్చాలనే ఉద్దేశంతోనే ఈ జాబ్ మేళాను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఎంపికైన విద్యార్థులకు అదేరోజు నియామక పత్రాలు అందించడం జరుగుతుందన్నారు.

## 13న జాతీయ లోక్ అదాలత్: ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి

పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త: రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 13వ తేదీన మండల న్యాయసేవాధికార సంస్థ ఆధ్వర్యంలో స్థానిక సివిల్ జడ్జి కోర్టులో జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం జరుగుతుందని ప్రిన్సిపల్ సివిల్ జడ్జి జి.రుక్మిణి తెలిపారు. పొన్నూరు కోర్టు పరిధిలోని కక్షిదారులు ఈ జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ పడదగిన క్రిమినల్ కేసులు, సివిల్ కేసులు, చెక్‌బౌన్స్ కేసులు, మనోవర్తి, కుటుంబ తగాదాలు, ప్రీలిటిగేషన్ కేసులు, బ్యాంకు కేసులు, తదితర కేసులు రాజీ మార్గం ద్వారా పరిష్కరించుకోవచ్చన్నారు. కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు, అధికారులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జడ్జి రుక్మిణి కోరారు.

## ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

మంగళగిరి, డిసెంబర్ 9, ప్రభాతవార్త : మంగళగిరి బైపాస్ లో గల కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కార్యాలయంలో ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ మాజీ జాతీయ అధ్యక్షురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలను ఘనంగా నిర్వహించారు . నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ షేక్ సలీం ఆధ్వర్యంలో జరిగిన వేడుకలో పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు,



ముందుగా కేక్ కట్ చేసి స్వీట్లు పంచిపెట్టి శుభాకాంక్షలు తెలియేజేశారు, అనంతరం వారు మాట్లాడుతూ, కాంగ్రెస్ పార్టీ పది సంవత్సరాలు పాటు అధికారంలో ఉన్న ఎలాంటి పదవులు ఆశించకుండా దేశ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషిచేసిన వ్యక్తి సోనియా గాంధీ అని కొనియాడారు, గుంటూరు కాపు సాధికారిక జిల్లా చైర్మన్ రెమినిశెట్టి హనుమంతరావు, తాడేపల్లి మండల అధ్యక్షులు పఠాన్ సుభాని, మంగళగిరి మండల అధ్యక్షులు కుప్పకూల కృష్ణయ్య చౌదరి, మంగళగిరి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు ఆర్ వెంకటస్వామి, మంగళగిరి రూరల్ వైస్ ప్రెసిడెంట్ గండికోట వెంకయ్య, గుంటూరు జిల్లా కాంగ్రెస్ పార్టీ వైస్ ప్రెసిడెంట్ బుల్ల సమర్పణ కుమార్, గుంటూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు షేక్ మున్ని తదితరులు పాల్గొన్నారు

## ఎస్ఆర్ఎంలో కెమికల్ బయాలజీపై అంతర్జాతీయ సదస్సు

మంగళగిరి, డిసెంబరు 9, ప్రభాతవార్త: ఏపీ ఎస్ఆర్ఎం యూనివర్సిటీ కెమిస్ట్రీ విభాగం ఆధ్వర్యంలో సోమవారం ఎమర్జింగ్ ట్రెండ్స్ ఇన్ కెమికల్ బయాలజీ అంశంపై అంతర్జాతీయ సదస్సు జరిగింది. రెండు రోజుల పాటు జరిగే ఈ సదస్సుకు దేశ విదేశాల నుంచి పేరున్న శాస్త్రవేత్తలు, పరిశోధనా రంగ నిపుణులు, యంగ్ స్కాలర్స్ హాజరయ్యారు. యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ఆచార్య సీహెచ్ సతీష్ కుమార్ సదస్సును




ప్రారంభించి శాస్త్రవేత్తలను ఉద్దేశించి ప్రసంగించారు. జీవ, రసాయన శాస్త్రాల మధ్య బలమైన బంధాన్ని డాక్టర్ సతీష్ వివరించారు. జీవ రసాయన శాస్త్రంలో నూతన ఆవిష్కరణల కోసం కృషి చేయాలని ఆచార్య సతీష్ కుమార్ సూచించారు. ఎస్ఆర్ఎం ఇంజినీరింగ్ స్కూల్ డీన్ డాక్టర్ సీవీ టామి యూనివర్సిటీలోని ఇంటర్ డిసిప్లినరీ ఎంగేజ్ మెంట్ విలువను వివరించారు. కెమిస్ట్రీ విభాగాధిపతి డాక్టర్ సబ్యసాచి చక్రవర్తి, కార్యక్రమం కన్వీనర్ డాక్టర్ పల్లి పెల్లి సతీష్, డాక్టర్ రాజపాండ్యన్, బెంగళూరు ఐఐఎస్సీ నుంచి విచ్చేసిన ప్రొఫెసర్ రాఘవన్ వరదరాజన్, ప్రొఫెసర్ హరినాథ్, ప్రొఫెసర్ సోను వేణుగోపాలరావు, డాక్టర్ వెంకట శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పట్టణ పబ్లిసిటీ అధ్యక్షుడిగా చక్కా హరీష్



పొన్నూరు, డిసెంబర్ 9,ప్రభాతవార్త: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ పట్టణ పబ్లిసిటీ అధ్యక్షుడిగా చక్కా హరీష్‌ను నియమిస్తూ పార్టీ అధిష్టానం ఉత్తర్వులు జారీ చేసింది. చక్కా హరీష్ పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో కొనసాగుతూ పార్టీ అభివృద్ధికి విశేషంగా కృషి చేశారు. హరీష్‌ను పార్టీ కార్యక్రమాల్లో క్రియాశీలకంగా తీసుకొనేందుకు పట్టణ పబ్లిసిటీ అధ్యక్షుడిగా నియమించారు. అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అధినేత జగన్మోహన్‌రెడ్డి,సమన్వయకర్త అంబటి మురళీకృష్ణలకు హరీష్ కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ పూర్వ వైభవానికి శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, అధిష్టానం నమ్మకాన్ని వమ్ము చేయనని చెప్పారు.

10-12Pg9_10-12Pg5.qxd 09/Dec/25 10:15 PM Page 1



## ఈసారి భారత్‌పై మరింత

# వేగంగా దాడిచేస్తాం!

## పాక్ సిడిఎఫ్ ఆసిమ్ మునీర్



**ఇస్లామాబాద్, డిసెంబరు 9:** పాకిస్థాన్ తొలి చీఫ్ ఆఫ్ డిఫెన్స్ ఫోర్సెస్ (సీడీఎఫ్)గా నియమితులైన ఫీల్డ్ మార్షల్ అసిమ్ మునీర్, బాధ్యతలు చేపట్టిన వెంటనే భారత్‌కు మరోసారి హెచ్చరికలు జారీ చేశారు. భవిష్యత్తులో భారత్ దూకుడుగా వ్యవహరిస్తే, పాకిస్తాన్ స్పందన మరింత వేగంగా, తీవ్రంగా, బలంగా ఉంటుందని స్పష్టం చేశారు. భారత్ ఎలాంటి భ్రమల్లోను ఉండకూడదంటూ ఆయన చేసిన వ్యాఖ్యలు ప్రాధాన్యం సంతరించుకున్నాయి. గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అధికారులను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. కొత్తగా ఏర్పాటు చేసిన డిఫెన్స్ ఫోర్సెస్ హెడ్‌క్వార్టర్స్ ఒక చారిత్రాత్మక నిర్ణయమని మునీర్ అభివర్ణించారు. ఆర్మీ, వైమానిక, నౌకాదళాల ఏకీకృత వ్యవస్థ ద్వారా బహుళ క్షేత్రాల్లో కార్యకలాపాలను మెరుగుపరచడమే దీని లక్ష్యమని వివరించారు. మారుతున్న, పెరుగుతున్న ముప్పులను ఎదుర్కోవాలంటే త్రివిధ దళాలను ఒకే గొడుగు కిందకు తీసుకురావడం అత్యవసరమని ఆయన పేర్కొన్నారు. ఈ హెడ్‌క్వార్టర్స్ త్రివిధ దళాల కార్యకలాపాలను సమన్వయం చేస్తుందని, ఉన్నత స్థాయి నాయకత్వం మధ్య సమన్వయంతో పనిచేస్తూనే ఆయా దళాలు తమ స్వయంప్రతిపత్తిని, సంస్థాగత నిర్మాణాన్ని కొనసాగిస్తాయని తెలిపారు. ఆధునిక యుద్ధ తంత్రం స్వరూపం మారిపోయిందని మునీర్ అన్నారు. యుద్ధాలు ఇప్పుడు సైబర్‌స్పేస్, ఎలక్ట్రోమాగ్నెటిక్ స్పెక్ట్రమ్, అంతరిక్షం, ఇన్ఫర్మేషన్ ఆపరేషన్స్, ఏఐ, క్వాంటం కంప్యూటింగ్ వంటి రంగాలకు విస్తరించాయని, వీటికి అనుగుణంగా సాయుధ దళాలు మారాల్సి ఉందని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్ ప్రజలు, సైన్యం చూపిన పోరాటపటిమ భవిష్యత్ ఘర్షణలకు ఒక కేస్ స్టడీ అని ఆయన ప్రశంసించారు. ఆపరేషన్ సిందూర్‌లో భారత సైన్యం చేతిలో పాకిస్థాన్ భద్రతా దళాలు భారీ నష్టాలను చవిచూసిన తర్వాత మునీర్‌కు ఫీల్డ్ మార్షల్ హోదా లభించింది. ఆరు దశాబ్దాల తర్వాత ఈ హోదా పొందిన రెండో వ్యక్తిగా ఆయన నిలిచారు. పాకిస్థాన్ ఆర్మీ, ఎయిర్ ఫోర్స్, నేవీ (సవరణ) బిల్లులు 2025కు అధ్యక్షుడు జర్దారీ ఆమోదం తెలిపిన తర్వాత ఈ సీడీఎఫ్ పోస్టును సృష్టించారు. ప్రస్తుతం ఆయన ఆర్మీ చీఫ్‌గా తన ఐదేళ్ల పదవీకాలంతో పాటు సీడీఎఫ్ పదవిలోనూ కొనసాగుతారు.



# ఓటు చోరీ కంటే దేశ వ్యతిరేక చర్య వేరేలేదు

- ఎన్నికల కమిషన్‌ను కేంద్రం కబ్జా చేసింది- ఆర్‌ఎస్‌ఎస్ ఆధిపత్యం చెలాయిస్తోంది : ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ ఆరోపణలు - లోక్‌సభలో ఎన్నికల సంస్కరణలపై చర్చను ప్రారంభించిన కాంగ్రెస్ నేత - ఇవిఎంలు వద్దు, బ్యాలెట్ పేపరే ముద్దు: అఖిలేష్ యాదవ్


**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** 'ఓటు చోరీ' కంటే పెద్ద దేశ వ్యతిరేక చర్య మరొకటి లేదు, 2024 లోక్‌సభ ఎన్నికలు, మహారాష్ట్ర, హర్యానా అసెంబ్లీ ఎన్నికలతోపాటు ఇటీవల జరిగిన బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లోనూ బిజెపి, ఎన్నికల సంఘం కుమ్మక్కై ఓటు చోరీకి పాల్పడ్డారని ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. లోక్‌సభలో మంగళవారం ఎన్నికల సంస్కరణలపై చర్చను రాహుల్ గాంధీ ప్రారంభిస్తూ బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. రాహుల్‌గాంధీ ఆవేశంతో ఊగిపోతూ, బిజెపి, ఆర్‌ఎస్‌ఎస్, ఇసిపై ఆరోపణలు గుప్పించారు. "హర్యానా ఓటర్ల జాబితాలలో ఒక బ్రెజిలియన్ మహిళ 22సార్లు కనిపించింది. మరో మహిళ పేరు 200సార్లు కనిపించింది. హర్యానా అసెంబ్లీ ఎన్నికల్లో ఓటు చోరీ జరిగిందని పదేపదే చెప్పినప్పటికీ ఎన్నికల కమిషన్ పట్టించుకోలేదు, తాను లేవనెత్తిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని మండిపడ్డారు. లక్షలాది మంది నకిలీ ఓటర్లు ఎందుకు ఉన్నారో ఇసి చెప్పడం లేదు. ఈ ప్రశ్నలకు ఇసి దగ్గర సమాధానాలు లేవు. బీహార్‌లో ఎస్ఐఆర్ తర్వాత 1.2 లక్షల మంది నకిలీ ఓటర్లు ఎందుకు ఉన్నారు? దీన్ని బట్టి చూస్తే, ఇసి-బిజెపి కుమ్మక్కయ్యారని అర్థమవుతోంది. ఇసి ఎలా పూర్తిగా విరుద్ధమైన పనులు చేస్తున్నదో సాక్ష్యాధారాలతో చూపించాను. ఎన్నికల కమిషనర్లను ఎంపిక చేసే ప్యానెల్ నుంచి భారత ప్రధాన న్యాయమూర్తిని ఎందుకు తొలగించారు? ఆ ప్యానెల్‌లో ఏకైక రాజకీయేతర సభ్యుడు ఆయన. అంటే ప్రధాన న్యాయమూర్తిపై నమ్మకం లేదా?" అంటూ రాహుల్‌గాంధీ ఎన్‌డిఎ ప్రభుత్వంపై విరుచుకుపడ్డారు. పోలింగ్ తర్వాత 45 రోజులకు సిసి ఫుటేజీ ధ్వంసం చేయాలనే నిబంధన ఎందుకు తీసుకువచ్చారని ప్రశ్నించారు. ఓట్ల చోరీకి సంబంధించి తమ వద్ద ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. ప్రజాస్వామ్య నాశనం కోసం ఇసిని బీజేపీ వాడుకుంటోందని, పథకం ప్రకారమే ఇసి ఎంపిక ప్యానెల్ నుంచి సిజెఐను తొలగించారని వివరించారు. ప్రధాన ఎన్నికల కమిషనర్, అతని సహాయకులకు పదవిలో ఉన్నప్పుడు తీసుకున్న నిర్ణయాలకు చట్టపరమైన రోగనిరోధకశక్తిని ఇచ్చే చట్టంపై కూడా రాహుల్ బిజెపిని లక్ష్యంగా చేసుకుని విమర్శలు గుప్పించారు. చింతించకండి, తాము అధికారంలోకి వచ్చి దానిని తిరిగి మారుస్తాం, మీ దుష్టపన్నాగాన్ని కనుగొంటాం అంటూ ఎన్నికల కమిషన్‌పై పరోక్షంగా హెచ్చరికలు చేశారు. ఎన్నికల సంస్కరణలపై కేంద్రానికి మూడు ప్రశ్నలు వేశారు. ఎన్నికల సంఘం స్వయంప్రతిపత్తి ఎందుకు బలహీనపడుతోంది? దాని స్వతంత్రతను నిర్ధారించే యంత్రాంగాలను ప్రభుత్వం పునరుద్ధరిస్తుందా? సర్ ప్రక్రియపై అనేక రాష్ట్రాల నుంచి ఫిర్యాదులు అందుతున్న సమయంలో.. ఓటర్ల జాబితాలను తారుమారు చేయకుండా నిరోధించడానికి ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

ఇసి నియామకాలు, నిర్ణయాలు రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా ఎందుకు కనిపిస్తున్నాయి? ఈ విషయంలో పారదర్శక సంస్కరణలు చేపట్టడానికి ప్రభుత్వం కట్టుబడి ఉంటుందా? నిజాలు మాట్లాడుతుంటే బిజెపి ఎంపిలు జీర్ణించుకోలేకపోతున్నారు" అని రాహుల్‌గాంధీ మండిపడ్డారు.

**ఆ పని చేసేందుకు ఇసికి చట్టబద్ధమైన హక్కు లేదు: కాంగ్రెస్:** ఎన్నికల సంస్కరణల పై చర్చలో ఎంపి మనీశ్ తివారీ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ కేంద్రంపై ఎదురుదాడికి దిగింది. ఓటర్ల జాబితాలో ప్రత్యేక సమగ్ర సవరణ చేసే హక్కు ఎన్నికల సంఘానికి లేదని మనీశ్ తివారీ వ్యాఖ్యానించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ విషయంలో కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాత వైఖరి, చట్టబద్ధమైన అధికారాలపై మనీశ్ తివారీ ప్రశ్నలు లేవనెత్తారు. కేంద్ర ఎన్నికల సంఘం నిష్పక్షపాత వైఖరిని అవలంభిస్తున్నదా..? అనే విషయంలో చాలామంది సభ్యులు ప్రశ్నలు లేవనెత్తుతుండటం దురదృష్టకరమని అన్నారు.

**ఇవిఎంలు వద్దు... బ్యాలెట్ పేపర్లే ప్రవేశపెట్టండి: అఖిలేష్:** ప్రస్తుతం జరుగుతున్న పరిణామాలు చూస్తే ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ఎన్నికల సంస్కరణలు తీసుకురావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్ అభిప్రాయపడ్డారు. ఇవిఎంలు ట్యాంపరింగ్‌కు గురవుతున్నట్లు ఆరోపణలు వినిపిస్తున్నాయి.

## ప్రయాణికుల మనసు దోచుకున్న ఇండిగో పైలట్!



**కోయంబత్తూరు, డిసెంబరు 9:** దేశవ్యాప్తంగా ఇండిగో విమానాలు భారీగా రద్దవుతూ ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్న వేళ, ఆ సంస్థకు చెందిన ఓ పైలట్ చూపిన చొరవ అందరి మనసులను గెలుచుకుంది. విమానంలో ప్రయాణికులకు తమిళంలో క్షమాపణ చెబుతూ ఆయన ఓ వీడియోను పోస్ట్ చేశాడు. ఇండిగో పైలట్ కెప్టెన్ ప్రదీప్ కృష్ణన్ తాను నడుపుతున్న విమానంలో ప్రయాణికుల వద్దకు వచ్చి ఆలస్యానికి క్షమాపణలు తెలిపారు. మీకు కలిగిన అసౌకర్యానికి మమ్మల్ని క్షమించండి. తదుపరి సమాచారాన్ని ఎప్పటికప్పుడు మీకు అందిస్తామని ఆయన తమిళంలో వినమ్రంగా చెప్పారు. ఆయన నిజాయతీకి ముగ్ధులైన ప్రయాణికులు చప్పట్లతో అభినందనలు తెలిపారు. ఈ వీడియోను ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేసిన కెప్టెన్ ప్రదీప్, ఒక భావోద్వేగపూరిత క్యాప్షన్ కూడా జతచేశారు. నన్ను క్షమించండి. విమానం ఆలస్యం కారణంగా ముఖ్యమైన పనులు కోల్పోతే ఎంత బాధ ఉంటుందో నాకు తెలుసు. మేమేమీ సమ్మె చేయడం లేదు. పైలట్లుగా మేం మా వంతు కృషి చేస్తున్నాం. మేం కూడా మా ఇళ్లకు వెళ్లాలనుకుంటున్నామని పేర్కొన్నారు. కోయంబత్తూర్‌కు వెళ్తున్న తన విమానం కూడా ఆలస్యమైందని, ప్రయాణికులు ఎంతో ఓపికగా సహకరించారని తెలిపారు. ఈ క్లిష్ట సమయంలో విమానాశ్రయాల్లోని తమ గ్రౌండ్ స్టాఫ్‌తో దయతో మెలగాలని ఆయన ప్రయాణికులను కోరారు. ఈ పోస్ట్‌పై నెటిజన్లు ప్రశంసల వర్షం కురిపిస్తున్నారు.

క్లిష్ట సమయంలో పైలట్ చూపిన మానవత్వం, వినయం అభినందనీయమని కామెంట్లు చేస్తున్నారు. కొత్త పైలట్ విశ్రాంతి నిబంధనల కారణంగా సిబ్బంది కొరత ఏర్పడటంతో ఇండిగోలో సంక్షోభం ఏడో రోజుకు చేరింది. సోమవారం 150కి పైగా, ఆదివారం 650కి పైగా విమానాలను సంస్థ రద్దు చేసిన విషయం తెలిసిందే.

## భారత్ బియ్యం ఎగుమతులపై ప్రత్యేక సుంకాలు!: ట్రంప్ మరోసారి హెచ్చరిక

**వాషింగ్టన్, డిసెంబరు 9:** భారత్‌తో సహా పలు దేశాల నుంచి దిగుమతి అయ్యే బియ్యంపై అదనపు సుంకాలు విధించవచ్చని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చేసిన హెచ్చరికలు కలకలం రేపుతున్నాయి. భారత్ నుంచి దిగుమతి అవుతున్న బియ్యం, కెనడా నుంచి వస్తున్న ఎరువులపై కొత్తగా సుంకాలు విధించే అవకాశం ఉందని హెచ్చరికలు జారీ చేశారు. వైట్‌హౌస్‌లో అమెరికా రైతులకు 12 బిలియన్ డాలర్ల భారీ ఆర్థిక ప్యాకేజీని ప్రకటిస్తూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. భారత్, కెనడాలతో వాణిజ్య చర్చల్లో ఆశించిన పురోగతి లేకపోవడంతో ట్రంప్ ఈ నిర్ణయం వైపు మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా భారత్ బియ్యం దిగుమతుల వల్ల అమెరికాలోని స్థానిక రైతులు నష్టపోతున్నారని ఆయన ఆరోపించారు. సమావేశంలో ఒక రైతు మాట్లాడుతూ అమెరికా రిటైల్ మార్కెట్లో రెండు అతిపెద్ద రైస్ బ్రాండ్లు భారత్ కంపెనీలవేనని చెప్పగా, ట్రంప్ వెంటనే స్పందించారు. సరే, ఆ సంగతి మేం చూస్తాం. సుంకాలు విధిస్తే రెండు నిమిషాల్లో సమస్య పరిష్కారమవుతుందని ఆయన అన్నారు. భారత్ కంపెనీలు తమ ఉత్పత్తులను అమెరికా మార్కెట్లో డంపింగ్ చేయకూడదని ఆయన వ్యాఖ్యానించారు. అలాగే కెనడా నుంచి వస్తున్న ఎరువులపైనా కఠిన సుంకాలు విధించి స్థానిక ఉత్పత్తిని ప్రోత్సహిస్తామని ట్రంప్ తెలిపారు. అమెరికా రైతులను దేశానికి వెన్నెముకగా అభివర్ణించిన ఆయన, వారిని ఆదుకునేందుకే 12 బిలియన్ డాలర్ల ప్యాకేజీని ప్రకటించారు. ఈ నిధులను ఇతర దేశాలపై విధించిన సుంకాల ద్వారా వచ్చిన ఆదాయంతోనే సమకూరుస్తున్నట్లు తెలిపారు. గత కొన్నేళ్లుగా భారత్‌అమెరికా మధ్య వ్యవసాయ వాణిజ్యం గణనీయంగా పెరిగింది. భారత్ నుంచి బాస్మతి బియ్యం, సుగంధ ద్రవ్యాలు ఎగుమతి అవుతుండగా, అమెరికా నుంచి బాదం, పత్తి వంటివి దిగుమతి అవుతున్నాయి. అయితే సబ్సిడీలు, మార్కెట్ యాక్సెస్ వంటి అంశాలపై ఇరు దేశాల మధ్య ప్రపంచ వాణిజ్య సంస్థ (డబ్ల్యుటిఒ) వేదికగా వివాదాలు కొనసాగుతూనే ఉన్నాయి. అయితే, ఈ హెచ్చరికల వల్ల భారత బియ్యం ఎగుమతులపై, ముఖ్యంగా బాస్మతిపై పెద్దగా ప్రభావం ఉండదని, అంతిమంగా ఈ భారం అమెరికా వినియోగదారులపైనే పడుతుందని భారత బియ్యం ఎగుమతిదారులు ధీమాతో ఉన్నారు. ట్రంప్ ప్రకటనలో భారత్‌తో పాటు వియత్నాం, థాయ్‌లాండ్ పేర్లను కూడా ప్రస్తావించారని, ఆ దేశాలు కేవలం నాన్‌బాస్మతి బియ్యాన్ని



మాత్రమే అమెరికాకు ఎగుమతి చేస్తాయని ఆల్ ఇండియా రైస్ ఎక్స్‌పోర్టర్స్ అసోసియేషన్ జనరల్ సెక్రటరీ అజయ్ భల్లోటియా గుర్తుచేశారు. ట్రంప్ ప్రధానంగా నాన్‌బాస్మతి బియ్యం గురించే మాట్లాడుతున్నట్లు స్పష్టమవుతోందని అన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరంలో అమెరికాకు భారత్ నుంచి సుమారు 2.74 లక్షల టన్నుల బాస్మతి బియ్యం ఎగుమతి కాగా, నాన్‌బాస్మతి బియ్యం ఎగుమతులు కేవలం 61 వేల టన్నులు మాత్రమే ఉన్నాయి. ఇప్పటికే భారత బియ్యంపై అమెరికాలో 40 శాతం వరకు సుంకం ఉందని, అయినా ఎగుమతులు తగ్గలేదని ఇండియన్ రైస్ ఎక్స్‌పోర్టర్స్ ఫెడరేషన్ తెలిపింది.

## సోనియా గాంధీకి ప్రధానిమోడీ జన్మదిన శుభాకాంక్షలు



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్, సీనియర్ నాయకురాలు సోనియా గాంధీ ఈరోజు తన జన్మదినాన్ని జరుపుకుంటున్నారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు. సోనియా గాంధీ నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షిస్తున్నట్లు ఎక్స్ వేదికగా పేర్కొన్నారు. 1946 డిసెంబర్ 9న ఇటలీలో జన్మించిన సోనియా, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీని వివాహం చేసుకున్నారు. రాజీవ్ మరణానంతరం ఆమె భారత రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలిగా అత్యధిక కాలం పనిచేసిన వ్యక్తిగా ఆమె రికార్డు సృష్టించారు. 1998లో పార్టీ క్లిష్ట పరిస్థితుల్లో ఉన్నప్పుడు అధ్యక్ష బాధ్యతలు చేపట్టిన ఆమె, తన నాయకత్వ పటిమతో పార్టీకి కొత్త ఊపిరి పోశారు. ఆమె సారథ్యంలో కాంగ్రెస్ పార్టీ వరుసగా రెండుసార్లు (2004, 2009) కేంద్రంలో అధికారాన్ని కైవసం చేసుకుంది. ఒకానొక దశలో దేశంలోని 16 రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాలు ఏర్పడటంలో ఆమె కీలక పాత్ర పోషించారు. ఆమె విదేశీ మూలాల అంశంపై శరద్ పవార్, పి.ఎ. సంగ్మా వంటి నేతల నుంచి వ్యతిరేకత ఎదురైనప్పటికీ, పార్టీ శ్రేణుల మద్దతుతో తన స్థానాన్ని పదిలం చేసుకున్నారు.

## ఉద్యోగులు, పెన్షనర్లకు 8వ వేతన సంఘం వల్ల ఎంతోమేలు


### పార్లమెంటుకు తెలియజేసిన ఆర్థిక మంత్రి



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న 8వ కేంద్ర వేతన సంఘం ఏర్పాటువల్ల దేశవ్యాప్తంగా 50 లక్షల మందికి పైగా ఉద్యోగులు, దాదాపు 69 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందనున్నారని పార్లమెంటుకు తెలియజేసింది. లోక్‌సభలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు కేంద్ర ఆర్థిక శాఖ సహాయ మంత్రి పంకజ్ చౌధరి లిఖితపూర్వకంగా సమాధానమిచ్చారు. 8వ వేతన సంఘం అమలు ఎప్పటి నుంచి ఉంటుంది, దాని విధివిధానాలు, 2026-27 బడ్జెట్‌లో నిధుల కేటాయింపు వంటి అంశాలపై సభ్యులు ప్రశ్నలు లేవనెత్తారు. దీనిపై మంత్రి స్పందిస్తూ, పే కమిషన్ అమలు తేదీని ప్రభుత్వమే నిర్ణయిస్తుందని తెలిపారు. వేతన సంఘం ఏర్పాటైన నాటి నుంచి 18 నెలల్లోగా తన సిఫార్సులను ప్రభుత్వానికి సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. వేతన సంఘం సిఫార్సులను పరిశీలించి, ఆమోదించిన తర్వాత వాటి అమలుకు అవసరమైన నిధులను ప్రభుత్వం కేటాయిస్తుందని పంకజ్ చౌధరి హామీ ఇచ్చారు. ఆమోదించిన సిఫార్సుల అమలుకు ప్రభుత్వం తగినన్ని నిధులను అందుబాటులో ఉంచుతుంది. సిఫార్సుల రూపకల్పనకు సంబంధించిన పద్ధతులు, విధివిధానాలను కమిషనే రూపొందిస్తుందని ఆయన పేర్కొన్నారు. నవంబర్ 3న 8వ వేతన సంఘాన్ని అధికారికంగా ఏర్పాటు చేసినట్లు, దాని విధివిధానాలను కూడా ఖరారు చేసినట్లు ప్రభుత్వం ఇప్పటికే వెల్లడించింది. ఉద్యోగుల జీతభత్యాలు, పెన్షన్లు, ఇతర సేవా నిబంధనలకు సంబంధించిన అన్ని అంశాలను ఈ కమిషన్ పరిశీలించి, సిఫార్సులు చేస్తుందని ఆర్థిక మంత్రిత్వ శాఖ గతంలోనే స్పష్టం చేసింది. ఈ తాజా ప్రకటనతో ఉద్యోగులు, పెన్షనర్లలో నెలకొన్న పలు సందేహాలకు తెరపడినట్లయింది.

## సంక్షిప్తంగా..

### మద్యం కొనుగోళ్లలో విదేశీయులకు సౌదీ సడలింపులు



**దుబాయి, డిసెంబరు 9:** సౌదీ అరేబియా ప్రభుత్వం మద్యం అమ్మకాల పరంగా దేశంలో నివసిస్తున్న ముస్లిమేతర విదేశీయులకు మద్యం కొనుగోలు చేసేందుకు మరిన్ని సడలింపులు ఇచ్చింది. నెలకు 50,000 రియాళ్ల (సుమారు 13,300 డాలర్లు) లేదా అంతకంటే ఎక్కువ జీతం ఉన్నవారు ఇప్పుడు మద్యం కొనుగోలు చేయవచ్చు. ఈ నిబంధన ప్రకారం, అర్హులైన విదేశీయులు తమ జీతం వివరాలను ధ్రువీకరించే సర్టిఫికెట్‌ను చూపించి, రాజధాని రియాద్‌లో ఉన్న ఏకైక మద్యం విక్రయ కేంద్రంలోకి ప్రవేశం పొందాల్సి ఉంటుంది. గత ఏడాది విదేశీ దౌత్యవేత్తల కోసం ప్రారంభమైన ఈ స్టోర్‌లోకి, ఇప్పుడు ప్రీమియం రెసిడెన్సీ హోదా కలిగిన ముస్లిమేతరులకు కూడా ప్రవేశం కల్పించారు. నెలవారీ పాయింట్ల ఆధారిత కోటా పద్ధతిలో ఇక్కడ అమ్మకాలు జరుగుతాయి. విదేశీ నిపుణులను, పెట్టుబడులను ఆకర్షించడం ద్వారా దేశ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేయాలనే లక్ష్యంతో సౌదీ ప్రభుత్వం ఈ సామాజిక సంస్కరణలను చేపడుతోంది.

### ఆస్ట్రేలియాలో మైనర్లకు సోషల్‌మీడియా బ్యాన్




**కాన్‌బెర్రా, డిసెంబరు 9:** దేశంలో 16 ఏళ్లలోపు చిన్నారులు సోషల్‌మీడియా వినియోగించకుడా ఆస్ట్రేలియా ప్రభుత్వం విధించిన ఆంక్షలు బుధవారంనుంచి అమలులోకి వచ్చాయి. ఈ సంస్కరణ ద్వారా పిల్లలకు వారి బాల్యం పోకుండా చూడచ్చని, తల్లిదండ్రులకు మరింత భరోసా ఇవ్వవచ్చని ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్ అన్నారు. 2024 నవంబర్‌లో పార్లమెంట్ ఆమోదించిన చట్టాల ప్రకారం, 16 ఏళ్ల కంటే తక్కువ వయసున్న పిల్లలు ఖాతాలు కలిగి ఉండకుండా నిరోధించడానికి సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లు కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్, స్నాప్‌చాట్, టిక్‌టాక్, ఎక్స్ (ట్విట్టర్), యూట్యూబ్ సహా మొత్తం 10 ప్రముఖ ప్లాట్‌ఫామ్‌లకు ఈ ఆదేశాలు జారీ అయ్యాయి. ఈ చట్టంలోని కీలక అంశం ఏమిటంటే, నిషేధాన్ని అమలు చేసే బాధ్యత పూర్తిగా సోషల్ మీడియా సంస్థలదే. ఒకవేళ పిల్లలు నిబంధనలు ఉల్లంఘించినా, వారికి గానీ వారి తల్లిదండ్రులకు గానీ ఎలాంటి శిక్షలు ఉండవు.

### మహారాష్ట్రలో రూ.192 కోట్ల డ్రగ్స్ సీజ్



**ముంబై, డిసెంబరు 9:** మహారాష్ట్రలోని వార్ధాలో మెఫిడ్రిన్ డ్రగ్స్ తయారు చేస్తున్న కేంద్రాన్ని డిఆర్ఐ అధికారులు గుర్తించారు. పక్కా సమాచారంతో డైరెక్టరేట్ ఆఫ్ రెవెన్యూ ఇంటెలిజెన్స్ (డిఆర్ఐ) అధికారులు డిసెంబర్ 7-8 తేదీలలో 'ఆపరేషన్ హింటర్‌ల్యాండ్ బ్రూ' పేరుతో సోదాలు నిర్వహించినట్లు అధికారులు మంగళవారంనాడొక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రూ.192 కోట్ల విలువైన 128 కిలోల మెఫిడ్రిన్‌ను స్వాధీనం చేసుకున్నారు. దాంతోపాటు 245 కిలోల రసాయనాలు, ముడిపదార్థం, యంత్రాలు సీజ్ చేశారు. నిర్దిష్ట నిఘా సమాచారంతోనే డిఆర్ఐ అధికారులు వార్ధా నుంచి దాదాపు 60 కి.మీ. దూరంలోని మెఫిడ్రిన్ పరిశ్రమను గుర్తించినట్లు అధికారులు వివరించారు.

### మధ్యప్రదేశ్‌లో కుప్పకూలిన శిక్షణ విమానం



**శివాని(ఎంపి), డిసెంబరు 9:** మధ్యప్రదేశ్ లోని సివనీలో ఓ శిక్షణ విమానం నేల కూలింది. ల్యాండయ్యే క్రమంలో హైటెన్షన్ విద్యుత్ తీగలకు తాకడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పైలట్‌తోపాటు మరొకరికి గాయాలయ్యాయి. విమానం తాకడంతో విద్యుత్ వైర్లు తెగిపడి సుమారు 90 గ్రామాల్లో అంధకారం నెలకొంది. వివరాల్లోకి వెళితే రెడ్‌బర్డ్ ఏవియేషన్ సంస్థకు చెందిన ఓ శిక్షణ విమానం సుక్తరా ఎయిర్ స్ట్రిప్ లో ల్యాండయ్యే క్రమంలో ప్రమాదానికి గురైంది. రన్ వేకు దాదాపు రెండు కిలోమీటర్ల దూరంలోని ఆమ్గావ్ గ్రామంలో 33కేవీ హైటెన్షన్ తీగలను తాకి నేలకూలింది. ఈ ప్రమాదంలో పైలట్ అజిత్ ఛావ్డాతో పాటు మరొకరు గాయపడ్డారని అధికారులు తెలిపారు. విమానం పడిపోవడం గమనించిన గ్రామస్థులు, విద్యుత్ సిబ్బంది సాయంతో పైలట్ ను రక్షించారు.

## కట్టుకున్న భర్తే కాలయముడు

### పోలీసులకు ఫిర్యాదుచేసిన మహిళా కానిస్టేబుల్

**ఫిలిబిత్, డిసెంబరు 9:** ఉత్తరప్రదేశ్‌లో దారుణ ఘటన వెలుగుచూసింది. కట్టుకున్న భర్తే ఓ మహిళా కానిస్టేబుల్ పాలిట కాలయముడయ్యాడు. అదనపు కట్నం కింద ఎస్‌యూవీ కారు తీసుకురాలేదన్న కారణంతో భర్త, అతడి కుటుంబ సభ్యులు ఏడుగురు కలిసి ఆమెను శారీరకంగా, మానసికంగా చిత్రహింసలకు గురిచేశారు. ఈ క్రమంలో బలవంతంగా శానిటైజర్ తాగించి, లైంగికంగా వేధించారని బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. పిలిభిత్‌లో పనిచేస్తున్న 27 ఏళ్ల మహిళా కానిస్టేబుల్‌కు, గౌతమ్ బుద్ధ నగర్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్‌తో 2023 జనవరి 26న వివాహం జరిగింది. పెళ్లి సమయంలో బాధితురాలి తండ్రి రూ. 50 లక్షలు ఖర్చు చేసి కారు, నగలతో పాటు ఇతర బహుమతులు ఇచ్చారు. అయినా అత్తింటివారు ఎస్‌యూవీ కారు కోసం వేధించడం మొదలుపెట్టారు. ఈ వేధింపులు శ్రుతిమించడంతో బాధితురాలు ఆదివారం రాత్రి బిసల్‌పూర్ కొత్వాలీ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. తన భర్త, అత్తమామలు, ఇద్దరు బావలు, వారి భార్యలపై కేసు నమోదు చేయాలని కోరింది. పోలీసులు నిందితులపై వరకట్న వేధింపులు, దాడి సహా పలు సెక్షన్ల కింద ఎఫ్ఐఆర్ నమోదు చేశారు. ఫిర్యాదులో బాధితురాలు పలు షాకింగ్ విషయాలు వెల్లడించింది. తన భర్త అన్న (బావ) అక్టోబర్ 5న తుపాకీతో బెదిరించి అత్యాచారం చేశాడని, ఈ ఘటనపై ఇప్పటికే మీరట్‌లోని పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైందని పేర్కొంది.

## ఇకపై ఇంట్లోనుంచే ఆధార్‌తో అన్నీ!




**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** ఆధార్ కార్డు వినియోగదారులకు భారత విశిష్ట గుర్తింపు ప్రాధికార సంస్థ గుడ్‌న్యూస్ చెప్పింది. ఆధార్ కార్డులోని వివరాలను సవరించుకోవడానికి ఇకపై సేవా కేంద్రాలకు వెళ్లే అవసరం లేకుండా, ఇంట్లో నుంచే మార్పులు చేసుకునేందుకు వీలుగా ఒక కొత్త మొబైల్ యాప్‌ను అందుబాటులోకి తెచ్చింది. ఫేస్ అథెంటికేషన్ టెక్నాలజీతో పనిచేసే ఈ యాప్ ద్వారా కీలకమైన వివరాలను సులభంగా అప్‌డేట్ చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ కొత్త యాప్‌లో మొబైల్ నంబర్‌ను మార్చుకునే సదుపాయాన్ని యూఐడీఏఐ లైవ్ చేసింది. వినియోగదారులు తమ స్మార్ట్‌ఫోన్‌లో ఈ యాప్‌ను ఇన్‌స్టాల్ చేసుకుని, ఫేస్ అథెంటికేషన్ ద్వారా తమ గుర్తింపును ధ్రువీకరించుకోవాలి. ఆ తర్వాత రూ. 75 ఫీజు చెల్లించి కొత్త మొబైల్ నంబర్‌ను అప్‌డేట్ కోసం రిక్వెస్ట్ పంపవచ్చు. ఈ ప్రక్రియ పూర్తయిన తర్వాత సుమారు 30 రోజుల్లోగా కొత్త నంబర్ ఆధార్‌తో లింక్ అవుతుంది. ప్రభుత్వ పథకాల నుంచి బ్యాంకు సేవల వరకు ఆధార్ కార్డు అత్యంత కీలకమైన గుర్తింపు పత్రంగా మారింది. అందుకే అందులోని పేరు, చిరునామా, పుట్టిన తేదీ, ఫోన్ నంబర్ వంటి వివరాలు కచ్చితంగా ఉండటం తప్పనిసరి. యూఐడీఏఐ ఈ కొత్త యాప్‌ను తీసుకొచ్చింది.

## నటుడు విజయ్ సభలో తుపాకీ కలకలం



**పుదుచ్చేరి, డిసెంబరు 9:** పుదుచ్చేరిలో నటుడు విజయ్ పార్టీ ఏర్పాటు చేసిన తమిళగ వెట్రి కళగం (టీవీకే) బహిరంగ సభ వద్ద కలకలం రేగింది. సభా ప్రాంగణంలోకి తుపాకీతో ప్రవేశించేందుకు యత్నించిన ఓ వ్యక్తిని భద్రతా సిబ్బంది అడ్డుకున్నారు. అతడిని పార్టీ శివగంగై జిల్లా కార్యదర్శి ప్రభుకు సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్న డేవిడ్‌గా గుర్తించారు. ఈ ఘటనతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. కరూర్‌లో జరిగిన తొక్కిసలాటలో 41 మంది మరణించిన విషాదం తర్వాత విజయ్ నిర్వహిస్తున్న తొలి బహిరంగ సభ ఇదే కావడంతో పోలీసులు అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. ఎక్స్‌పో గ్రౌండ్‌లో జరుగుతున్న

ఈ సభకు పార్టీ అభ్యర్థన మేరకు కేవలం 5,000 మందిని మాత్రమే అనుమతించినట్లు సీనియర్ ఎస్పీ ఆర్. కలైవానన్ తెలిపారు.

10-12Pg6exHMNWJQE 10_10-12Pg6exHMNWJQE.qxd 09/Dec/25 10:49 PM Page 1





పాత్రికేయ సంఘాల నుంచి వినతి పత్రం స్వీకరిస్తున్న రాష్ట్ర హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత

# హైపర్ కమిటీ త్వరలో నియమిస్తాం

### హోం మంత్రి వంగలపూడి అనిత

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: జర్నలిస్టులపై దాడుల నివారణకు వీలుగా రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీని వీలైనంత త్వరలో నియామకం చేస్తామని హోంశాఖ మంత్రి వంగలపూడి అనిత పాత్రికేయ సంఘాలకు హామీ ఇచ్చారు. సచివాలయంలో డిసెంబర్ 9వ తేదీ హోం మంత్రిని కలిసిన ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ ప్రధాన కార్యదర్శి జి ఆంజనేయులుతో పాటుగా ఆ సంఘం ఎన్టీఆర్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కలిమి శ్రీ, ఎంబీనాథన్, ఆంధ్ర ప్రదేశ్ ప్రెస్ ఫోటోగ్రాఫర్స్ అసోసియేషన్ నాయకులు ఆనంద్, చిన్న పత్రికల సంఘం నాయకులు హుస్సేన్ ఖాన్ జర్నలిస్టులపై జరుగుతున్న దాడుల నివారణకు రాష్ట్రస్థాయిలో హైపర్ కమిటీ, జిల్లా స్థాయిలో దాడుల నివారణ కమిటీలను నియమించాలని అందుకు వీలుగా ప్రభుత్వ ఉత్తర్వులు ఉన్నాయని వాటిని తక్షణమే అమలు చేయాలని కోరారు. దీనిపై మంత్రి స్పందిస్తూ వెంటనే కమిటీ నియామకంపై తగిన చర్యలు తీసుకోవాలని ఓఎస్డి అనిల్ కుమార్‌కి ఆదేశం ఇచ్చారు.

### సర్వీస్ ఉపాధ్యాయులకు

# టెట్ పరీక్షలేల?

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: డిఎస్‌సి ద్వారా ఎంపికై ఇప్పటికే సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షల ముడిపెట్టడం దారుణమని యుటిఎఫ్ ధ్వజమెత్తింది. శ్రీకాళహస్తి తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమాలకు జిల్లా కార్యదర్శి విజయశ్రీ సారథ్యంలో ఆందోళనా కార్యక్రమాలను చేపట్టారు. డియస్‌సి ద్వారా సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు టెట్ పరీక్షలను నిర్వహించాలనుకోవటం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. దీనిపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రివ్యూపిటిషన్ వేయాలని యుటిఎఫ్ నాయకులు డిమాండ్ చేసారు. సుప్రీం కోర్టు తీర్పు కారణంగా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు లక్ష మంది సర్వీసు ఉపాధ్యాయుల భవిష్యత్తు ప్రమాదంలో పడే అవకాశం ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్ వేయాలని కోరారు. ఈ ధర్నాలో జిల్లా కోశాధికారి మోహన్‌బాబు, హేమంబరధర రావు, వెంకటకృష్ణయ్య, సూర్యప్రకాష్, సీనియర్ నాయకులు శ్రీనివాసులు, దక్షిణామూర్తి, శివకుమార్, దీపిక, మునెయ్య, భక్తవత్సలం తదితరులు పాల్గొన్నారు.

## పొలంబడిపై అవగాహన

తొట్టంబేడు, డిసెంబరు 9 ప్రభాతవార్త: రైతులు ప్రభుత్వం అందిస్తున్న వెసులుబాట్లను సద్వినియోగం చేసుకోవాలని మంగళవారం నిర్వహించిన పొలం బడి కార్యక్రమంలో వ్యవసాయాధికారులు పిలుపు నిచ్చారు. పొలం బడి కార్యక్రమంలో ఏవో సురేంద్ర రెడ్డి సారథ్యంలో రైతులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. రైతుల అభిప్రాయాలు పరిగణలోకి తీసుకొని దాన్ని ఎలా నివారించాలో అనే అంశంపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అగ్రికల్చర్ అసిస్టెంట్ పవన్ కుమార్, అయకట్టు చైర్మన్ దావులూరు శేఖర్ నాయుడు, ఈ సురేష్, ఏ రాజగోపాల్, ఎం మనోజ్,, పొల్లమ్మ, ఇలాగనూరు రైతులు పాల్గొన్నారు.

### శ్రీకాళహస్తిలో ఉచిత కంటి వైద్యశిబిరం

శ్రీకాళహస్తిరూరల్, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి మండలం ఎగువవీధిలో అంధ్రప్రదేశ్ గ్రామీణ బ్యాంకు సారథ్యంలో మంగళవారం తిరుపతిలోని అగర్వాల్ మెడికల్ ఆసుపత్రి సారథ్యంలో ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. తిరుపతి రీజినల్ మేనేజర్ పి.ప్రకాశ్ రత్నబాబు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి వెలిగించి ప్రారంభించారు. ఈ శిబిరంలో 80 మందికి వైద్యపరీక్షలు జరిపారు. ఉచితంగా మందులు పంపిణి చేసారు. ఈ కార్యక్రమాలు ఎగువవీధి బ్రాంచి మేనేజర్ ఎస్ బాలనరసింహం పర్యవేక్షించారు.

## ఆర్‌టిసికి ఫస్ట్ ఎయిడ్ కిట్లు

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి ఆర్‌టిసి డిపోలోని ఎర్రబస్సులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లును ఓ దాత అందించారు. ప్రయాణీకుల భద్రత దృష్ట్యా శ్రీకాళహస్తి మండలం తొండమనాడుకు చెందిన తిరపతిలో డిబిఆర్, ఎస్‌కె కార్పొరేట్ ఆసుపత్రిల నిర్వాహకులు ప్రయాణీకుల భద్రత దృష్ట్యా శ్రీకాళహస్తి డిపోలో ఉన్న 108 బస్సులకు ఫస్ట్ ఎయిడ్ కిట్లను అందించారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు. శ్రీకాళహస్తి డిపో మేనేజర్ రేవతి మాట్లాడుతూ డిబిఆర్ ఆసుపత్రి సేవలను అభినందించారు. ఈ కార్యక్రమాల్లో అసిస్టెంట్ మేనేజర్ చిట్టెమ్మ, అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ చక్రవర్తి, సంఘం నాయకులు పాల్గొన్నారు.

### ఘనంగా సోనియాగాంధీ

# జన్మదిన వేడుకలు

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తి కాంగ్రెస్ పార్టీ సారథ్యంలో మంగళవారం మాజీ ఎఐసిసి అధ్యక్షురాలు సోనియాగాంధీ 79వ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. శ్రీకాళహస్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు. అలాగే నిరుపేదలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకుడు దామోదర్‌రెడ్డితో పాటు సురేంద్రరెడ్డి, రాహుల్, గోపాల్‌రావు, నవీన్, నాగరాజు, మహేష్, సాయి, సారధి, బాబు, చరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యంలో సేవలు మెరుగుపడాలి

- నిరక్ష్య దోరణి సరికాదు... జవాబుదారీతనం పెరగాలి
- పాడేరు వైద్య కళాశాలకు 100 ఎంబిబియస్ సీట్లు మంజూరు
- పిడుగురాళ్ల, మరో 4 కళాశాలల్లో ప్రవేశాలకు సిద్ధం కావాలి
- వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: ప్రజా వైద్య రంగంలో సేవలు విస్తృతంగా జరగాలని ఏపీ హెల్త్ మినిస్టర్ సత్యకుమార్ యాదవ్ అన్నారు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకొచ్చి 18 నెలలు పూర్తయిన సందర్భంగా వైద్యారోగ్య శాఖ పనితీరు, ఫలితాలపై మంత్రి సుదీర్ఘంగా 3గంటల పాటు సమీక్షించారు. 10మంది విభాగాధిపతులు, ఇతర ఉన్నతాధికారులు ఈ సమీక్షలో పాల్గొన్నారు. ప్రజారోగ్య రంగంలో గత ఏడాదిన్నర కాలంలో కొంత మేరకు మార్పు తీసుకురాగలిగామని, చేయాల్సింది ఇంకా చాలా ఉందని మంత్రి వ్యాఖ్యానించారు. లక్ష మందికి పైగా ఉన్న వైద్యులు, ఇతర సిబ్బందిలో బాధ్యతతో కూడిన విధుల నిర్వహణ, జవాబుదారీతనాలను పెంచి ప్రజలకు నాణ్యమైన సేవలందించాలని, దీనికి విభాగాధిపతులే బాధ్యత వహించాలని మంత్రి స్పష్టం చేశారు. కూటమి ప్రభుత్వం చర్యలతో ఈ ఏడాదిన్నర కాలంలో సిబ్బంది హాజరు, ఓపీ మరియు ఐపీ సేవలు, రోగ నిర్ధారణ పరీక్షల నిర్వహణ మెరుగుపడి, సేవల నాణ్యత పెరగడంతో స్పష్టమైన మార్పును తేగలిగామని, ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షల మేరకు ఇంకా సాధించాల్సింది చాలా ఉందని మంత్రి అన్నారు. ఈ లక్ష్య సాధనకు వివిధ స్థాయిల్లో అధికారులు, వైద్యులు, ఇతర సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని మంత్రి సత్యకుమార్ హితవు పలికారు. కూటమి ప్రభుత్వం సాధించిన మార్పు నేపథ్యంలో ఇటీవలి కాలంలో కొందరు ప్రభుత్వ వైద్యుల నిరక్ష్య ధోరణులపై వచ్చిన వార్తల పట్ల మంత్రి ఆందోళన వ్యక్తం చేశారు. పాడేరులోని ప్రభుత్వ వైద్య కళాశాలలో వచ్చే విద్యా సంవత్సరానికి (2026-27) పూర్తి స్థాయిలో 100 ఎంబిబియస్ ప్రవేశాలకు ముందస్తుగానే జాతీయ వైద్య మండలి (ఎన్ఎంసి) అనుమతించిందని సమీక్ష సందర్భంగా మంత్రి వెల్లడించారు. పిడుగురాళ్లలో కేంద్ర ప్రాయోజిత పథకం (సియస్‌యస్) కింద చేపట్టిన వైద్య కళాశాలల్లో 2026-27లో ఎంబిబియస్ ప్రవేశాలు కల్పించేందుకు తగుచర్యల్ని చేపట్టాలని మంత్రి డిఎంఇని ఆదేశించారు. ఆ మేరకు అవసరమైన సిబ్బంది నియామకం, మౌలిక సదుపాయాల కల్పనను ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని మంత్రి సూచించారు. ప్రభుత్వం పిపిపి పద్ధతిలో చేపడుతున్న ఆదోని, మార్కాపురం, మదనపల్లి, పులివెందుల వైద్య కళాశాలల్లో 2026-27లో ఎంబిబియస్ ప్రవేశాలకు అవసరమైన చర్యల్ని ప్రణాళికా బద్ధంగా చేపట్టాలని మంత్రి డిఎంఇ అధికారులను ఆదేశించారు.



### ప్రతి పనికీ లెక్క ఉండాలి

ఇప్పటి వరకు ఏమి చేశామో, ఇకముందు ఏమి సాధించాలో అన్న అంశాల పట్ల కొలమానం ఉండాలని, ఫలితాలను నిర్దిష్టంగా బేరీజు వేసుకోవాలని, అప్పుడే అనుకున్న మార్పును సాధించగలమని మంత్రి సత్యకుమార్ యాదవ్ అధికారులకు వివరించారు. నిర్దిష్టంగా కొలవలేని ఏ అంశంలో కూడా మార్పును తేలేమని ఆయన స్పష్టం చేశారు. జిల్లా స్థాయి అధికారులైన డిఎంహెచ్ఓలు, డిసి హెచ్‌యస్‌ల పనితీరును మంత్రి ఆక్షేపించారు. తమ బాధ్యతలు, వాటి నిర్వహణపట్ల అవగాహన లేనట్లు వీరు వ్యవహరిస్తున్నారని, దీనికి అడ్డుకట్ట వేయాలని డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్‌ను మంత్రి ఆదేశించారు. ప్రాథమిక, సెకండరీ, బోధానాసుపత్రుల సూపరింటెండెంట్ల పనితీరు కూడా బాగా మెరుగుపడాలని, వీరి పనితీరును ఆయా విభాగాధిపతులు నిరంతరం సమీక్షించి ప్రణాళికా బద్ధంగా సమస్యల్ని ఎప్పటికప్పుడు పరిష్కరిస్తూ ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలందించాలని మంత్రి స్పష్టం చేశారు. జీజీహెచ్‌ల సూపరింటెండెంట్లు, అడ్మినిస్ట్రేటర్ల మధ్య సమన్వయ లోపం ఉండకూడదన్నారు

### స్క్రబ్ టైఫస్‌పై చర్చ

వివిధ జిల్లాల్లో బయటపడుతున్న స్క్రబ్ టైఫస్ గురించి మంత్రి సత్యకుమార్ యాదవ్ వివరంగా ఆరా తీశారు. ఈ విషయంలో ఎటువంటి ప్రయత్న లోపం ఉండకూడదని, ఈ సమస్య గురించి ప్రజల్లో నివారణ మరియు చికిత్సా మార్గాల పట్ల సమగ్ర అవగాహన కల్పించాలని మంత్రి ఆదేశించారు. స్క్రబ్ టైఫస్ వ్యాధి సూచనలు వెల్లడై దాని నిర్ధారణ జరగడానికి సమయం పడుతున్నందున, వ్యాధి సూచనలు కనిపించిన వెంటనే డాక్సిసైక్లిన్ మందు వాడడం ద్వారా దానిని అరికట్టవచ్చని ఒక అభిప్రాయం సమీక్షలో వ్యక్తమైంది. ఈ విషయానికి సంబంధించి నిపుణులతో సమగ్రంగా చర్చించి తగు ప్రతిపాదనలను ప్రభుత్వ పరిశీలన కోసం అందజేయాలని మంత్రి సూచించారు. అయితే, 12 ఏళ్ల లోపువారికి ఈ మందు వాడరాదని డిఎంఇ తెలిపారు. మంగళగిరిలోని ఎపిఐఐసి టవర్స్‌లో జరిగిన సమీక్షా సమావేశంలో ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ వీరపాండియన్, ఎపిఎంఎస్‌డిసి ఎండి గిరీషా, డియస్‌హెచ్ చక్రధర్ బాబు, డాక్టర్ ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ సిఇఓ దినేష్ కుమార్, ఏపిశాక్స్ పిడి నీలకంఠారెడ్డి, డిఎంఇ డాక్టర్ రఘునందన్, డిహెచ్ డాక్టర్ పద్మావతి తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా 66వేల సంతకాలు



శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఆంధ్ర రాష్ట్రంలో మెడికల్ కళాశాలలను ప్రవేటీకరణకు ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత వస్తుందని ఇందుకు నిదర్శనం శ్రీకాళహస్తి నియోజకవర్గంలో 66వేల సంతకాలు సేకరించామని మాజీ శాసనసభ్యుడు బియ్యపు మధుసూదనరెడ్డి అన్నారు. ప్రతి పేదవాడు మెడిసిన్ చదవాలని తమ ప్రభుత్వం 17 మెడికల్ కళాశాలకు శ్రీకారం చుడితే అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటిని ప్రైవేటు పెత్తందారులకు కట్టబెట్టడానికి ప్రయత్నించటం దారుణమన్నారు. కళాశాలలకు చంద్రబాబు బిడ్డల పేర్లు పెట్టుకోమనండి అంతేకాని పెద వారి చదువులకు చరమ గీతం పాడవద్ద న్నారు. దేవస్థానం మాజీ చైర్మన్ అంజూరు తారక శ్రీనివాసులు, వయ్యాల కృష్ణారెడ్డి, పఠాన్ ఫరీద్‌ఖాన్, షేక్ సిరాజ్‌బాషా, కోగిల సుబ్రమణ్యం, ఉత్తరాజి శరవణ్ కుమార్, కంఠా ఉదయ్ కుమార్ బుల్లెట్ జయశ్యాంరాయల్, సాగిరాబీ, సుమతి, హరినాయుడు, పులి రామచంద్రయ్య, చంద్ర, పసల కృష్ణయ్య, మునికృష్ణారెడ్డి, జుంలేషా, రవిబాబు, అస్లాం, నారాయణ, చెంగల్‌రాయులు, జివికే రెడ్డి, షరీఫ్, సాధిక్ మహాదేవ, సాయి, యుగంధర్, దినేష్, వాసు సురేష్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతి- సాయినగర్ షిర్డీ ఎక్స్‌ప్రెస్ రైలు




తిరుపతి, డిసెంబరు 9 ప్రభాతవార్త ప్రతినిధి: పుణ్యక్షేత్రం తిరుపతి నుండి మహారాష్ట్ర షిర్డీకి సాయినగర్ ఎక్స్‌ప్రెస్ రైలు ప్రారంభమైంది. ఈ రైలును మంగళవారం ఉదయం తిరుపతి రైల్వేస్టేషన్‌లో రాష్ట్ర రోడ్లుభవనాల శాఖ మంత్రి బిసి జనార్దన్ రెడ్డి, దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్‌కుమార్ శ్రీవాస్తవ, టిటిడి బోర్డు సభ్యుడు జి.భానుప్రకాశ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్లి కల్యాణచక్రవర్తి, ఎమ్మెల్యే శ్రీనివాసులు, రాష్ట్రపచ్చదనం సుందరీకరణ ఛైర్‌పర్సన్ ఎం.సుగుణమ్మ, విజయవాడ ఆర్‌అండ్‌బి ఇఎన్‌సి ఎంవిఆర్ వివేకానందరెడ్డి, తిరుపతి రైల్వే మేనేజన్ సత్యనారాయణ కలసి జెండా ఊపి ప్రారంభించారు. తిరుపతి నుండి షిర్డీకి వెళ్ళే ప్రయాణీకులు, యాత్రికుల సౌలభ్యం కోసం ఈ రైలు నడపడం శుభపరిణా మమన్నారు. మహారాష్ట్ర, కర్నాటక, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాలను కలుపుతూ ప్రత్యక్ష అనుసంధానమైన రైలును నడపడం యాత్రికులకు సౌకర్యవంతంగా ఉంటుందన్నారు. కాగా ఈ రైలు ప్రారంభోత్సవంలో కేంద్ర రైల్వే శాఖ సహాయమంత్రి వి,సోమన్న, రాజ్యసభ సభ్యుడు రఘునాథ్‌రెడ్డి వర్చువల్‌గా పాల్గొన్నారు.

# సక్రమమైన వ్యాపారాలు చేసుకోండి

### - షాపింగ్ కాంప్లెక్స్‌లో బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ



తిరుమల, డిసెంబరు 9 ప్రభాత వార్త ప్రతినిధి: యాత్రికులకు సేవలందించేందుకు టిటిడి ఆధ్వర్యంలో షాపింగ్ కాంప్లెక్స్ లో దుకాణాలు నడుపుకుంటున్న వాళ్ళు సక్రమంగా వ్యాపారాలు చేసుకోవాలని బోర్డు సభ్యురాలు అనుగోలు రంగశ్రీ తెలిపారు. మంగళవారం సాయంత్రం షాపింగ్ కాంప్లెక్స్‌లో రెవెన్యూ అధికారులతో కలసి షాపులను తనిఖీ చేశారు. దుకాణాల లైసెన్స్‌లు, లైసెన్స్‌ల మేరకు వ్యాపారం సాగిస్తున్నారా, హాకర్ లైసెన్స్‌తోనా, సక్రమంగా వ్యాపారాలు ఉన్నాయని తనిఖీ చేశారు.




## ఓబిసి రిజర్వేషన్ల కోసం 15న పార్లమెంటు ముట్టడి

విజయవాడ, డిసెంబరు 9 ప్రభాతవార్త: ఈనెల 15,16 తేదీలలో ఢిల్లీలో జరుగు మహాధర్నా, పార్లమెంటు ముట్టడి పోరాట కార్యక్రమాల్లో పాల్గొని జయప్రదం చేయాలని, అన్ని ఓబీసీ సంఘాల నాయకులకు ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు కేసన శంకరరావు పిలుపునిచ్చారు. స్థానిక సంస్థలుచట్టసభలలో ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రిజర్వేషన్లు కేటాయించే బిల్లులను ఉభయ పాలకప్రతిపక్ష జాతీయ కూటములు ఈ శీతాకాల సమావేశాలలోనే పార్లమెంటులో ప్రవేశపెట్టి ఏకగ్రీవంగా చట్టాలు చేయాలని, ఆయన కేంద్రాన్ని డిమాండ్ చేశారు. మంగళగిరి రాష్ట్ర కార్యాలయంలో మంగళవారం "హలో బిసి... చలో ఢిల్లీ" గోడపత్రికను పలువురు బీసీ నాయకులతో కలసి ఆవిష్కరించిన అనంతరం ఆయన మాట్లాడుతూ మొత్తం రిజర్వేషన్లు 50శాతం మించకూడదన్న సుప్రీంకోర్టు పరిమితి అసంబద్ధమైనదని, దాన్ని అధిగమించేందుకు పార్లమెంటు రాజ్యాంగ సవరణ చేయాలన్నారు. జాతీయ ప్రధాన కార్యదర్శి కుమ్మర క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఈనెల 15న ఢిల్లీ జంతర్ మంతర్ వద్ద మహా ధర్నాతో పాటు పార్లమెంటు ముట్టడి కార్యక్రమం, ఆపై 16న ఓబీసీలకు జనాభా దామాషా మేరకు రాజకీయ రిజర్వేషన్లతో పాటు మహిళా రిజర్వేషన్ చట్టసవరణ చేసి ఓబీసీ మహిళలకు సబ్‌కోటా కేటాయించాలని డిమాండ్ చేస్తూ, విజ్ఞాపన పత్రాలను ప్రధాని నరేంద్ర మోడీ, కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షాలకు, కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గేలతోపాటు పార్లమెంటు సభ్యులందరికీ అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అన్నవరపు నాగమల్లేశ్వర రావు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ శివరాం బాబాజీ, రాష్ట్ర కార్యదర్శి కోలా అశోక్, రాష్ట్ర నాయకులు మేకా వెంకటేశ్వరరావు, వాకా వెంకటేశ్వరరావు, గుంటూరు జిల్లా నాయకులు జన్జనం వరప్రసాద్, ఆలా శివాజీ, ధనుంజయరావు, అడపా శ్రీనివాసరావు, సైదా పలువురు బీసీ నాయకులు పాల్గొని ప్రసంగించారు.

## కరాటేకప్ పోటీల్లో విజయవాణి విద్యార్థుల ప్రతిభ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: తిరుపతిలో నిర్వహింన రాష్ట్ర స్థాయి కరాటే పోటీల్లో శ్రీకాళహస్తికి చెందిన విజయవాణి టెక్నోస్కూల్ ఒలింపియాడ్ స్కూల్ విద్యార్థులు తమ ప్రతిభను విజేతల య్యారు. రాష్ట్ర స్థాయిలో తల్లిదండ్రులు, పాఠశాల, శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం పేరు ప్రతిష్టలను ఇనుమడింప జేసారని కరస్పాండెంట్ ఆర్ చంద్రశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం పాఠశాలలో ఆ విద్యార్థులను సత్కరించారు. పాఠశాలలో 3వ తరగతి చదివే హితిక, తొమ్మిదవ తరగతి చదివే ఎం.చంద్రమౌళి అత్యుత్తమ ప్రతిభ కనబరచి విజేతలుగా నిలిచారని వివరించారు. చిన్నారులను ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులకు వారికి శిక్షణ ఇచ్చిన ఉపాధ్యయులకు అభినందించారు. చిన్నారులు రాబోవు రోజుల్లో రాష్ట్ర జాతీయ స్థాయిలో విజయాలు సాధించాలని ఆశీర్వదించారు.

## బాడీ బిల్డర్ జావిద్‌బాషాకు ఘనసన్మానం

### జమీయత్ ఉలమ నిర్వహణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తికి చెందిన బాడీ బిల్డర్ జావిద్ బాషాను మంగళవారం తిరుపతి జమీయత్ ఉలమ సారథ్యంలో సన్మానం నిర్వహించారు. జిల్లా అధ్యక్షుడు ముఫ్తి నయిం సాహెబ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన కార్యక్రమాల్లో జావిద్ ఇటీవల జరిగిన బాడీ బిల్డింగ్ పోటీల్లో విజేతగా బంగారు పతకాన్ని సాధించారు. ఆతని ప్రతిభకు సత్కరించారు. ఈ కార్యక్రమాల్లో నెల్లూరు జిల్లాకు చెందిన మౌలాన ఇలియాస్ సాహెబ్, తిరుపతి జిల్లా అధ్యక్షుడు లాలు, ముస్లిం నాయకులు మీర్జాన్ సాహెబ్ దివ్య ఖుర్‌ఆన్ హాఫీజ్ రేహాన్ సాహెబ్, మౌలాన అంజద్ సాహెబ్, హాఫీజే ఖుర్ ఆన్ అషరఫ్ అలి ముస్లిం పెద్దలు పాల్గొన్నారు.

# వైభవంగా ఏడు గంగమ్మలకు సారె!

### ఇంటింటా పసుపు నీళ్ళు సమర్పణ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో నిర్వహించే ఏడు గంగమ్మల జాతరకు సంబంధించి మంగళవారం మధ్యాహ్నం ఐదు గంటలకు అంగరంగ వైభవంగా సారె బహూకరణ నిర్వహించారు. శాసనసభ్యుడు బొజ్జల సుధీర్‌రెడ్డి దంపతులు, రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షుడు కోలా ఆనంద్‌కుమార్ ఆయన సతీమణి కోలా విశాలాక్షి, చైర్మన్ కొట్టె సాయిప్రసాద్ దంపతులు, ఇఓ డి.బాపిరెడ్డి హాజరు కాగా ఏర్పాట్లను ఆలయాధికారులు పర్యవేక్షించారు. ఆలయ ప్రధానార్చకులు సంబంధం, కరుణాకర్ గురుకుల్స్ పూజలు నిర్వహించారు. ఆలయ పౌరోహితులు అర్ధగిరి స్వామి వేద మంత్రాలు పఠిస్తుండగా శాస్త్రోక్తంగా సారె ఊరేగింపు ప్రారంభించారు. శివయ్య గోపురం నుంచి రాజగోపురం ద్వారా తేరువీధిలోకి ప్రవేశించింది. సారె తీసుకెళుతున్న అతిథుల కాళ్ళకు ఇంటింటా భక్తులు పసుపు నీళ్ళను సమర్పించారు. ఓ వైపు భక్తులు మొక్కులు తీర్చుకుంటుండగా భక్తి శ్రద్ధలతో అతిధులు సారెను ఆయా గంగమ్మలను సమర్పించుకుంటూ ముత్యాలమ్మగుడి వీధిలోని ఏడు గంగమ్మలు నిల్చు స్థలంలో సారెను సమర్పించారు. అక్కడ అతిధితులకు కాసరం రమేష్ సారథ్యంలో స్వాగతం పలికారు. సారెకు ముందు ఎలాంటి ఇబ్బందుల్లేకుండా డిఎస్పీ నరసింహామూర్తి, సిఐ ప్రకాష్ కుమార్, సిబ్బంది పర్యవేక్షించారు. బోర్డు సభ్యులు వాకచర్ల గుర్రప్పశెట్టి, దండి రాఘవయ్య, పగడాల మురళి, కౌసల్య పాల్గొన్నారు. ఆలయాధికారులు ఇఓ డి.బాపిరెడ్డి, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సుదర్శనం, పర్యవేక్షకులు నాగభూషణం యాదవ్ తదితరులు పర్యవేక్షించారు.

# డప్పుల మోతతో దద్దరిల్లిన శ్రీకాళహస్తి

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తిలో ఏడు గంగమ్మల జాతర దేవస్థానం పాలకమండలి, జారత కమిటి నిర్వాహకుల సమన్వయంతో వైభవంగా ఘనంగా నిర్వహిస్తున్నారు. శాసనసభ్యుడు బొజ్జల వెంకటసుధీర్‌రెడ్డి, ధర్మకర్తల మండలి చైర్మన్ కొట్టె సాయిప్రసాద్‌ల పిలుపుతో మంగళవారం మధ్యాహ్నం జాతర పిలుపు అన్నట్లు ఒక్కసారిగా వంద డప్పులు మోగుతుండగా కళాకారులు ఆడుతూ పాడుతూ సాగగా చూడటానికి వేయి కళ్లు చాలవన్నట్లు మారింది. ఊరేగింపును ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ప్రారంభించారు. పెండ్లి మండపం గంగమ్మ కమిటి నిర్వాహకులు కాసరం రమేష్, బేరివారి మండపం నిర్వాహకులు వజ్రం కిషోర్ సారథ్యంలో మండపాలను విద్యుత్ దీపాలతో దేదీప్యమానంగా తీర్చి దిద్దారు. కాగా పెండ్లి మండపం వద్ద కాషాయ రంగుల జెండాలతో రిబ్బన్లతో ముస్తాబు చేసారు. నాలుగుమాడ వీధుల్లో విద్యుత్ దీపాల కాంతితో దేదీప్యమానంగా మారింది. కాగా ఊరంతా దేవస్థానం అరటి చెట్లతో ముస్తాబు చేసారు. అలాగే గంగమ్మకు ఇష్టమైన వేపాకు తోరణాలతో ముస్తాబు చేసారు. ఇక జాతర కమిటిల నిర్వాహకులు ఎవరికి వారు ప్రత్యేకతను చాటుకొనుటకు పోటీలు పడ్డారు. దాంతో జాతరకు ప్రత్యేకత సంతరించుకుంది.

## నూతన కౌంటర్లను పరిశీలించిన ఇఓ

శ్రీకాళహస్తి, డిసెంబరు 9 ప్రభాతవార్త: శ్రీకాళహస్తీశ్వరాలయంలో నూతనంగా నిర్మిస్తున్న కౌంటర్లను మంగళవారం ఆలయ ఇఓ డి.బాపిరెడ్డి పరిశీలించారు. శ్రీకాళహస్తీశ్వరాలయంలో అన్నిసేవలను ఆన్‌లైన్‌లో పొందు పరచటమే కాకుండా ఆలయం నాలుగు గోడల మధ్య ఎలాంటి కౌంటర్లు ఉండకూడదనే లక్ష్యంతో రూ.1.3కోట్లతో ఆలయ ప్రహారీ గోడల పక్కనే ఒకటవ గోపురం, రెండవ గోపురం మధ్య వివిధ సేవలతో పాటు రాహుకేతుదోష నివారణ టిక్కెట్లును అందించేందుకు 8 కౌంటర్లను ఏర్పాటు చేస్తున్నారు. ఈ సందర్భంగా ఇఓ బాపిరెడ్డి మాట్లాడుతూ భక్తులు నిరీక్షించకుండా సత్వర దర్శనం కోసం చర్యలు తీసుకుంటున్నామన్నారు. కొత్త కౌంటర్లలో రాహుకేతుదోష నివారణ పూజల టిక్కెట్లుతో పాటు ప్రత్యేక ప్రవేశ దర్శనం, అంతరాలయ దర్శనం టిక్కెట్లు జారీ చేయబడుతుందని ఇఓ తెలిపారు.

## వందరోజుల ప్రణాళికను అమలు చేయాలి!

తొట్టంబేడు, డిసెంబరు 9 ప్రభాతవార్త: ప్రభుత్వ పాఠశాలలో నూరు శాతం ఫలితాల సాధనకు వంద రోజుల ప్రణాళికను ఖచ్చితంగా అమలు చేయాలని ఎంఎఓ డాక్టర్ చంద్రశేఖర్ నాయుడు పిలుపు నిచ్చారు. సమగ్ర శిక్ష తిరుపతి జిల్లా అకడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ సారథ్యంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో పదవ తరగతి పబ్లిక్ పరీక్షల్లో వందరోజుల ప్రణాళిక కార్యక్రమం పాఠశాలలో అమలు జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు తమ లక్ష్యాన్ని స్పష్టంగా నిర్ధేశించుకొని నూరు రోజుల ప్రణాళికను క్రమశిక్షణతో పాటిస్తే వంద శాతం ఉత్తీర్ణత సాధిస్తారనటంలో ఎలాంటి సందేహం లేదన్నారు. మండల విద్యాశాఖాధికారి బాలయ్య, సమగ్ర శిక్ష ఎపిఓ డాక్టర్ సుధాకర్, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.




మంత్రి అనితకు దుర్గమ్మ ప్రసాదం అందిస్తున్న దృశ్యం

## భవానీ దీక్షల ఏర్పాట్లు పరిశీలించిన హోంమంత్రి

ఇంద్రకీలాద్రి, డిసెంబరు 9 ప్రభాతవార్త: దుర్గమ్మవారి ఆలయంలో ఈనెల 11 నుండి 15 వరకు జరగబోయే శ్రీ భవానీ దీక్షల విరమణలకోసం జరుగుతున్న ఏర్పాట్లను హోం మంత్రి వంగలపూడి అనిత మంగళవారం పరిశీలించారు. లడ్డూ ప్రసాదం పోటును, అన్నదాన కేంద్రం, హోమగుండాలు, కేశఖండనశాల తదితర ఏర్పాట్లు పరిశీలించారు. అనంతరం కమాండ్ కంట్రోల్‌రూంలో అధికారులతో సమీక్ష, సమావేశం నిర్వహించి పలు ఆదేశాలిచ్చారు. ఇఓ వికె శీనా నాయక్, చైర్మన్ రాధాకృష్ణ, పాలకమండలి, అన్ని శాఖల అధికారులతో సమావేశంలో హోం మంత్రి వంగలపూడి అనిత మాట్లాడుతూ పలు సూచనలందించి భవానీ దీక్షల విరమణలకు సమన్వయంతో అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లు పూర్తి చేసి దీక్షల విరమణలు విజయవంతం చేయాలన్నారు.

### ఆర్‌జెసి పరిశీలన

శ్రీ దుర్గమ్మవారి ఆలయంలో శ్రీ భవానీ దీక్షల విరమణల కోసం జరుగుతున్న ఏర్పాట్లను ఆర్‌జెసి వెంద్ర త్రినాథ రావ్‌కు మంగళవారం పరిశీలించారు. లడ్డూ ప్రసాదం పోటును, అన్నదాన కేంద్రం, హోమగుండాలు, కేశఖండనశాల తదితర ఏర్పాట్లు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆయనకు ఇఓ, చైర్మన్‌లు ఏర్పాట్ల వివరాలు తెలిపారు.

## వాడపల్లి వెంకన్న ఆలయ ట్రస్ట్‌బోర్డు నియామకం

విజయవాడ (గన్నవరం), డిసెంబరు 9 ప్రభాతవార్త: కోనసీమ తిరుపతిగా పేరుగాంచిన డాక్టర్ బిఆర్.అంబేద్కర్ జిల్లా వాడపల్లి శ్రీవెంకటేశ్వరస్వామి ఆలయానికి 17మంది పాలకమండలి సభ్యులను ప్రభుత్వం నియమించింది. ముదునూరి వెంకటరాజు, చలుమూరి రాంబాబు, గంగవరపు పద్మావతి, కాసా ఛాముండెశ్వరి, కొల్లుబోయిన శ్రీనివాసరావు, పెండెం కుమారి, పెండ్యాల భవాని, సలాది నాగేశ్వరావు, సారెల్ల సరిత, ఏపుగంటి విజయకుమారి, చింతపల్లి సత్యన్నారాయణ, తమ్మన సాయిప్రసాద్, ఎల్లమిల్లి చంద్రకుమారి, కొండపల్లి రామచంద్రరావు, శిశ్టా సూర్యకుటుంబరావు, దాలిపర్తి శ్రీలక్ష్మి, గోసాల అప్పలనరసలను సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. వీరు రెండేళ్ళపాటు పదవిలో ఉంటారని ప్రభుత్వ ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. కాగా పాలకమండలి సభ్యులు 17మందిలో తొమ్మిది మంది మహిళలకు చోటు కల్పించారు.

## కొండవీడు సమగ్రాభివృద్ధి రాజధాని అమరావతితో పాటు.

## జాతీయ పర్యాటకానికే గర్వకారణం : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ఎకో హెరిటేజ్ మరియు టెంపుల్ టూరిజం అభివృద్ధికి అత్యధిక అవకాశమున్న కొండవీడు కోట సమగ్రాభివృద్ధిపై ప్రత్యేక చొరవ చూపాలని, కోటకు పూర్వవైభవం తీసుకొచ్చి, రాజధాని అమరావతికే గర్వకారణంగా నిలిచే ప్రధాన పర్యాటక ప్రాంతంగా మార్చి, చిలకలూరిపేట ప్రాంత ఖ్యాతిని జాతీయస్థాయిలో ఇనుమడింప చేయాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ముఖ్యమంత్రి చంద్రబాబుకు విజ్ఞప్తి చేశారు. సోమవారం సాయంత్రం సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబును మర్యాదపూర్వకంగా కలిసిన మాజీమంత్రి నియోజకవర్గ సమస్యలు, పొగాకు రైతుల బకాయిలు... సీసీఐ పత్తి



కొనుగోళ్లలో రైతాంగం ఎదుర్కొంటున్న సాంకేతిక సమస్యల్ని ముఖ్యమంత్రికి విన్నవించడంతో పాటు.. కొండవీడు కోట సమగ్రాభివృద్ధి ప్రణాళికకు సంబంధించిన కార్యాచరణ ఆవశ్యకతను వివరించారు. గతంలో రూ.100 కోట్లతో రూపొందించిన ప్రణాళికల్ని ఇదివరకే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లిన ప్రత్తిపాటి.. మరోసారి దానిగురించి ఆయనతో ప్రస్తావించారు. ప్రసాద్.. దేఖో అప్నా దేశ్.. స్వదేశీ దర్శన్ వంటి కేంద్రప్రభుత్వ పర్యాటకాభివృద్ధి పథకాల భాగస్వామ్యంతో కొండవీడు కోటను జాతీయస్థాయి పర్యాటక, ఆధ్యాత్మిక కేంద్రంగా మార్చవచ్చని, ఆ దిశగా కేంద్ర ప్రభుత్వంతో సంప్రదించి మార్గం సుగమం చేయాలని ప్రత్తిపాటి ముఖ్యమంత్రిని అభ్యర్థించారు. గతంలో ఇదే అంశంపై తాను కేంద్రమంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ కు ఇచ్చిన వినతిపత్రాన్ని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి అందించారు.

జాతీయ రహదారితో అనుసంధానంతో. కోట ప్రాశస్త్యం..విశిష్టత పెరుగుతాయి. కొండవీడు కోటకు టీడీపీ హాయాంలో నిర్మించిన ఘాట్ రోడ్డును చౌడవరం నుంచి జాతీయరహదారికి (ఎన్.హెచ్16) అనుసంధానించాల్సి ఉందని, మధ్యలో టన్నెల్ నిర్మాణం చేపట్టాల్సి ఉందని ప్రత్తిపాటి సీఎంకు వివరించారు. కొండవీడు మార్గాన్ని నేరుగా జాతీయ రహదారితో అనుసంధానిస్తే పర్యాటకుల తాకిడి పెరిగి.. కోట ప్రాశస్త్యం.. విశిష్టతపై ప్రజాకర్షణ పెరుగుతుందన్నారు. తద్వారా రాష్ట్రంలో మరో ప్రధాన పర్యాటక ప్రాంతంగా కొండవీడు చరిత్రకెక్కుతుందని ప్రత్తిపాటి సీఎంకు తెలియచేశారు. కొండవీడు ఫెస్టివల్ ను జాతీయస్థాయి పండుగగా అన్నిశాఖల సమన్వయంతో విజయవంతంగా నిర్వహించడంపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని చంద్రబాబుకు ప్రత్తిపాటి విజ్ఞప్తి చేశారు. రూ.18 కోట్లతో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికల పాఠశాల నిర్మాణానికి నిధులివ్వండి.. గతంలో టీడీపీ హాయాంలో చిలకలూరిపేట సమీపంలోని బొప్పూడిలో రూ.18 కోట్లతో నిర్మించతలపెట్టిన మైనారిటీ బాలికల పాఠశాల నిర్మాణాన్ని గత ప్రభుత్వం అటకెక్కించిందని, దాంతో ఎప్పుడో పూర్తికావాల్సిన విద్యాలయం నేటికీ కాగితాలకే పరిమితమైందని ప్రత్తిపాటి ముఖ్యమంత్రికి తెలియచేశారు. వీలైనంత త్వరగా పాఠశాల నిర్మాణానికి అవసరమై నిధులు కేటాయించాలని, సదరు విద్యాసంస్థ అందుబాటులోకి వస్తే పల్నాడుతో పాటు చుట్టుపక్కల జిల్లాల్లోని ముస్లిం, మైనారిటీ బాలికలకు నాణ్యమైన విద్యాబోధనకు ప్రధాన కేంద్రబిందువుగా నిలుస్తుందని ప్రత్తిపాటి ముఖ్యమంత్రి చంద్రబాబుకు తెలియచేశారు.

## మురికిపూడి గ్రామంలో ఒయాసిస్ ఆశ్రమం వద్ద మొక్కలు నాటిన ఎమ్మెల్యే ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ప్రముఖ స్వచ్ఛంద సేవా సంస్థ ఒయాసిస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మురికిపూడి గ్రామంలో ఆశ్రమం వద్ద సోమవారం మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు వివిధ రకాల పండ్ల మొక్కలను నీడనిచ్చే మొక్కలను నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చిలకలూరిపేట నియోజకవర్గం మాజీ శాసన సభ్యురాలు వయాసిస్ అధ్యక్షురాలు డాక్టర్ కందిమల్ల జయమ్మ ఆధ్వర్యంలో గతంలో తన ప్రభుత్వం నుంచి సమస్త కు మూడు ఎకరాల భూమిని కేటాయించడం జరిగిందన్నారు. ఆ స్థలం చుట్టూ సంస్థ ఆధ్వర్యంలో 50 లక్షలతో ప్రహరీ గోడను నిర్మించడం అభినందనీయమని ప్రతిపాటి తెలిపారు. రానున్న కాలంలో ఈ ఆశ్రమంలో వృద్ధులకు, విద్యార్థులకు, మహిళలకు ఆర్థిక స్వాలంబన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని సమస్త అధ్యక్షురాలు డాక్టర్ కందిమల్ల జయమ్మ తెలిపారు, కొంతమంది దాతలు సహాయంతో ఈ స్థలంలో రూముల నిర్మాణం కూడా చేయనున్నట్లు ఆమె వివరించారు. ప్రభుత్వం నుంచి తోడ్పాటు అందించవలసిందిగా శాసనసభ్యులు ప్రత్తిపాటిని డాక్టర్ జయమ్మ కోరారు.



తప్పనిసరిగా తాను సహకారం అందిస్తానని ప్రత్తిపాటి సభలో ప్రకటించారు. అదేవిధంగా మురికిపూడి గ్రామంలో చాలామంది ఎన్నారైలు ఉన్నారని వారికి కూడా ఈ విషయాలు వివరించి వారి వద్ద నుంచి కూడా విరాళాలు సేకరించి సంస్థను అభివృద్ధి పరుచుకోవాలని ప్రతి పార్టీ వారి వద్ద నుంచి కూడా విరాళాలు సేకరించి సంస్థను అభివృద్ధి పరుచుకోవాలని ప్రత్తిపాటి వివరించారు. సి ఎస్ ఆర్ ఫండ్స్ కూడా వచ్చే విధంగా తాను చూస్తానని ప్రతిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో సమస్త ప్రధాన కార్యదర్శి కరణం విజయ, సభ్యులు కోల విజయలక్ష్మి, పి రమాదేవి, ఎండి కరీమా, కందిమల్ల నారాయణమ్మా, దండ రాణి, పాములపాటి శివకుమారి, నాగభైరుసుబ్బారావు, జనసేన చిలకలూరిపేట ఇన్చార్జి తోట రాజా రమేష్, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ నెల్లూరు సదాశివరావు, సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## విద్యావిధానాల అమల్లో మంత్రి లోకేష్ ప్రజాభిప్రాయానికి విలువ ఇస్తున్నారు : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త:దేశ ప్రథమ పౌరురాలు, రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ఎంతో కష్టపడి ఆ స్థానానికి వచ్చారని, ఒక లక్ష్యంతో జీవితాన్ని కొనసాగించి, ఉన్నత స్థానాల్లో ఉన్న మహిళామూర్తులను బాలికలు ఆదర్శంగా తీసుకొని విద్యాభ్యాసం, ఉద్యోగ జీవితాన్ని కొనసాగించాలని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన నాదెండ్ల మండలంలోని కస్తూర్బాగాంధీ బాలికల పాఠశాలలో రూ.70 లక్షలతో నిర్మించ తలపెట్టిన నూతన తరగతి గదులకు ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు.. ముందుగా మహాత్మాగాంధీ, కస్తూర్బా గాంధీ, సావిత్రిబాయి పూలే, బీ.ఆర్.అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు



అర్పించిన ప్రత్తిపాటి.. బాలికలు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు తిలకించిన వారిని, ఉపాధ్యాయుల్ని అభినందించారు. విద్యార్థినులు తమ ప్రతిభతో తయారుచేసిన వివిధ రకాల ఆవిష్కరణల్ని పరిశీలించి వారిని అభినందించిన అనంతరం ప్రత్తిపాటి సభను ఉద్దేశించి మాట్లాడారు. కార్యక్రమంలో జనసేన ఇంచార్జి తోట రాజారమేష్, టీడీపీ సమన్వయకర్త నెల్లూరి సదాశివరావు, మండల అధ్యక్షులు బండారుపల్లి సత్యనారాయణ, రైతు అధ్యక్షులు మద్దూరి వీరారెడ్డి, టీడీపీ నాయకులు నెల్లూరి హరిబాబు, బీజేపీ నాయకులు మల్లెల శివనాగేశ్వరరావు, ప్రిన్సిపాల్ మాధవి లత, ఎంఈవో నారాయణ రెడ్డి, కూటమి నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణకోసమే సంజీవని : ప్రత్తిపాటి

చిలకలూరిపేట, డిసెంబర్ 9, ప్రభాతవార్త: ప్రజలెవరూ తమ ఆరోగ్య సమస్యలపై ఆర్థికపరమైన, వివిధ రకాల ఆరోగ్య సమస్యలతో బాధపడే ప్రతి ఒక్కరికీ మెరుగైన, నాణ్యమైన వైద్యసేవల్ని కూటమిప్రభుత్వం ఉచితంగానే అందించబోతోందని, రాష్ట్ర ప్రజల సమగ్ర ఆరోగ్య రక్షణే ధ్యేయంగా ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. సోమవారం ఆయన స్థానిక క్యాంపు కార్యాలయంలో ప్రజల నుంచి వినతులు తాలూకా అర్జీలు స్వీకరించిన అనంతరం, లబ్ధిదారులకు సీఎం.ఆర్.ఎఫ్ (ముఖ్యమంత్రి సహాయ నిధి) నగదు చెక్కుల్ని పంపిణీ చేసి, వారి కుటుంబపరిస్థితులు..అనారోగ్య సమస్యల గురించి తెలుసుకున్నారు. 30 మంది లబ్ధిదారులకు రూ.16లక్షల విలువైన చెక్కుల్ని అందించిన అనంతరం ప్రత్తిపాటి మాట్లాడారు. ప్రతి కుటుంబానికి రూ. 25 లక్షల సమగ్ర ఆరోగ్య బీమా రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా అందించే విప్లవాత్మక యూనివర్సల్ హెల్త్ పాలసీని అందిస్తూ సంజీవని పేరిట ముఖ్యమంత్రి చంద్రబాబు కొత్త పథకానికి శ్రీకారం చుట్టనున్నారని ప్రత్తిపాటి చెప్పారు. ప్రజల సమగ్రఆరోగ్య భద్రతకు ప్రాధాన్యత ఇస్తూ ఆయన చేస్తున్న ఆలోచన. ఆరోగ్యాంధ్రప్రదేశ్ లక్ష్యసాధన దిశగా కొనసాగుతున్న ఆయన పనితీరును ప్రజలు గుర్తించాలని ప్రత్తిపాటి కోరారు. సంజీవని పథకం కింద ప్రతి కుటుంబానికి ఏడాదికి రూ.25 లక్షల వరకు ఆరోగ్య బీమా కవరేజ్ లభిస్తుందన్నారు. ఇప్పటికే ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా చిత్తూరు జిల్లాకుప్పంలో అమలుచేసి సత్ఫలితాలు సాధించారని, త్వరలోనే రాష్ట్రమంతా అమల్లో పెట్టనున్నట్టు మాజీమంత్రి పేర్కొన్నారు. ప్రజల నుంచి వినతులు స్వీకరణ సీఎం.ఆర్.ఎఫ్ చెక్కులు అందించిన అనంతరం.. తనను కలిసేందుకు వచ్చిన ప్రజల నుంచి అర్జీలు స్వీకరించిన ప్రత్తిపాటి..వారి విజ్ఞప్తుల్ని పరిశీలించి, సమస్యల్ని అధికారులకు తెలియచేశారు. వారంలోగా సమస్యలు పరిష్కారం కావాలని, అర్జీదారులతో నేరుగా తానే మాట్లాడతానని ప్రత్తిపాటి అధికారులకు స్పష్టం చేశారు.

# రెండవ విడత ల్యాండ్ పూలింగ్ కు సిద్ధం కావాలి

గుంటూరు వెస్ట్, డిసెంబరు 9, ప్రభాతవార్త : రెండవ విడత ల్యాండ్ పూలింగ్ కు సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ ఏ.తమీమ్ అన్సారియా అన్నారు. రెండవ విడత ల్యాండ్ పూలింగ్ పై కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం జిల్లా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ స్పష్టమైన కార్యాచరణను రూపొందించాలని అధికారులను ఆదేశించారు. విధివిధానాల



పట్ల పూర్తి అవగాహన కలిగి రైతులకు వివరించాలని ఆదేశించారు. ప్రభుత్వం స్పష్టమైన విధివిధానాలను రూపొందించిందని తదనుగుణంగా భూసేకరణ జరుగుతుందని అన్నారు.

గ్రామ సభలు నిర్వహించుటకు ముందుగా తేదీలను తెలియజేయాలని సూచించారు. వక్ఫ్ భూములను పరిరక్షించాలి. వక్ఫ్ భూములను గూర్చి సంబంధిత అధికారులతో సమీక్షిస్తూ వక్ఫ్ భూముల వివరాలను సమర్పించాలన్నారు. వక్ఫ్ భూములు ఆక్రమణలకు గురికాకుండా పటిష్ట పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో జాయింట్ కలెక్టర్ అశుతోష్ శ్రీవాస్తవ, తెనాలి సబ్ కలెక్టర్ సంజన సింహా, రెవిన్యూ డివిజనల్ అధికారి శ్రీనివాస రావు, డిప్యూటీ కలెక్టర్ లక్ష్మి కుమారి, వక్ఫ్ అధికారులు పాల్గొన్నారు.

## బుల్లెట్ వాహనం చోరీ

వట్టిచెరుకూరు రూరల్, ఆగస్టు 9, ప్రభాతవార్త : ఇంటి ముందు నిలిపిన ద్విచక్ర వాహనాన్ని (బుల్లెట్) గుర్తుతెలియని వ్యక్తులు ఈ నెల మూడవ తేదీన చోరీ చేశారు. స్థానిక ఎస్సై బాబురావు తెలిపిన వివరాలు ప్రకారం కృష్ణాజిల్లా, ఇబ్రహీంపట్నానికి చెందిన గేదెల రాజకుమార్ మండలంలోని పుల్లడిగుంట గ్రామ పరిధిలోని ఓ అద్దాల కంపెనీలో పనిచేస్తూ అక్కడే ఓ ఇంటిని అద్దెకు తీసుకుని వుంటూ విధులు నిర్వహిస్తున్నాడు. తన విధుల్లో భాగంగా కంపెనీ యజమాని ఆదేశాల మేరకు ఈ నెల మూడవ తేదీన కంపెనీలోని అద్దాలను తీసుకొని వైజాగ్ లో దింపి రావడానికి వెళ్ళాడు. తన ద్విచక్ర వాహనం ఏపీ 40 ఎఫ్ వై 0214 నంబర్ గల రాయల్ ఎన్ఫీల్డ్ ను అద్దెకు ఉంటున్న ఇంటి ముందు నిలిపి, తాళం వేసి వైజాగ్ వెళ్ళాడు. వైజాగ్ నుండి తిరిగి వచ్చాక ఇంటి ముందు ఉన్న వాహనాన్ని చూడగా కనిపించలేదు. అంతటా విచారించాడు. ఈ విషయమై మంగళవారం బాధితుడు స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## బోడిపాలెం, కోతివానిపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తోంది

కాకుమాను డిసెంబర్ 9(ప్రభాత వార్త): మండల పరిధి బోడిపాలెం, కోతివానిపాలెం గ్రామాల్లో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించిన్నట్లు మండల వ్యవసాయధికారి వి. సుధాకర్ మంగళవారం తెలిపారు. సుధాకర్ మాట్లాడుతూ రైతులకు ధాన్యం కొనుగోలు ప్రక్రియ గురుంచి అవగాహన కల్పించటం జరిగినది. కాకుమాను మండలం లో ధాన్యం కొనుగోలుకు 5 క్లస్టర్స్ లో ధాన్యం కొనుగోలు ప్రారంభించటం జరిగినది అన్నారు. రైతులు ధాన్యం



శాంపిల్ ని సమీప రైతు సేవ కేంద్రం లో తేమ శాతం చెక్ చేసుకొని, 17 తేమ శాతం ఉంటే రైతులు రిజిస్ట్రేషన్ చేసుకోవలసిందిగా తెలియజేసినారు. మరియు పంట అవశేషాలు కాల్చటం వలన వాతావరణం కలుషితం అవుతుంది. మరియు వాతావరణంలో ఉన్న వావుయుల శాతంలో మార్పులు రావటం వలన వాతావరణం లో వేడి పెరుగుంతుంది. కనుక రైతులు పంట అవశేషాలు నేలలో కలియ దున్నడం వలన నేలలో పోటాష్ తదితర పోషకాలు లభ్యత పెరుగుతుంది. ఈ కార్యక్రమంలో వి వి ఏ లు, రైతులు పాల్గొన్నారు.

## ఏసి కళాశాలలో యుసిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా కమ్యూనిటీ క్రిస్మస్ వేడుకలు

గుంటూరు విద్య ప్రభాతవార్త : యునైటెడ్ క్రిస్టియన్ ఫోరం ఆధ్వర్యంలో ఏసీ కళాశాలలో వేలాదిమంది ప్రజల అశేష జనసమూహంతో కమ్యూనిటీ క్రిస్మస్ వేడుకలు ఘనంగా ఆధ్యాత్మికంగా నిర్వహించబడినాయి. ఈ కార్యక్రమానికి క్రిస్టియన్ ఫోరం అధ్యక్షులు మాజీ క్రిస్టియన్ కార్పోరేషన్ ఛైర్మన్ మద్దిరాల మ్యానీ సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ప్రసిద్ధ అంతర్జాతీయ ఆధ్యాత్మిక ప్రసంగికులు జీసస్ కాల్స్ అధినేత డాక్టర్ పాల్ దినకరన్ క్రిస్మస్ సందేశం అందించారు. క్రీస్తు జననంతో దేవుడు సమస్త మానవాళికి శాంతి, ప్రేమ, ఆశీర్వాదాలను ప్రసాదించాడని ఆయన వాక్యోపదేశం చేశారు. ఈ సందర్భంగా సభ నిర్వాహకులను వారు అభినందించినారుఈ సందర్భంగా వేమూరు శాసనసభ్యులు, మాజీ మంత్రివర్యులు నక్కా ఆనందబాబు మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ అన్ని వర్గాల మధ్య ప్రేమ, సౌభ్రాతృత్వం, సేవ భావాలను పెంపొందిస్తుందని తెలిపారు. క్రార్యక్రమంలో టిడిపి ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్ , గుంటూరు తూర్పు ఎమ్మెల్యే నజీర్ అహ్మద్ , గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే గళ్లా మాధవి, గుంటూరు జిల్లా పరిషత్తు ఛైర్మన్ కత్తెర హెనీ క్రిస్టినా, గుంటూరు నగర డెప్యూటీ మేయర్ షేక్ సజీల పాల్గొని క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. వివిధ క్రైస్తవ సంఘాలు, హోసన్నా మినిస్ట్రీ బ్రదర్




అబ్రహాం , కృపా మినిస్ట్రీ నుండి మాథ్యూస్ , బైబిల్ సొసైటీ ఆఫ్ ఇండియా నేషనల్ ప్రెసిడెంట్ లీలా బోస్ ఆర్.సి.యం గుంటూరు బిషప్ భాగ్యయ్య , ఏ ఈ ఎల్ సి అడ్మినిస్ట్రేటర్ పిఎస్ జోసెఫ్ మాజీ బిషప్ డాక్టర్ గాలి బాలి ఏసీ కాలేజీ కరస్పాండెంట్ మాజీ ఏఎల్సి అధ్యక్షులు మోస్ట్ రెవరెండ్ పరదేశి బాబు , ఈపీఎఫ్ ప్రెసిడెంట్ రాబర్ట్ , యుపిఎఫ్ ప్రెసిడెంట్ కర్ర జోసఫ్ జిపిఎఫ్ ప్రెసిడెంట్ ప్రేమ్ , ఏ ఈ ఎల్ సి కంట్రోలర్ పిఎస్ జయసురత్నకుమార్ తదితరులు పాల్గొని క్రిస్మస్ సందేశాన్ని పునరుద్ఘాటించారు. భారీ క్రిస్మస్ కేక్ తో రాష్ట్ర ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. యుసిఎఫ్ అధ్యక్షులు మాజీ క్రిస్టియన్ కార్పోరేషన్ ఛైర్మన్ మద్దిరాల ఇమ్మానుయేల్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా రాష్ట్రంలో ప్రత్యేక క్రిస్టియన్ కార్పోరేషన్ ఏర్పాటు చేశారని తెలిపారు. పాల్ దినకరన్ ని సన్మానించారు. ఏసి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మోజేస్ , బైబిల్ సొసైటీ అధ్యక్షులు రెవరెండ్ జీవన్ బోసు కార్యక్రమమును పర్యవేక్షించినారు. వీరి ఇరువురు ఐక్య క్రిస్మస్ యొక్క ప్రాముఖ్యతను సభకు తెలియజేసినారు . క్రైస్తవ నాయకులు ఈరి రాజశేఖర్ మాజీ మాజీ ఏఎస్పీ శ్రీ రాజ్ కుమార్ , ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక నాయకులు మేడిద బాబురావు , భాస్కర్ , ఏసీ కాలేజ్ వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కనపాల జోసెఫ్ , కుగ్గలర్ ఫిజియోథెరపీ కరస్పాండెంట్ అనూక్ బెంజిమెన్ , నర్సింగ్ కాలేజీ ప్రిన్సిపల్ కిషోర్ కు అభినందనలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో చింతాబత్తిని చిట్టిబాబు, కొర్రపాటి సురేష్, దాసరి మోహన్, అంగిరేకుల వరప్రసాద్ యాదవ్, తిరువీధుల శంకర్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు

కార్యకర్తలే పార్టీకి అస్తి

## టీడీపీ కార్యకర్తల కుటుంబాలకు ఎమ్మెల్యే నసీర్ పరామర్శ

గుంటూరు వెస్ట్ డిసెంబర్ 9 ప్రభాతవార్త : టీడీపీకి కార్యకర్తలే నిధి అని వారి కుటుంబాలకు తెలుగుదేశం పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని గుంటూరు తూర్పు ఎమ్మెల్యే, అసెంబ్లీ మైనార్టీస్ కమిటీ చైర్మన్ నసీర్ అన్నారు. మంగళవారం గుంటూరు తూర్పు నియోజకవర్గంలోని టీడీ కార్యకర్తల కుటుంబాలను వారి నివాసాలకు వెళ్లి ఎమ్మెల్యే నసీర్ స్వయంగా పరామర్శించారు. గుంటూరు తూర్పు నియోజకవర్గంలో 51వ డివిజన్ కు చెందిన షేక్ రఫీ తల్లి మరణించడంతో



వారి నివాసానికి వెళ్లి నివాళులర్పించారు. అనంతరం అనారోగ్యానికి గురైన తెలుగుదేశం పార్టీకి చెందిన పాటిబండ్ల బలరాం తల్లి, లోకేష్ తండ్రిని పరామర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే సైనికులని చెప్పారు. తెలుగుదేశం పార్టీ కష్టకాలంలో ఉన్నప్పుడు కార్యకర్తలు తమ భుజస్కంధాలపై నిలుపుకొని పార్టీని కాపాడారని పేర్కొన్నారు. సీఎం చంద్రబాబు నాయుడు, విద్యాశాఖ మంత్రి లోకేష్ ఆధ్వర్యంలో కార్యకర్తలకు ప్రత్యేక గుర్తింపు ఉందని చెప్పారు. కార్యకర్తల సంక్షేమ నిధి ద్వారా ఐదు లక్షల రూపాయలు అందిస్తున్నట్టు వెల్లడించారు. రాష్ట్రంలో సీఎం సహాయనిధి ద్వారా ఎందరో పేదలను ఆదుకుంటున్నామని చెప్పారు. సీఎం చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కార్యకర్తలే నిధి కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు ఇలాంటి కార్యక్రమాల ద్వారా కార్యకర్తలకు పార్టీలో అగ్ర తాంబూలం ఇస్తున్నామని వెల్లడించారు. టిడిపి అంటే ప్రజల పార్టీ అని స్పష్టం చేశారు.

## సమగ్ర వ్యవసాయ పద్ధతులపై రైతులకు శిక్షణ

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : సమగ్ర యాజమాన్య పద్ధతులపై రైతులు సరైన అవగాహన కలిగి ఉండాలని మండల వ్యవసాయాధికారి చందవోలు సునీత పేర్కొన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రైతులకు సమగ్ర యాజమాన్య పద్ధతులపై ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని ఆత్మ వారి సౌజన్యంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ అధికారి మాట్లాడుతూ.. ప్రస్తుత రబీ సీజన్లో మినుము, పెసర, సెనగ, మరియు మొక్కజొన్న పంటలలో యాజమాన్యం పద్ధతులు పాటిం చిన రైతులకు దిగుబడులు ఆశాజనకంగా ఉంటాయని చెప్పారు. అపరాలలో విత్తన శుద్ధి వలన కలిగే లాభాలు, అధిక ఎరువులు వలన సంభవించే నష్టాలు



గురించి రైతులకు సవివరంగా తెలియజేశారు. నేల స్వభావమును బట్టి ఎరువులు వినియోగించాలని అధిక మొత్తంలో యూరియా వాడకం వలన పురుగులు, తెగుళ్ల ఉధృతి పెరుగుతుందన్నారు. పంటలకు తగిన సాంకేతిక యాజమాన్య పద్ధతులు పాటించడం ద్వారా ఖర్చులు తగ్గించి అధిక దిగుబడి సాధించవచ్చని సూచించారు. కూటమి ప్రభుత్వం వ్యవసాయానికి ప్రాధాన్యత ఇస్తూ అనేక సంక్షేమ కార్యక్రమాలు అమలు చేస్తోందని తెలిపారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారులు, విఏఏ త్రినాద్, చరణ్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల లైంగిక వేధింపులపై అవగాహన

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం పిల్లల లైంగిక వేధింపులపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆర్బిఎస్కె వైద్యురాలు డాక్టర్ జ్యోతిర్మయి హాజరై మాట్లాడుతూ.. పిల్లల లైంగిక వేధింపులు (సిఎస్ఏ) అంటే లైంగిక సంతృప్తి లేదా ఆర్థిక ప్రయోజనం కోసం లైంగిక కార్యకలాపాల్లో 0–17 సంవత్సరాల వయస్సు పిల్లవాడు పాల్గొనడమన్నారు. ఇందులో తాకడం మరియు తాకకపోవడం అనే రెండు ప్రవర్తనలు



ఉంటాయన్నారు. ఇందుకు ఉదాహరణలు లైంగిక ప్రయోజనాల కోసం సంపర్కం, వేధింపులు, చట్టబద్ధమైన అత్యాచారం, అక్రమ రవాణా, లైంగిక అసభ్యకరమైన చిత్రాలు, బహిర్గతం, వావివరసలు లేని లైంగిక సంబంధం లేదా ఇతర లైంగిక దోపిడీ కార్యకలాపాలని వివరించారు. ఇది అన్ని సామాజిక, ఆర్థిక స్థాయిలలో, అన్ని జాతి మరియు సాంస్కృతిక సమూహాలలో, గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో పిల్లలను ప్రభావితం చేస్తుందన్నారు. అనంతరం ఫోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో స్థానిక వైద్యులు డాక్టర్ శివాని, డాక్టర్ సరిత, హెల్త్ సూపర్వైజర్ ఎంఎం గాంధీ, ఆరోగ్య సిబ్బంది, ఆశా వర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## సర్వేలను త్వరగా పూర్తిచేయాలి

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : కౌసల్యం, సిటిజన్ ఈకేవైసీ, ఎంఈయు, ఆధార్ సిడి ఫర్ వాహన డేటా సర్వేలను త్వరగా పూర్తిచేయాలని ఎంపీడీవో రమేష్ బాబు అన్నారు. దీనికి సంబంధించి స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మంగళవారం సచివాలయ సిబ్బంది, పంచాయితీ సెక్రటరీలకు అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో



ఎంపీడీవో మాట్లాడుతూ.. మండలంలో పంచాయతీ సిబ్బంది చేయవలసిన సర్వేలు చాలా మందకొడిగా సాగుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. ఈ నెలాఖరికి అన్ని సర్వేలు నూరు శాతం పూర్తిచేయాలని సంబంధిత పంచాయతీ సెక్రటరీలను ఆదేశించారు. ఇంకా మండలంలో కౌసల్యం 186, సిటిజన్ ఈకేవైసీ 2492, ఎంఈయు 1196, ఆధార్ సీడింగ్ ఫర్ వాహన డేటా 4000 వరకు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో ఝాన్సీ రాణి, ఈవోపీఆర్డి జ్యోతి, ఏవో హేమంతరావు, వివిధ గ్రామాల పంచాయతీ సెక్రటరీలు, సచివాలయ సిబ్బంది, తదితరులు హాజరయ్యారు.

## ప్రభుత్వ బ్యాంకు పథకాలపై కళాజాత

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త: మండల కేంద్రంలోని ఎస్బిఐ బ్యాంక్ శాఖ వారిచే ప్రభుత్వ బ్యాంకు పథకాలపై కళాజాతతో మంగళవారం గ్రామస్తులకు అవగాహన కల్పించారు. బ్యాంకులలో అతి పెద్ద బ్యాంకు గా కొనసాగుతున్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా కస్టమర్ల కోసం పలు రకాల స్కీమ్స్ ను అందిస్తుంది అన్నారు వీటిలో మంచి రాబడి పొందవచ్చని తెలియజేశారు కస్టమర్లకు ఎఫ్డి ఖాతాలపై మంచి వడ్డీని అందిస్తుందని ఈమధ్య రిజర్వ్ బ్యాంక్ ఆఫ్



ఇండియా రెపో రేటు తగ్గించడంతో ఎస్బిఐ బ్యాంకు వడ్డీ రేట్లు చాలా వరకు తగ్గించిందన్నారు. అమృత వృష్టి ఎఫ్డీలో 6.60 వడ్డీని సాధారణ పౌరులకు, 7.10 శాతం వడ్డీని సీనియర్ సిటిజనులకు అందిస్తుందని తెలియజేశారు. ఈ కళాజాతను తిలకించేందుకు గ్రామస్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

## కిల్కారి సేవలను గర్భిణీలు సద్వినియోగం చేసుకోవాలి

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కిల్కారి సేవలను గర్భిణీలు, బాలింతలు సద్వినియోగం చేసుకోవాలని కిల్కారి ప్రోగ్రాం ఆఫీసర్ రాజు పేర్కొన్నారు. మండలంలోని కాట్రపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం ఆశ డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రోగ్రాం ఆఫీసర్ రాజు హాజరై మాట్లాడుతూ..కిల్కారి కాల్స్ అందరికీ రావాలంటే ఆర్సి హెచ్ పోర్టల్ లో గర్భిణీల వివరాలను సకాలంలో నమోదు చేసినప్పుడు మాత్రమే ప్రతి గర్భిణీ కిల్కారి కాల్స్ ని పొందుకోగలరని వివరించారు. కిల్కారి కాల్ సమాచారాన్ని వినే గర్భిణీలు, బాలింతల సంఖ్య పెరగాలని, దీనికోసం ఆశలు, ఏఎన్ఎంలు క్రమం



తప్పకుండా ఫాలో అవ్వాలని తెలియజేశారు. కిల్కారి కాల్ లో తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏఎన్సి /పిఎన్సి సేవలు, హైరిస్క్ సూచనలు, కుటుంబ నియంత్రణ పద్ధతులు, బర్త్ ప్లాన్, రక్తహీనత, ప్రమాదకరమైన లక్షణాలు, టీకాలు గురించి తదితర వాటిపై ప్రతి గర్భిణీ, బాలింతకు కావలసిన ప్రాముఖ్యమైన ఆరోగ్య సమాచారాన్ని అందించటం జరుగుతుందన్నారు. ఈ కాల్ యొక్క ప్రాముఖ్యతను గర్భిణీ, బాలింతలకు తెలియజేయాలని తెలియజేశారు. కేంద్ర ప్రభుత్వం కిల్కారి కార్యక్రమాన్ని గర్భిణీ, బాలింతల కోసం ప్రవేశపెట్టిందని, గర్భిణీ నాలుగో నెల మొదలుకొని బిడ్డ సంవత్సరం వరకు నెలకు ఒక్కసారి వాయిస్ కాల్స్ ద్వారా సమాచారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. దీని ద్వారా తల్లిబిడ్డల ఆరోగ్య క్షేమ సమాచారాన్ని అందజేస్తుందని ఈ సమాచారాన్ని గర్భిణీలు బాలింతలు క్రమం తప్పకుండా వినుట వలన చిన్న బిడ్డలు మంచి ఆరోగ్యం కలిగి ఉంటారని తెలియజేశారు. ఈ విధంగా మాతా శిశు మరణాలు తగ్గుతాయని చెప్పారు. ముఖ్యంగా కిల్కారి కాల్ వచ్చే నెంబర్ని 911 600 40 3660 గర్భిణీ, బాలింతల మొబైల్ ఫోన్లో ఫీడ్ చేసుకోవాలన్నారు. అప్పుడు మాత్రమే కాల్ వచ్చినప్పుడు లిఫ్ట్ చేసి సమాచారాన్ని వినగలుగుతారని, సూపర్వైజర్లందరూ కిల్కారి కాల్ నెంబర్స్ ని వారి మొబైల్లో సేవ్ చేపించాలని సూచించారు. మరల అదే సమాచారాన్ని వినాలంటే 14423 లేక 1800 532 1255 టోల్ ఫ్రీ నెంబర్కి కాల్ చేసి వినవచ్చన్నారు. ఆశ నోడల్ అధికారులందరూ సిహెచ్సి పరిధిలోని గర్భిణీ, బాలింతలకు ఆషాలు, ఏఎన్ యంల ద్వారా కిల్కారి గురించి అవగాహన కల్పించాలని తెలిపారు. కార్యక్రమంలో డాక్టర్ దివ్యశ్రీ, సిహెచ్ఓ విజయసుశీల, హెచ్ విలు జియల్ కుమారి, ప్రియ, హెచ్ఎస్ వెంకటేశ్వరావు, యంయల్ హెచ్ పిలు, ఏఎన్ యంలు మరియు ఆశావర్కర్లు, తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆవిష్కరణలకు హ్యాక్ థాన్లు ప్రేరణనిస్తాయి

వట్టిచెరుకూరు రూరల్, డిసెంబర్ 9, ప్రభాతవార్త : నూతన ఆవిష్కరణలకు హ్యాక్థాన్లు ప్రేరణనిస్తాయని ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ కె.మధుమూర్తి పేర్కొన్నారు. మండలంలోని వింజనంపాడు గ్రామం వద్దనున్న కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం జాతీయస్థాయి స్మార్ట్ ఇండియా హ్యాక్థాన్2025 గ్రాండ్ ఫినాలే ముగింపు కార్యక్రమం




జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆంధ్రప్రదేశ్ స్టేట్ కౌన్సిల్ ఫర్ ఎడ్యుకేషన్ చైర్మన్ డాక్టర్ మధు మూర్తి హాజరై మాట్లాడుతూ..గత రెండు రోజులుగా కిట్స్ నోడల్ సెంటర్ అసాధారణ ప్రతిభ, సహకారం, సమస్య పరిష్కరణ, నైపుణ్యాలను ప్రత్యక్షంగా చూసిందన్నారు. హ్యాకథాన్ భావజాలాన్ని ఇవి ప్రతిబింబిస్తున్నాయని, ఎస్ఐహెచ్ వంటి ఈవెంట్లు యువ ఆవిష్కర్తలకు వాస్తవ ప్రపంచ సమస్యలను పరిష్కరించే అవకాశాలను ఇవ్వడమే కాక, ప్రణాళిక బద్ధమైన ఆలోచనలకు అతీతంగా ఆలోచించేందుకు ప్రేరణనిస్తాయని తెలిపారు. స్మార్ట్ ఇండియా హ్యాకథాన్2025 గ్రాండ్ ఫినాలే, జాతీయ స్థాయి హ్యాకథాన్ను నిర్వహించేందుకు ఎంపికైన ప్రతిష్ఠాత్మక నోడల్ సెంటర్లలో ఒకటైన కిట్స్ లో విజయవంతంగా ముగియటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ 36 గంటల నాన్స్టాప్ ఈవెంట్ దేశవ్యాప్తంగా ఉన్న అత్యుత్తమ యువ ఆవిష్కర్తలను ఒక చోటుకు తెచ్చి, వాస్తవ ప్రపంచ సమస్యలకు సృజనాత్మక మరియు సాంకేతిక పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి దోహదపరిచిందని వివరించారు. మొత్తం150 మంది 25 బృందాలుగా ఈ కార్యక్రమంలో పాల్గొన్నట్లు చెప్పారు. బృందాలు వివిధ సమస్యా వాక్యాలను పరిష్కరించగా, విజేతలకు ఒక్కొక్కరికి రూ.1.5 లక్షల నగదు బహుమతిని అందించడం జరిగిందన్నారు.

10-12pg12 GNT_10-12pg10.qxd 09/Dec/25 10:17 PM Page 1



ఆట

## ఫిడే సర్క్యూట్‌లో..
# అగ్రస్థానంలో ప్రజ్ఞా



**న్యూఢిల్లీ:** భారత్‌కు చెందిన ప్రజ్ఞానంద రమేష్‌బాబు ఫిడే సర్క్యూట్ 2025లో విజేతగా ప్రకటించబడ్డాడు. తద్వారా వచ్చే ఏడాది జరిగే క్యాండిడేట్స్ టోర్న మెంట్‌లో పాల్గొనే ఏకైక భారతీయుడిగా అర్హత సాధించాడు. ఈ సంవత్సరం భారత్ నుండి అత్యంత విజయవంతమైన పురుష ఆటగాడిగా చెన్నైకి చెందిన యువ గ్రాండ్‌మాస్టర్ నిలిచాడు. టాటా స్టీల్ మాస్టర్స్, సూపర్‌బెట్ చెస్ క్లాసిక్ రొమేనియా, ఉజ్‌చెస్ కప్ మాస్టర్స్, లండన్ చెస్ క్లాసిక్ ఓపెన్‌లలో టైటిళ్లను గెలుచుకున్నాడని తెలియజేస్తూ, క్రీడల ప్రపంచ పాలక సంస్థ ఫిడే ప్రకటించింది. మరియు స్టెపాన్ అవగ్యాన్ మెమోరియల్ మరియు 12వ సింక్‌ఫీల్డ్ కప్‌లో రెండవ స్థానంలో నిలిచాడు. కాగా ఫిడే సర్క్యూట్ 2025లో, ప్రజ్ఞ 115.17 స్కోరుతో ముగించగా, నెదర్లాండ్స్‌కు చెందిన అనిష్ గిరి 81.18 స్కోరుతో రెండవ స్థానంలో, నోడిర్‌బెక్ అబ్దుసత్తోరోవ్ 71.61 స్కోరుతో మూడవ స్థానంలో నిలిచాడు. ఫాబియానో కరునా 65.55 స్కోరుతో, మాథియాస్ బ్లూబామ్ 83.94 స్కోరుతో ఐదవ స్థానంలో నిలిచారు. ఇదే సమయంలో ముగ్గురు భారతీయ మహిళలు దివ్య దేశ్‌ముఖ్, కోనేరు హంపి, ఆర్. వైశాలి వచ్చే ఏడాది మహిళా అభ్యర్థులకు అర్హత సాధించారు

# అర్జున్ చేతిలో కార్ల్‌సెన్ ఓటమి



**న్యూఢిల్లీ:** ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్ స్లామ్ ఫైనల్స్‌లో ఎరిగైసి అర్జున్ మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించి, రౌండ్‌రాబిన్ దశలో మూడో స్థానంలో నిలిచాడు. దక్షిణాఫ్రికాలోని గ్రూట్‌బోస్ ప్రైవేట్ నేచర్ రిజర్వ్‌లో జరుగుతున్న ఫ్రీస్టైల్ చెస్ గ్రాండ్‌స్లామ్ ఫైనల్స్ రౌండ్‌రాబిన్ దశలో అర్జున్ మాగ్నస్ కార్ల్‌సెన్‌ను ఓడించాడు. ఫిడే ప్రపంచ కప్ విజేత జావోఖిర్ సిందరోవ్, లెవాన్ అరోనియన్ వరుసగా 5.5 మరియు 5 పాయింట్లతో మొదటి రెండు స్థానాల్లో నిలిచారు. ఏడు రౌండ్ల తర్వాత అర్జున్ 4.5 పాయింట్లను సాధించాడు. గ్రూప్ దశలో అగ్రస్థానంలో నిలిచిన ముగ్గురు ఆటగాళ్లు క్వార్టర్ ఫైనల్స్‌లో తమ ప్రత్యర్థులను ఎంచుకునే అవకాశం లభిస్తుంది. మొదటి ఎంపిక సిందరోవ్‌కు ఉంటుంది. భారత గ్రాండ్‌మాస్టర్ నాకౌట్‌లలో విన్సెంట్ కీమర్‌తో తలపడనుండగా, కార్ల్‌సెన్ ఫాబియానో కరువానాతో తలపడనున్నాడు. ఏడాది పొడవునా సాగే ఈ పర్యటనలో ఇది ఐదవ ఈవెంట్. గతంలో జర్మనీ, ఫ్రాన్స్, యుఎస్‌లలో ఈ పోటీలు జరిగాయి. ఫైనల్స్‌లో విజేత 2025 ఫ్రీస్టైల్ చెస్ ఛాంపియన్‌గా నిలిచిపోతారు.

## ప్రపంచ కప్ ఫైనల్స్..
# రెండు స్వర్ణాలు సహా ఆరు పతకాలు
### ముగిసిన భారత్ ప్రచారం

**న్యూఢిల్లీ:** ప్రపంచ ఛాంపియన్‌షిప్ కాంస్య పతక విజేత జోరావర్ సింగ్ సంధు పురుషల ట్రాప్ ఫైనల్‌లో మొదటి 10 లక్ష్యాలలో ఏడు హిట్‌లతో ఏడవ స్థానంలో నిలిచాడు. దీంతో భారత్ అంతర్జాతీయ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్, ప్రపంచ కప్-2025 ఫైనల్స్‌లో రెండు బంగారు పతకాలతో సహా మొత్తం ఆరు పతకాలతో తమ రెండవ అత్యుత్తమ ప్రచారాన్ని ముగించింది. దోహాలోని లుసైల్ షూటింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన నాలుగు



వ్యక్తిగత షాట్‌గన్ ఫైనల్స్‌కు హాజరైన ముగింపు షాట్‌గన్ డేలో జోరావర్ 30షాట్‌ల ఫైనల్‌లో, అతను తన పేలవ ప్రదర్శనతో నిష్క్రమించాడు. ఈ పోటీలో మహిళల 25 మీటర్ల పిస్టల్ విభాగంలో భారత్ సిమ్రాన్‌ప్రీత్ కౌర్ బ్రార్ అద్భుతమైన స్వర్ణం సాధించడం, మహిళల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ విభాగంలో సురుచి ఫోగట్ పోడియం చేరుకోవడం ఉన్నాయి. ప్రపంచ కప్ ఫైనల్‌లో భారత్ తొలిసారిగా డబుల్ పోడియం ఫినిషింగ్‌ను నమోదు చేసింది. పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్లలో ఐశ్వర్య ప్రతాప్ సింగ్ తోమర్, పురుషుల 25 మీటర్ల రాపిడ్‌ఫైర్ పిస్టల్‌లో అనిష్ భన్వాలా ఇతర రజత విజేతలు. పురుషుల 10 మీటర్ల ఎయిర్ పిస్టల్‌లో ప్రస్తుత ప్రపంచ ఛాంపియన్ సామ్రాట్ రాణా ఏకైక కాంస్య పతకాన్ని గెలుచుకున్నాడు. సీజన్ ముగింపు పోటీల ప్రారంభ పోటీ రోజున దోహాలోని లుసైల్ షూటింగ్ కాంప్లెక్స్‌లో జరిగిన 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ మహిళల ఈవెంట్‌లో వరుసగా స్వర్ణం, రజతం గెలుచుకున్న భారత అరంగేట్ర క్రీడాకారులు సురుచి ఫోగట్, సైన్యమ్ అతిపెద్ద సంచలనం సృష్టించారు.

## డబ్ల్యూటిటి ఫైనల్స్..
# చైనీస్ జంటతో మనుష్, దియా డ్రా

**న్యూఢిల్లీ:** డబ్ల్యూటిటి ఫైనల్స్ 2025, గ్రూప్ ఎలోని చైనీస్ జంటలతో జరిగిన కఠినమైన పోరులో భారత్ మ్యాచ్ డ్రా గా ముగిసింది. ఫైనల్స్‌లో భారత మిక్స్‌డ్ డబుల్స్ జోడీ మనుష్ షా-దియా చిటాలే ఇద్దరు చైనీస్, హాంకాంగ్ జోడీలతో తలపడ్డారు. ఈ ఈవెంట్‌కు అర్హత సాధించిన ఏకైక భారతీయులు వీరే. చైనాకు చెందిన అను భవజ్ఞులు మాన్ కుయ్/లిన్ షిడాంగ్-వాంగ్ చుకిన్/సన్ యింగ్షా ఒకే గ్రూప్‌లో ఉన్నారు. 2025 టేబుల్ టెన్నిస్ సీజన్ ముగింపునకు సంబంధించి ఈ నెల 10 నుండి 14 వరకు హాంకాంగ్‌లో టైటిల్



కోసం పోటీ జరగనుంది. ఇందులో టాప్ 8 జతల మధ్య గట్టి పోటీ ఉంటుంది. డబ్ల్యూటిటి కంటెండర్ ట్యూనిస్‌లో రెండు ఫైనల్స్, ఒక టైటిల్‌తో మనుష్-దియా విజయం తర్వాత, భారత్ ఫైనల్స్‌లో ప్రాతినిధ్యం వహించడం ఇదే మొదటిసారి. ఇప్పుడు గ్రూప్ ఎ లో టాప్ సీడ్ కువాన్/లిన్‌తో సహా మూడు ఉన్నత ర్యాంక్ జంటలతో భారత్ ద్వయం పోటీ పడనుంది. సెమీఫైనల్స్‌కు అర్హత సాధించాలంటే టాప్2లో స్థానం సంపాదించాల్సి ఉంది.





## భారత్, సౌతాఫ్రికా టి-20ల్లో..
# అత్యధిక సిక్సర్ల హీరోస్
### టాప్ 5లో సూర్య, సంజు, తిలక్

**న్యూఢిల్లీ:** భారతదేశం మరియు దక్షిణాఫ్రికా మధ్య ఐదు మ్యాచ్‌ల టి20 సిరీస్ ప్రారంభమైంది. ఈ రెండు దేశాల మధ్య గత టీ20 మ్యాచ్‌ల్లో టీమిండియాదే ఆధిపత్యంగా ఉంది. ఈ రెండు దేశాలు ఇప్పటివరకు మొత్తం 31 మ్యాచ్‌లు జరిగాయి. అయితే భారత్, దక్షిణాఫ్రికా మధ్య జరిగిన టీ20 మ్యాచ్‌లలో అత్యధిక సిక్సర్లు బాదిన ఐదుగురు ఆటగాళ్లు ఉన్నారు. దక్షిణాఫ్రికా బ్యాట్స్‌మన్ డేవిడ్ మిల్లర్ 2011 నుండి 2024 మధ్య 25 టి20 మ్యాచ్‌లు ఆడి, 34.93 సగటుతో 524 పరుగులు చేశాడు. ఈ కాలంలో, ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ 35 సిక్సర్లు మరియు 29 ఫోర్లు కొట్టాడు. టీ20 ఫార్మాట్‌లో భారతదేశంపై మిల్లర్ ఒక సెంచరీ మరియు రెండు అర్ధ సెంచరీలు సాధించాడు. అలాగే 2018 నుండి 2024 మధ్య, దక్షిణాఫ్రికా ఆటగాడు హెన్రిచ్ క్లాసెన్ 14 టీ20 మ్యాచ్‌ల్లో 25 సిక్సర్లు కొట్టాడు, మూడు అర్ధ సెంచరీలతో సహా 26.30 సగటుతో 342 పరుగులు చేశాడు. ఇక టీమిండియా విధ్వంసక బ్యాట్స్‌మన్ సూర్యకుమార్ యాదవ్ 2022 మరియు 2024 మధ్య దక్షిణాఫ్రికాతో 11 టీ20 మ్యాచ్‌లు ఆడి, 41.33 సగటుతో 372 పరుగులు చేశాడు. ఈ కాలంలో సూర్య 24 సిక్సర్లు బాదాడు. ఈ కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ ఈ జట్టుపై ఒక సెంచరీ మరియు నాలుగు హాఫ్ సెంచరీలు చేశాడు. భారత ఆటగాడు తిలక్ వర్మ దక్షిణాఫ్రికాతో ఇప్పటివరకు ఆరు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడి 21 సిక్సర్లు బాదాడు. ఈ ఎడమచేతి వాటం బ్యాట్స్‌మన్ ఈ ఆరు మ్యాచ్‌ల్లో 77.25 సగటుతో 309 పరుగులు చేశాడు, అందులో 120 నాటౌట్‌గా నిలిచాడు. తిలక్ వర్మ ఈ జట్టుపై రెండు సెంచరీలు చేశాడు. కుడిచేతి వాటం బ్యాట్స్‌మన్ సంజు సామ్సన్ ఇప్పటివరకు దక్షిణాఫ్రికాతో నాలుగు టీ20 మ్యాచ్‌లు మాత్రమే ఆడాడు. 72 సగటుతో 216 పరుగులు చేశాడు. ఈ కాలంలో అతను 19 సిక్సర్లు మరియు 13 ఫోర్లు కొట్టాడు. దక్షిణాఫ్రికాపై సంజు రెండు సెంచరీలు చేశాడు.

# నష్టాలను వీడని సెన్సెక్స్, నిఫ్టీ





**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** భారత స్టాక్ మార్కెట్లు మంగళవారం నష్టాలతో ముగిశాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతున్న ర్యాలీ నేపథ్యంలో ఇన్వెస్టర్లు లాభాల స్వీకరణకు మొగ్గు చూపడంతో సూచీలు పతనమయ్యాయి. దీనికితోడు, భారత బియ్యంపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కొత్త సుంకాలు విధించవచ్చనే వార్తలు సెంటిమెంట్‌ను మరింత బలహీనపరిచాయి. ట్రేడింగ్ ముగిసే సమయానికి బిఎస్‌ఇ సెన్సెక్స్ 436.41 పాయింట్లు నష్టపోయి 84,666.28 వద్ద స్థిరపడింది. అదేవిధంగా, ఎన్‌ఎస్‌ఇ నిఫ్టీ 120.90 పాయింట్లు క్షీణించి 25,839.65 వద్ద ముగిసింది. ఏషియన్ పెయింట్స్, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్, టాటా స్టీల్, మారుతీ సుజుకీ, టిసిఎస్, ఐసీఐసీఐ బ్యాంక్ వంటి హెవీవెయిట్ షేర్లు 4.6 శాతం వరకు నష్టపోయాయి. అయితే, ఎటర్నల్, టైటాన్, అదానీ పోర్ట్స్, బిఇఎల్, ఎస్బీఐ వంటి షేర్లు లాభాల్లో ముగిసి సూచీలకు కొంత మద్దతు ఇచ్చాయి. ప్రధాన సూచీలు నష్టపోయినప్పటికీ, బ్రాడర్ మార్కెట్లు మెరుగైన ప్రదర్శన కనబరిచాయి. నిఫ్టీ మిడ్ క్యాప్ సూచీ 0.32 శాతం, స్మాల్ క్యాప్ సూచీ 1.14 శాతం లాభపడ్డాయి. నిఫ్టీ ఐటీ, ఆటో, ఫార్మా సహా చాలా రంగాల సూచీలు దాదాపు 1 శాతం మేర నష్టపోయాయి. అంతర్జాతీయ వాణిజ్య ఆందోళనలు, లాభాల స్వీకరణ మార్కెట్లపై ఒత్తిడి పెంచుతున్నాయని విశ్లేషకులు చెబుతున్నారు. సమీప భవిష్యత్తులో సెంట్రల్ బ్యాంకుల నిర్ణయాలు, కరెన్సీ కదలికలు, విదేశీ పెట్టుబడుల ప్రవాహాలు మార్కెట్ గమనాన్ని నిర్దేశిస్తాయని అంచనా వేస్తున్నారు. ఇదిలా ఉండగా, డాలర్‌తో పోలిస్తే రూపాయి 23 పైసలు బలపడి 89.88 వద్ద ముగిసింది. అంతర్జాతీయ మారెనకట్‌లో బ్రెంట్‌ముడిచమురు బ్యారెల్ ఒక్కింటికి 62.71 డాలర్లవద్ద కొనసాగుతుంటే ఔన్స్ బంగారం ధరలు 4206 డాలర్లవద్ద కొనసాగుతోంది.

# నెట్‌ఫ్లిక్స్ డీల్‌లో ట్రంప్ లిటిగేషన్!





**వాషింగ్టన్, డిసెంబరు 9:** నెట్‌ఫ్లిక్స్ వార్నర్‌బ్రదర్స్ మధ్య జరిగిన భారీ డీల్‌పై అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ నజర్ పడింది. ఆయన కుటుంబం ఆసక్తిచూపిస్తోంది. ట్రంప్ సర్కారుతో బంధం ఉన్న పారమౌంట్ స్కైడాన్స్ వార్నర్‌బ్రదర్స్ కోసం 108.4 బిలియన్ డాలర్ల బిడ్ వేసింది. ఈ బిడ్‌వెనుక ట్రంప్ అల్లుడు జేర్డ్ కుష్నర్ ఉన్నట్లు తెలుస్తోంది. వార్నర్ బ్రదర్స్ డిస్కవరీ టివి, సినిమా స్టూడియోలు, స్ట్రీమింగ్ విభాగం కొనుగోలుచేసేందుకు నెట్‌ఫ్లిక్స్,కామ్‌కాస్ట్ కార్పొరేషన్, పారమౌంట్ సంస్థలు పోటీపడ్డాయి. ఈ బిడ్డింగ్ పోటీలో నెట్‌ఫ్లిక్స్ వైపే డిస్కవరీ మొగ్గుచూపింది. 72 బిలియన్ డాలర్లు అంటే సుమారు రూ.6.48 లక్షలకోట్లతో వార్నర్‌సంస్థ కొనుగోలుకు డీల్ నడిచింది. అయితే ఈ డీల్ పరిశీలించాలని ట్రంప్‌చేస్తున్న ప్రకటనలు ఇపుడు సందిగ్ధంలో పడేశాయి. అలాగే పారామౌంట్‌కూడా ఈ డీల్‌పై ప్రశ్నలు సంధిస్తోంది. ఒక్కో షేరుకు 30 డాలర్లను చెల్లించేందుకు సిద్ధం అయింది. తాము ప్రతిపాదించిన బిడ్ నగదులో ఇస్తామని తెలిపింది. ఈ ఒప్పందంకింద వార్నర్‌బ్రదర్స్ ఇతర వ్యాపారాలుకూడా వస్తాయి. ఈ బిడ్ వెనుక కుష్నర్ నేతృత్వంలోని అఫినిటీ పార్ట్‌నర్స్ ఉందని రెగ్యులేటర్ ఫైలింగ్‌లో పారమౌంట్ వెల్లడించినట్లు అమెరికా ఆంగ్లపత్రికలు ఘోషిస్తున్నాయి. నెట్‌ఫ్లిక్స్ ఒప్పందం ప్రకారం ఒక్కోషేరుకు 28 డాలర్లు అందించాలన్నది డీల్‌లో ఉంది.



# అనిల్ తనయుడు అన్మోల్ అంబానీపై సిబిఐ కేసునమోదు

**ముంబయి,డిసెంబరు 9:** బ్యాంకులను మోసం చేసిన కేసులో ఇప్పటికే విచారణ ఎదుర్కొంటున్న ప్రముఖ వ్యాపారవేత్త, రిలయన్స్ గ్రూప్ ఛైర్మన్ అనిల్ అంబానీకి మరో షాక్ తగిలింది. ఆయన కుమారుడు జై అన్మోల్ అంబానీపై కేంద్ర దర్యాప్తు సంస్థ సిబిఐ తాజాగా క్రిమినల్ కేసునమోదు చేసింది. రిలయన్స్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్)తో ముడిపడిఉన్న బ్యాంకింగ్ మోసం కేసులో ఈ మేరకు చర్యలు చేపట్టింది. అధికారులు తెలిపిన వివరాల ప్రకారం మోసం, నేరపూరిత కుట్ర కారణంగా బ్యాంకుకు రూ.228.06 కోట్ల నష్టం వాటిల్లినట్లు సిబిఐ ఆరోపించింది. ఈ కేసులో ఆర్‌హెచ్‌ఎఫ్‌ఎల్ మాజీ సిఇఒ, డైరెక్టర్ రవీంద్ర సుధాల్కర్ సహా పలువురి పేర్లు కూడా ఉన్నాయి. యెస్ బ్యాంక్ రిలయన్స్ గ్రూప్ కేసుకు సంబంధించిన చార్జిషీట్‌లో రిలయన్స్ క్యాపిటల్, రిలయన్స్ నిప్పాన్ సంస్థల్లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్‌గా ఉన్న సమయంలో జై అంబానీ పాత్రపై దర్యాప్తు చేస్తున్నట్లు సిబిఐపేర్కొంది. గతంలో బ్యాంకు మోసాల కేసుల్లో అనిల్ అంబానీపై సిబిఐ,ఇడిలు దర్యాప్తు చేసినప్పటికీ కుమారుడు జై అంబానీపై కేసు నమోదు కావడం ఇదే తొలిసారి కావడం గమనార్హం. ఇపుడు రిలయన్స్ హోంఫైనాన్స్ రూ.450 కోట్లు రుణం తీసుకుందని, తిరిగి చెల్లింపులో విఫలం అయిందని సిబిఐ వెల్లడించింది. ఈ గ్రాంట్ థోర్న్‌టన్ ఆడిట్‌సంస్థ నిర్వహించిన ఫోరెన్సిక్ పరిశీలనలో నిధులు మళ్లించారని తేలింది. 2016 ఏప్రిల్‌నుంచి 2019 జూన్ 30వరకూ మధ్యజరిగిన లావాదేవీలనుజల్లెడ పట్టడంతో రుణంగా తీసుకునన మొత్తాన్ని ఇతర అవసరాలకు వినియోగించినట్లు గుర్తించింది. ఈ వ్యవహారంపై యూనియన్ బ్యాంకు ఫిర్యాదుచేయడంతో సిబిఐ కేసునమోదుచేసింది.

# తనకు క్రెడిట్ ఇవ్వలేదనే భారత్‌పై ట్రంప్ అక్కసు!
### ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్



**న్యూఢిల్లీ, డిసెంబరు 9:** అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భారత్‌పై భారీ మొత్తంలో సుంకాలు విధించిన విషయం తెలిసిందే. రష్యా నుంచి చమురు కొనుగోలు చేయడమే కారణమని ట్రంప్ చెప్పినప్పటికీ అసలు కారణం మాత్రం ఇది కాదని ఆర్బీఐ మాజీ గవర్నర్ రఘురామ్ రాజన్ పేర్కొన్నారు. రష్యా చమురు కొనుగోళ్లు కేవలం ఒకసాకు మాత్రమేనని, వ్యక్తిగత వైరమే అసలు కారణమని ఆయన చెప్పారు. డొనాల్డ్ ట్రంప్ నోబెల్ శాంతి బహుమతి కోసం ఎంతగా పాకులాడారో అందరికీ తెలిసిందేనని ఆయన గుర్తుచేశారు. శాంతి బహుమతి పొందడానికి ప్రపంచ దేశాల మధ్య యుద్ధాలను తానే ఆపానంటూ ట్రంప్ ప్రచారం చేసుకున్నారని తెలిపారు. ఇందులో భాగంగానే భారత్, పాక్ మధ్య అణు యుద్ధాన్ని నిలువరించినట్లు ట్రంప్ చెప్పుకున్నారు. ఇరు దేశాలనూ టారిఫ్‌లతో బెదిరించి కాల్పుల విరమణకు అంగీకరించేలా చేశానని ప్రచారంచేసుకున్నారు. ఈప్రచారానికి పాక్ వంత పాడగా భారత్‌మాత్రం ఎప్పటికప్పుడు ఖండించింది. పాకిస్థాన్ సైన్యం ప్రాధేయపడడంతోనే కాల్పుల విరమణకు అంగీకరించినట్లు ప్రధాని మోడీ పలు సందర్భాల్లో స్పష్టంచేశారు. ఈవిషయంలో అమెరికాసహా మరే ఇతర దేశ ప్రమేయం లేదని పేర్కొన్నారు. ఈ విషయంలో తనకు క్రెడిట్ ఇవ్వలేదనే ఆగ్రహంతో భారత్‌పై ట్రంప్ కక్ష పెంచుకున్నారని, ఆ కోపంతోనే భారీగా టారిఫ్ లు విధించారని రఘురామ్ రాజన్ ఆరోపించారు. ఈ విషయంలో ట్రంప్ ప్రచారానికి వంత పాడడం ద్వారా పాక్ ప్రయోజనం పొందిందనిచెప్పారు. పాకిస్థాన్‌పై 19శాతం టారీఫ్‌లు విధించిన ట్రంప్.. భారత్‌పై మాత్రం 50 శాతం సుంకాలు వడ్డించడానికి ఇదే కారణమని చెప్పారు. రష్యా చమురు కొనుగోళ్లు అమెరికాకు ఎప్పుడూ ప్రధాన సమస్య కాదని రఘురామ్ రాజన్ చెప్పారు.



# భారతీయ కుటుంబాల్లో 35వేల టన్నుల పసిడి నిల్వలు!
### మోర్గాన్ స్టాన్లీ నివేదిక

**ముంబయి, డిసెంబరు 9:** ధరలు ఆకాశాన్నంటుతున్నా భారతీయులకు బంగారంపై మోజు ఏమాత్రం తగ్గడం లేదు. దేశంలోని కుటుంబాల వద్ద ఉన్న పసిడి నిల్వలపై ప్రముఖ ఆర్థిక సేవల సంస్థ మోర్గాన్ స్టాన్లీ నివేదిక విడుదల చేసింది. ఈ ఏడాది జూన్ నాటికి భారతీయ కుటుంబాల దగ్గర ఏకంగా 34,600 టన్నుల బంగారంఉన్నట్లు ఈ నివేదిక వెల్లడించింది. నగలు, కడ్డీలు, నాణేల రూపంలో ఉన్న ఈ పసిడి ప్రస్తుత మార్కెట్ విలువ సుమారు రూ.342 లక్షల కోట్లు ఉంటుందని అంచనా. ఇది మన దేశ జిడిపిలో 88.8 శాతానికి సమానం కావడం గమనార్హం. గతంతో పోలిస్తే బంగారం కొనుగోళ్లలో స్పష్టమైన మార్పు కనిపిస్తోంది. ఒకప్పుడు కేవలం ఆభరణాల రూపంలోనే పసిడిని కొనుగోలు చేసేవారు. కానీ, గడిచిన యేడాది కాలంలో బంగారం 60 శాతానికి పైగా లాభాలు అందించడంతో చాలామంది దీనిని ఒక పెట్టుబడి సాధనంగా చూస్తున్నారు. ఈ ట్రెండ్‌ను గమనించిన మ్యూచువల్ ఫండ్ సంస్థలు కూడా గోల్డ్ ఇటిఎఫ్‌లు, మల్టీ అసెట్ ఫండ్స్ వంటి పథకాలతో ముందుకొస్తున్నాయి. అయితే, పెట్టుబడి ఉద్దేశంతో బంగారం కొనాలనుకునే వారు ఆభరణాలకు దూరంగా ఉండడమే మంచిదని కోటక్ ఇనిస్టిట్యూషనల్ ఇన్వెస్టర్ ఒక నివేదికలో సూచించింది.

# అభివృద్ధికోసం బయటి శక్తులను ప్రతిఘటించాల్సిందే
### - గౌతమ్ అదానీ



**ధన్‌బాద్, డిసెంబరు 9:** భారత్ తన అభివృద్ధి మార్గాన్ని తానే నిర్దేశించుకోవాలని, బయటి శక్తుల నుంచి వచ్చే ఒత్తిళ్లను గట్టిగా ప్రతిఘటించాలని అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ అన్నారు. ఆర్థిక, వనరుల సార్వభౌమత్వం కోసం చేసే పోరాటాన్ని ఆయన రెండో స్వాతంత్ర్య సంగ్రామంగా అభివర్ణించారు. మంగళవారం ఐఐఎం(మైన్స్) ధన్‌బాద్ శతాబ్ది ఉత్సవాల్లో ఆయన ఈ కీలక వ్యాఖ్యలు చేశారు. 21వ శతాబ్దంలో ఒక దేశ సార్వభౌమత్వం దాని సహజ వనరులు, ఇంధన వ్యవస్థలపై ఆధారపడి ఉంటుందని అదానీ స్పష్టం చేశారు. మన కాళ్ల కింద ఉన్న వనరులను, మన ఎదుగుదలకు ఇంధనమైన శక్తిని మనం నియంత్రించాలని ఆయన పిలుపునిచ్చారు. చారిత్రకంగా కర్బన ఉద్గారాలకు కారణమైన దేశాలే ఇప్పుడు అభివృద్ధి చెందుతున్న దేశాల ప్రాధాన్యతలను నిర్దేశించే ప్రయత్నం చేస్తున్నాయని, దీన్నే కథన వలసవాదం అని ఆయన విమర్శించారు.

మన అభివృద్ధి ప్రయాణాన్ని మనం నియంత్రించకపోతే, మన ఆకాంక్షలను అణచివేస్తారని హెచ్చరించారు. ప్రపంచ గణాంకాలను ఉటంకిస్తూ, భారత్ నిర్దేశిత గడువు కంటే ముందే 50 శాతం శిలాజయేతర ఇంధన సామర్థ్యాన్ని సాధించిందని, అయినా తలసరి ఉద్గారాల్లో ప్రపంచంలోనే అత్యంత తక్కువ స్థాయిలో ఉందని గుర్తుచేశారు. తలసరి కొలమానాలు, చారిత్రక బాధ్యతలను పరిగణనలోకి తీసుకోకుండా భారత్ పనితీరును తక్కువ చేసే ప్రయత్నాలు పక్షపాతంతో కూడిన అంతర్జాతీయ ఇఎస్‌జి ఫ్రేమ్‌వర్క్‌లను ప్రతిబింబిస్తాయని అన్నారు. మైనింగ్‌ను పాత ఆర్థిక వ్యవస్థ అని కొందరు అనొచ్చని, కానీ అది లేకుండా కొత్త ఆర్థిక వ్యవస్థ లేదని అదానీ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఐఐటీ ధన్‌బాద్ విద్యార్థుల కోసం రెండు కీలక కార్యక్రమాలను ప్రకటించారు. ఏటా 50 మందికి ప్రీప్లేస్‌మెంట్ అవకాశాలతో కూడిన పెయిడ్ ఇంటర్న్‌షిప్‌లు, టెక్స్‌మిన్‌తో కలిసి మెటావర్స్ ల్యాబ్స్, డ్రోన్ టెక్నాలజీ వంటి అత్యాధునిక సౌకర్యాలతో అదానీ 3ఎస్ మైనింగ్ ఎక్సలెన్స్ సెంటర్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. భయపడకుండా కలలు కనాలని, ఆవిష్కరణలను అందిపుచ్చుకోవాలని విద్యార్థులకు ఆయన సూచించారు.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14